ఆంధ్రబాల

పిల్లల సచిత్ర మాసపత్రిక

బాలానాం పఠనం బలం

సంపుటి : 1
సంచిక : 1

యువ ఉగాది
ఏప్రియల్ 1995

విడి ప్రతి : రూ.5/-
సంవత్సర చందా : రూ.60/-



గౌరవ సంపాదక వర్గం

శ్యామ సుందర్

వాసవ్య

రసరాజు

ఆర్టిస్ట్ : ఎస్.వి.రమణ

లేజర్ టైప్ సెట్టింగ్ :

న్యూ ఇమేజ్ గ్రాఫిక్స్

ముఖచిత్ర రచన : బాబు

ప్రియ పాఠకులకు,

ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు

యువ ఉగాది

శుభాకాంక్షలు

సంపాదకుడు

కార్యాలయం : 29-13-30, కాళేశ్వరరావురోడ్, సూర్యారావుపేట, విజయవాడ - 520 002.





తొలి మనవి

ప్రపంచం అతి వేగంగా మార్పు చెందుతున్నది. మనకు ఉత్సాహంగా ఆర్థిక రంగాలలో అన్ని రాజకీయ, సాంఘిక, ఆర్థిక, విద్యా, శాస్త్ర, సాంకేతిక రంగాలలోను క్రొత్తదనం వచ్చినట్లు కనిపించుచున్నది. మారుతున్న విలువలను దృష్టిలో నుంచుకొని ప్రేమస్వరూపులైన తల్లి దండ్రులు తమ బిడ్డల బాగోగులకు మంచి మార్గాలను అన్వేషించవలసిన సమయం ఆసన్నమైనది.

గత ముప్పది, నలుబది సంవత్సరముల పూర్వమునకు ఇప్పటికి మానవతా విలువలలో, విద్యారంగంలో అమోఘమైన మార్పులు వచ్చాయి. - 516 004.

ఇదివరకటికి, ఇప్పటికి పిల్లల మనస్తత్వానికి సంబంధించినంతవరకు అనేక అభివృద్ధి కనిపించుచున్నది. పిల్లలలో వ్యక్తిత్వం, స్వేచ్ఛా జీవనం పట్ల అభివృద్ధి కనిపించుచున్నది. కుటుంబ సంబంధాలకన్నా సామాజిక స్నేహ, ప్రేమ సంబంధాల పట్ల పిల్లలకు, ఆసక్తి పెరిగినట్లు కనిపించుచున్నది. ఇందుకు కారణము ఇదివరకటిలాగా సమిష్టి జీవన విధానం లేకపోవుట, ఉద్యోగ, వ్యాపార రీత్యా పెద్దలు పట్టణాలలో నివాస మేర్పరచుకొనుట; ఇత్యాది కారణాల వలన, పిల్లలు, పరిసర వాతావరణాన్ని బట్టి సామాజిక, స్నేహ వాతావరణానికి దోహదం చేస్తున్నారు. యువశక్తి ఉప్పెనలా ఎగిసి, గోదావరి వరదలా ప్రవహించిన వారు సాధించలేనిదేమిటి?

ఉప్పు సముద్రంపాలు అగునట్లుగాక, ఇట్టి తరుణంలో పిల్లల మనోభావాలను దృష్టిని తల్లిదండ్రులు గమనించి, యువశక్తిని, వ్యక్తి వికాసం కొరకు సామాజిక అభివృద్ధి పథం వైపు మళ్ళించుటకు బృహత్తర బాధ్యత పెద్దలు తీసుకోవలయును.

ఈనాడు క్షుద్ర సాహిత్యం, అశ్లీలతో హత్యా, హింసాత్మక చర్యలు, ప్రధాన ప్రచార సాధనాలైన సినిమా, దూరదర్శనుల ద్వారా స్వేచ్ఛగా దోపిడీ విధానంపైపు ఆశక్తి కలిగించే రీతిగా ప్రదర్శించబడుచున్నవి.

అవే ఈ నాటి సమాజములో ఉండవలసిన లక్షణాలుగా నాటుకొనే రీతిగా వశ్యంఖలంగా కొనసాగుతున్న సత్యం.

అంత్రటాల ద్వారా మావంతు కర్తవ్యంగా మాదంటూ ఒక బాణిలో బాల-

బాలికలను, యువతీ యువకులను సత్యాం

మానవ విలువలు కాపాడుటకు మారచనలు దోహదపడగలవని, పడాలని, అభిలాషతో, కుతూహలంతో చేయు ఈ కృషికి ప్రేమ స్వరూపులైన తల్లిదండ్రులు, పెద్దలు, హితులు, స్నేహితులు, సంఘ సేవకులు, రచయితలు, మాతో.

భవదీయ

చిన్నారి సూర్యులు

బాల భానుని వెలుగులం

గలం

భావి భారత పౌరులం

భావి భాగ్య విధాతలం ॥ బాల ॥

మతము నెఱుగం, కులము నెఱుగం

వేష-బాషల బేధ మెఱుగం

కపట మెఱుగం, కుటిలమెఱుగం

మాయమర్మములసలె ఎఱుగం

ఎల్లరొకటను మాటమఱువం ॥ బాల ॥

చదువు కోసమె బడికి వెడతాం

విద్యలెన్నో నేర్చుకుంటాం

పెద్దలను మేం గౌరవిస్తాం

హద్దుమీరకె నడచుకుంటాం

బుద్ధిగా మేంమసలుకుంటాం ॥ బాల ॥

భరతధాత్రికి, భరతజాతికీ

భరత ఖ్యాతికి వారసులం

భరతావనికీర్తి చంద్రిక

ఎల్లెడల వ్యాపింపజేస్తాం

దిశదిశల మార్మోగిస్తాం ॥ బాల ॥

-పిసుపాటి ఉమామహేశ్వరమ్

23-23-1/1, శివరావు వీధి

సత్యనారాయణపురం, విజయవాడ-11.

యమ్జిఆర్ బహుమతి



రామాపురంలో వున్న ముఖ్యమంత్రి, తమిళ సుప్రీం హీరో ఎం.జి.ఆర్. యింటికి స్టూడెంట్స్ ఎవరు వెళ్ళినా బ్రీఫ్‌కేసులోంచి ఒక రిస్ట్‌వాచీ తీసి ప్రెజెంట్ చేసేవాడు.

ఎంతమంది వచ్చినా 'రిస్ట్‌వాచీ' లే ప్రెజెంట్ చేసేవాడు. పర్సనల్ సెక్రటరీ 'రిస్ట్‌వాచీ'కి బదులుగా బాక్సు కొనివ్వచ్చు కదా అని సలహా ఇచ్చాడు.

అందుకు ఎం.జి.ఆర్. నవ్వుతూ "జీవితంలో మనిషికి ఏంవున్నా లేకపోయినా 'టైం విలువ' మాత్రం తెలిసి వుండాలి. ప్రతి నిముషం విలువ తెలుసుకో గలిగినపుడు చదువుతో సంబంధం లేకున్నా హాపీగా బ్రతగ్గలుగుతాడు. నా దృష్టిలో కష్టించి పని చేయడం, కాలం విలువ తెలుసుకొని కష్ట పడడం అన్నిటి కంటే విలువయింది . అందుకే ఈ 'రిస్ట్‌వాచీ'ల బహుమతి'' అన్నారు. ఎం.జి.ఆర్. విద్యార్థులందరితోనూ ఈమాటే చెప్పేవారు 'డోంట్ వేస్ట్ ఆఫ్ యువర్ వాల్యూడ్ టైమ్' అంటూ.



ఆంధ్రబాల

సంపాదక మహాశయులకు -

ఆర్యా!

ఉగాది శుభాశీస్సులు

ఆంధ్రబాల పేర సచిత్ర మాస పత్రికను నడపాలనే మీ ప్రయత్నం సంతోషించదగింది. భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా సచ్ఛీలము, సౌహార్ద్రము, సౌమనస్యము అనే సుగంధ పరిమళాలను, తోటివారికి పంచగలిగిన శక్తియుక్తులు, అంకిత భావంతో మనగల పిల్లలను తయారుచేయడం, ఆ పథంలో వారిని నడిపించగల వ్యాసాలు, కథలు, తదితర అంశాలు ప్రచురించి జాతి సేవకు కంకణం కట్టుకోవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను. విశృంఖలత, అసభ్యకర స్వేచ్ఛ, హింస ప్రేరేపించే రచనలకు ఆంధ్రబాలలో తావునీయరని నా విశ్వాసం.


అభినందనలతో,

అశోక్‌నగర్,
హైదరాబాద్.

"భరత కళాప్రపూర్ణ" గౌ॥ నటరాజ రామకృష్ణ

యువ ఉగాది ఏప్రియల్ 95 -

శుభాకాంక్షలతో......



పి. నాగేశ్వరరావు

శ్రేయోభిలాషి.

[illegible]

(శ్రీ మహా విష్ణువును ప్రార్థించి వరమడిగిన నక్క కథ)

అనగా అనగా ఓనక్క. అనగా అనగా ఓ అడవి. ఆ అడవిని ఏలే రాజు సింహం -

కానీ నక్కకు ఆ అడవి అంతకు రాజు కావాలని చిరకాలంవాంఛ! అయితే రాజ్యాన్ని పాలించే రాజు ఎంత గంభీరంగా, ఎంత ధైర్య సాహసములుకలదై వుండాలి!

చరిత్రలో జంతుకథలు చూస్తే అడవి అంతకు రాజులుగా సింహం తరవు వారసులు అనగా "సింహరాజులే"-

అడవి రాజ్యాన్ని పాలించేవాళ్ళు -

అడవిలో ఎన్నోవేల జంతువులూ రకరకాలైనవి వుంటున్నాయి. వాటిపైన తన అధికారం చెలాయించేందుకు తాను ఓ చిన్న సైజు నక్క. మరి రాజ్యాన్ని పాలించడం ఎలా! అనే చికాకు ప్రశ్నలకు సమాధానం దొరకలేదు - నక్కకూ. అయినప్పటికీ పట్టుదల, కృషి, దీక్ష వుంటే పనులు చేయవచ్చు అని నక్క తెలుసుకొంది!

అందుకే శ్రీ మహావిష్ణువు గురించి ఘోరంగా తపస్సు చేయటం మొదలు పెట్టింది మన నక్క బావగారు. అందుకై తనకు ఏకాగ్రతగా వుండే అనువైన చోటు చూసుకొని ఓ మర్రిచెట్టుకింద కూర్చొంది!

రోజులు - వారాలు - నెలలూ దాటి పోయాయి!

నక్క తపస్సుకు లోకాలు తల్లడిల్లి పోయాయి!

అడవి అంతా నూతన తేజస్సుతో నిండిపోయింది. ఆ అడవిలోని అన్ని రకాల జంతువులకూ ఆశ్చర్యాన్ని కలగచేసిందా 'నూతన వెలుగు'.

ఆ మర్నాడులోగా, 'నక్క తపస్సు' ఫలించింది!

'శ్రీ మహావిష్ణువు' ప్రత్యక్షమై "నక్కబావా" అంటూ పలకరించాడు.

ఆ విధమైన ఆహ్లాదమైన పిలుపుకు నక్కబావ పరవశించిపోయి కళ్ళు తెరచి ఎదురుగుండా సకల ఆభరణాలతో నిల్చొనివున్న 'శ్రీ మహావిష్ణువు'ను కనులార తిలకించింది.

'శ్రీ మహావిష్ణువు' "నక్కబావా! ఏమి నీకోరిక ఎందుకు నాకై యింత ఘోరంగా తపస్సు చేశావు! నీకు కావలసినదేమిటో కోరుకో!" అన్నాడు.

అందుకై నక్క "మహాప్రభూ! ఈ అడవిలో గల జంతుజాలములు అన్నీ నశించేటట్లుగా వరము యివ్వవలసినదిగా కోరుతున్నాను"

ఓ క్షణం 'శ్రీ మహావిష్ణువు'ను నక్కబావ విచిత్ర కోరిక ఆశ్చర్యపరిచింది.

తదుపరి అలానే - అంటూ 'వరం' యిచ్చి అక్కడి నుంచి అంతర్ధానమై పోయాడు 'శ్రీమహావిష్ణువు'.

ఆ తదుపరి నక్కగారు 'తపస్సు' నుండి లేచి అడవి మార్గంగా బయలుదేరి రాజుగారి ఆస్థానానికి వస్తూ దారిలో గుట్టలు గుట్టలుగా పడివున్న రకరకాల జంతువుల మృతకళేబరాలను చూస్తూ ఆశ్చర్యపడి పోయింది! తీరా రాజుగారి కొలువు చేరుకొనేసరి!

అచ్చట "సింహరాజు" సింహాసనంపై చచ్చిపడి వుంటాడు. సింహాన్ని తన రెండు చేతులతో ఓలాగు లాగింది క్రిందకు. సింహంరాజుతోపాటు సింహాసనముకూడా క్రిందకు దొర్లింది. ఆ తదుపరి సింహాసనం ను క్రిందనుండి పైకి తీసికొచ్చి అచ్చట వేసుకొని దర్జాగా, ఠీవిగా, కాలుమీద కాలువేసుకొని తీరుబడిగా కూర్చొని చుట్టు ప్రక్కల ప్రాంతాలను చూచుకొంది! ఎక్కడా ఓ బ్రతికిజీవే కనబడలా! 'నక్క బావ'కు మెరుపులాంటిది, మెదడుకు స్ఫురించింది.

అప్పటికి తాను తెలిసికొంది. జంతువులు వగైరా పక్షులులేని అడవి రాజ్యానికి తాను ఓ మహారాజు!

వికటాట్టహాసం చేస్తూ - సింహాసనం నుండి దిగి అడవి అంతా 'పిచ్చికుక్కలా' తిరిగింది! అన్ని జంతువులపై అధికారాన్ని ప్రదర్శించవలసిన మహారాజుకు జంతువులే కరువైనాయి. ఆ అడవిలో నక్కబావకు మతిపోయి నట్టయ్యింది. అడవి అంతా తిరిగి తిరిగి చివరకు పిచ్చి ఎక్కింది నక్క బావ. ఆహార పానీయాలు మానివేసి కృశించి, చిక్కి శల్యమైపోయి ప్రాణాలు విడిచింది!

తదుపరి 'శ్రీ మహావిష్ణు' ఆ అడవిపై ఓ చూపు చూశారు అంతే! తిరిగి అడవి అంతా జంతు జాలములతో నిండి కోలాహలంగా తయారైంది! నక్కబావ సిగ్గుపడ్డాడు.

తిరిగి "సింహంరాజు" అడవి రాజ్యానికి రాజైనాడు. అంచేత తారతమ్యాలు లేకుండా పదవులను కోరుకొనుట ప్రాణాలకే ముప్పు.

రచన : కీర్తిమూర్తి

పులిని చంపిన కాళి

రచన : 10. శైలజ

రాయవరం చిన్న పల్లెటూరు. చుట్టూ ఎటు చూసినా అడవి. రాయవరం బీద ఊరు కూడాను. ఆ ఊళ్ళో వాళ్ళల్లో చాలా మంది అడవికి వెళ్ళి కట్టెలు కొట్టుకుని ప్రక్కన అయిదారు కిలో మీటర్ల అవతల వుండే గ్రామాల్లో వాటిని అమ్మి, అలా సంపాదించిన సొమ్ముతో తినుబండారాలు అంటే బియ్యం, పప్పు, ఉప్పూ కొనుక్కుని సాయంత్రం దీపాలు పెట్టేలోపలే తిరిగి స్వంత వూరు చేరుకుంటూ వుంటారు.

రోజులు అలా జరుగుతునే వుండగా ఆ వూళ్ళో గేదెలు, ఆవులు, మేకలు మాయం అవడం మొదలయింది. గొడ్ల కొట్టాలు నెత్తురు మరకల్తో వుండడంతో ఏదో క్రూర జంతువు వాటిని ఎత్తుకుని పోయి చంపి తింటున్నదని గ్రామస్థులు నిర్ధారణకు వచ్చారు. వాళ్ళకు దగ్గర్లో పోలీసు స్టేషన్ గాని, అటవి శాఖ వారి కార్యాలయం గాని లేకపోవడంతో ఏం చేయాలో అర్థంకాని స్థితిలో పడ్డారు పాపం.

ఆ వూళ్ళో భీమారావు అనే ఒకాయన వున్నాడు. ఆయన మన దేశపు సైన్యంలో అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసి పించన్ తీసికొని కాలం గడుపుతున్నాడు. ఆయన భార్య, కాళి అనే పదేళ్ళ కుమార్తె వున్నారు. ఆయన అడపాదడపా పిట్టల్ని కొట్టడం మాత్రమే చేస్తుండేవాడు. ఆయనకు తుపాకీ లైసెన్స్ కూడా వుంది. వుత్త లైసెన్స్ మాత్రమే కాదు. తుపాకి గూడా వుంది.

పశువుల్ని ఎత్తు కెళ్ళుతున్నది ఒక పులి అని ఆయన ఆచూకి తెలుసుకున్నాడు. పులిని చంపడం ఎంత కష్టమో ఆయనకు తెలుసు. పులి చాలా దొంగ మృగం. చాటుగా మాటు వేసి దాన్ని ఎలా చంపాలో, అది కూడా అలా చాటుగా పొంచి వుండి ఎర మీదికి గాని, తన్ను చంపడానికి ప్రయత్నించే శత్రువు మీదకు గాని దూకి, పంజాతో చీల్చి, కోరల్తో గాయపరచి చంపి తింటుంది. గ్రామ ప్రజలు బాగా భయపడిపోయి కుటుంబాలతో సహా దూర గ్రామాలకు వెళ్ళి పోయారు. ఏహో ఒకటి రెండు కుటుంబాలు తప్ప.

భీమారావు దూర గ్రామం పోయి అక్కడి పోలీసు ఠాణాలో రాయవరం ఎలా నష్టపోతున్నది, ప్రజలు గ్రామం వదిలి పెట్టి పోతున్నది పోలీసుకు రిపోర్టు యిచ్చి వచ్చారు. మరి కొద్ది రోజుల్లోనే ఆ పులి అంతు చూస్తాం అని పోలీసు అధికారి హామీ యిచ్చారు. అప్పటికి రెండు మూడు రోజులు గడిచాయి. పులి దెబ్బ తింటూనే వుంది గ్రామం.

భీమారావుగారి అమ్మాయి అన్నది కదా వాళ్ళ డాడీతో "డాడీ! మీ దగ్గర తుపాకీ వుంది కదా? పులిని కాల్చి చంపితే మన వూళ్ళో వాళ్ళు హాయిగా వుంటారు కదా?"

"పులిని చంపడం చాలా కష్టమమ్మా! చాలా ప్రమాదంతో కూడిన పని" అని ఆ పాపతల్లి సముదాయించిది కూతురును.

"అయితే మనం గూడా వూరు వదిలి వెళదామా డాడీ?" అని అడిగింది కాళి. దాంతో భీమారావు ఆలోచనలో పడ్డాడు. తన కూతురు తనకంటే మంచిగా, గొప్పగా ఆలోచించింది. గ్రామాన్ని కాపాడడం కోసం తను ధైర్యంతో సాహసం చేయడం అవసరం అనిపించింది. ఇదివరలో తను పులులను వేటాడక పోయినప్పటికి తాను మంచి గురిగాడు. లక్ష్యాన్ని సూటిగా ఛేదించగలడు. సైన్యాధికార్లు తన గురికి మెచ్చుకొని యిచ్చిన ఎన్నో బహుమతులు వున్నాయి. ఒక నిర్ణయానికి వచ్చాడు.

మరురోజు రాత్రి తన యింటి వాకిటి ముందు పశువులు రెంటిని రాటకు కట్టి వుంచాడు భీమారావు. ఎందువల్లనంటే తను అడవిలోకి వెళ్ళి చెట్టుమీద మంచెకట్టుకుని, చెట్టు క్రింద ఎరగా మేకనో, గేదెనో కట్టి వేసి ఎంతో సేపు కాపలా కాయాలి. తన కోసం మాటు వేసారని పసి కట్టితే పులి ఆ ప్రక్కలకే రాదు. అలా అవసరమయితే కొన్ని రోజులు ఎదురు చూస్తుండాలి. గురి ఏ మాత్రం తేడా వచ్చినా దెబ్బ తిన్న పులి భయంకరమైన శత్రువుగా మారుతుంది. గ్రామంలో జంతువుల్నే కాదు మనుషుల్ని కూడ బ్రతకనీయదు. ఈ విషయాలన్నీ ఆయన పుస్తకాలు చదివి, షికారీల (అంటే వేటగాండ్రు) అనుభవాలు సేకరించి తెలుసుకున్న విషయాలు. ఆ రోజు ఉదయమే భీమారావు తుపాకీని శుభ్రంగా తుడిచి, దానిలో తూటాలు నింపాడు. తుపాకీని బాగా పరీక్ష చేసి మంచి స్థితి (కన్‌డిషన్) లో వుంచుకున్నాడు. ఆయన చేసే ప్రతిపనీ కాళి చూస్తూనే వుంది. ఎలా చేస్తున్నరో జాగ్రత్తగా పరిశీలనగా తెలుసుకుంది.

చీకటి పడింది. పులి వల్ల భయంతో భీమారావుగారి వెంట ఆయన భార్య, కాళీ కూడ వున్నారు. రాత్రి పది అయింది. హటాత్తుగా వాకిటి ముందట చప్పుడయింది. పశువులు గింజుకుని తాడు తెంపుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. గోల గోలగా భయం భయంగా మోర ఎత్తి అరుస్తున్నాయి. భీమారావుగారు కళ్ళు యింత చేసుకుని పరిశీలనగా చీకటిలోకి చూశారు. రెండు కళ్ళు పచ్చగా చీకట్లో మెరుస్తున్నాయి. రెండు కళ్ళను గమనించి గురి చేసి పులి భ్రూమధ్యంలో (అంటే రెండు కళ్ళ మధ్య భాగంలో) కి తూటా తగిలేట్లు ప్రేల్చాడు. ఆ తూటా తగిలీ తగలక ముందే పులి ఒక్క దూకుదూకి భీమారావుగారి మీద పడింది. కాస్త వెనకే వున్న భీమారావు భార్య భయంతో మూర్ఛ పడిపోయింది. కాళి పాపం ధైర్యంగానే తండ్రి పడి పోవడంతో తండ్రి మీకు పులి దూకడంతో ఏమి చెయ్యాలో ఒక్క క్షణం ఆలోచించింది. పడిపోయిన తండ్రి ప్రక్కనే వున్న తుపాకీ అందుకున్నది. ఆ మాత్రం చప్పిడికే పులి భీమారావు మీద నుండి తప్పుకుని కాళీ మీదకు పంజా విసురు తుండగానే, కాళి తుపాకీని ప్రేల్చింది. తుపాకీలో గుండు సరిగా పులి నోట్లో తగలడంతో, అంతకు ముందు భీమారావు ప్రేల్చిన గుండు నుదుట రెండు కళ్ళ మధ్య తగలడంతో, ఎగిరి వెనక్కి పడిపోయింది. పాపం కాళికి ఏం జరిగిందో తెలీదు. పులి తన మీద పడబోతున్నదనే భయంతో సొమ్మసిల్లి పడిపోయింది.

తుపాకీ చప్పుళ్ళకు పెద్ద పులి గాండ్రింపు విన్న చుట్టు ప్రక్కల జనం కొంతమంది పరుగెత్తుకుని వచ్చారు. స్పృహ కోల్పోయిన భీమారావు కుటుంబాన్ని చూచి చల్లని నీళ్ళు వారి ముఖాలపై చిలకరించారు. అంతా సుఖంగా వుండడం, పులి చచ్చి పడి వుండడంతో గ్రామ ప్రజలు ఎంతో ఆనంద పడ్డారు.

మరు రోజు పోలీసులు వచ్చారు. వారి వెంట జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గూడ వచ్చారు. విషయం అంతా తెలుసు కున్నారు. కాళి లాంటి ధైర్యస్తురాలు, సమయస్ఫూర్తి గల పిల్లను కన్నందుకు భీమారావును అభినందించారు.

ఆ ఏడు జనవరి 26 రిపబ్లిక్‌నాడు జిల్లా కలెక్టర్ ధైర్యబాల "కాళీ"ని అభినందిస్తూ బహుమతి ప్రదానం చేశారు. రాయవరం గ్రామస్తులంతా ఉషారుగా సంబరం చేసుకున్నారు. కాళీలా ధైర్యంగా వుండడం ఎంత మంచిది?

యువ ఉగాది

గత సంవత్సరానికి వీడ్కోలు. కొత్త సంవత్సరానికి స్వాగతం భారతదేశం అనేక మతాల కూడలి. ఈ దేశంలో చాలా మతాలు పుట్టి పెరిగాయి. మరియు ఇతర దేశాల నుండి కూడా మతాలు ఇక్కడకు వచ్చి స్థావరం ఏర్పరుచుకొన్నాయి. అందుచేతనే భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా చెప్పుకొంటున్నాము.

వివిధ మత భావనలు గల సద్గుణ సంపన్నులు, పెద్దలు తరచూ కలుసుకొని, చర్చించి పరస్పరావగాహన చేసుకోవటం వలన మత వ్యవస్థలతో సహానం సమన్వయం సాధ్యమైనది. విభిన్న మతముల మధ్య ఏ విధమైన సదవగాహన ఏర్పడినదో ఆ విధముగా జీవితములో విభిన్న రుచులు, కష్ట సుఖాలు, కలిమిలేముల మధ్య ఈ దేహానికి ఏ విధమైన సయోధ్యతో మనుగడ సాగించ గలుగుతున్నామో అదే విధముగా వివిధ మతముల మధ్య సదాభిప్రాయం. సాధ్యమగుచున్నది. అదేవిధంగా ఉగాది పండుగల ప్రాచుర్యం కూడ.

ఉగాది :

ఖగోళ గణిత శాస్త్రాన్ని అనుసరించి గుణించిన ఫలమే చైత్రమాస ఆరంభమే ఉగాది.

చంద్రుడు ఒక నక్షత్రం నుంచి మరొక నక్షత్రానికి చేసే సంచారాన్ని గుణించగా తెలుగు నెలలు ఏర్పడ్డాయి. చైత్రాది మాసాలు నక్షత్రాల పేరుతోనే వెలసినాయి.

ఉగాది దినం వర్తమాన సంవత్సరం లో తమ జీవితాన్ని నిర్ణయిస్తుందని, తెలుగు ప్రజల మనస్సులో నిండియున్న సత్యం. అందుకే కనీసం ఆ రోజైనా దైవచింతనతో అంటూ చాల హుషారుగా దైనందిన కార్యక్రమాలు నిర్వహించుకొంటారు.

ఉగాది రోజున పిల్లలు మొదలు వృద్ధుల వరకు అందరూ తెల్లవారు ఝామున లేచి తల అంటుకుని స్నానం చేసి. నూతన వస్త్రాలు ధరిస్తారు.

పెద్ద మనసు గల వారు వారి వారి విభవము కొలది బీదలకు అనుగుణంగా వస్త్రదానం చేస్తారు.

మిగతా. 1 4

పేజీ 13 నుండి

అలవాట్లు





భోజనానికి ముందు మామిడి, వేప పువ్వు బెల్లం, చింతపండు మొదలగు విభిన్న రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ప్రసాదంగా స్వీకరించుట పవిత్రమైన ఆచారంగా భావించి అందరికీ పంచిపెడతారు.

ఉగాది పచ్చడి తీసుకొన్న తరువాతనే ఇతర పిండివంటలను భుజిస్తారు.

ఉగాదినాడు సాయంత్రం పవిత్రమైన స్థలంలో పురోహితులు, జ్యోతిష్కులు, పంచాంగశ్రవణం చేసి సంవత్సరంలో జరిగే ఫలితాలను వినిపిస్తారు. తమ భవిష్యత్తు తెలుసుకోవడానికి చాలమంది ప్రజలు అత్యంత కుతూహలంతో, ఉత్సాహంతో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొంటారు.

తెలుగు ప్రజలు ఉగాది ప్రత్యేక విశిష్టత గల పర్వదినంగా భావించుతారు. ఆ రోజున తమ, తమ జీవితాలలో ఆశాజనకమైన నూతనాధ్యాయం, ఆరంభమవుతుందని వారి విశ్వాసం. నమ్మకం. ఉగాది పర్వదినాన అందరికీ మా శుభకామనలు.

రచన :పి. శ్రీవిద్య (మున్ని)

శుభాకాంక్షలతో......

*

శ్రీ లక్ష్మి సాయి


మెడికల్ & కూల్ డ్రింక్స్

చిల్లకల్లు

*

ప్రో. శ్రీ కూరపాటి నాగరాజు

కథలు - గాథలు



ఈ బొమ్మలో కనపడుతున్న ఆట మెక్సికోలోని అజ్‌టెక్స్‌లో బాగా ప్రసిద్ధి పొందిన క్రీడ, దీనిని వారు 'పటోల్లీ' అని పిలుస్తారు. ఈ ఆటకు మనదేశం లోని లూడో ఆటకు చాలా దగ్గరి పోలికలు రూపంలో అయితే వున్నాయి. స్పెయిన్‌వారు మనదేశానికి ఎన్నో శతాబ్దాల క్రిందట వచ్చినప్పుడు ఈ ఆటపట్ల ఎంతో వ్యామోహ పడ్డారు. ఆ వ్యామోహంతోనే వారు తిరిగా యూరప్ తరలి వెళ్ళేటప్పుడు ఈ ఆటను తమతోపాటు తీసుకు వెళ్ళి అందలం ఎక్కించారు. మన దేశంలో శతాబ్దాల క్రిందట ఎన్నెన్నో సంప్రదాయాలు, పద్ధతులు ఎల్లలు దాటి వెళ్ళి ఖండాతరాలలో పేర్లు మార్చుకొని విరాజిల్లుతున్నాయీనాడు.

- వికే



ఏనుగులకు ఎప్పుడైనా దంతాలపోటుగాని, కీళ్ళనొప్పులుగాని, ఇతర అనారోగ్యం ఏదయినా వచ్చినప్పుడు అవి చిరాకుతో, అసహనంతో పిచ్చిపిచ్చిగా గంతులేయడం ప్రారంభిస్తాయి. ఆ సమయంలో ఆ మత్తేభం మిగిలిన వాటి నుండి విడిపోయి, ఒంటరిగానే అడవినంతటినీ కలచివేస్తూ పరుగులు పెడుతుంది. అలా అలా వెర్రిగా పరుగెడుతూ పల్లెటూళ్ళలోకి ప్రవేశించి కొంపగూడులను నాశనం చేస్తుంది. ఇంకా, తోచీ తోచక పంటపొలాలను కూడా ధ్వంసం చేస్తుంది. దానినే మదించిన ఏనుగు అని [redacted] మత్తపుటేనుగు అంటే మంచి యువ్వనపు వయసు వచ్చిన ఏనుగు. ఈ రోజున [redacted] ఏనుగుల సంఖ్య నానాటికీ తగ్గిపోతుండటం దురదృష్టకరం.

- వికే



అమ్మ మాటలోన అనురాగమున్నది
అమ్మ చూపులోన హాయి కలదు
అమ్మ చేతిలోన అమృతమ్మె పుట్టును
అమ్మ మనసు వెన్న! ఆంధ్రబాల!

అమ్మ మనసులోని అచ్చమౌ ప్రేమయే
మల్లెపువ్వులోని తెల్లదనము!
అమ్మ అనగ ఎవరు? అవనికే దేవత!
అమ్మ మమత తీపి! ఆంధ్రబాల!

తల్లి మనసులోని చల్లని ప్రేమయే
చందమామలోని చల్లదనము !
తల్లికంటె గొప్ప ధరణిలో కనరాదు !
అమ్మమాట వినుము ! ఆంధ్రబాల !

- రఘురాజు

గేయకథ

గరు జాతి నేలని గుణపా

రచన : సుందర్

ముట్టిపొగరు నల్లకుక్క
మూతి పగిలి ఏడ్చింది
దెబ్బకు దయ్యం పారింది
చక చక లెంపలు వేస్కుంది.
పిల్లల్లారా! బుడతల్లారా!
విన్నారా ఈ బుల్లి కథ!
ముట్టి పొగరు నల్లకుక్క
"బ్లాకీ" అని పేరుగలది
తేర తిండి తినీ తినీ
వూరపందిలా బలిసెను.
తోటి జాతి పనికిరాదు
"సింహంతో నైనా సవాల్"
నా దెబ్బకు తిరుగులేదు
నాముందెవ్వరునిలవరు!
భౌమన్న కుక్కనెల్ల
పీకిపీకి తరిమేది.
బ్లాకీ పేరంటే హడల్
కుక్క జాతి మొత్తానికి.
ఆలోచనలో పడ్డాయ్
ఆ వూళ్ళో కుక్కలన్నీ.
బ్లాకీ పొగరడిచే
మార్గమెట్టులని వెదుకుచు.
ఎక్కడ విస్తరిపడ్డా
బ్లాకీ ఎగరేసుకు పోవును
ఏ కుండీ దగ్గరైన
బ్లాకీ వుంటే చాలును
జాతి కుక్కలన్నీ
పరుగో పరుగో పరుగు.
తిండి లేక బక్క చిక్కి
కుక్కలన్నీ ఏడుస్తుంటే
"బ్లాకీ" భౌ భౌ మంటూ
నవ్వుకుంటు తిరిగేది.
ఒక్క ముద్ద అన్నం
ఒక్క ముక్క మాంసం
దక్కించు కొనాలనుకునె
కుక్క పెట్టాల్సిందే దణ్ణం
"బ్లాకీ" సిలొంగదీయ
సాష్టాంగం ఒకటే మార్గం.
చూచాడొక తిమ్మయ్య
కుక్కల పిరికితనాన్ని
పాపం! అని జాలి చెంది
దెబ్బ తీయ బ్లాకీని

గ ఎత్తును వేసి
కుక్కల చెవులను వేసి
తిరిగ్గా పడుకున్న ది బ్లాకీ
దగ్గర చేరిన కుక్కలు
బ్లాకీ గొప్ప దనాన్ని
ఈ రీతిగ పొగడినాయి.
బ్లాకీ నీ బలమెంత?
బ్లాకీ శక్తి ఎంత?
బ్లాకీ దెబ్బకు సింహం
మైళ్ళ కొలది పారిపోవు
కానీ తిమ్మయ్య యిప్పుడు
ఛాలెంజ్ అని బ్లాకీపై
తొడగొట్టిన వైనం
చెపితే తంటా నీతో
"ఏమేమి? తిమ్మయ్యకు
అంతదమ్ము ఎటువచ్చెను?
సింహంగూడా చూస్తేనను
అడవిలోన దాగుండును.
కీచుపళ్ళ తిమ్మయ్యకు
ఒళ్ళు అంత బలిసిందా?
బోడికోతి తిమ్మయ్య
నన్నా ఎగతాళి సేయు?
ఏమిటి? అంటున్నది తమ్ముడు?


పంతులయ్య మేడ మీది
తిమ్మయ్యతో సాటిగ నిలచి
పై నుంచి గుభాలు మంటూ
వీధిలోకి దూకాలి.
గోడ తగులరాదుకదా
గీసుక పోనైనా కూడదు.
ఛాలెంజ్ అని పందెమేసి
తిమ్మయ్య పొగరును దించు.
శూరవీర బ్లాకీ
నీబలమెంతో చూపించుము.
"ఎక్కడుంది తిమ్మడు
దాని జిమ్మతీసి పారేస్తా
ఓడిస్తా! గట్టిగ ఝాడిస్తా
పందె మొడ్డి గెలిచి దాని
కోరలు వూడగ పెరుకుత"
మండి పడి వేసెను చిందులు
పన్నాగం పారిందని
కుక్కలు సంతసమందెను
పంతులు మేడ వద్దకు
బ్లాకీ పరుగెత్తుట చూచి
కుక్కలు చంకలు కొట్టి

మిగతా... 46 లో,



అలనాటి మహారాజులు, చక్రవర్తులు ధరించే కవచాలను, శిరస్త్రాణాలను తయారు చేయడానికి అపరిమితమైన ఖర్చు అయ్యేది. అంతేకాదు, ఎంతో కాలం పట్టేది. ఎంతో శ్రమ వుండేది. చాలా మంది రాజులకు మూడు కవచాలు మాత్రమే ఉండటం ఒక సంప్రదాయంగా చాలాకాలం నడిచింది. ఆ మూడింటిలో బరువు తక్కువగా వుండి ఘటిష్టమైనది యుద్ధరంగంలోకి, బాగా మందంగా వుండేది క్రీడారంగానికి, లతలతో చెక్కి, శోభాయమానంగా, కనుమిరుమిట్లు గొల్పేది విందు వినోదాలకు వాడుకొనేవారు. రాజ వంశానికి చెందినవారు, రాజాస్థాన ఉద్యోగులకు ఒకటి లేదా రెండు మాత్రమే కవచాలు వుండేవి. చక్రవర్తుల కవచాలు బంగారు, వెండి లోహాల తాపడంతో వుండేవి. ఛార్లెస్ ఫిఫ్త్ చక్రవర్తిగారికి మాత్రం 28 కవచాలు వున్నట్లు చెబుతారు. ఖర్చుకు ఏ మాత్రం వెనకాడకుండా ఎప్పటికప్పుడు కొత్త తరహాలో కవచాలను తయారు చేయించుకోవడం ఆయనగారికి మహా సరదా! కష్టపడి సంపాదించిన సొమ్ము కాదు గదా !

-



ఉగాది బాలల పిక్నిక్



బొమ్మ చూసిన తరువాత మీకు ఏమి అనిపిస్తుందో రాసి పంపండి. బాగున్న వాటిని ప్రచురిస్తాం. పాస్ పోర్ట్ ఫొటోతో మీ పూర్తి చిరునామా రాస్తూ తిరుగుటపా ఖర్చు క్రింద రు.1/- పోస్టల్ స్టాంపు పంపండి.

- సంపాదకుడు

తల్లులకు చిట్కాలు

★ మీ పిల్లలెవరైనా చర్మ వ్యాధులతో బాధపడుతుంటే - మంట పుట్టకుండా- వూరికే గోక్కోని మరింత చికాకు పడకుండా వుండేందుకు -

"కిరణం - భాస్కరం" - శ్రీ స్వామి గణపతి సచ్చిదానంద పాడిన కాసెట్ వినిపించండి. ఆ వోపిక లేనివారు ఆ పాట ఒకసారి విని అదే బాణీలో పిల్లలకు వినిపించండి. దురదలు గిరదలు హుష్ కాకి.

★ పిల్లల మెదడు బాగా ఎదగక పోయినా, మందంగా, వాపిగా వున్నా "జుం జుం దత్తా" స్వామీజీ పాట వినిపించండి. పిల్లలెంత హుషారుగా మారిపోతారో చూడండి.


★ నిత్యజీవితంలో గృహిణులకు ఉపయోగించే కొన్ని చిట్కాలను విజయవాడ రైతు శిక్షణ కేంద్రం అధికారులు తెలిపారు. వానాకాలంలో అగ్గిపుల్లలు చెమ్మగిల్లి వెలగకుండా పోతాయని, కాగా ఆ అగ్గిపెట్టెలో నాలుగైదు బియ్యపు గింజలు వేస్తే దివ్యంగా వెలుగుతాయని సూచించారు. జాడీలోగాని, కుండలో గాని ఉప్పు ఉంచితే నీరు ఊరుతుందని, అయితే ఉప్పు పోసే ముందు ఒక బ్లాటింగ్ పేపరు ముక్క వేస్తే ఉప్పు పొడిగా ఉంటుందని చెప్పారు. బంగాళాదుంపకోసి ఒక ముక్కతో పాత్రలను రుద్దితే మచ్చలు పడవని, తళతళలాడుతాయని పేర్కొన్నారు. బూజుపట్టినట్లుగా గొడుగు పై భాగం తెల్లగా ఉంటే లిక్విడ్ అమ్మోనియా రెండు చుక్కలు గోరువెచ్చని నీటిలో వేసి బ్రష్‌తో లేదా పాత వస్త్రంతో రుద్దితే కొత్తగొడుగులా మెరుస్తుంది. తడిసిన జోళ్లు కొయ్య బారతాయి. కాగా రెండు బొట్లు గ్లిసరిన్, ఆముదం వేసి రుద్దితే ఎప్పటిలా మెత్తబడతాయి. పాలు స్టౌ మీద కాచేటప్పుడు గిన్నె మూతకు గ్లిసరిన్ రాస్తే పొంగి కిందపడవు, స్టౌ పాడవదని చెప్పారు. వర్షంలో తడిసిన వస్త్రాలకు నల్లమరకలవుతుంటాయి. ఓ చెంచాడు ఆముదం వేసిన వెచ్చని నీటిలో నానబెట్టి సబ్బుతో ఉతికితే ఆ మచ్చలు పోతాయి. వెండి సామగ్రి తళతళలాడాలంటే వెడల్పాటి గిన్నెలో నీరుపోసి కొంచెం వాషింగ్ సోడావేసి ఆ సామగ్రిని దానిలో పడేసి సన్నసెగ మీద వేడెక్కనివ్వాలి. ముత్యాల నగలు

మెరుపు తగ్గితే ఊలుబట్ట ఆవమానెలో అద్ది తుడిస్తే ధగధగలాడుతాయి. తవుడు నానిన నీళ్ళలో రంగు వస్త్రాలు తడిపితే దానిరంగు ఇంకొక దానికి అంటదు. శాలువలు, ఉన్నివస్త్రాలను న్యూస్ పేపర్లలో చుట్టబెడితే రంగు మారవు, దుమ్ము పట్టవు. కూరలు తరిగే కత్తులు, కత్తిపీటల మీద మరకలు పోవాలంటే బంగాళదుంప ముక్కను నాము సుద్దలో ముంచి రుద్ది, తర్వాత చన్నీళ్ళలో కడిగివేయాలని సూచించారు.

సద్యరూపంలో సంఖ్యలు

1. ఒక్కడు దేవుడు
2. ఇద్దరు తల్లిదండ్రులు
3. మూడు లోకములు. స్వర్గ, భూతల, పాతాళాలు.
4. ఆవు పాదములు నాలుగు.
5. ఒకచేతికి వ్రేళ్ళు అయిదు.
6. రుచులు - తీపి పులుపు, చేదు, వగరు, కారం, ఉప్పు.
7. వారమునకు ఏడు దినములు.
8. దిశలు ఎనిమిది - తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, ఈశాన్యం, ఆగ్నేయం, నైఋతి, వాయవ్యం.
9. ధాన్యములు - నవధాన్యములు - వడ్లు, పెసలు, మినుములు, పసుపు, జొన్నలు, గోధుమలు, కందులు, శెనగలు, సజ్జలు తొమ్మిది.
10. హస్తములకు వ్రేళ్ళు రెండింటికి కలిపిన పది అవుతాయి కదా?

ప్రపంచంలో అతి పెద్ద రాతి నాణెం అయ్యబాబోయ్ ఎంత పెద్దదో!






నేషనల్ ఎడ్యుకేషనల్ మైనారిటీస్ సొసైటీ శ్రీమతి ఎస్. హేమలత, బి.ఏ. గారి అధ్యక్షతన పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను 1984 నుండి నిర్వహిస్తున్న ఉత్తమ సంస్థ. ప్రకాశం జిల్లా కంభం కేంద్ర కార్యాలయంగా పెట్టుకుని గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో చాలా చురుకుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదీ సంస్థ. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, బావులు, గొట్టపు బావులు, చేతి పంపుల ద్వారా త్రాగేనీరు, వాడుక నీరు వనరులను కల్పించడం, 50కి పైగా అనియత విద్యా కేంద్రాల నిర్వహణం, పాడి పశువుల పంపిణీ తదితర ప్రజా సంక్షేమ పథకాల రచన, నిర్వహణ ఈ సంస్థ నిరంతర కృషి . ఒక గ్రామంలో చేతి పంపును ప్రజలు వినియోగించడాన్ని పై ఫొటోలో చూడవచ్చు.

 -యువ ఉగాది ఏప్రియల్ 95.

కృష్ణా, గుంటూరు జిల్లాలోని బాలుర సంక్షేమ బోర్డు ఛైర్మన్‌గా విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు




డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు హోదాలో రెండేళ్ళపాటు ఈయన ఈ పదవిలో కొనసాగుతారు. స్థానిక సీతారాంపురంలోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహం ద్వారా ఈ బోర్డు కార్యకలాపాలు కొనసాగుతాయని డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 16 ఏళ్ళలోపు బాలురు, 18 ఏళ్ళ లోపు బాలికలు ఈ వెల్ఫేర్ బోర్డు పరిధిలోకి వస్తారని తెలిపారు. దిక్కు మొక్కు లేని, భిక్షాటన చేసే, వ్యభిచార గృహాల్లో ఉంటున్న పిల్లలు, తమ పిల్లలను అదుపు చేయలేని అనమర్థులైన తల్లిదండ్రుల పిల్లలు బోర్డు జాబితాలోకి వస్తారని, అటువంటి వారిని. నిర్లక్ష్యం చేసిన బాలుర కేసులను పరిష్కరించడానికి జువనైల్ వెల్ఫేర్ బోర్డుకు అధికారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బాలుర సంక్షేమ గృహానికి పంపే పిల్లలకు కేవలం వసతి, తిండి సౌకర్యం కల్పించడమే కాకుండా, వారి చదువు జీవనోపాధికి ఉపయోగపడే పనుల్లో శిక్షణ ఇస్తూ వారి గుణగణాలను, నైతిక విలువలను పెంపొందించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడమే బోర్డు ప్రధాన లక్ష్యమని తెలిపారు. న్యాయవాది వి.హజరత్తయ్య గుప్తా, వ్యాపారవేత్త జి.వి.ఎన్.ఆర్య, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి. రశ్మి తదితరులను బోర్డు సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

అడిగి తెలుసుకోవడానికి భయపడే వాడు, నేర్చుకోవడానికి సిగ్గు పడతాడు.

- పూర్వీకుడు

1. క్రీ.శ. 1000 చోళరాజుల కాలం నాటి నాణెం రాగితో తయారయింది. బరువు 6.82 గ్రాములు మాత్రమే.



2. ఒడయవర్లు పాలిస్తున్న కాలంలో మైసూరు రాష్ట్రంలో చలామణి అయిన రాగి నాణెం. బరువు 8.96 గ్రాములు.



4. మొగలు పాదుషా జహంగీర్ (క్రీ.శ.1605) నాటి వెండి నాణెం తేలు గుర్తు వున్నది. బరువు 9.79 గ్రాములు.



మైసూరును ఒడవర్లు పాలించినప్పటి (క్రీ.శ. 1834) రాగినాణెం. బరువు 8.97 గ్రాములు.



1995

JANUARY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

FEBRUARY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28				

MARCH

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

APRIL

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
30						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

MAY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

JUNE

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	

JULY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
30	31					1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

AUGUST

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

SEPTEMBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

OCTOBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

NOVEMBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

DECEMBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
31					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30



ఫోటో ఫీచర్

మా జంట ముందు
మీ రెంత? అవ్వెవ్వె !



చెమ్మ చెక్క చారడేసి మొగ్గ
అట్లు బోయంగ ఆరగించంగ
ముత్యాల చెమ్మచెక్క ముగ్గు లేయంగా



పోతూ, పెంటి జంట
కుర్రో కుర్రు

ఈద్‌ముబారక్





"ఆంధ్రబాల"క

శుభా

శ్రీమతి శా

ప్రిన్స్‌పాల్ : రామ

అకడమిక్ గుర్తింపు పొందినఆంధ్ర నాట్యాభ్యాసాని విశ్వవిద్యాలయం నిర్వహించే పరీక్షలకు అర్హులవడా నిర్ణీత సిలబస్ ప్రకారం బోధన, శిక్షణ లభించే సంవత్సరాల డిప్లమో కోర్సులకు మా వద్ద ప్రత్యేక :

ఆంధ్రనాట్యం సర్టిఫికేట్, డిప్లమో పరీక్షకు హా

ఆంధ్ర బాలలు ఈ సదవకాశాన్ని వినియోగించుకో

హెడ్ ఆఫీస్ :

ఇంటి నెంబరు : 60-18-9,
3వ లైన్, అశోక్ నగర్,
విజయవాడ - 520 010
ఫోన్ : 473626

మాచవరం
విజయవాడ - 520 001
ఫోన్ : 430154

మహా స్వాప్నికులు

– శ్రీవాసవ్య

ప్రతి ఘనకార్యం మొట్టమొదట ఎవరో ఒక మహనీయుడి ఆలోచనలలో పుట్టిన ఊహ మాత్రమే.

పడవను తయారుచేయడం గానీ, అచ్చు యంత్రాన్ని రూపొందించడం గాని, తొలి సారిగా విమానం గాలిలో ఎగరడం గాని, ఇవన్నీ మొట్టమొదట ఎవరో ఒకరి మనసులో కలిగిన భావాలు, ఊహా చిత్రాలు.

తొలి నాగరికతల కాలంలో కొత్త కొత్త విషయాలు, పనిముట్లు, ఇతర సౌకర్యాలకు వస్తువులు కనిపెట్టాలనే ఆలోచన గాని, ఆరాటం గాని లేదు. తర్వాత తర్వాత ఈ ఆరాటం పెరిగింది, ఆలోచనలు కలిగాయి. సుఖమయ జీవితాన్ని పొందాలని, పురోభివృద్ధిని సాధించాలని పట్టుదల పెరిగింది. ఈ పట్టుదలే మానవుడిని అన్వేషణలకు, పరిశోధనలకు పురిగొల్పింది, ప్రోత్సహించింది.

భవిష్యత్తు మీద దృష్టి కల మహనీయులు ప్రతి కాలంలోనూ వున్నారు. వారు ఎంతో ముందు చూపుతో ఆలోచించేవారు, నిర్ణయాలు చేసేవారు, ప్రయోజనకరమైన ఊహలు చూసేవారు 'వారిని స్వాప్నికులు' అని అనేవారు. మానవులు జీవితాన్ని, పరిసరాలను మరింత సుఖప్రదంగా మార్చుకోవాలన్న తహతహతో, దూర దృష్టితో కలలు కనేవారు. అవి పగటి కలలు కావు. వారు ఊహించిన స్వప్నాలు తర్వాత కాలంలో అనేకం నిజమయ్యాయి.

ప్రతి శతాబ్దంలోనూ మహాపురుషులు వున్నారు. తమ కాలంలో పరిస్థితులు ఎంత బాధాకరంగా నిరుత్సాహం కలిగించేవిగా వున్నా, వారు ఎంతో దృఢ విశ్వాసంతో, ఆశాభావంతో భవిష్యత్తు మీద కలలు కనేవారు. ప్రజల మనసులలో ఆశలను చిగురింపచేసేవారు. మరింత సుఖమయ జీవితానికి, ప్రశాంతమైన పరిస్థితులకు దారి చూపేవారు. ఆ మాదిరి స్వాప్నికులలో ముఖ్యమైన వారిని క్లుప్తంగా పరిచయం చేసుకుందాం.

భూలోక స్వర్గం 'ఉటోపియా'

అతిహీనమైన పరిస్థితులలో బ్రతుకుతూ, అత్యంత సుందరమైన ప్రపంచాన్ని గురించి కలలు కంటూ వుండే వారి ఆలోచనలను, భావాలను 'ఉటోపియన్' భావాలని అంటుంటారు.

యువ ఉగాది ఏప్రియల్ 95.

ఇంగ్లండులో సర్ థామస్ మోర్ అనే రచయిత 1516లో 'ఉటోపియా' అనే పుస్తకాన్ని రాసాడు. 'ఉటోపియా' అనేది అతడు తనలో తాను ఊహించిన సుందర ప్రపంచం. ఏ కష్టమూ, ఏ లోపమూ లేని లోకం అది. హాయిగా, ప్రశాంతంగా, ఏ సమస్యలు లేని ప్రపంచం అది 'ఉటోపియన్' భావాలు అనే మాట ఈ ఊహా ప్రపంచాన్ని ఉద్దేశించి వచ్చినదే.

సుదూర భవిష్యత్తులో ఎప్పుడో ఒకప్పుడు అటువంటి మంచి సమాజం ఏర్పడుతుందన్న ఆశతో థామస్ మోర్ ఆ ఊహా స్వర్గాన్ని తన గ్రంథంలో వివరిస్తూ రాసాడు. 480 సంవత్సరాలనాడు అతడు ఊహించి కలలుగన్న దానిలో చాలా వరకు నిజమయిందీనాడు. అయితే, అతడు చెప్పిన పద్ధతిలోనే కాకపోవచ్చు. తత్వవేత్తలు, మత ప్రవక్తలు కలలు కన్న ఇతర 'ఉటోపియాలు' మాత్రం కొన్ని సందర్భాలలో కలలుగానే మిగిలిపోయాయి.

ఏ నాటికి ఆనాడు ఇంతకంటే మంచి ప్రపంచాన్ని, జీవితాన్ని రూపొందించుకోవాలని భావించి కలలు, ఊహలు చేయకపోతే మనిషి కూడా మరో జంతువే అవుతాడు. మనకు ఊహ లేకపోయినా, ఆలోచన లేకపోయినా పురోభివృద్ధి వుండదు, ప్రగతి వుండదు, ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రదేశాలు, వస్తువులు, విషయాలు కనిపెట్టడం, నాగరికత పెరగడానికి ఎంతో అవకాశం కల్పిస్తూంది. అయితే, మనలో మనం ఒకరిపట్ల ఒకరం ఏ విధంగా ప్రవర్తిస్తున్నదీ, కూడా నాగరికతకు ఎంతో ముఖ్యం.

యుద్ధాన్ని నివారించి, శాంతిని స్థాపించి మానవ జాతుల మధ్య స్నేహాన్ని పెంచడానికి, అందుకుగాను అత్యుత్తమ రాజకీయ వ్యవస్థను రూపొందించాలని ఎన్నో దేశాలలో, ఎన్నో కాలాలలో ఎందరెందరో ఆలోచనాపరులు, మేధావులు ప్రయత్నించారు. తమ తమ భావాలను, ఊహలను, పథకాలను పుస్తకరూపంలో రాసారు. ఉపన్యాసాలలో వెల్లడించారు.

శతాబ్దాల నుండి సైంటిస్టులు కనిపెట్టిన అనేక యంత్రాలతో, పరికరాలతో మనం సుఖమయ జీవితాన్ని అనుభవిస్తున్నాం. నాగరికతకు ప్రశాంత జీవనానికి ఇవే ముఖ్యం కావు. దేశాల నడుమ యుద్ధాలు, కలహాలు లేని రోజునే మానవజాతి ఆనందంగా జీవితాలను సాగిస్తుంది. ఇందుకోసమే అత్యుత్తమ రాజకీయ వ్యవస్థ అవసరం. ఈ వ్యవస్థ కోసం 600 ఏళ్ళ క్రితం నుండే కొందరు ఆలోచనాపరులు

పథకాలను వేసారు. వాటిలో కొన్ని విషయాలు ఈనాటికీ ఆధునికంగా కనిపిస్తాయి. ఏనాడో, ఆ మాదిరి పథకాలు వెలువడినాయంటే మనకు ఆశ్చర్యంగా కూడా వుంటుంది. వాటలో కొన్నింటిని వరుసగా పరిశీలిద్దాం.

శాంతి తోరణం

పియరీడు బోయిస్ : రెండు వందల సంవత్సరాలు హోరా హోరీగా, క్షణం తీరిక లేకుండా 'పవిత్ర యుద్ధాలు' పేరుతో యూరప్ ఖండంలోని ప్రజలు విసుగెత్తి పోయిన కాలంలో పియరీడు బోయిస్ అనే మహానుభావుడు 'ఈ దరిద్రపు యుద్ధాలను అంతం చేయడానికి ఎవరో ఒకరు పూనుకోవలసిన అవసరం వుంది' అని భావించాడు. బాగా తీవ్రంగా ఆలోచించి 'యూరప్ శాంతి' పేరుతో ఒక పథకాన్ని వ్రాసాడు. ఆ పథకంలో 'వివిధ జాతుల మండలి' (COUNCIL OF NATIVES)అనేది ఒకటి ఏర్పాటు కావడం అత్యవసరమని చెప్పాడు. యుద్ధం ప్రారంభించడానికి ముందు శాంతి కావాలా? యుద్ధం కావాలా? అనే విషయాన్ని ప్రజల ఓటింగ్ ద్వారా తేల్చాలని కూడా తన పథకంలో సూచించాడు. దేశాల పరస్పర వివాదాలలో మధ్యవర్తిత్వానికిగాను ఒక అంతర్జాతీయ న్యాయస్థానం అవసరమని కూడా తేల్చి చెప్పాడు. మధ్యయుగంలో యూరప్ దేశాల మధ్య వచ్చే తగాదాలకు మధ్యవర్తిగా లేక న్యాయమూర్తిగా పోప్ వుండేవాడు. కాని, అంతకంటే మంచి పద్ధతిలో న్యాయమూర్తుల మండలి ఒక దానిని అంతర్జాతీయంగా నియమించడం మంచిదని బోయిస్ భావించాడు. ఈ పథకం ఈ రోజున ఎంత గొప్పగా అమలవుతున్నదీ మనకు తెలుసు. ఐక్య రాజ్యసమితి ఏర్పాటు, అంతర్జాతీయ న్యాయస్థానం అన్నీ వున్నాయీనాడు. ఎందుకూ పనికిరాని యుద్ధాలను మానివేయడం వలన పొదుపు అయ్యే ధనాన్ని ఆయా దేశాలలో మరిన్ని పాఠశాలలో, కళాశాలలో స్థాపించడానికి ఖర్చు పెట్టాలని కూడా బోయిస్ సూచించాడు. ఈ రోజున అణ్వాయుధాల తయారీని, నిల్వలను మానివేసి, దేశంలో అక్షరాస్యతను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పెంచాలన్నది ప్రపంచ దేశాలలో వినపడుతున్న ఆశయ నినాదం!

(వచ్చే సంచికలో భావ స్వాతంత్ర్యాన్ని గురించి ఎంతో గొప్పగా రాసిన డాంటే అలిఘిరీ గూర్చి తెలుసుకుందాం.)

ఇంటిని మించిన పాఠశాల లేదు.
తల్లితండ్రులను మించిన గురువులు లేరు.

-మహాత్మా గాంధీ

యువ ఉగాది సందర్భంగా "ఆంధ్రబాల" పాఠకులకు

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు



బోష్ మరియు లాంబ్

డీలర్లు

[illegible] లెన్సులకు

అధీకృత డీలర్లు

అన్ని రకముల పవర్ [illegible]

ఫ్రేములు సరసమైన ధరలకు

లభించు కళ్ళజోళ్ళ షాపు

[illegible]

సాకో ఆప్టికల్స్

విజయాటాకీస్ సమీపంలో, ఏలూరు రోడ్

విజయవాడ - 2, ఫోన్ : 431859

ఆరు భాషల్లో ఒకటే అర్థం

తెలుగులో ఓ!

'రా' అని మనం పిలుస్తామే. ఇలా పిలవడం అనేక భాషల్లో అనేక రకాలుగా అంటారు కద!

మన తెలుగులో ఒకే వాక్యంలో ఆరు భాషల్లో 'రా' అని పిలవడం ఎలా వుంటుందో చూపించవచ్చు.

"ఎ ఆవ్ రా బా వా?" అని ఈ వాక్యం అర్థం చూడండి.

'ఎ' మరాటీ భాషలో 'రా' అని అర్థం.

'ఆవ్' అంటే హిందీలో, ఉర్దూలో 'రా' అని పిలవడన్నమాట.

'రా' మన తెలుగులో రమ్మని కదా?

'బా' అంటే కన్నడంలో 'రా' అని పిలవడం.

'వా' అంటే అరవంలో 'రా' అనడమే.

ఇదండీ గమ్మత్తు

- టి. ఉదయ నాగశేష



ముద్దొచ్చే ప్రాయంలోనే ముచ్చటైన ప్రతిభతో 'కుంగ్-ఫూ' విద్యలో ముందంజ వేస్తోంది కరీంనగర్‌లోని బోయవాడకు చెందిన చిన్నారి ప్రత్యూష. నిండా రెండేళ్లయినా నిండని ఈ బుజ్జాయి షావోలిన్ కుంగ్-ఫూలో తాను ప్రదర్శించే పలు అంశాలతో అందరినీ ఆకట్టుకొంటోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పెరేడ్ గ్రౌండ్స్‌లో గత ఆగస్టు 15న జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో కుంగ్-ఫూలోని స్ట్రెచ్, అప్పర్ బ్లాక్, మంకీ, ఈగిల్, టైగర్ ఫంచ్, స్టాన్స్‌లా తదితర అంశాలలో ఆ పాప చూపిన ప్రతిభ వారందరి మన్ననలను అందుకొంది. ఏడో తరగతి విద్యార్థి అయిన అన్న పవన్‌ను అనుకరించి తానూ ఈ రంగంలో ఆసక్తి పెంచుకొందని, పాప అభిరుచిని గమనించి స్థానిక షావొలిన్ కుంగ్-ఫూ శిక్షణ సంస్థలో ప్రత్యూషను చేర్పించామని ఆమె తల్లిదండ్రులు వివరించారు. త్వరలో 'యెల్లో బెల్ట్' అందుకోనున్న ఈ పాప కుంగ్-ఫూలో మరింత ముందంజ వేయగలిగితే ముదావహం.

అమ్మ

రచన : పి. శ్రీలత (ప్రొ)

'జననీ జన్మ భూమిశ్చ' స్వర్గాదపి గరీయసి".

ఈ విశాల విశ్వమునందు అనంతకోటి జీవరాసులలో మానవ జన్మ మహోన్నత మైనది. అందునా మానవత్వములో వున్న త్యాగ గుణమునకు మించిన అమృతత్వము, అమరత్వము మరొకటి లేదు.

మాతృత్వమునందున్న మధురభావము, నవ్యభావము, దివ్యభావము, పవిత్ర భావము, మరి ఎందునా మనకు కానరాదు.

మిగిలిన జీవరాసులన్నీ తమయందున్న ఆత్మతత్వాన్ని గుర్తించలేవు. ఒక్క మానవుడు మాత్రం అట్టి సత్యాన్ని గుర్తించటానికి తగిన శక్తివంతుడై వున్నాడు. కనుకనే "జంతునాం-నరజన్మ దుర్లభం" మానవజన్మ చాలా దుర్లభమైనదని వేదములు ప్రభోధిస్తున్నవి.

ప్రపంచములో ఎక్కడాలేని అనుబంధం, ఆప్యాయత, గౌరవం "అమ్మ" అన్న పదానికి మన భారతీయ సంస్కృతిలో నిండి నిమిడికృతమైన మధురాతి మధురమైన అనుభూతి. అమృతమయం అమ్మ హృదయం. అపార కరుణా సముద్రం. దయానిలయం.

భూ దేవి అంత ఓర్పు, సాగరమంత సహనంతో తమ బిడ్డలను, ఎనలేని ఆదరణతో తీర్చిదిద్దుటలో మాతృమూర్తికి మించిన దైవం మరొకటి లేదు. మన పెద్దలు చెప్పిన ఆణిముత్యం లాంటి ఉదాహరణ.

"ధరణికి గిరి భారమా! గిరికి తరువు భారమా! తరువుకు కాయ భారమా! కనిపెంచే తల్లికి పిల్ల భారమా!

ఎండ అనక, వాన అనక, రేయనక, పగలనక, గనిలో, వనిలో, కార్ఖానాలలో పనిచేయుచు అక్కలు, చెల్లెళ్ళు మనుగడ సాగించుటకు వ్యవసాయ పని కూలినాలి చేయుటకు వెళ్ళు తల్లులు తమ బిడ్డను వడికి కట్టుకొని మరియు తట్టలలో పెట్టుకొని తలపై నిడుకొని పొట్టకూటికై సుదూర ప్రాంతాలకు నడచి వెళ్ళి అక్కడ తమ బిడ్డలను కటిక నేలపై పరుండబెట్టి, చెట్టుకు కట్టిన గుడ్డ ఊయలలో పరుండబెట్టి తమ బిడ్డలను చూచుకొంటూ రోజంతా రెక్కలు ముక్కలు చేసుకొని అలసి సొలసి ఎంతో భారంగా తిరుగు ప్రయాణ.

తమ బిడ్డలను అక్కున చేర్చుకొని ముద్దాడి, వడికి కట్టుకొని గూటికి చేరి వంట వార్చు చేసుకొని ఉన్న కలో గంజో తమ బిడ్డలకు పెట్టి చాలీ చాలని, మిగిలిన గంజి వగైరాలను వారు తిని తృప్తిగా కడుపారా నీరు త్రాగి అలసిన తమ శరీరాన్ని నిద్రకు ఉపక్ర మిస్తారు.

అలాగే మధ్య తరగతి తల్లులు తెల్లవారు ఝామున కోడికూతకు మేల్కొని గృహ కృత్యములలో నిమగ్నమై కనువు ఊడ్చుకొనటానికి ఉపక్రమించు సమయం లో మేల్కొంటున్న అలికిడికి చేసిన చప్పుళ్ళకు వడికి కట్టుకునే వీపున పడుకో బెట్టుకొనే బిడ్డల ఏడ్పును ఓదార్చుతూ పాటలతో లాలి పాటలతో పని సాగించుతూ వాకిలిలో కళ్ళాపు జల్లి ముంగిట ముగ్గులతో అలరించి మజ్జిగ చల్లకవ్వముతో చిలకరించి పాలు పితుకుతూ ఎంతో ఆనందంతో దిన చర్య ప్రారంభించు తల్లులను మనమెందరినో గ్రామసీమలలో చూస్తూ వుంటాము. వారే భారతీయ మహిళలు, గృహిణులు.

పశుపక్ష్యాదులు సయితం వారి వారి బిడ్డల ఎడల ఎనలేని దయ, ప్రేమ చూపుట మనము నిత్యము చూచుచున్న ప్రకృతి సిద్ధమైన సత్యం.

ఉదాహరణ: ఆవుదూడ సయితం తన తల్లి కనిపించకపోతే అంబా అని అరుస్తూ తల్లి కోసం తల్ల డిల్లుతుంది. వెంటనే తల్లి వచ్చి తన బిడ్డను అక్కున చేర్చుకొని బిడ్డ ఒడలల్లా నాలుకతో నిమురుతూ తన ఆప్యాయతను, అనురాగాన్ని వలక పోస్తున్నది.

చెట్లపై నివసించు పక్షులు సయితం తమ బిడ్డలకు మేత తెచ్చుటకు ఆకాశ మార్గంలో ఎగిరి పయనమై పోతూ ఒక్కసారి బిడ్డలను తనివి తీరా చూచుకొని తమ ధ్యాసంతా బిడ్డలపై ఉంచి తప్పని స్థితిలో బాధగా మేతకై తమ రెక్కలతో రివ్వున ఎగిరిపోయి ఆహారాన్ని తీసుకొని వచ్చి ఆ మేతను బిడ్డల నోటికి అందించుతూ ఎంతో ఆనందాన్ని పొందుతాయి.

కోతి సయితం తమ బిడ్డలను తన వడికి హత్తుకొని గట్టిగా కౌగిలించుకొని చెట్లపై దుముకుతూ ఆహారాన్ని సమకూర్చుకొని బిడ్డలకు కడుపారా అవే తినిపించును. కోతులు సయితం సహజీవనం గడుపుతూ గుంపులు గుంపులుగా, జట్లు జట్లుగా ఒక ప్రాంతంనుండి వేరొక ప్రాంతంకు జీవనోపాధికి వెళ్ళుట మనకందరికి తెలిసినదే.

కోడి ఎక్కడో ఆకాశ మార్గంలో విహరించు గ్రద్దవాటుకు పడకుండా తమ బిడ్డలను ఎంతో జాగ్రత్తగా తమ రెక్కల మాటున దాచుకుంటూ ఆహార అన్వేషణ చేసుకుంటూ పిల్లలను కాపాడుకొంటాయి.

మానవత్వములేని, తనయుడుడొకడు తల్లిపై అకారణంగా ఏదో నెంపం కల్పించు కొని కొట్టి నానా దుర్భాషలు ఆడి కోపంతో ఒళ్ళు తెలియని స్థితిలో వెళ్ళుచుండగా కాలికి ఏదో బలమైన దెబ్బ తగిలిన బాధతో "అమ్మో, అమ్మో" అని నేలపై ఒరిగి బాధపడుచు విలపిస్తున్నాడట. అప్పుడు ఆ పరమపావని, దయామయి, సద్గుణరాశి, తన బిడ్డ తనను పెట్టిన బాధను మరచి దయా గుణంతో కరుణతో వెంటనే వెళ్ళి బిడ్డను వడిలోకి తీసుకొని నాయనా! దెబ్బ తగిలినదా? అంటూ బాధపడుతూ బిడ్డను ఓదార్చినదట చూడండి! ఆంధ్ర బాలలారా! తల్లియొక్క ప్రేమమయమైన దయా హృదయమైన హృదయాన్ని.

నవమాసములు మోసి కని పెంచి ఎంతో లాలనగా పోషించిన తల్లికి మనమెంత సేవ చేసినప్పటికి ఆమె ఋణం తీర్చుకొన లేనిది. తీరనిది. కాన చిన్నారి చెల్లాయిలు, తమ్ముళ్ళు బాల బాలికలారా! విద్యార్థి, విద్యార్థినులారా!, యువకులారా! తల్లిదండ్రులను ప్రేమించండి, తల్లి ప్రేమకు పాత్రులు కండి. మంచిని పెంచి పెరిగి పెద్దవారై భారతమాతకు ముద్దు బిడ్డలుగా ఎదిగి జాతికి పురోభివృద్ధికి దేశ సౌభాగ్యానికి మానవ కళ్యాణికి కృషి చేసి పుడమి తల్లిని ధాత్రిలో మించినది లేనదని చాటి చెప్పండి. ప్రతిని పూనండి.

తల్లికి మించిన దైవం లేదు.




"ఆంధ్రబాల" యువ ఉగాది

ప్రథమ సంచిక విడుదల

సందర్భంగా

[illegible] పూర్వక



శుభాకాంక్షలు





ఎం.వి. రామారావు

బి.ఏ., బి.ఎల్., డి.పి.యం.

న్యాయవాది



స్టాండింగ్ కౌన్సిల్, వి.జి.టి., ఉడా.

ఇంటి నంబరు : 38-4-4, ఆశ్రమం ప్రక్కన,

మాంటిసోరి కళాశాల సమీపాన,

పున్నమ్మతోట, విజయవాడ - 520 010.

ఫోన్ : 481669

అనాధలంతా - అభాగ్యులంతా

చిన్నారుల చిరునవ్వులతో పసివాళ్ళ కేరింతలలతో పునీత మవుతున్న ధరిత్రి (భూమి) మనది. దురదృష్టవశాత్తు కోటాను కోట్ల పిల్లలు ఈనాడు తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు, ప్రభుత్వం వారి ఆలనా పాలనకు నోచుకోక అభాగులుగా అనాధలుగా అలమటిస్తున్నారు.

యుక్తాయుక్త విచక్షణ, నీతి నియమాలు దయాధర్మ దాక్షణ్యాలు, ప్రేమానురాగాలకు చోటు లేని, కరుడు కట్టిన, బండరాయి లాగా, హృదయం లేని నవ నాగరికతను నిర్మించుకుంటున్నాము. ఎంతో విజ్ఞానాభివృద్ధి పొందామని చెప్పుకొంటూ, హృదయ విదారకమైన, నీతి బాహ్యమైన, నవనాగరికత పేరుతో మానవత్వం లేని, దానవ సమాజం వైపు పయనిస్తున్నాము.

అనాదిగా మన సంస్కృతి పవిత్రమైనది. ఉత్తమమైనది మరియు నైతిక ధార్మిక, ధ్యాత్మిక సత్యరూపముగల భారతీయ ంస్కృతి మనది. నేడు కోటాను కోట్ల ల్లలు, తమ తల్లిదండ్రులెవరో తెలియక తల్లి లేని పిల్లలు కొందరు, తండ్రి లేని బాలలు మరికందరు ఆలనా. పాలనా లేక కొట్టు మిట్టాడుతూ కలుషితమైన, వాతావరణంలో ఫుట్‌పాత్‌లపైన, మురుగు కాల్వలకట్టలపైన రైల్వే స్టేషన్స్‌లలో, దీనాతి దీనంగా, అభాగ్యులుగా తిరుగాడుతూ, తినడానికి తిండిలేక తాగడానికి గంజి కరువై పారవేసిన ఎంగిలి విస్తళ్ళ కొరకు సందులలో, గొందులలో కుక్కలవలె, పందులవలె కొట్లాడుకొంటూ అభాగులుగా, అనాధలుగా, అనారోగ్యానికి గురి అయి చివరకు మృత్యువాత పడుచున్నట్లు మనకందరకు వార్తాపత్రికల ద్వారా తెలిసిన నగ్న సత్యం.

స్వార్థమే వీటన్నిటికి కారణము మరియు దేశంలోని కోటానుకోట్లు సంపద అంతా కొంతమంది చేతులలో కేంద్రీకృత మైనది.

ప్రపంచములో ఎక్కడాలేని సమష్టి కుటుంబ జీవనం, సంసారజీవనం, భార్యా భర్తల అనురాగ దాంపత్య జీవనం, వారి అన్యోన్యత అవ్యాజమైన ప్రేమా అనురాగాలలో పిల్లలను కనిపెంచుట వారి నైతిక బాధ్యత. మానసిక ఆనందం ఉల్లాసం,

తల్లిదండ్రుల అవ్యాజమైన కరుణా, దయ, ప్రేమ, వర్ణనాతీతం. వారి అనురాగం ఎంత మధురమైనదంటే (పాలు, మీగడ, పంచదార కన్నా మధురమైనది) మృదువైనది, అమృత తుల్యమైనది, ఇదే మన సంసారపు జీవన విధానపు విలువ. ఇంతటి విశిష్టమైన, సలక్షణము మన భారతీయులలో నిండి నిమిడీకృతమై ఉన్నది.

నేటి పరిస్థితి దాని భిన్నముగా ఉన్నట్లు బోధపడుచున్నది. దీనికి కారణము. సంసార జీవితంలో భార్యాభర్తల మధ్య, తల్లిదండ్రుల మధ్య సఖ్యత లోపించుట. అస్థిర దాంపత్య విధానమువలన, దాంపత్య జీవితము పై సదవగాహలోపించుట, అహంకారము, ఆడంబరాలు, వ్యష్టి భావన, స్వార్థ చింతన, సమష్టి భావన లోపించుట, వ్యక్తిగత ఆర్థిక విధానమువలన. స్త్రీకి సమాన హక్కులు అవసరమే. హక్కులు సాధించిన పిదప సమష్టి బాధ్యతలకు తిలోదాకాలు ఇచ్చి వాటిని విస్మరించుట వలన. దోపిడీ వ్యవస్థ యొక్క తోడ్పాటు అండ అన్నిటి కన్నా నైతికమైన, విలువలను బాధ్యతలను, విస్మరించుట వలన, వారి దాంపత్య జీవనం ఎంతో కాలం కొనసాగక పోవడం, స్త్రీకి మాతృ భావనపై సరమైన అవగాహన లోపించుట. అలనాటి సామాజికపు విలువల విస్మరించుట, పురుషులతో పనిలేకుండా జీవించగలమనే వారి ఆలోచనతో దాంపత్య జడివాన విహారంలో ప్రాప్తించిన ఫలాన్ని నవమాసములు మోసి, కనిపెంచుట హేయమైనదిగా భావించుట, అధునాతన విజ్ఞాన పరిజ్ఞానముతో కృత్రిమ పద్ధతుల ద్వారా సంసార జీవనాన్ని కొనసాగించుట, అవసరమనుకొన్నప్పుడు టెస్ట్ ట్యూబ్ బేబిని అధునాతన పద్ధతులద్వారా పొందవచ్చునని ఆలోచనలతో, తలంపుతో, యింకా అనేక కారణములవలన భార్యాభర్తలమధ్య, తల్లిదండ్రుల మధ్య సఖ్యత లోపించుట వలన పిల్లల సమస్యలు తల్లి గర్భం ధాల్చినప్పటి నుండి మొదలగుచున్నవి. నేడు శిశువులు పిల్లలు, తమ తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు, నోచుకోక వీధినిపడి అనాధలుగా, అభాగ్యులుగా, అల్లాడి అల్లాడి పరితపించుచూ మృత్యువుతో పోరాడి, చివరకు మృత్యువాత పడుచున్నారు కొందరు. మిగిలిన మరికొందరు అభాగ్యులను, సమాజంలోని స్వార్థపరులు, దోపిడీ వర్గం వారలను చేరదీసి, మహా

-మిగతా.... 59 లో

పేజీ 20 నుండి

హుషారుగ మొరిగినాయి.
తిమ్మడు మేడను ఎక్కి
దడాలున క్రిందకు దూకి
పరుగెత్తెను కొంత మేర.
బ్లాకీ రోషంతోడను
మేడపైకి చేరింది.
క్రిందకు చూడగ కళ్ళు
భైరులు గ్రమ్మినట్లుండెను.
అయినా దర్పం వదలక
దూకెను ఆ ఎత్తు నుంచి
క్రింద పడీ పడడంతో
భూమికి కరుచుకపోయెను.
దిమ్మ తిరిగి, స్పృహ పోయిన
బ్లాకీ స్థితిని చూచి
తోటి కుక్కలకే బాధ!
నక్కడాక్టరటు వచ్చి
బ్లాకీ దెబ్బలు చూచి
కట్లు కట్టె గాయాలకు.
వళ్ళు నొప్పిపుట్టి మూల్గె
బ్లాకీ జాలి పుట్టునట్లు మిగుల
తన బల మెంతో దానికి
తెలిసి వచ్చె. దిగులు హెచ్చె.
తోడివారు ఓదార్చిరి
కదలలేని బ్లాకీని
దెబ్బకు దయ్యం వదిలెను.
ముట్టె పొగరు బ్లాకీకి
జ్ఞానందానంత టదే వచ్చెను.
బుద్ధి వచ్చె బ్లాకీకి.
అప్పటి నుండీ బ్లాకీ
ముట్టె పొగరు ఎటు పోయెనో.
తోడి కుక్కలను గూడి
జాగ్రత్తగ బ్రతుకు చుండె.
ఛాలెంజిప్పుడు చేయదు.
తోటి వారి హింసంపదు.
కలిసి మెలసి జీవించెను.
కలతలేక సుఖపడెను.
కంచికి కథ పోయే ముందే
పిల్లలారా! తెలుసుకోండి
పొగరు బోతుదనం ఎపుడు
వంటి ఛీట వదలించును.
తాడి నెక్కు వాడుంటే
తలతన్నే వాడుండును.
కళ్ళు నెత్తి కెక్కినప్పుడు
బుద్ధి ఎంతో లోపించును
జ్ఞానము కావలెనంటే
వినయం ఎంతో ముఖ్యం.

పిల్లలకు ఏం తినిపించాలి?

పిల్లలకు ఏఏ పదార్థం ఎంత ఎంత యివ్వాలో తెలిసి వుండడం అవసరం. పిల్లలు ఆరోగ్యంగా పుష్టిగా వుంటే చూడచక్కగా వుంటారు కదా! ఈ దిగువ పట్టీ చూడండి. సమతుల్య ఆహారం ఎలా వుండాలో తెలుస్తుంది.

ఆహార పదార్థం	1–3 సం॥ల పిల్లలకు	4–6 సం॥ల పిల్లలకు	7–9 సం॥ల పిల్లలకు	10-12సం॥ల లోపు పిల్లలకు
బియ్యం	150 గ్రా.	200 గ్రా.	250 గ్రా.	300 గ్రా.
పప్పు ధాన్యాలు	50 గ్రా.	60 గ్రా.	70 గ్రా.	70 గ్రా.
ఆకుకూరలు -	50 గ్రా.	75 గ్రా.	75 గ్రా.	75 గ్రా.
కాయగూరలు	15 గ్రా.	25 గ్రా.	25 గ్రా.	40 గ్రా.
దుంపలు	15 గ్రా.	25 గ్రా.	25 గ్రా.	40 గ్రా.
పాలు	300 మి.లీ.	250 మి.లీ.	250 మి.లీ.	250 మి.లీ.
పండ్లు	50 గ్రా.	50 గ్రా.	50 గ్రా.	50 గ్రా.
క్రొవ్వు (నెయ్యి, నూనె మొ॥)	20 గ్రా.	25 గ్రా.	30 గ్రా.	35 గ్రా.
పంచదార లేక బెల్లం	30 గ్రా.	40 గ్రా.	50 గ్రా.	50 [illegible]



17వ శతాబ్దిలో మంచూరియా దేశ ప్రజలు చైనాను ఆక్రమించారు. చైనా వారు మంచూరియాకు లొంగిపోయిన గుర్తుగా చైనా ప్రజలు తమ జడలను సన్నగా, పొడవుగా వేసుకొని తీరాలని మంచూరియా శాసించింది. దాదాపు రెండు శతాబ్దాల కాలం పరిపాలించిన తరువాత 1911లో ఈ కట్టుబాటు క్రమక్రమంగా విడిపోయింది. అయినప్పటికీ ఎంతో కాలం సంప్రదాయంగా అలవాటుపడిన కొందరు చైనీయులు తమ కేశాలను సన్నగా, పొడవుగా అల్లిక వేసుకుంటుంటారు. నాగరికత పెరిగిన తర్వాత, ఈ దుష్ట సంప్రదాయాన్ని మానుకోనివారి జుట్టు కత్తిరించి వేయాలని కూడా కొంతమంది ఆధునికులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు.

- విశే




ప్రాచీన కాలపు పడవులు, ఓడలు ఎంతో మన్నికగా వుండేవి. ఆధునిక యంత్ర విజ్ఞానం లేకపోయినా, మానసిక విజ్ఞానంతో ఎన్నో వాళ్ళు నిర్మించేవారు. బ్రిటన్‌కు చెందిన హెచ్.ఎం.ఎస్. 'రాయల్ విలియమ్' యుద్ధనౌక 1719 నుంచి 1813 వరకు చాలా బ్రహ్మాండమైన చురుకుదనంతో పనిచేసింది. ట్రఫాల్గర్ యుద్ధకాలం నాటికి నెల్సన్ పడవ 'విక్టరీ' వయసు 40 సంవత్సరాలు. ఆనాటి నౌకలు, పడవలు దశాబ్దాల పాటు మన్నికగా వుండి పనిచేసాయంటే ఆశ్చర్యమే మరి! దీనివి ప్రస్తుతం బ్రిటన్‌లోని 'పోర్ట్స్ మౌత్' అనే మ్యూజియంలో భద్రపరిచారు.

మీకు నిజమైన మిత్రుడు మీ ధైర్యమే.

ఈ లోకానికి మంచితనాన్ని భరించే శక్తి లేదు. అందుకే సోక్రటీస్‌కు విషం యిచ్చి ఏసుక్రీస్తుకు శిలువ వేసి, గాంధీజీని కాల్చి చంపారు.

వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకున్న వాడే నిజమైన తెలివి గలవాడు.



కోలోన్ కేధ్రడ్రల్ (క్రైస్తవుల చర్చి)ను నిర్మించడానికి దాదాపు 600 సంవత్సరాలు పట్టిందంటే నమ్మబుద్ధి కావడం లేదా? ఈ కట్టడ నిర్మాణం 1245లో ప్రారంభమైంది. ఎందువలనో ఆగిపోయింది. తిరిగి మరోసారి 1322లో నిర్మాణాన్ని కొనసాగించారు. తరువాత పునర్నిర్మాణ కార్యక్రమంలో కొంతకాలం సాగిన తరువాత కుంటుపడింది. ఈసారి ఏకంగా 200 సంవత్సరాలు దీని అతీగతి ఎవరూ పట్టించుకోకపోవడంతో జరిగిన నిర్మాణమంతా సర్వనాశనమైపోయింది. తిరిగి కట్టడపు పనులను నెమ్మది నెమ్మదిగా చేపట్టి ఎట్టకేలకు 1880 నాటికి పూర్తి చేసారు. దీని ఎత్తు 156 మీటర్లు.

- రజే

చిన్నమాట

నాణాలు పోగుచేయడం ఒక 'హాబి' (సరదా) కొంతమందికి. నాణాల నుండి చరిత్రకు కావలసిన ఆధారాలు సేకరించవచ్చు.

మాకందిన కొన్ని నాణాల ఫోటోలు వేసాము. ఎవరైన సరదా వున్నవారు వారి దగ్గర వున్న అపురూప నాణాలు, నోట్ల ఫొటోలు వాటిని గురించిన వివరాలతోసహా వ్రాస్తే ప్రచురిస్తాం.

వీటిని పంపేవారు పూర్తి చిరునామా, వీలైతే చిన్న లేదా పాస్‌పోర్ట్ ఫొటో పంపితే ప్రచురించగలం.

సంపాదకులు

శాంతి లేని వానికి సుఖము లేదు.
సుఖము లేని వానికి జ్ఞానం రాదు
మంచిగా జీవించడం కన్నా వేరే తపస్సు లేదు.
మీలో ఎన్ని మంచి గుణాలున్నా, ధైర్యము,
ప్రేమ ఈ రెండు లేకపోతే రాణించలేరు



పంచదార చిలకలు మనందరికీ తెలుసు. తియ్య తియ్యగా తింటాం. జంతువులు, మనుష్యులు, పక్షుల ఆకారాలలో తయారైన బిస్కెట్లు మనం, మన పిల్లలు సరదాగా తింటూనే వుంటాం. అయితే కాయలు, పండ్లు, కూరగాయల్తో చేసిన ఈ కోడి ఎంత బావుందో? ఇంత చక్కగా వున్న డిష్‌ను పిల్లలూ ఎగబడి తింటారు కదూ! ఇలా పండ్లు కాయగూరల్తో రకరకాల బొమ్మలు తయారు చేయడంలో సిద్ధహస్తుడు, హైదరాబాద్‌కు చెందిన ఎన్.సుధాకర్. ఈయన తినుబండారాల తయారీలో ప్రపంచ ఖ్యాతి ఆర్జించినవాడు. ఈయన్ని గురించి మరొకసారి చెప్పుకుందామా? "కోడిగాని కోడి పకోడి" అని సామెత. శాఖాహారులకు ఈ కోడి కనులవిందుగా వుండి, తినడానికి రుచిగా వుంటుంది.

ఇలా కాయగూరల్ని పండ్లని పలు రకాలుగా, ఆకారాలుగా తయారు చేయడాన్ని "కార్వింగ్" అంటారు. పిల్లలూ మీరు సరదాగా ప్రయత్నించండి.



రాము : ఒరే నీ కొత్త గొడుక్కు చిల్లి పెట్టావెందుకురా?

సోము : వానలో తడవకుండానే వాన ఆగిందో లేదో చూడ్డానికోయ్.

టీచర్ : హోంవర్క్‌లో యిన్ని తప్పులేంటిరా బడుద్దాయ్? నువ్వొక్కడివి ఇన్ని తప్పులా?

పిడుగు: అన్ని నా తప్పులు కావు టీచర్. మా నాన్న, అమ్మ, అన్నయ్యలిద్దరూ. నేను అందరం కలిసి చేసినవే.

పెద్దల సుద్దులు

"జన్మభూమి కంటె స్వర్గంబు వేరేది?
మాతృభాష కంటె మధుర మేది?
కన్నతల్లి కంటె ఘనదైవమింకేది?
తెలియుమయ్య నీవు తెలుగు బిడ్డ! - నార్ల చిరంజీవి "తెలుగుపూలు" నుండి

2. "బడికి వేళకేగి పాఠాలు వల్లించి
కొత్తవాని నేర్చుకొనగవలయు
క్రమము తప్పకుండ శ్రమజేసితేనియు
వృద్ధి పొందగలవు ముద్దుపాప ! - కవిరావు "ముద్దు పాప" నుండి

3. "తెలుగు వాడివి నీవు, తెలుగు దేశమునీది
తేనెలొలుకు పలుకు తెలుగు నీది
తెలిసి మెలగవలయు తెలుగు జాతి చరిత్ర
తెలిసికొనుము నీవు తెలుగుబాల" - రెడ్డి రాఘవయ్య "బాల నీతుల

సేకరణ : వల్లూరు సౌమ్య, బాప

పిల్లలు చదువవలసిన విజ్ఞాన సాహిత్యం

సేకరణ : వల్లూరు శ్రీనివాస తేజ, బాప

తెలుగులో పిల్లల కోసం వెలువడిన విజ్ఞాన శాస్త్ర గ్రంధాల్లో చాలా భాగం "ఆకాశా నికి సంబంధించినవే. పిల్లలూ! క్రింద కొన్ని పుస్తకాల జాబితా యిచ్చాం. ఖాళీగ వున్నప్పుడు లైబ్రరీకి వెళ్ళి లేకపోతే స్వంతంగా కొని పుస్తకాలు చదవండి. ఎన పంగతులు తెలుస్తాయి.

1. ఇందిరకు లేఖలు - పండిత జవహర్‌లాల్ నెహ్రూ
2. "విశ్వసాహిత్యం" - ఏ.వి.ఎస్. రామారావ
3. "అంతరిక్ష యానం" - ఏ.వి.ఎస్. రామారావ
4. "సూర్య కుటుంబం" - ఏ.వి.ఎస్. రామారావ
5. "చంద్రుని కథ" - వసంతరావు వెంకటరావ


విన్నారా? ప్రొటీన్ల గురించి

శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేవి ప్రొటీన్లు అందువల్ల పిల్లలు ఎక్కువగా ప్రొటీన్లు తీసికొవాలి. అంటే ప్రొటీన్లు వుండే పదార్థాలను తీసికోవడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలి.

ఏ పదార్థంలో ఎంత మేరకు ప్రొటీన్లు వున్నాయో తెలుసుకుందామా?

కోడిగ్రుడ్డు	– 13 శాతం
పాలు	– 3.5 శాతం
మాంసము, చేపలు	– 20 శాతం
మొక్కజొన్న	– 11 శాతం
పాలిష్ బియ్యం	– 7 శాతం
గోధుమలు	– 12 శాతం
పప్పు ధాన్యాలు	– 25 శాతం
(కందులు, మినుములు, పెసలు, సెనగలు మొదలగునవి)	
వేరుశెనగ	– 27 శాతం
వేరుశనగ చెక్క	– 40 శాతం
సోయా చిక్కుళ్ళు	– 40 శాతం
కొబ్బరి	– 4.5 శాతం
చెక్క	– 24 శాతం

బ్రహ్మలింగేశ్వర స్వామి



బ్రహ్మదేవునికి శాపకారణంగా భూలోకంలో పూజలు జరగవన్న వృత్తాంతం అందరికీ తెలిసినదే. అకారణంగా భూలోకంలో బ్రహ్మదేవుడికి గుడిలేకుండా పోయింది. అయితే గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామంలోని ఒక కోనేరులో బ్రహ్మదేవుని గుడి ఉన్నది. నాలుగు ముఖాలతో తలపై శివలింగాకారం ఉండటం వలన చతుర్ముఖ బ్రహ్మలింగేశ్వరస్వామిగా పిలవబడుతూ, ధూప, దీప, నైవేద్యాలు అందుకుంటున్న ఈ బ్రహ్మదేవాలయం అరుదైనది.

" పిల్లల కోసం పాటలు రాయడమంటే సామాన్యమైన పనికాదు. మహాకవి కావడం దాని కన్నా సులువు.

- గుడిపాటి వెంకటచలం



సందర్భంగా

బాల కు

హార్దిక శుభాకాంక్షలు



ఎస్. వెంకటేశ్వరరాజు (ముత్యాలరాజు)

డోర్ నెం. 2-2-482, హనుమాన్ గుడి దగ్గర

అంబరుపేట, హైదరాబాద్ - 500 013

మేధస్సు ఒక్కరి సొత్తు కాదు

జ్ఞాపకశక్తి పెంచుకోడానికి హిప్నాటిజం ఒక మంచి మార్గమని యిటీవల బహుళ ప్రచారం జరుగుతున్నది. తన్నుతాను హిప్నటైజ్ చేసుకోవడం, లేదా అనుభజ్ఞుల హిప్నటిజంకు లోబడి జ్ఞాపకశక్తి పెంచుకోడానికి శిక్షణ సంస్థలు గూడ వెలిశాయి వాడ వాడ. మానసిక శాస్త్రం చదివిన చాలమంది డాక్టర్లు, నిపుణులు ఈ సంస్థలు నడుపుతున్నారు.

మనో నిగ్రహం ద్వార, చిత్తవృత్తి నిరోధం ద్వారా కొంతలో కొంత జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేసుకోవచ్చు. అనాదిగా మనదేశంలో ఏ పద్ధతుల్లో ఈ ప్రక్రియ సాధించారో గాని, సంస్కృత పండితులు అవధానాల ద్వారా ఈ ధారణ ప్రదర్శనలు యివ్వడం మనం వింటూనే వున్నాం. ఏకసంధా గ్రాహులు, ద్విసంధా గ్రాహులు, అష్టావధాన, శతావధాన, సహస్రవధాన ప్రవీణులు మనకు ఈ అధునాతన యుగంలో గూడ తగులుతూనే వున్నారు. అయితే వీరంతా తాము ఎలా చేస్తున్నామో వివరించరు. లేదా వివరించే శక్తి, లేదా యిష్టం లేకపోయిన వారు కావచ్చు. ప్రతి ప్రదర్శనకూ ఒక ప్రణాళిక అంటూ వుంటుంది. ప్రణాళిక మనకు బయటకు అగుపించేది వేరు. సమయోచిత ప్రజ్ఞ ప్రదర్శించడానికి పాండిత్యం, చురుకుదనం సరిపోతుంది. కాని కొన్ని గంటల క్రింద తేదీ మొదలుపెట్టి, అప్పుడో చ [illegible] అప్పుడో మాట చెపుతూ, [illegible] తిధి వారము [illegible] దా మధ్యలో అప్రస్తుత ప్రశంస చేసే వ్యక్తి మనోనిగ్రహాన్ని చెల్లాచెదురు చేస్తుంటే, జ్ఞాపకం పెట్టుకుని యధాతధంగా తిరిగి చెప్పడం అవధాన విద్యలో ధారణ అంటారు. ఈ ధారణ నిలిస్తే అవధాని విజయుడవుతాడు. లేకుంటే నవ్వుల పాలవుతాడు.



మనకు చరిత్రకు అందినంత మటుకు జగన్నాధ పండిత రాయలు అనే అలంకార శాస్త్ర పండితుడు ఏకసంతాగ్రాహి. గొప్ప ధారణా శక్తిగలవాడు తనకు రాని భాషనైనా ఒక సారి వింటే, వందల పేజీలైనా తిరిగి వప్పగించడం, తల్లక్రిందులుగా వల్లించడం, మధ్యలో కొన్ని పంక్తులు తీసేసి మిగిలినవి చెప్పమంటే 'తూ.చ' తప్పకుండా వల్లించగలగడం ఈయన ప్రత్యేకత. ఢిల్లీ నవాబు ముందట తన శక్తిని ప్రదర్శించి, ఆయన కుమార్తెనే పరిణయమాడిన దిట్ట. తరువాతి కాలంలో సంస్కృతంలో అనేకమంది అవధానాలు చేశారు. తెలుగులో శ్రీ తిరుపతి వేంకటేశ్వర ద్వయం అవధాన విద్యకు దాదాపు ఆద్యులుగా నిలచి, మార్గదర్శులై అనంతరం కాలంలో వేలాది అవధానులు తయారవడానికి కారణ భూతులైనారు. తెలుగులో అవధానం అటుంచి,

రకాల అవధానాలు, గణితావ ధానం లాంటివి విశేష ప్రక్రియలు, చిత్ర కళావధానం లాంటి సరదా ప్రయోగాలు చాలా జరిగాయి.

ఇదంతా ఎందుకు చెపుతున్నామంటే "పూవు పుట్టగానే పరిమళించును" అనే ఆర్యోక్తిలో కొంతైనా నిజముందని చెప్పడానికి మాత్రమే. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ద్విసంతాగ్రాహి అని, శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు ఏకసంతా గ్రాహి అని, శ్రీమాన్ మాడ భాషి వెంకటాచార్యులు కూడ ఏకసంతా గ్రాహి అని చాలామంది తెలుగువారికే తెలియదని మాకు తెలుసు.

వాటికంటే విచిత్రం ప్రకాశం జిల్లాకు చెందిన కరవది రామశాస్త్రి వుత్త పిచ్చివానిగా జనం భావించిన ఒకానొక పేద బ్రాహ్మణుడు మరో రకం విద్య ప్రదర్శించేవారు. చెట్టుమండ అంటే ఆకులతో కూడిన కొమ్మ త్రుంచి ఆయన ముందు పడవేస్తే-మండను చేత్తో పట్టుకుని గుండ్రంగా త్రిప్పి చూసి, ఈ మండలో ఇన్ని ఆకులు వున్నాయి, ఇన్ని రెమ్మలు వున్నాయి, ఈ ఆకుల్లో మొత్తం ఇన్ని ఈనెలు వున్నాయి అని ఖచ్చితంగా లెక్క చెప్పేవారు. భోజనం చేయడానికి మూడుపాకుల విస్తరివేస్తే ఆ విస్తరి ఆకుమడత ఒకసారిచేతితో తడిమి యందులో యిన్ని కుట్లు వున్నాయని కరెక్టుగా చెప్పేవారు. చిన్న రాతిబెడ్డ చేతితో పట్టుకుని తూచినట్లు ఎగురవేసి పట్టుకుని, బావిలో గాని, చెరుకులోగాని గిరవాటు వేసి యిన్ని గజాలులోతు అని కొలిచినట్లు చెప్పేవారు. కాని, ఆయనకు ఈ విద్య ఎలా పట్టుబడిందో చెప్పలేకపోయేవారు. పైగా తను మరొకరికి ఆ విద్యలో శిక్షణ యివ్వలేక పోయారు. ఈ స్థితికి విరుద్ధంగా చర్ల బ్రహ్మయ్యశాస్త్రి గారు, తరుపతి కవులు అవధాన విద్యలో పలువురు శిష్యప్రశిష్య గణాన్ని తయారుచేశారు. ఇదంతా గత చరిత్ర కాకపోయినా, గత చరిత్రలాటిదే. బాల మేధావుల ప్రతిభ.

కలకత్తాలో ఆరేళ్ళ చిన్నారి మౌసమీ చటర్జీ పరమాణ పదార్థ విజ్ఞానం మీద పరిణిత ప్రజ్ఞావంతురాలిగా మాట్లాడగలిగేది. అంతర్జాతీయ రాజకీయాల మీద అనర్గళంగా ఉపన్యసించేది. చిక్కు లెక్కల్ని సులభంగా విడతీసేది. భారత రాజ్యాంగంలోని పలు అధ్యాయాల మీద, అంశాల మీద చక్కగా వాటిని ఉటంకిస్తూ వ్యాఖ్యానించేది. విజయవాడలో డి. వెంకటేశ్వర్లు, జాంనగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ మెహతా , పూనే ముద్దుబిడ్డ వై.వి.ఘుర్పురే ఈ కోవవాళ్ళే. పోతే ప్రపంచ ప్రసిద్ధిపొందిన లెక్కల రాణి, "మానవ కంప్యూటర్" శ్రీమతి శకుంతలా దేవి భారతీయ మేధావులే. వీళ్ళంతా పసివారుగానే ప్రతిభ వెల్లడించిన ప్రజ్ఞా దురంధరులు.

ఇటలీకి చెందిన జాక్విస్ ఇనౌడే, జర్మనీకి చెందిన జాన్, డేసి, అమెరికా బాలపౌరుడు టామ్‌ఫుల్లర్, ఆంగ్లేయుడు జెడియా బక్స్టన్ వీరంతా బాల మేధావులుగా ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచారు.

యువతరానికి చెందిన వాళ్ళల్లోనూ అత్యంత మేధావులున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మనదేశ పౌరుడు 32 ఏళ్ళ రాజన్ శ్రీనివాసన్ మహదేవన్ చిక్కు లెక్కలు పరిష్కరించడం లోనూ, ఎన్ని సంఖ్యలిచ్చినా మరచిపోకుండా వప్పగించడం లోనూ అమెరికా దృష్టిని ఆకర్షించాడు. విచిత్ర మేమంటే అతడు లెక్కల విద్యార్థికాదు. మానసిక శాస్త్రంలో డాక్టరేట్ కోసం తయారవుతున్న విద్యార్థి. అమెరికా కాన్సాస్ విశ్వవిద్యాలయంలో పరిశోధన సాగిస్తున్న విద్యార్థి. నాలుగు విభిన్న బ్లాకుల్లో యిచ్చిన 49 సంఖ్యలను

అతడికి 23 ఏళ్ల వయస్సప్పుడు ఒక స్నేహితుడు ఇచ్చాడు. దాన్ని అప్పుడే కాక ఇప్పటికీ ఏమాత్రం బీరుపోకుండా తిరిగి వప్పగించగల మేధావి. అయితే అతను లెక్కల్లో చాలా సాధారణమైన విద్యార్థి. అతడు మానసిక విశ్లేషణ ద్వారా తనకూ, ఇతరులకూ గూడ జ్ఞాపకశక్తి ధారణ ఎలా నిలుస్తుందో పరిశోధించడం కోసమే కాన్సాస్ విశ్వ విద్యాలయంలో పరిశోధన ప్రారంభించాడు. అమెరికా మానసిక ఆరోగ్య సంస్థవారు శ్రీ రాజన్ 3 ఏళ్లపరిశోధన కోసం 57 వేల డాలర్లు మంజూరు చేసింది.

4 సంవత్సరాల చైనా బాలుడు ఝుపాన్ గుర్ వెయ్యిలోగా ఎన్ని అంకెలైనా కూడిక, తీసివేతలను కళ్ళు మూసుకుని నోటితోనే చెప్పగలడు. అన్నీ సరైన సమాధానలే. అప్పటికింకా అతడు బళ్లో చేరనేలేదు. లెక్కల్లో అతడి ప్రతిభ అంతగా ప్రకాసిస్తున్నా, మిగిలిన అన్ని రంగాల్లో వుత్త బుద్ధావతారం మాత్రమేనని అతడి తల్లిదండ్రులు చెపుతున్నారు.

సంఖ్యల సంగతి అలా వుంచి, మాటలు గుర్తుంచుకోవడంలో కెన్యాలో ఓ 14 సంవత్సరాల మేధావి కెన్యా ప్రభుత్వం వాయిస్ కెన్యా శీర్షిక క్రింద 15 నిమిషాలపాటు ప్రసారం చేసిన కిష్ హ్లీ బులెటిక్ మొత్తాన్ని ఆమూలాగ్రంగా తిరిగి వప్పచెప్పడం ఆశ్చర్యకర విశేషం. ఒక్క అక్షరంగాని, పదంగాని తప్పి పోలేదంటే అంతకంటే చెప్పకోదగినదేముంటుంది.

మరో గమ్మత్. మాటల్ని వినీవినగానే తల్లక్రిందులుగా సెకండ్లలోనే తిరిగి చెప్పగలగడం విశేషం. 45 అక్షరాల వాక్యాన్ని గబగబా తల్లక్రిందులుగా చెప్పగలిగిన హేమంత్ కేశవ్ ధోత్రే 26 సంవత్సరాల పూనా నివాసి. అతడు ప్రధమంగా చెప్పినమాట ఊపరితిత్తులకు సంబంధించిన ఒక వ్యాధి పేరు. 32 క్షరాల మాటను అతడు అలాగే చెప్పగలిగాడు. తన మేనళ్ళులకు పాఠాలు చెపుతున్న సందర్భంలో తన శక్తిని తాను గుర్తించగలిగాడు అని తెలియవచ్చింది.

9 సంవత్సరాల అమెరికన్ బాలుడు, సైరకస్ బాలపౌరుడు, స్టీఫెన్ పావెల్సన్ బైబిల్‌లోని అన్ని అధ్యాయాలను తూచ తప్పకుండా తిరిగి చెప్పగలిగేవాడు. ఇలియడ్‌లో 21 లైన్లను అతడికి టీచర్ పాఠంగా చెప్పారు. ఒక్క గంటలోనే ఆ 21ని అతడు తిరిగి చెప్పగలిగాడు. 1988లో గూడ అతడు ఇలియడ్‌లోని మొత్తం 22 లైన్లు జ్ఞాపకంలో వుంచుకోగలిగాడు.

విజయవాడ మేధావి

విజయవాడకు చెందిన డి. వెంకటేశ్వర్లు విషయం ప్రస్తావించుకుందాం. కేరళ ఎన్నికలపై విశ్లేషణ చేస్తుండడగా ఎన్ని సంఖ్యలను మరిన్ని సంఖ్యలతో గుణకారం చేయాలన్నా సులభంగా చేసే శక్తి తనకు వున్నట్లు అతడు గమనించ గలిగాడు. కనీసం అతడు పట్టభద్రుడు కూడ కాడు. అయితే తనకాశక్తి ఎలా అబ్బిందో అతడికి తెలీదు. పైగా తానంత సులభంగా గుణకారం చేయడానికి సూత్రాలేమైనా సాధించాడంటే అదీ లేదు.

జాంగనర్ ప్రవీణ్ మెహతా పలుసంఖ్యల్లో ఒకసారి యిచ్చినా వాటి రూట్స్ (మూల సంఖ్య)ను, క్షణాల్లో చెప్పుతాడు. 1986 డిశెంబర్ 25న ఒక ప్రదర్శనలో అతడు తన ప్రజ్ఞ నిరూపించాడు. అతడొక ప్రత్యేక మార్గం అవలంబిస్తాడు. అది యిలా వుంటుంది. కుడి నుండి ఎడమకు5 లేక 6 అంకెలను కాగితంపై వేస్తాడు. వాటి క్రింద కాగితం మధ్యలో 2 లేక 3 అంకెలను వేస్తాడు. దాని క్రింద జవాబు. అదీ సరైన జవాబు వ్రాస్తాడు. ఈ పద్ధతి ఏమిటి? నీవెలా చేస్తావు అంటే అతడు వివరంగా మనకు

చెప్పలేడు.

స్విట్జర్లాండ్‌లో విలియంక్లిక్ అనే ఒక మేధావి వున్నాడు. 10వ ఏడు వచ్చేసరికి చదువు పొడగిట్టడం మానేసింది. అంకెలు వేయడం, వాటి ప్రాధమిక దశ అంటే మూలాలను విడగొట్టడం ప్రాక్టీసు మొదలెట్టాడు. ఫుట్‌బాల్ ఆట ఆడడం గూడా మానివేశాడు. ఇలా సాధన చేసి చేసి 100 అంకెల దాకా పరిణిత ప్రజ్ఞతో మూలాంకాలను కనుగొనగలిగాడు. 1000 దాకా స్వేర్, పదివేల దాకా మూలాంకాలు కనిపెట్టగలిగాడు. 14వ సంవత్సరం వచ్చేసరికి, అంటే 4 ఏళ్లల్లో 150 దాకా "లాగరిథమ్స్" ను గుర్తుపెట్టుకోగలిగాడు. ఇతడి ప్రత్యేక నైపుణ్యాన్ని 18 సంవత్సరాలపాటు "యూరప్ సెంటర్ ఫర్ న్యూక్లియర్ రిసెర్చి" యూరపుఖండ అణుపరిశోధనా కేంద్రం) స్విట్జర్లాండ్‌వారు వినియోగించుకోగలిగారు. కంప్యూటర్లు చేసే పని యితడు చేసేవాడు. సి.ఇ.ఆర్.ఎన్.లో అతడొక చిన్న ఉద్యోగి మాత్రమే విజ్ఞాన శాస్త్రవేత్తలు (సైంటిస్ట్స్) కొన్ని వారాలు, నెలలు తలలు బద్దలు కొట్టుకుని కాగితాలు ఖరాబు చేసి సాధించే సూత్రాన్ని ఇతడు దాదాపు క్షణంలో సాధించి వాళ్ళకు అందించేవాడు.

డా. జాన్‌వాక్ న్యూమన్ అనే యువకుడు 21 సంవత్సరాల వయస్సులోనే స్విస్ విశ్వవిద్యాలయం నుండి కెమికల్ ఇంజనీరింగ్‌లో ఒకటి, హంగరీ విశ్వవిద్యాలయం నుండి గణిత శాస్త్రంలో మరొకటి పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఈ శతాబ్దికి చెందిన ప్రముఖ యువ మేధావి యితడు 26వ సంవత్సరం వచ్చే సరికి అమెరికాలోని ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయంలో "మాధమాటికల్ ఫిజిక్స్‌లో ఆచార్య పదవి పొందాడు న్యూమన్. 30వ ఏడు వచ్చేసరికి అదే చోట అడ్వాన్స్‌డ్ స్టడీలో ప్రొఫెసర్‌గా నియుక్తుడ య్యాడు. 54 ఏట క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. తుది ఘడియల్లో అతడు చిన్నపిల్లవాడుగా వున్న రోజుల్లో నేర్చుకొన్న గొథే "ఫాస్ట్"లోని కొన్ని చరణాలను జ్ఞాపకం తెచ్చుకొని పైకి చెపుతూ చివరి శ్వాస విడిచాడు.

ఉపసంహారం

మనం ఈ రోజుల్లో మరెందరో బాల మేధావుల్ని గురించి దూదర్శినిలో చూస్తున్నాం. పేపర్లలో చదువుతున్నాం. మాండొలిన్ శ్రీనివాస్ లాంటి జంత్ర వాద్యకారులు, మృదంగంలాంటి చర్మవాయిద్యాలు మ్రోగించే 4,5 ఏళ్ళ పిల్లలను గురించి తెలుసుకుంటునేవున్నాం. మానవునిలోని శక్తికి సరైన ప్రేరణ యిచ్చి స్ఫూర్తిని యిస్తే, బాలల్లో మేధావులు రూపొందే అవకాశమేమైనా వున్నదేమో ప్రయత్నించాల్సిన కర్తవ్యం విజ్ఞాన శాస్త్రవేత్తలది. అది వారి బాధ్యత కూడా.

చిన్నప్పటినుంచి చదువు సంధ్యా లేకుండా వుండి, ఏ 20 ఏళ్ళకో అక్షరాస్యత పొంది 30 ఏళ్లలోగా మహాగ్రంధాలు వందలాదిగా వ్రాసి, విశ్రాంతించిన స్వర్గీయ బెల్లంకొండ రామారావు లాంటివారు 30 నిండకుండానే మరణించారు. ఆయన గుట్టలుగా కవిత్వం, గ్రంధాలు వ్రాసిన శ్రీ శంకర భగవత్పాదులలాంటి విజ్ఞానులు, తపశ్శక్తి ద్వారా అణు విజ్ఞానంలో పరిణితపొంది; అణు విచ్ఛేదనచేసిన చాడ్విక్ అతవానిచే ప్రసంశలు పొందిన ఆంధ్రవిశ్వ విద్యాలయ ప్రా. స్వామీ జ్ఞానానందలాంటి మహా మహులు ఎంతరెందరో భారత దేశంలో పుట్టారు గిట్టారు. మరెందరో పుట్టనున్నారు.

నగరాలలో వారికి కృత్రిమ అంగవైకల్యం కల్పించి ముష్టివారగా దోపిడి దొంగలుగా వీదులవెంట తిప్పుతూ వారు ముష్టి ద్వారా దోపిడి ద్వారా సమపార్జించిన ధనాన్ని కూడగట్టుకుంటూ వారలను అర్ధ ఆకలితో అలమడింప చేయుచూ వారి స్వార్ధం కోసం నీతి భాహ్యమైన, నీచమైన విద్రోహ చర్యలకు వనులకు వారలను పావులుగా వాడుకొంటూ వాళ్ళను, జీవన మృతులుగా తయారుచేసి వారి శ్రమశక్తిని , యుక్తిని దోచుకుంటూ కట్టు బానిసలుగా చేసి బాల కార్మికుల పేరిట వ్యాపారము చేస్తూ జీవిస్తున్న స్వార్ధపరులెందరో!

వారికి సమాజము పట్ల దేశంపట్ల శత్రుభావమును అలవాటు చేసి, వారిని దేశ ద్రోహులుగా, గూండాలుగా, దోపిడి దొంగలుగా, దానవులుగా తయారు చేస్తున్నారు. ఒక్కసారి భారతదేశ చరిత్రను పరిశీలించితే భారతీయులెంత శాంత స్వభావులో తెలుస్తుంది. అన్యాయం, అక్రమము, అనాచారము భారతీయులె ఎప్పుడు ఎరుగరు. సత్యం, ధర్మం, శీలం, సహనమే వారి స్వభావములుగా ఉండెడివి.

స్వార్ధచింతనతో ఈనాడు విదేశీ నాగరికతలకు బానిసలై వాటి మోజులోపడి విశృంఖల సంస్కృతిలో కొట్టు మిట్టాడుతూ నీతీ నిజాయితీలు కోల్పోయి పిల్లల సంక్షేమాన్ని విస్మరించి, తమ వ్యక్తి ఆనందమునే చూచుకొంటున్నారు. మానవులు దానవులుగా మారుచున్నారు.

ప్రేమస్వరూపులైన తల్లి దండ్రులారా! భారత వాసులారా! నేతలారా! ప్రపంచ నాయకులారా! మాన్యులారా! విజ్ఞానులారా! ఆధ్యాత్మికవాదులారా! నీతి భాహ్యమైన ఈ చరిత్రకు సమాధి చేయండి.

ఈనాడు మీ నుండి ఆశించే కానుక ప్రేమ స్వరూపులైన కోటాను కోట్ల శిశువులను, పిల్లలను, బాలబాలికలను, తల్లి తండ్రుల ప్రేమానురాగాలకు, భారత ప్రభుత్వపు ఆలనా, పాలనలను కలిగేలాగున కృషి చేసి, వారలను ఉత్తమ పౌరులుగా, దేశభక్తులుగా భారత మాత ముద్దు బిడ్డలుగా తీర్చి దిద్దవలసిన నైతిక బాధ్యత గుర్తింప మనవి.

భవదీయుడు,

వి. అంజంరాజు

Form IV

(See Rule 8)

	Place of publication	:	VIJAYAWADA
2.	Periodicity of its publication	:	MONTHLY
3.	Printer's Name : Whether citizen of Indian (If foreign state the country of origin)	: :	V. ANJAMRAJU YES
	Address	:	29-13-30, Kaleswara Rao Road, Vijayawada - 520 002.
4.	Publisher's Name Whether citizen of India	: :	V. ANJAMRAJU YES
5.	Editor's Name Whether citizen of India (If foreign state the country of origin)		V. ANJAMRAJU YES
	Address		29-13-30, Kaleswara Rao Road, Vijayawada - 520 002.
6.	Name & Addresses of individuals		SINGLE PROPRIETOR
	Whom the Newspaper and partners of Share Holders holding more than one percent of the total capital		V. ANJAMRAJU 29-13-30, Kaleswara Rao Road, Vijayawada - 520 002.

I, VADALI ANJAM RAJU declare that particulars given above are true and to the best of my knowledge and belief.

Dt. 1-4-1995
Vijayawada.

(Sd) V. ANJAM RAJU
Publisher.

సూక్తులు

1. Tenage is worest age అన్నారు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూరు.
2. ఎదుటి వారిలోని తప్పులను వెదకుట మానివేస్తే నీవు సుఖపడతావు అని చెప్పారు శారదామాత.
3. నీ శ్వాస పోతున్నా విశ్వాసము పోనీయకు - ఏసు.
4. చీకటి వెలుగుల మధ్య జరిగే పోరాటమే సాధన.
5. నీలో దోషాలు లేకపోతే, నీకు ఎదుటివారిలోని దోషాలు కన్పించవు.
6. మీరు దేవుణ్ణి కోరితే, కోరిందే యిస్తాడు. కోరకపోతే అన్నీ యిస్తాడు.
7. 'లింగము' అంటె గుర్తు. గుడిలోని లింగాన్ని మనకు భగవంతుణ్ణి గుర్తు చేయుటకే పెట్టారు.
8. మనిషి రెండేసార్లు పల్లకీ ఎక్కుతాడు. ఒకటి పెళ్లినాడు, రెండవది వల్లకాటికి వెళ్ళేటపుడు.

ఓర్పు లేని జాతి ఏనాటికైనా నశించిపోతుంది.

కల్పవృక్షము, కామధేనువు కోరిన వాటినే యిస్తాయి. మంచివాని సాన్నిధ్యం కోరని వాటిని గూడ మనకు యిస్తుంది.

11. కులము కంటే గుణము గొప్పది. మతము కంటే మానవత్వము గొప్పది.

పిల్లవాడు: పాతపేపర్లు తూకం చూస్తున్నా వెందుకమ్మ ?

తల్లి : రేపు మార్కెట్లో అమ్మదామని.

పిల్లవాడు: అయితే నేను రేపు బడికి పోనమ్మా.

తల్లి : ఎందుకురా?

పిల్లవాడు: ఇవాళ బడిలో మమ్మల్ని బరువు తూస్తారు కదా? రేపు అమ్మేస్తే !

తల్లి : ఓరి బడవా?

టీచర్ : మృతసముద్రం ఎక్కడ వుందో చెప్పగలరా? యు. యు. (విసిగిపోయి) ఎవ్వరికీ తెలియదా? అందరూ దద్దమ్మలేనా?

పిడుగు: ఎక్కడవుందో మీకు తెలుసా టీచర్:

టీచర్ : తెలును.

పిడుగు: నిజంగా తెలియదుట్రే టీచర్. లేకపోతే మమ్మల్ని అడుగుతారా?

శుభాకాంక్షలతో

రాజుల సేవా సమితి

వ్యవస్థాపకులు : శ్రీ D. పుల్లరరాజు (1984)



వి. అంజిరాజు
అధ్యక్షులు




డి. వెంకట్రామరాజు
కార్యదర్శి



జి. గంగరాజు
కోశాధికారి



వై. సాయిబాబా
సభ్యులు



ఆర్. మూర్తిరాజు
సభ్యులు




వెంకటేశ్వరరాజు
సభ్యులు

డోర్ నెం. 29-13-31 కాళేశ్వరరావురోడ్, సూర్యారావు పేట, విజయవాడ - 2.




మధ్యప్రదేశ్‌లోని ఆంధ్రబాలికలు



పోరంకి సోదరిమణులు





"ఆంధ్రబాల" కు ఉగాది శుభాకాంక్షలు

ఉత్తమ విద్య, క్రమ శిక్షణలకు

హాషీటా కాన్వెంట్

(ఇంగ్లీషు మిడియం)

ఎల్.కె.జి. నుండి 7వ తరగతి వరకు

బందరు రోడ్, కంకిపాడు - 521 151

ఫోన్ : 592661

్యత

1) పెక్షన్‌కు 25 మంది మాత్రమే.

2) ఆధునిక పద్ధతిలో విద్యా బోధన.

3. డొనేషన్లు లేవు.

4. స్కూలులోనే ఉచిత ట్యూషన్.

5) వ్యాన్ సౌకర్యం కలదు.

—

శుభాకాంక్షలు

ఆంధ్రబాల"

ప్రారంభ సంచిక

"యువ" ఉగాది సంచికగా
వెలువడుతున్న శుభసందర్భమున
మా
హార్ధికాభినందనలు

'ఆంధ్రబాల" దినదినాభివృద్ధి
చెందాలని కోరుకుంటూ..

అరుణ గ్రాఫిక్స్

రాయాజివీధి, నెల్లూరు.

ఆంధ్రబాల



ఫోన్ : 353108

'ఆంధ్ర బాల'కు

మా శుభాకాంక్షలు

కె. మణి రాజు

మెడికల్ టెక్నాలజిస్ట్

నాగార్జున
డయాగ్నోష్టిక్ లాబ్

బ్రాంచి :
7/2 అరండల్‌పేట,
గుంటూరు - 522 002

ధియే..గ్
గుంటూరు - 522 001.



ఆంధ్రబాల

పిల్లల సచిత్ర మాస పత్రిక

బాలానాం పఠనం బలం

సంపుటి: 1 మే 1995 విడి ప్రతి రు: 5/-
సంచిక: 2 సంవత్సర చందా: రు. 60/-

సంపాదకుడు: వడాలి అంజంరాజు

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్: శ్యామ్ సుందర్

గౌరవ సంపాదక వర్గం

ఆరతీమూర్తి

రసరాజు


శ్రీ వాసవ్య

లేఅవుట్ ఆర్టిస్ట్ ఎస్. వి. రమణ

లేజర్ టైప్ సెట్టింగ్ 'అలకనంద'

చిత్రకారుడు ఎ. వి. బాబు

ప్రింటర్ & పబ్లిషర్: వడాలి అంజంరాజు, 29-13-30, కాళేశ్వరరావు రోడ్, సూర్యారావుపేట, విజయవాడ - 520 002
ప్రధాన సంపాదకుడు: వడాలి అంజంరాజు, కాళేశ్వరరావు రోడ్, విజయవాడ - 520 002.
ముద్రణ: ప్లానోగ్రాఫర్స్, విజయవాడ.



సంపాదకీయం

విద్యయామృతంగమయ

ప్రేమ స్వరూపులైన

అధ్యాపకులారా/ తల్లి-తండ్రులారా/ బాలబాలికలారా/ విద్యార్థి-విద్యార్థినులారా/ విద్యాధి కారులారా/ పోషకులారా/

మనము పిల్లలకు త్రిగుణాలను గురించి బోధించాలి. 1. పవిత్రత, 2. సహనం 3. పట్టుదల. ఈ మూడింటిని చక్కగా విద్యార్థులకు బోధించగలిగినపుడే వారు ఉత్తమ విద్యార్థులు ఉత్తమ పౌరులు కాగలరు. అపుడు వారు ఈ దేశాన్ని రక్షించగలరు.

అట్లే సత్య - ధర్మాలను రక్షించాలి. సత్య ధర్మాలను రక్షిస్తే అవే దేశాన్ని రక్షిస్తాయి. సత్యం దైవ స్వరూపము. అన్ని దేశముల వారికి సత్యం ఒక్కటే. అందుకే అన్నారు ధర్మరాజు అరణ్యవాసంలో యక్షునితో జగతి కాధారంబు సత్యంఅని.

అధ్యాపకులు, సమాజములో ఒక విశిష్టత గల వారుగా ఉండాలి. సత్యం - శీలం దయ మూడు గుణాలను పుణికి పుచ్చుకొన్నట్లుగా వారి ప్రవర్తన ఉండాలి. మరియు వారు చేయు వృత్తిని అంకిత భావంతో నిర్వహించాలి.

ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులకన్నా విలక్షణమైన, మహోన్నతమైన, మార్గదర్శకమైన, పరమ పూజనీయమైన వృత్తి.

అహంకార - ఆడంబర రహితమైన - మనోనిశ్చలతయే నిజమైన వినయం. అట్టి వినయాన్ని పిల్లలకు తల్లి-దండ్రులు, అధ్యాపకులు విధిగా బోధించాలి. వినయము మెక్కువ వుంటే ఎంతైనా సాధించవచ్చును. విద్యా దదాతి వినయం అన్నారు కదా! అధ్యాపకులు మార్గదర్శకులు. వీరు సరియైన స్థితిలో ఉంటే బాల-బాలికలు ఉత్తములుగా మన గలరు. విద్యతోపాటు ఆధ్యాత్మిక విద్య, సాంకేతిక విద్య విద్యార్థులకు బోధించాలి. ఆదర్శ విద్యార్థులుగా, తీర్చి దిద్దవలసిన బాధ్యత కేవలం అధ్యాపకులపై వేశారు. తల్లి-తండ్రులపైన, విద్యాధికారులపైన, ప్రభుత్వంపైన కూడ ఉన్నది.



ప్రకృతి మనకు ఎన్నో విధములైన సంపదను, బోధనలను అందిస్తున్నది. వాటిని సద్వినియోగ పర్చుకొనలేక పోతున్నాము.

తల్లి-దండ్రులు పిల్లల వేషభాషలపట్ల, ప్రవర్తన పట్ల చాలా జాగురూకతతో ఉండవలెను. పిల్లల మనస్సు సున్నితమైన, కోమలమైన, వెన్నలాంటిది. (వెన్న సహజంగా ఎంత మాత్రము వేడి తగిలిన కరిగే స్వభావం గలది.) కావున ముఖ్యముగా ఆడపిల్ల విషయములో అతి జాగ్రత్త వహించాలి.

సహజంగా పాఠశాల మొదలు ఉన్నత విద్య నభ్యసించు విద్యార్థి - విద్యార్థులను కొందరిని చూచినప్పుడు వారి కేశాలంకరణ-దుస్తులు మాటతీరు చూచినపుడు చాలా బాధ కలిగిస్తుంది. వారి తల్లి-తండ్రులు బాధ్యత వహించుతున్నారా? లేదా? అని పిల్లలు విచ్చలవిడిగా తిరుగుటకు గల కారణము వారి తల్లి-దండ్రుల పెంపకమని చెప్పక తప్పదు.

చదువు నేర్చుకొనవలసిన కాలాన్ని వృధా చేసి, తీరా పరీక్ష సమయములోనైనా కష్టపడి చదవక పరిక్షలలో కాపీ కొట్టుటకు పాల్పడు తున్నారు. కాపీ వ్రాయుట నివారించిన వారిని హతమార్చువరకు దిగజారుట - దిన పత్రికల ద్వార మన కందరికి తెలిసిన సత్యం.

సున్నితమైన మనో భావాలలో మధురమైన జీవితాన్ని గడపవలసిన విద్యార్థులు, సంస్కారహీనులుగా, ప్రవర్తించుట, హేయమైన, నీతి బాహ్యమైన, అభివృద్ధి విరోధమైన చర్య.

విద్యాధికారులు పరీక్షాపత్రాలను స్వార్థపరుల కబంధ హస్తాలకు అందకుండా పరిరక్షించి, పరీక్ష పత్రాలను, బహిరంగపర్చిన దొంగలను చట్టపరంగా, శిక్షించగలరని ఆశిద్దాం.

ప్రేమ స్వరూపులైన విద్యార్థి-విద్యార్థినులారా ఆంధ్రబాలలారా! తల్లి-దండ్రులు మీపై పెంచుకున్న ఆశను వమ్ము చేయక నీతి-నిజాయితీలతో విద్యా బుద్ధులునేర్చి, దేశ సౌభాగ్యానికి, దేశ పురోభివృద్ధికి, దేశ సమగ్రతకు, కృషిచేసి ఉత్తమ పౌరులుగా ఎదగిండి.

కాయకష్టమే - ఘనమైనది.

భవదీయుడు
వి. అంజం రాజు
సంపాదకుడు

చిన్నకథ

విద్య తరగని ధనం

రామాపురం అనే గ్రామములో రామయ్య అనే రైతుకలడు. అతని కున్న కొద్ది భూవసతితో పిల్లాపాప లతో ఆదర్శవంతమైన జీవనాన్ని గడుపుచున్నాడు. అతనికి శ్యాము - సోము - రాజు - సాయి అనే నలుగురు కుమారులు కలరు. అందులో పెద్దకుమారుడు శ్యాముకు వ్యవసాయపు పని నేర్పించి, మిగిలిన ముగ్గురు కుమారులకు విద్య నేర్పించెను. వారు పెరిగి పెద్దవారైరి. ఒకనాడు తండ్రి తనయులను పిలిచి నాయనలారా; మీలో పెద్దవాడు కాయ కష్టంచేసి పుడమితల్లిని నమ్మి భీడులను సశ్యశ్యామలంగా మలిచి మనందరికీ యింత అన్నం పెట్టి- మీ అందరి విద్యా బుద్ధులకు ఎంతగానో దోహద పడ్డాడుగాన అతనికి మిగిలిన భూమిని యావత్తు మీ అన్నకు యిస్తున్నానని చెప్పి ఆవిధముగా పెద్ద కుమారునికి ఆస్తిని ఇచ్చెను.

ప్రకృతి సిద్ధంగా కలిగిన అతివృష్టి అనావృష్టుల వలన కొంతకాలానికి పెద్దకుమారుడు చాలీచాలని వ్యవసాయపు ఆదాయంతో జీవనం గడపలేక గడు బీదవాడాయెను. మిగిలిన ముగ్గురు తమ-తమ విద్యలవలన కావలసిన ధనము సంపాదించుకొని సుఖపడిరి. గనుక ఆంధ్రబాలలారా- కష్టపడి విద్య నేర్చినవారు సుఖపడుదురు.


'కష్టే - ఫలి



P. శ్రీలత







ఆంధ్రబాల

ఆటపాటలందు ఐకమత్యమ్ముతో
మెలగినపుడె మంచి మేలు కలుగు!
భేద భావమెపుడు సోదిలోనైనను
ఆలకింపవలదు! ఆంధ్రబాల!

తండ్రి కష్టపడును - ధనమును తెచ్చును!
అమ్మ వండి పెట్టి - ఆదుకొనును!
దైవ మెచటొ లేదు! తల్లిదండ్రులలోన
అరయగలుగుమయ్య! ఆంధ్రబాల!

పేదవాని జూచి వెక్కిరించుట తప్పు!
ఉబ్బిపోవ తప్పు - డబ్బు జూచి!
మంచి గుణము కంటె మరిగొప్ప సంపద
అవనిలోన లేదు! - ఆంధ్రబాల!

రచన: రసరాజు





ఆంధ్రబాల
విజయవాడ

ఆ బొమ్మయందు ఉన్నవి ఆంధ్రబాలలు, వాళ్ళు చేసుకుంటున్నారు మీ సహకారముతో యువ ఉగాది:

మా బాలల యందు మీకు ఏంత మమకారం. దానికి అందిస్తాం మా సహకారం. ఆంధ్ర బాలలకు ఇదే మా యువ ఉగాది శుభాకాంక్షలు.

భవదీయ

కపిలేశ్వర పురం

వడాలి వెంకట కృష్ణంరాజు.
వడాలి శివ నాగ కుమార్



కాయల కవిత

ఉసిరికాయంత ఊరులో ములగ కాయంత ముసలమ్మ దగ్గర బాతుగుడ్డంత బంగారమున్నది. దానిని ఈత కాయంత ఇంటిలో పెట్టి తాటికాయంత తాళం వేసింది. దానిని దోస కాయంత దొంగ దొంగిలించాడు. లవంగాయంత లాఠీతో, పొట్లకాయంత పోలీసు, జీలకర్రంత జీపులో వచ్చాడు. దోసకాయంత దొంగని జామకాయంత జైల్లో పెట్టాడు. కాకర కాయంత కన్నంవేసి పారిపోయాడు.


రచన:

వడాలి శివనాగ కుమార్.

ఫోటో ఫీచర్



బుజ బుజ రేకుల
పిల్లుందా!
బుజ్జా రేకుల పిల్లుందా?
ఇదిగో - ఇక్కడే వుంది.
సి. గీతాంజలి (తండ్రి) సి.పి. బాబు




ఏంటబ్బా!
ఈ వింత!




ఆనందం అర్ణవమైతే
అనురాగం అంబరమైతే
అబ్బాయి కెంత సంబరం!



ఎర్ర గుర్రం ఎక్కాడండీ
బుల్లి బుల్లి హీరో...



నక్క చేసిన మోసం



(ఇందులో డప్పు వాయించే కోతి; పాటలు పాడే కోయిలా; తాళం వేసే కుందేలూ; నాట్యం చేసే నెమలీ; చేసే గమ్మత్తులు!)

ఒక అడవిలో కుందేలు, నెమలి, కోయిల, కోతి చాలా స్నేహంగా వుండేవి. రోజూ సాయంత్రం అయ్యేసరికి, అవి అన్నీ మర్రిచెట్టు క్రిందకు చేరేవి.

చేరి ఏం చేసేవనుకుంటు న్నారు? కోయిల తన తీయని కంఠమెత్తి పాడితే, కోతి డప్పు వాయించేది. దానికి కుందేలు తాళం వేసేది. నెమలి అందంగా నాట్యం చేసేది.


ఇలా రోజూ అవి సాయంత్రం నుండి చీకటి పడే వరకు చెట్టు క్రింద ఆడుతూ పాడుతూ సంతోష ంగా గడిపి తమ తమ ఇళ్ళకు పోయేవి.

వాళ్ళ స్నేహం, వాళ్ళు పొందుతున్న ఆనందం చూచిన నక్క, ఎలుగుబంటు, తోడేళ్ళకు ఈర్ష్య కలిగింది. కుందేలు, నెమలి, కోతి, కోయిలా అల్ప జంతువులనీ వాటిని తమ బలంలో సగం కూడా లేదనీ, అయినా అవి యింత కలిసికట్టుగా సంతోషంగా వుండడ మేమిటని మండి పడ్డాయి. అంత టితో ఊరుకోలేదు. ఎలాగయినా సరే కుందేలు, నెమలి, కోతి, కోయిల స్నేహాన్ని చెడగొట్టాలని అనుకున్నాయి.

ఒకరోజు కుందేలుకు ఆహా రం దొరకలేదు. అది సాయంత్రం వరకూ ఆహారం కోసం అడవి అంతా గాలిస్తూ ఉండిపోయింది. అందువలన అది సాయంత్రం అయ్యేసరికి మర్రిచెట్టు దగ్గరకు వెళ్ళి తన నేస్తాలను కలుసుకోలేక పోయింది.

సరిగ్గా అదే రోజు కోతి కూడా ఏదో పని వుండడం వలన మర్రిచెట్టు దగ్గరకు వెళ్ళలేకపో యింది.

(ఇంకా వుంది)




సీరియల్

ప్రైవేటు మేస్టారి కథలు

పిశుపాటి ఉమామహేశ్వరమ్, 23-23-1/1, శివరావువీధి,
సత్యనారాయణ పురం, విజయవాడ-11

ఈనాడు విద్య ప్రైవేటీ కరణ పట్ల పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది గానీ అసలు ప్రైవేటీకరణ మొదలైందే విద్యారంగంలోనని చాలా మంది మర్చి పోతూన్న విషయం. పూర్వం గురుకుల పాఠశాలలన్నీ ప్రైవేటు విద్యా సంస్థలే. వాటిలో గురువే కేంద్ర బిందువు. ఎవరు దేనిలో నిష్ణాతులో ఆజ్ఞానాన్ని అర్హులైన వారికి పంచడం కోసం ఆశ్రమ పాఠశాలలను నిర్వహించేవారు. ఇవి కేవలం శిష్యుల భక్తి శ్రద్ధల మూలంగానూ, ఉత్తీర్ణులైన వారి గురు దక్షిణల ఆధారంగానే నడిచేవి. వీటి విషయంలో రాజుల జోక్యం, అజమాయిషీ ఉండేవి కావు.

కాలం మారినా, వ్యవస్థ మారినా ఈ ఆచారం మాత్రం అలాగే ఉందనడానికి నిదర్శనం ఏకోపాధ్యాయ పాఠశాలలే. ఇంటి దగ్గర వ్యక్తిగత శ్రద్ధతో ప్రైవేట్లు నిర్వహించే పద్ధతిగూడా ఈ వ్యవస్థ రూపాంతరమే.

పాఠశాలలో ఉండే ఒత్తిడులు మేస్టారి ఇంటి వద్ద ఉండావి. పిల్లల మనస్తత్వ పరిశీలనకూ, వారి గుణదోషాల దిద్దుబాటుకూ ఈ వాతావరణం ఎంతగానో ఉపకరిస్తుంది. నొప్పింపక, తానొవ్వక అన్నట్లుగానే గమనించీ గమనించనట్టుంటూనే పిల్లల ప్రవర్తనని సరిదిద్ది, వారికి చదువుపట్ల భక్తి శ్రద్ధా సక్తులను పెంచి, మంచి పౌరులుగా తీర్చిదిద్దే ఓ ప్రైవేటు మేస్టారి కథలు ఇకపై నెలనెలా అందిస్తాం. పిల్లల చపలచిత్తాలూ, దొంగ మనస్తత్వాలూ, వాటి విరుగుళ్ళూ మీకిందులో పుష్కలంగా లభించి, తద్వారా మీ పిల్లలను దారిలోకి తేవడానికని ఎంతగానో ఉపయోగపడతాయి.





మొదటి పాఠం

మేష్టారి అసలు పేరేమిటో ఎవరికీ తెలీదు. అన్ని ఊళ్ళ లోనూ, అందరి నోళ్ళలోనూ ఆయన ప్రైవేటు మాష్టారే. పిల్లల్ని నొప్పించకుండా వారిని మంచి మార్గానికి మళ్ళించే విష యంలో ఆయనకాయనే సాటి. అదొక ప్రత్యేక శైలి. పెంకె పిల్లల్ని ఆయన దోవకి తెచ్చిన వైనాల గురించి బోలేదు కథలు ప్రచారంలో ఉన్నాయి. ఓ సారేంజరిగిందంటే-

ముగ్గురు పిల్లలు ఒకే రోజున ఆయన వద్ద ట్యూషన్‌కి చేరారు. ముగ్గురూ ఎదురుగా నేలమీద కూర్చున్నారు. పాఠ్య పుస్తకాలు తీశారు. మొదటి పాఠం మొదలెట్ట బోతున్నారు. మేష్టారికి కళ్ళజోడు లేక సరిగా అక్షరాలు కనబడడం లేదు.

ఒరేయ్! నువ్వెళ్ళి ఆ గదిలో టేబిల్ మీద నా కళ్ళజోడుంటుంది. తీస్కురా. అని ఓ కుర్ణాణ్ణి పంపేరు.

మొదటి కుర్రాడు లోపలికెళ్ళి కళ్ళజోడు తెచ్చిచ్చేడు. మేష్టారు పాఠం మొదలు పెట్టేరు.

కరెంటు పోయింది హఠాత్తుగా. ఫాన్ ఆగిపోడం మూలానా ఉక్క పోత ప్రారంభమైంది.

ఒరేయ్! ఆ గదిలో టేబిల్ మీద విసన కర్ర ఉంటుంది. తీస్కురా అని ఇంకొక కుర్రాడికి చెప్పేరు.

రెండో కుర్రాడు వెళ్ళి విసనకర్ర తెచ్చి ఇచ్చేడు మేష్టారికి.

విసన కర్రతో హాయిగా విసురు కుంటూ, మధ్యమధ్యన పిల్లలకి గూడా విసురుతూ పాఠం కొనసా గించేరు మేష్టారు. పాఠం మధ్యలో 'క్రమశిక్షణ' అన్న పదం వచ్చింది. మేష్టారు పాఠం ఆపేసి, దానికి అనుబంధంగా క్రమశిక్షణ గూర్చి చెప్పసాగేరు.

క్రమ శిక్షణ పద్ధతుల్లో 'దండన' గూడా ఒకటని చెప్తూ దండం దశ గుణం భవేత్' అన్న నానుడిని వివరిస్తూ మధ్యలో ఆపి- "ఒరేయ్! పక్క గదిలోటేబిల్ మీద బెత్తం ఉంటుంది పట్రా!" అని మరో కుర్రాడికి చెప్పేరు.

మూడో కుర్రాడు పక్క గదిలోకెళ్ళి



టేబిల్ మీదున్న బెత్తం తెచ్చియిచ్చేడు మేస్టారికి.
మేస్టారు ఓసారి బెత్తాన్ని భయంకరంగా ఝుళిపిస్తూ చూశారా దీన్ని? ఒక్క దెబ్బ పడిందంటే నక్షత్రాలు కనబడతాయి పట్టపగలే. ఈ ఒక్క బెత్తం ఎంతమంది కుఱ్ఱాళ్ళని దారిలోకి తెచ్చిందో అన్నారు.

ఆ బెత్తం విదిల్చినప్పటి శబ్దం కొఱడా ఝుళిపింపులా వినబడింది వాళ్ళకి

ఈ లోపు మేస్టారి భార్యలో నించి వొస్తూ ఏవిటండీ! పక్క గదిలో మీ టేబిల్ మీద ప్లేట్లో మూడు లడ్డూలు పెట్టెను. ప్లేటు ప్లేటుగానే ఉంది. లడ్డూలు మాయమయ్యేయి. మీరు నాకు తెలీకుండా తినేశారా? అసలే మీకు షుగర్ కదా. డాక్టర్ తీపితినొద్దని చెప్పేడు కదా? పెద్దవారు - మీ అంతట మీరు నోరు కట్టుకోవాలి గానీ - నేనెంత వరకూ కాపలా కాయనూ? అన్నది.

మాస్టారు తెల్లబోతూ-



'అదేవ్టి! ఈ వృధా నిందారోపణ. అసలు నువ్వెక్కడ పెట్టినట్టే నాకు తెలీదు. అసలు నేనీ కుర్చీలోంచే కదల్లేదు. ఏమర్రా పిల్లలూ మీరు చెప్పండి. నేనిక్కణ్ణించి కదిలానా అసలూ-? అనడిగేరు.

పిల్లలు అడ్డంగా తలూపేరు వెళ్ళలేదన్నట్టు. 'మరేమౌతాయి? మీరు నేనూ తప్ప ఎవరున్నారూ ఈ యింట్లో' అందావిడ.


సరే! మన మిద్దరమేనేమిటీ? ఇరుగో వీళ్ళు లేరూ? అని పిల్లల్ని చూపించేరు మాస్టారు.

'బావుంది. ఇక మరీ చెప్పండి చోద్యంగా. పిల్లలొస్తే ముందు గదిలో కూర్చుని చదూకుని వెళ్తారుగానీ గదుల్లోకీ, వంటిళ్ళలోకీ దూరి ఏమున్నాయో వెతుకుతారా?

దూరరు - వెతకరు - ఈ రెండూ కరెక్ట్. కానీ కంటకనబడ్తే నోట్లో వేస్కోవొచ్చు కదా? ఇందాక ఈ ముగ్గురూ లోపలి

(ఇంకా ఉంది)






అక్షరాలు నేర్చుకుందాం!

అక్షరాలు నేర్చుకుందాం!
లక్షణంగా చదువుకుందాం!
పలక, బలపం పట్టుకుని
పడవ, కడవ రాద్దాము!
పరువూ పరపతి పెంచుకుని
పగలే వెన్నెల చూద్దాము! (అక్షరాలు)

"అంబా" అని అరచే పశువుకి
"అమ్మా" అని పిలిచే మనిషిలో
అక్షరమే తేడా అని తెలుసుకుందాం!
అక్షరాల విలువ తెలిసి మసులుకుందాం! (అక్షరాలు)

పట్టుదలతో పని చేద్దాం!
ప్రగతి పథంలో పయనిద్దాం!
అక్షర జ్ఞాన మెరుగని కాళిదాసు
మహాకవిగా మారాడని
ప్రతిమను గురువుగా భావించిన ఏకలవ్యుడు
మేటి విలుకాడు అయ్యాడని
కథలెన్నో విన్నాము!
పట్టుదలతో పనిచేద్దాం!
ప్రగతి పథంలో పయనిద్దాం! అందుకే (అక్షరాలు)


రచన - సూరంపూడి విశ్వం
తెనుకు

కలాల గురించి మీకేం తెలుసు?




అనాదిగా మన కలం ఏమిటో తెలుసా? పక్షి ఈక. మొనను చక్కగా సన్నగా చెక్కేవారు. కరక్కాయతో సిరా తయారు చేసి, అందమైన మట్టి, లేదా పింగాణీ పాత్రల్లో పోసేవారు. ఆ కాలపు సిరా బుడ్లను మ్యూజియంలో మాత్రమే మనం చూడగలుగుతాము. బైబిల్ కాలం నాటికే ఈ ఈక కలాలు వాడుకలో వుండేవి. ముద్రణ (ప్రింటింగ్) వచ్చిన తరువాత కలాలు, సిరాబుడ్లు వాటి రూపాలే మారిపోయాయి.


మన దేశంలో ఇనప ఘంటాలను కలంగా వాడుతూ, తాటి ఆకులమీద అక్షరాలు చెక్కేవారు. ఈ ఘంటానికి ఒక కొన చక్కగా చెక్కి పదునుగా వుండడంతో తాటి ఆకులమీద అక్షరాలు గుంటల్లా పడేవి.



ఈక కలం నుండి సిరా ఎలా జారి పోతుందో గమనించి ఫౌంటెన్ కలాలను తయారు చేశారు. కలంలో సిరాపోస్తే, అందులో నిలవవుండి పాళీ ద్వారా కాగితం మీదకు కారేది. సన్నగా కారుతున్న ఆ సిరాతో అక్షరాలు అందంగా వ్రాయడానికి వీలయ్యేది.



మరి కొంత కాలం పోయేటప్పటికి బాల్ పాయింట్ కలాలు వచ్చాయి. లాజియోబైరో అనే ఆయన ఈ బాల్ పాయింట్ కలాలను కనిపెట్టాడు. ఈ బాల్ పెన్నుల్లో ప్రింటింగ్‌కు వాడే సిరాను వాడుతుంటారు.



ఆ తర్వాత ఫెల్ట్ టిప్డ్ పెన్నులు మార్కెట్లోకి వచ్చాయి. ఫైబర్ తీగలతో ఈ పాళీ లేదా టిప్ తయారవుతుంది. ఇప్పుడందరికి బాల్ పెన్నులు, ఫెల్ట్‌టిప్డ్ పెన్స్ వాడకం అలవాటయిపోయి, సిరా పోసి వాడుకునే ఫౌంటన్ పెన్నులు మూలపడ్డాయి.

ఫౌంటెన్ కలాలకు బంగారపు పాళీలు వాడేవారు. ఇరిడియం టిప్ పాళీలు వాడేవారు.

ఇప్పుడు బాల్ పెన్నులు "త్రోయెకా" రకాలు గూడా బాగా వాడుకలో వున్నాయి. కొన్నాళ్ళు రాసింతర్వాత ఆ కలాన్ని పారవేయాల్సిందే. రీఫిల్ వేసి ఉపయోగించడానికి వీల్లేదు.

చిన్న పిల్లల దగ్గర్నుంచి, పెద్దల దాకా ఎక్కువమంది బాల్ పాయింట్ కలాల్ని వాడడం మనం చూస్తూనే వున్నాంగదా ?



చరిత్ర సృష్టించిన విప్లవవీరుడు మన అల్లూరి సీతారామరాజు

- వివేక్

మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు మరణించి 71 సంవత్సరాలు నిండాయి మే 7వ తేదీకి. ఆయన్ను జ్ఞాపకం చేసుకొనడం మనధర్మం కదా!

— ఇక చదవండి.

బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలనలో మ్రగ్గుతూ, హీనమైన జీవితాన్ని గడుపుతున్న మన్యం అడవులలోని ప్రజల మూగవేదనలను విని, వారికి అండగా నిలిచి, తెల్లవారి దమన నీతికి నిరసనగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వాడు అల్లూరి సీతారామరాజు. మన్యం ప్రజలలో పౌరుషాగ్నిని రగిలించి, దేశ స్వాతంత్ర్య కాంక్షలకు ఊపిరులూదిన అమరుడు అల్లూరి. స్వాతంత్ర్య సమర రంగాన విప్లవోద్యమాన్ని నడిపి, తెల్లవారిని తరిమికొట్టిన రాజు మరణించి, ఈనెల ఏడవ తేదీకి 71 ఏళ్ళయినా ఆయన విజయ గాథలు జానపదుల నోళ్ళల్లో నానుతూనే వున్నాయి.

బ్రిటిష్ సామ్రాజ్య అరాచకాలపై తిరగబడిన తెలుగుబిడ్డ అల్లూరి సీతారామరాజు వ్యక్తిగత జీవితం కూడా ఎంతో స్ఫూర్తిదాయకమైనది. పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు గ్రామంలో 1897, జూలై 4వ తేదీన అల్లూరి వెంకట్రామ రాజు, సూర్యనారాయణమ్మ దంపతులకు జన్మించాడు. చిన్నతనంలోనే తండ్రి మరణించాడు. అనేక

కష్టాలకు, బాధలకు లోనయినా ఎంతో నిబ్బరంతో, పట్టుదలతో చదువును కొనసాగించాడు. భీమవరం, కాకినాడ, విశాఖపట్టణంలలో చదువుకున్నాడు.

ఆనాటి ప్రముఖ దేశభక్తుడు బిపిన్ చంద్రపాల్‌తో రాజుకు పరిచయం ఏర్పడటంతోనే ఆయన జీవితం మలుపు తిరిగింది. స్వాతంత్రోద్యమం వైపు దృష్టి మళ్ళించాడు. కృష్ణదేవిపేట మన్యంలో గిరిజన ప్రజలు పడుతున్న కష్టాలను కళ్ళారా చూసి చలించిపోయాడు. బ్రిటిష్‌వారి నిరంకుశత్వపాలనకు చమరగీతం పాడాలని స్థిర నిశ్చయానికి వచ్చాడు. గిరిజనులను, కోయ జాతివారిని బ్రిటిష్‌వారు అనేకనేక విధాలుగా పీడించేవారు. వారికి కనీస సౌకర్యాలు లేకపోగా, వారి ధన, మాన ప్రాణాలను పీల్చిపిప్పి చేసేవారు. ఈ ఘోర అకృత్యాలన్నిటినీ కళ్ళారా చూసిన రాజు మన్యం ప్రజలలో చైతన్యం రగుల్చాడు, జాగృతం కలిగించాడు. వారికి పలురకాల యుద్ధ విద్యలను నేర్పాడు. ఒక పటిష్టమైన దళంగా వారినందరినీ సమైక్యపరిచి బ్రిటిష్ వారి మీద యుద్ధ భేరీలు మోగించాడు. రంప విప్లవం, మన్యం తిరుగుబాటు అనే పేర్లతో ఆంధ్ర స్వాంత్ర్యోద్యమం నడిపినాడు. అధికారుల గుండెల్లో రైళ్ళను పరుగెత్తించాడు.

1922, అగస్టు 22వ తేదీన రాజు నిర్భీతితో, అత్యంత సాహసంతో తన విప్లవోద్యమానికి శంఖారావం పూరించాడు. ఆయన ముఖ్య అనుచరులు మల్లుదొర, గంటం దొర, అగ్గిదొర. సీతారామరాజు మిరపకాయ బాణములచేత సమాచారాన్ని అందించే పద్ధతి ప్రవేశపెట్టినాడు. అదే మిరపకాయ టపా అని పిలువబడేది. పోరాటంలో ఆత్మ సంరక్షణ కోసం దళంలో వారికి అవసరమైన ఆయుధాల కోసం తొలిసారిగా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని చింతపల్లి పోలీస్ స్టేషన్ మీద ఆకస్మిక దాడి చేసి, అక్కడి ఆయుధాలన్నీ చాకచక్యంగా లూటీ చేసాడు. విజయభేరి మ్రోగించడంతోనే తృప్తి పడక మరునాడే కృష్ణదేవిపేట,






రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్లను కూడా ముట్టడించి, అక్రమంగా జైలు పాలయిన వారిని విడిపించాడు.

మన్యం మొత్తం రాజు అధీనంలోకి వచ్చేసరికి బ్రిటిష్ అధికారుల వెన్నులో విపరీత భయం జరజరాపాకింది. దళం నాయకులు ఆచూకీ కోసం మన్యం ప్రజలను వేధించారు. బహుమతులు ఇస్తామని ఆశపెట్టారు. అయినా రాజు అతని అనుచరుల జాడ మాత్రం కనిపెట్టలేక పోయారు. అడ్డతీగెల, రంపచోడవరంలలోని పోలీస్‌స్టేషన్లను ఆక్రమించిన రాజు పెద్దగడ్డపాలెం వద్ద పోలీసులతో జరిగిన భీకరపోరాటంలో మాత్రం అపజయం పొందాడు.

1923, అక్టోబరు 26వ తేదీన గూడెంలో రాజు అరెస్టుకోసం ప్రత్యేకంగా విడిదిచేసిన మిలటరీ శిబిరం మీద రాజు తన అనుచరులతో దాడి జరిపాడు. విజయం సాధించాడు. రాజు అరివీర పరాక్రమానికి బ్రిటిష్ అధికారులు బెంబేలెత్తిపోయారు. తీవ్రప్రయత్నాలు ప్రారంభించారు. రాజును ఉద్యమాన్ని విరమించవలసినదిగా బ్రిటిష్ అధికారులు హెచ్చరించగా, 'విప్లవం నా జన్మహక్కు' అంటూ సమర శంఖారావం పూరించి జవాబు చెప్పాడు.


1924, మే నెల అయిదారు తేదీలలో ఇరుపక్ష శిబిరాలలో దారుణమైన గందరగోళం ఏర్పడింది. రాజు శిబిరంలో మందుగుండు సామగ్రి, ఆహార పదార్థాలు అయిపోయాయి. వీరికోసం గాలిస్తున్న సైనిక శిబిరాలలో ఏ క్షణంలో ఎటువైపు నుండి దాడి జరుగుతుందో తెలియని భయం తాండవిస్తోంది. కొండపల్లి సమీపంలో రాజు, అతని అనుచరులు వున్నట్లు తెల్లదొరలకు తెలిసింది. అస్సాం రైఫిల్స్, మలబార్ ప్రత్యేక పోలీస్‌దళం, మద్రాస్ రిజర్వ్ పోలీసులు మూకుమ్మడిన రాజు బృందం కోసం వేటని ఉధృతం చేసారు. నలుదిక్కుల నుంచి క్రమ్ముకుంటూ రాగా, మాడేరు నదీతీర ప్రాంతంలో ఇరుపక్షాలకు




హోరాహోరీ పోరాటం సాగింది. రాజు బృందాన్ని రెండు మైళ్ళవరకూ తరుముకుంటూ వెళ్ళారు.

మే 7వ తేదీన ఈస్టకోస్ట్ స్పెషల్ పోలీస్‌కు చెందిన ఇంటలిజన్స్ దళం రాజును పోలిన వ్యక్తి మీద కాల్పులు జరిపి, గాయపరిచి, చేజిక్కించుకున్నది. రాజు ఆఖరి ఘడియలపై పలురకాల వాదనలు ప్రచారంలో వున్నాయి. ఉపేంద్ర పట్నాయక్ 136 నెంబరు డాక్యుమెంటు మాత్రం రాజు తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో ఆయన్ను కాల్చి చంపినట్టు పేర్కొంటోంది. మే 8వ తేదీన రాజు మృతదేహాన్ని కృష్ణపేట తరలించగా అక్కడ దహన సంస్కారాలు పూర్తిచేసారు.

బ్రిటీష్ అధికారి రూథర్‌ఫర్డ్ రాజును దారుణంగా కాల్చి చంపినట్టు చెబుతారు. 'వందేమాతరం' అంటూ మూడుసార్లు ఉచ్చరించి నేలకొరిగిన రాజు భారత స్వాతంత్రోద్యమంలో చరిత్ర సృష్టించిన యువకిశోరం. ప్రజలకోసం, దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడిగా రాజు కీర్తి ఆచంద్రతారార్కం నిలిచి వుంటుంది. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య అరాచకాలపై తిరగబడిన తెలుగు బిడ్డ రాజు తెలుగువారైన మనందరికీ చిరస్మరణీయుడు.









వందనాలు-వందనాలు

జై జవాన్ - జైకిసాన్ - జైకార్మిక్

మేడే శుభాకాంక్షలతో

బెలగాం భీమేశ్వరరావు

దేశ ప్రజల కడుపు నింప
హాలం పట్టి మట్టిలోన
పంటలెన్నో పండించెడి
రైతన్నకు వందనం!


దేశ సొత్తు వృద్ధి చేయ
శ్రమ శక్తితో చెమటూడ్చి
యంత్రాలను నడిపించెడి
కార్మికునకు వందనం!

దేశ మాత రక్షణకై
శత్రువెవడు రాకుండా
సరిహద్దులు కాపాడెడి
సైనికునకు వందనం!

మువ్వన్నెల జెండావలె
ఈ మువ్వురి జీవితాలు
వెల్లివిరిసి వెలగాలని
వేడ్క మీర కాంక్షిద్దాం

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం కీ.శే. యిర్దిపిల్లి గురువులు దాసు గారిచే నిర్మాణమయింది. ప్రస్తుతం శ్రీ యిర్దిపిల్లి సత్యనారాయణ వంశపారపర్య ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు.



దేవస్థానం అభివృద్ధి సలహా సభ్యులుగా సర్వశ్రీ ఎం. పళని స్వామి, ముప్పా శరత్ బాబు, చలవాది కృష్ణ మూర్తి, పిళ్ళా పరశురామయ్య, శ్రీ శ్రీ తేపల్లి రవికుమార్, ఆలపాటి మోహనరావు, వి. జయకుమార్, చింతలపాటి హృషీకేశవ రావు, కోల్లూరు వెంకట రత్నంలు వుంటున్నారు. శ్రీ శిష్లా ప్రసాద్ (అడ్వకేట్, మ్యూజియం రోడ్, విజయవాడు - 2) దేవ స్థానం న్యాయ సలహాదారు.

ఈ మే నెలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. 1-5-95 కృత్తిక; 5-5-95 శుద్ధ షష్టి; 28-5-95 కృత్తిక; 14-5-95 వైశాఖ విశాఖ (స్వామి వారి జన్మ దినం) భక్తులు ఈ ఉత్సవాలు పాల్గొని తరించవచ్చును.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ కమిటీకి శ్రీ సామిశెట్టి సాంబశివరావు అధ్యక్షుడు గాను, శ్రీ టి.పి.ఎన్.కె. శంకర్ పాండియాన్, శ్రీ ఎం. మాణిక్యంలు ఉపాధ్యక్షులు గాను, శ్రీ ఆర్. శేఖర్ ప్రధాన కార్యదర్శిగాను, శ్రీయుతులు బి.వి.ఎస్.ఆర్. నరసింహమూర్తి మానేపల్లి నాగ వెంకట ఉమామహేశ్వర రావులు సహాయ కార్యదర్శులు గాను, శ్రీ వల్లంకొండ రామారావు కోశాధికారి గాను మరి పది మంది సభ్యులు గానూ వుంటున్నారు.

స్వామి వారి ఉత్సవాల్లో భక్తులు వేలాదిగా పాల్గొంటున్నారు. దేవస్థానం అభివృద్ధికి దాతలు తమ భక్తి ప్రపత్తులు ప్రకటిస్తూ విరాళాలిచ్చి తరించవచ్చు.


మహా స్వాప్నికులు - శ్రీవాసవ్య

(గత సంచిక తరువాయి)

మానవ జాతి ఏయుద్ధాలు, అంతర్యుద్ధాలు లేకుండా ప్రశాం తంగా జీవించడానికి అత్యుత్తమ రాజకీయ, సామాజిక వ్యవస్థల రూపకల్పనకు శతాబ్దం క్రిందటే తమ వంతు కర్తవ్యంగా ముందు చూపుతో పథకాలను, పుస్తకాలను రాసిన మహానుభావుల గూర్చి మనం ముచ్చటించుకుంటున్నాం. 'ఉటోపియా' గ్రంథం గూర్చి, పియరీడు బోయిన్ 1307లో రాసిన 'యూరప్ శాంతి' పథకం గూర్చి గత సంచికలో తెలుసుకు న్నాం. ఈ సంచికలో భావ స్వాతంత్ర్యాన్ని గూర్చి డాంటే అలిఘీర్ 1309లో రాసినరాజ్యం' అనే పుస్తకం గూర్చి తెలుసు కుందాం.

డాంటే అలిఘీర్ : డాంటే 'రా జ్యం' అనే పుస్తకంలో ప్రధానంగా మానవుల భావ స్వాతంత్ర్యాన్ని గూర్చి ఎంతో గొప్పగా రాసాడు. అయితే, అతడి భావాలు ఆ కాలంనాటి కొన్ని మత బోధలకు విరుద్ధంగా వున్నాయని ఆ పుస్త కాన్ని బహిరంగంగా తగలబెట్టారు. ఆ తర్వాత 200 సంవత్సరాలకు గానీ దానిని తిరిగి రాసి, ప్రచురించడానికి వీలు లేక పోయింది. అందులో డాంటే వెలిబుచ్చిన భావాలు, అభిప్రా యాలు అంతటి ముందు చూపు గలవి.

ప్రజలపై అధికారం చెలా యించడానికి బదులు, వారికి సేవ చేయవలసిందిగా రాజులకు, చక్రవ ర్తులకు సలహా ఇచ్చాడు. ఒకే న్యాయానికి కట్టుబడి జీవించ వలసిందని అన్ని జాతుల ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. ఈ ప్రపంచ న్యాయశాసనమే జాతుల [illegible] యుద్ధాన్ని నివా[illegible]వని







ఆయన చెప్పాడు. '' దేశాల మధ్య న్యాయం వర్ధిల్లాలి - యుద్ధం కాదు '' అన్నదే ఆయన వాదం. అతడి తర్వాత అయిదువందల సంవత్సరాలకు ఇటలీ దేశ ఏకీకరణకు గ్విసెప్పీ మాజినీ అనే రాజనీతిజ్ఞుడు డాంటే పథకంలోని ప్రధానమైన భావాన్ని క్లుప్తంగా ఇలా చెప్పాడు. '' మానవ జాతి అంతా ఒకటై తీరాలి....అట్టి ఏక సమాజానికి ఒక కేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ఒక న్యాయ శాసనం ఉండాలి '' దీనికి అనుగుణంగానే ఈ రోజున అంతర్జాతీయ న్యాయస్థానం (హేగ్) వుంది.

ఇరాస్మస్ : మధ్యవర్గత్వం ద్వారా శాంతియుత పద్ధతుల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవచ్చునని నమ్మిన వారిలో ప్రముఖ డచ్ దేశపు మేధావి ఇరాస్మస్ ఒకడు. యూరప్ ఖండంలో ముస్లింల మీద క్రైస్తవులు కత్తి కట్టడం, ఆ తర్వాత క్రైస్తవులలోని ఒక తెగవారైన ప్రొటెస్టెంటుల మీద మరొక తెగవారు కాథలిక్కులు కయ్యానికి కాలు దువ్వడం, ఆ పైన ప్రొటెస్టెంటులే ఒకరినొకరు నరుక్కోవడం, చంపుకోవడం ఇరాస్మస్ తన కాలంలో కళ్ళారా చూసాడు. బుద్ధిహీనమైన ఈ కసాయితనం అతడి మనస్సును ఎంతగానో క్షోభ పెట్టింది. చివరికి అతడు 1517 లో '' లాభదాయకమైన యుద్ధం కంటే నష్టకరమైన శాంతియే మేలు '' అనే నిర్ణయానికి వచ్చి రచనలు చేసాడు. యుద్ధంలో విజయం సాధించడం కంటే, శాంతి కోసం ఓటమిని అంగీకరించడమే గొప్ప - అని అతని భావం. ' శాంతి విజ్ఞాపన ' అనే పుస్తకంలో ఇరాస్మస్ ఆనాటి రాజులకు, మత గురువులకు, ప్రభువులకు, ఇతర పరిపాలకులకు శాంతిని స్థాపించవలసిందిగా విజ్ఞప్తి చేసాడు. పోప్‌లు, బిషప్పులు, ఇతర మేధావులు ఒక ' న్యాయ నిర్ణేతల మండలి 'ని రూపొందించాలని అతడు సూచించాడు. ఆ మండలి రాజుల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించాలనీ, అప్పుడు ఒక యుద్ధం మరొక యుద్ధానికి దారితీయడం అనేది



గేయం

దొర అలవాట్లు గావు – అతిదుర అలవాట్లు

అవి కావు. సిగరెట్ ప్యాకెట్లు -

ఊపిరితిత్తులకు క్యావిటీ పోకెట్లు

అవి కావు సారా ప్యాకెట్లు - యమలోకానికి తొలిమెట్లు

సరదాగా కొని తెచ్చుకొనే ఈ అలవాట్లు -

ఆరోగ్యానికి వేస్తాయి తూట్లు

అనారోగ్యపు కునికి పాట్లు - ఆస్పటల్లో పడాలి పాట్లు

అదరగొడతాయి మందుల చీట్లు -

అవసరం లేకున్నా మింగాలి టాబిలెట్లు

అవుతాయి కర్చు కరెన్సీ నోట్లు -

అప్పులకు వ్రాయాలి ప్రాంసరీ నోట్లు

అయిన వాళ్లకు అగచాట్లు - నలుగురిలో నగుబాట్లు

ఎవరికి వారే వేసుకోవాలి చివాట్లు - మాను కోవాలి దుర అలవాట్లు

పాడు సిగరెట్లు - సారా ప్యాకెట్లు.



డా. టి.బి. రాజు
గుంటూరు

నక్కజిత్తులు - కుందేలు ఎత్తులు

"ఆరతీ మూర్తి"

కుందేలు చేతిలో ఎన్నోసార్లు చావుదెబ్బలు తిన్న నక్కకు కుందేలంటే అమితంగా కసి ఏర్పడింది. దాని మీద పడి పీకకొరికి చంపేసి వేపుకు తినా లన్నంత కసి -

తనకు ఎంత భుజబల మున్నా ఆ లొడితెడు లేని కుందేలు వెధవ తనను యిన్నిసార్లు ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించడమా? ఆ వెధవ సన్నాసికి అన్ని తెలివితేటలు ఎలా వచ్చాయో ఎంత ఆలోచించినా నక్కకు అర్థం కాలేదు.

ఆ కుందేలు సన్నాసి తనను యిన్నిసార్లు డింకీ కొట్టించడానికి కారణం ఆ పనికి మాలిన వెధవకున్న తెలవితేటలే! ఆ తెలివి తేటలే గనుక తనకుంటేనా...యిక ఆ కుందేలు పీనుగ పని ఖాళీ...తన భుజబలానికి తోడు బుద్ధిబలముంటే యిక చెప్పేదేముంది?

ఆ కుందేలు గాడు విర్రవీగ కుండా కాళ్ళు విరగ్గొట్టొచ్చు. వాడిని తన కాళ్ళ దగ్గిర కిక్కురు మనకుండా పడుండేలా చెయ్యొచ్చు, కానీ తను ఆ తెలివి తేటలు సంపాదించడం ఎలా? నక్క తెగ ఆలోచించింది.....

కానీ లాభం లేకపోయింది. ఎలాగైనా సరే తెలివి తేటలు సంపాదించాలి. కుందేలు పీనుగ ఆట కట్టించడానికి తన శక్తి నిరూపించుకోడానికి యిదొకటే మార్గం అనే నిర్ణయానికొచ్చింది నక్క.

వెంటనే అది యింటి దగ్గరకు వెళ్ళి "ఏమేవ్! ఏం చేస్తున్నావ్?" అంటూ బిగ్గరగా అరిచింది.

"ఉండవయ్యా మగడా యిక్కడ నేనేమన్నా బీరిగ్గా కాళ్ళు బార జాపుకొని కూర్చున్నాననుకొంటున్నావా? ఉండు......

వస్తున్నా ?'' అంది లోపలినుండి ఆడనక్క.

''తొందరగా రావే నాకు మాంచి ఉపాయం తట్టింది. మళ్ళీ అరచింది మగనక్క.

''నీకే చెప్పేది ఎందుకలా తోకతెగిన కుక్కలా తెగ అరుస్తావు! వస్తున్నా! చేతిలో పని కానియ్'' అంది ఆడనక్క.

''అబ్బ త్వరగా రావే! భలే పసందయిన ఉపాయం...ఈ దెబ్బతో ఆ కుందేలుగాడి పని ఖాళీ! వాటి డొక్కచించి డోలుకట్టి ''డం...డం...డం'' అని వాయిస్తాను. ఆహా..ఓహో..ఆహాహా..'' అరుస్తూ యింటి ముందు నాట్యం చెయ్యసాగింది మగనక్క.

''ఏమిటయ్యోయ్..... పొద్దున్నే తెగగంతులు వేస్తున్నావ్? ఎక్కడయినా విప్పసారా గాని తాగావా?'' అంది బయటకు వస్తూనే ఆడనక్క.

''ఛస్! నీ ముఖానికి ఎప్పుడూ అవే ఆలోచనలు. ఇవాళ ఎంత మంచి రోజనుకున్నావ్? నాకు మంచి ఉపాయంతట్టింది'' అంటూ ఇంకా గెంతసాగింది నక్క.

''ఏమయ్యోయ్, ఏమిటా గెంతలు? ఉపాయమా? నీకు.... నీకు.... నీ మట్టి బుర్రకు ఉపాయం తట్టడమా? భలే వాడివేలే నేనింకే మిటో అనుకొని పరిగెత్తుకొచ్చాను యిదా సంబడం''

''ఏడిశావ్‌లే.. నాకు వుపాయం తట్టకపోతే నీ వెధవ బుర్రకు తడుతుందా? ఈ దెబ్బతో ఆ కుందేలు పీనుగ పీడ విరగడైపోతుంది. ల....ల....లా....ల.... ల....లా'' మళ్లీ నాట్యం మొదలు పెట్టింది మగనక్క.

''ఏమిటి? అదా సంగతి! నీకెప్పుడూ మా కుందేలు అల్లుడి మీదే కళ్ళు.... పాపిష్టి కళ్ళు.... మంచి వాళ్ళను చెరపుదామంటే నీ కళ్ళే పోతాయి. మా కుందేలల్లుడు ఎంతో మంచివాడు. అటువంటి వాడి మీద నీ కెందుకయ్యా కసి?'' నిలదీసి అడిగింది ఆడనక్క.

''పోపోవే చెంబేలీదానా....



నీ వెప్పుడూ ఆ కుందేలు పీనుగ గాడినే మెచ్చుకొంటావు నన్నెప్పుడయినా మంచివాడివని మెచ్చుకొన్నావా? నీ కసలు పతివ్రతా లక్షణాలే లేవే!'' మండిపడింది మగనక్క.

ఈ దెబ్బలాట దూరం నుండి కుందేలు గమనిస్తూనే వుంది. కానీ నక్కలు గమనించ లేదు. వాటి గోలలో అవి వున్నాయి.

''ఏందయ్యోయ్? పతివ్రతా లక్షణాలు గితివ్రతా లక్షణాలు అంటూ వాగుతున్నావ్? నీకేం తక్కువ చేశాను ప్రొద్దుటా సాయంత్రం కలోగంజో వుడకేసి పడేస్తున్నానుగా'' రుసరుస లాడింది ఆడనక్క.

''మహా వండి వారుస్తున్నావులేవే... అది ఒక్కటేనా యింటిది చెయ్యవలసింది. పెళ్ళయి యిన్నేళ్ళయింది ఏనాడైనా...అహ. .ఏనాడైనా నన్ను మన్నించి మాట్లాడేవా? అదుగో అందుకనే నిన్ను పతివ్రతా లక్షణాలు లేవని తిట్టేంది.

వూరికే అనుకున్నావా?'' కయ్యిమంది మగనక్క.

''ఇంకా నయం ప్రొద్దుటే లేచి పాదపూజ చెయ్యమన లేదు. వండిపడేసింది కిక్కురు మనకుండా తింటే తిను, లేక పోతే నీ దారి నీది - నా దారి నాది'' ఆడనక్కకు కోపం వచ్చేసింది.

''ఏమిటే? బెదిరిస్తున్నావా సచ్చిన ముండా - నీవు తప్ప నాకు దిక్కులేదను కొంటున్నావా? నేను ''ఊ-'' అనాలే గాని నీకంటే వెయ్యి రెట్లు అందంగా వున్న వాళ్ళు నా కాళ్ళ దగ్గరుంటానికి సిద్ధంగా వున్నారు తెల్సా?'' అంది మగనక్క.

''ఆహా..ఈ అందంగాడిని వలచి ''ఊ'' అనగానే వచ్చేస్తారంట. అదీ చూస్తాను. నిన్ను కట్టుకోడానికి ఎవతె వస్తుందో దాని పీక కొరికి రక్తం తాగుతాను కోపంతో ఆడనక్క కళ్ళు ఎరుపెక్కాయి.

''ఛీ, ఛీ..యింటి కొస్తే ఒక అచ్చటా ముచ్చటా లేక పోగా..

ఎంత సేవ్వూ ఈ వెధవగోల కొంచెం మనశ్శాంతి కూడా లేకుండా ఒకటే పోరు. ఇన్నాళ్లు నాతో కాపురం చేసినా ఆ వెధవ కుందేలుగాడినే సమర్థిస్తావు గానీ నా గోల పట్టించుకోవు అంటూ చిరుబురు లాడుతూ అక్కడి నుండి వెళ్ళి పోయింది మగనక్క.

" ముదనష్టపు మొగుడు వీడికెప్పుడూ ఆ కుందేలు అల్లుడిని ఏదో చేద్దాం అని తప్పితే వేరే ఆలోచన వుండదు. ఇటువంటి వెధవలకు ఆ భగవంతుడు చక్కగా బుద్ధివెస్తాడు" అని గొణు క్కుంటూ లోపలకు వెళ్ళింది ఆడనక్క.

మగనక్క యింటి దగ్గ ర్నుండి అలా వెళ్ళి వెళ్ళి ఒక చెట్టు దగ్గర ఆగింది. నడచి నడచి దాని కాళ్ళు పీక్కు పోతున్నాయి. ఇంక ఒక్క అడుగువేసే ఓపిక కూడా లేక పోయింది. అందుకని అది వెంటనే ఆ చెట్టుక్రింద చతికిల బడింది.

ఆడనక్కతో యింటి దగ్గర దెబ్బలాడి వుండడం వలన దాని బుర్రంతా గజిబిజిగా వుంది. అలాగే నిస్త్రాణంగా కూలబడి ఎంతో సేవు కూర్చుంది మగనక్క. కొంత సేపయ్యే సరికి దానికి విపరీతంగా ఆకలి వేసింది. యింటికి వెళ్ళా లంటే ఆడనక్కతో దెబ్బలాడిం దాయె. యింతా దెబ్బలాడి మళ్లీ తిండి కోసం ఇంటికి వెళితే తనను ఆడనక్క హీనంగా చూస్తుంది.

ఏం చెయ్యాలో దానికి పాలుపోలేదు. అలాగే ఆకలి బాధను ఓర్చుకుంటూ కూర్చొంది. ఆకలి బాధ మరీ ఎక్కువయింది. ఆ నిమిషంలో దానికి దేవుడు గుర్తొ చ్చాడు.

"ఓ దేవుడా - నన్ను కనిక రించు నా ఆకలి ఏదో విధంగా తీర్చు. ఈ ఆకలి బాధనుతట్టుకో లేకుండా వున్నాను" అంటూ దేవుణ్ని ప్రార్థించింది మనసులో

దేవుడు కనికరించాడా అన్న ట్లుగా దాని కాళ్ళ దగ్గర కొచ్చి పడిందొక పక్షి. దాని శరీరంలో ఒక బాణం దిగి వుంది. వెంటనే

నక్క ఆ పక్షిని చంకలో పెట్టుకొని దూరంగా పరుగెత్తింది.

అలా పరుగెత్తికెళ్ళి ఒక పొదలో కూర్చొని ఆ పక్షిని తినేసి "బ్రేవ్" మని తేన్చింది.

ఆకలి బాధ తగ్గగానే దానికి మళ్ళీ కుందేలు మీద కక్ష గుర్తుకొచ్చింది. తను ఎలాగైనా తెలివితేటలు సంపాదించాలి అన్న విషయం దానితో పాటే గుర్తొచ్చింది.

వెంటనే అది మళ్ళీ చెట్టు మొదట్లోకొచ్చి కూర్చొని ఆలోచించసాగింది. ఎంత ఆలోచించినా తెలివితేటలు సంపాదించే మార్గం దానికి తట్టలేదు.

అసలు ఈ కుందేలు వెధవకు యిన్ని తెలివితేటలు ఎలా వచ్చాయో కనుక్కుంటే తను కూడా ఆ విధంగానే తెలివితేటలు సంపాదించవచ్చును అనుకొంది నక్క.

మరి కుందేలుగాడు తెలివితేటలు ఎలా సంపాదించాడో తెల్సుకోవడం ఎట్లా అన్నది పెద్ద సమస్య అయికూర్చొంది. ఆలోచించగా ఆలోచించగా దానికి ఒక ఉపాయం తట్టింది.

(మిగతా వచ్చే సంచికలో...)

ఆంధ్ర బాలలు చేయవలసిన పనులు

1. పితృ వాక్య పరిపాలన చేత శ్రీరాముడు కీర్తి వహించెను.
2. సత్యవ్రతము చేత భీష్ముండు పొగడ్తనొందెను.
3. దానము చేత బలి చక్రవర్తి నుతికెక్కెను.
4. ఓర్పు చేత ధర్మరాజు గొప్పవాడాయెను.
5. పెద్దలు తలపెట్టిన పని నెరవేర్చుట చేత భగీరథుడు ప్రఖ్యాతిగాంచెను.
6. సత్యవాక్యము చేత హరిశ్చంద్రుడు ఖ్యాతి బొందెను.





పిల్లల సీరియల్

దేవుని ఎదుట



కీర్తి సరోజ్

"గురుదేవులకు ప్రణామములు"

"చిరంజీవ! ఎవరునాయనా నీవు" అడిగాడు శతానందుడు.

"నేను కుంభీర ద్వీపవాసిని. మీ దగ్గర విలువిద్య నేర్చుకొందామని వచ్చాను. నా పేరు పింగళుడు".

పేరువినగానే వులిక్కిపడి అతన్ని తేరిపార జూచి ఏదినాయనా నీ కుడిచేయి చూపు అన్నాడు శతానందుడు.

పింగళుడు యాంత్రికంగా కుడిచేయి చూపాడు.

గురుదేవుని దృష్టి అతని అరచేతిలో బొటనవేలి క్రింద వున్న పుట్టుమచ్చ మీద పడింది.

ఒక్క క్షణంకళ్ళు మూసుకున్నాడాయన.

అంతలో... ఏదోతెలియని వెలుగు ఆయన ముఖంపై ప్రజ్వరిల్లింది.

చిరుదరహాసమొకటి పెదవుల పై చెంగలించింది.

"పింగళా!" అన్నాడు శతానందుడు గంభీరంగా

ఆయనలో కలిగినమార్పుకు విస్తుపోయాడు.

గురుదేవుడు కళ్ళుతెరచి చూచాడు. "నీ రాక కోసమే యిన్నాళ్ళుగా ఎదురుచూస్తున్నాను నాయనా." అతనికి ఆయన మాటలలోని అంతర్యమేమిటో అర్థం కాలేదు. ప్రశ్నార్థకంగా ఆయన వైపు చూసాడు. దానికాయన చిన్నగా నవ్వి "త్వరలో నీవొక మహత్కార్యాన్ని సాధించాలి" అన్నాడు.

"సెలవియ్యండి గురుదేవా! మీరేం చేయమన్నా చేయడానికి సిద్ధంగా వున్నాను. మీయంతటి దివ్యజ్ఞాన సంపన్నుల



శిష్యరికం లభించింది. అంతేచాలు ప్రాణం యిమ్మన్నా యిస్తాను. నన్నేం చేయమంటారో చెప్పండి'' అన్నాడు. పింగళుడు ఆవేశంగా.

''శాంతించు నాయనా! సమయం వచ్చినప్పుడు నీ కర్తవ్యం ఏమిటో నేనే తెలియజేస్తాను'' అని అతని భుజం మీద చిన్నగా తట్టారు.

''తమ చిత్తం'' అన్నాడు వినయంగా.

''ముందు నీకు అవసరమైన మంత్ర, తంత్ర విద్యలు నేర్పుతాను.''

''ధన్యుడ్ని గురుదేవా!'' అన్నాడు పరమానందంతో.

దట్టమైన కీకారణ్యం నడుమ ఒక ఎత్తైయిన పర్వతం. దాని దిగువన ఒక గుహ. ఆగుహ ముందొక వికృతాకారుడు భుజంపై రాతిగదను ధరించి అటూ ఇటూ తిరుగుతున్నాడు. వాడికి పెద్ద ముక్కు, చేటల్లాంటి చెవులు వున్నాయి. కళ్ళు ఎర్రగా చింత నిప్పుల్లా వున్నాయి. నోటి నుండి బయటకు వచ్చిన కోరల్తో అతి భయంకరంగా వున్నాడు.

గుహలో నుండి దట్టమైన పొగలు బయటకు వస్తున్నాయి. అది సాంబ్రాణి, అగరు ధూపాలు.

ఆ వాసనలతో ఆ ప్రదేశమంతా నిండిపోయింది. యింతలో...

గుహలోనుండి ''విరుపా శిష్యా విరుపా!' అన్న పిలుపు వినవచ్చింది. ''వచ్చే గురూ!'' అని బిగ్గరగా కేకపెట్టి గుహలోకి వెళ్ళాడు వికృతాకారుడు. ఆ గుహలో ఎత్తైయిన నల్లటి కాళికాదేవి విగ్రహం వుంది. దాని ముందొక అగ్ని గుండం మహోజ్వలంగా ప్రజ్వరిల్లుతుంది. దాని నుండి వెలువడుతున్న సాంబ్రాణి అగరు ధూపాలతో గుహాలయమంతా నిండిపోయింది.

ఆ అగ్ని గుండం ముందు పద్మాసనం వేసి కూర్చుని వున్నాడో మాంత్రికుడు. అతని తలపై పింతైన శిఖముడి వేయబడి వుంది. నుదుట విబూది రేఖలు నడుమ ఎర్రటి కుంకుమబొట్టు



వున్నాయి. లోతైన కళ్ళు, పైన నల్లటి కనుబొమ్మలు చూడటానికి అతి భీకరంగా వుంది అతని ముఖం.

శరీరం మీద నక్క చర్మాన్ని ధరించివున్నాడు.

తదేక దీక్షతో కాళికాదేవి వదనాన్ని తిలకిస్తున్నాడు.

''ఏమిటి గురూ!'' అన్న విరూపుని పలుకులు అతను ఆలకించలేదు.

ఆరోజు కుంభీరద్వీప యువరాణి అలకాదేవి పుట్టినరోజు.

ద్వీప వాసులంతా యువ రాణి పుట్టిన రోజు వేడుకలు అమితానందంతో జరుపుకొంటు న్నారు. ప్రతి వాకిలి ముత్యాల ముగ్గులతో, పచ్చ తోరణాలతో అలరారుతున్నాయి.

ఆరోజు ఉదయాన్నే కమ్మటి వీణా నినాదం అలకాదేవిని నిద్రమేల్కొల్పింది.

వన్నీటి జలకాలతో స్నానా దికాలు ముగింపజేసి సర్వాలంకార భూషితురాల్ని జేసారు చెలులా మెను.

సర్వాంగ సుందరియైన అల కాదేవి వయ్యారంగా నడుచుకొం టూ మహారాజు విజయేంద్రుని మం దిరానికి వెళ్ళింది.

ఆమెను చూస్తూనే, ''రా తల్లీ రా!'' అని అప్యాయంగా పిలిచాడు విజయేంద్రుడు.

యువరాణి వడివడిగా తండ్రి వద్దకు వెళ్ళి కాళ్ళకు నమస్కరిం చింది.


''చిరంజీవ'' అని దీవించి రెండు చేతులతో ఆమెను లేవదీసి ఆనందంతో కౌగిలించుకొన్నాడు.

విజయేంద్రుని ప్రక్కనే వున్న మహామంత్రి సోమదత్తుని జూసి ''మహామాత్యులకు ప్రణామ ములు'' అందామె.

''దీర్ఘాయుష్మాన్ భవ'' అని దీవించి ''మహారాజా మనం ఇక మన కుల దైవంకు భీరనాథుని ఆలయానికి బయలు దేరుదామా''

అలకాదేవి తండ్రి వైపు చూసింది.

ఆయన మందహాసం చేసాడు అది అంగీకార సూచన.



ముందు వందిమాగధులు దారి తీసారు.

యువరాణీ మహారాజుతో కలసి రాజభవనం వెలుపలికి వచ్చింది.

వారిని చూస్తూనే ద్వీప వాసులంతా పట్టరాని సంతోషంతో జయ జయ ధ్వానాలు పలికారు.

యువరాణి, మహారాజు రథాన్ని అధిరోహించారు.

రథం కదిలింది.

వెనువెంట మహామంత్రీ తదితరులు గుర్రాలపై బయలు దేరారు.

అలా వెళ్ళి వెళ్ళి సముద్రతీ రాన వున్న కుంభీరనాధుని ఆల యం చేరుకున్నారు.

అలకాదేవి రథం దిగి తండ్రితో కలసి దేవాలయంలోనికి వెళ్ళింది.

కుంభీరనాధునికి భక్తితో నమస్కరించింది.

అర్చకులు ఆ కులదైవాన్ని అనేక విధాల పూజించారు. తీర్థప్ర సాదాలు భక్తితో స్వీకరించి ఆలయం వెలువడి వచ్చారు.

అలా గుడిలో నుండి బయటకు వస్తున్న అలకాదేవి దృష్టి సముద్రం వైపుమళ్ళింది.

అప్పుడు ఓవింత దృశ్యం ఆమెకళ్ళపడింది.

"నాన్నగారు అటు చూడండి" అందామె ఆశ్చర్యంతో.

అందరి దృష్టి సముద్రం మీదకు మళ్ళింది.

నక్కలు కూర్చిన రథమొకటి అతివేగంగా ఆకాశంలో ఎగురుకుంటూ వస్తోంది.

రెప్పవాల్చకుండా అంతా దానినే చూడసాగారు.

అందులోంచి క్రిందకు దిగాడు ఖిఖీరథుడు విచిత్రమైన అతని రూపురేఖల్ని వింతగా చూడసాగారు అక్కడున్నవా రంతా.

మహామంత్రి సోమదత్తుడు అతని వద్దకు వెళ్ళి, "ఎవరు స్వామీ తమరు? ఏం పనిమీద ఇలా విచ్చేసారు? అని వినయుంగా అడిగారు.



దానికి శిఖీరథుడు చిరు నవ్వు నవ్వి, "మేము మహామాంత్రి కులం. ఈ రోజు మీ యువరాణి అలకాదేవి జన్మ దినము కదా! ఆశ్వీరదించవచ్చాము" అన్నాడు.

"తమ రాకతో మాకుంభీర ద్వీపం పావనమైంది. దయచేయండి" అని మహారాజు, యువరాణి చెంతకు తీసుకుని వచ్చాడు.

అలకాదేవి ఆ మహామాంత్రి కునికి సమస్కరించింది.

"చిరంజీవ" అని దీవించాడు శిఖీరథుడు.

"మహాత్మా తమరాకకు కారణం ఏమిటో తెలుపగలరా?" అడిగాడు మహారాజు

"చెబుతా మనం ముందు రాజమందిరం చెరుకుందామా? అన్నాడు.

"అవశ్యం"

అందరు తిరిగి రాజమందిరం చేరుకున్నారు.

మహారాజు, యువరాణి అలకాదేవి, మాంత్రికుడు శిఖీరథుడు, మంత్రి సోమదత్తుడు రహస్య మందిరంలో సమావేశం అయ్యారు.

"విజయేంద్ర నీ కుమార్తె అలకాదేవి కారణజన్మురాలు ఈమె సాధించవలసిన మహత్కార్యం ఒకటి వుంది" "మహత్కార్యమా? ఏమిటది" అని ఆశ్చర్యంగా అడిగారు మహారాజు.

"సమయం వచ్చినప్పుడు అంతా మేమే చెబుతాం ముందు ఈ చిరంజీవిని నా శిష్యురాలిగా స్వీకరించి ఆమెను సకలాస్త్ర శస్త్ర విద్యాపారంగతురాల్ని చేస్తాను. ఏమమ్మా అలకా ఏమిటి నీ వుద్దేశ్యం అని అడిగారు శిఖీరథుడు.

"ధన్యురాల్ని గురుదేవ తమ వంటి మహామాంత్రికుల దగ్గర శిష్యరికం చెయ్యడం కన్నా వేరే భాగ్యమేముంటుంది" అన్నదామె.

"అయితే నీవు ఏడాది పాటు మాతో వుండాలి మేము ఎక్కడ సంచరిస్తే అక్కడకి రావాలి.

(ఇంకావుంది)



స్పెషల్ క్విజ్ బిట్స్ ప్రశ్నలు

1. హైదరాబాద్‌లోని ఆంధ్రబాలికల పాఠశాల ఎప్పుడు నెలకొల్పిరి? ఎవరు నెలకొల్పిరి?
2. ఆంధ్ర రాష్ట్రము కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసినది ఎవరు? ఎప్పుడు? ఎక్కడ ప్రారంభించిరి?
3. ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు తొలిసారి ఎక్కడ నెలకొల్పిరి? ఎప్పుడు?
4. తెలుగులో మొట్టమొదటి వార్తా పత్రిక ఏది?
5. ఆధునిక యుగంలో మహాకవి అని ఎవరిని పిలుస్తారు?
6. గాన సుధాకర అను బిరుదు ఎవరికి కలదు?
7. భారత కోకిల అని ఎవరికి బిరుదు?
8. తెనాలి రైల్వేస్టేషన్ వద్ద నల్లజెండా ప్రదర్శన నిర్వహించిన వ్యక్తి ఎవరు?
9. ఆంధ్ర రాష్ట్ర మొదటి రాజధాని ఏది? ముఖ్య మంత్రి ఎవరు?
10. కాంగ్రేసు పార్టీ యొక్క ఆధికారిక చరిత్రకారుడెవరు?
11. అల్లూరి సీతారామరాజు ముఖ్య అనుచరులు ఎవరు?
12. సీతారామరాజు దాడిచేసిన తొలి పోలీస్‌స్టేషన్ ఏది? ఎపుడు?
13. విజయవాడ కాంగ్రెస్ సభలో త్రివర్ణ పతాకమును రూపుదిద్దినది ఎవరు?
14. ఆంధ్రమహిళా సభ వ్యవస్థాపకురాలు ఎవరు?
15. ఆంధ్రరాష్ట్ర కాంగ్రేస్ ఎప్పుడు, ఏర్పడినది? తొలి కార్యదర్శి ఎవరు? అధ్యక్షుడెవరు?
16. మొట్టమొదట తెలుగులో ముద్రించబడిన గ్రంథమేది? ఎపుడు?

స్పెషల్ క్విజ్ జవాబులు (43) పేజీలో



నాటిక

చిలుక సందేశం

పురాణపండ రంగనాథ్

(తెర లేచేసరికి రంగస్థలానికి మధ్యగా ఒక బాలిక ఆకుపచ్చటి దుస్తులతో పూలు, పళ్ళు, కిరీటంతో ఒక చెట్టువలె నిలచి వుంది. రంగస్థలం అంతా క్రమంగా కాంతి వ్యాపించింది. వీనుల విందైన సంగీతం వినిపిస్తుంది.

ఒక వైపు నుంచి చిలుక ముక్కు ఆకారంతో వున్న బాలిక రెక్కలు ఆడిస్తూ ప్రవేశించి, చెట్టు చుట్టూ ప్రదక్షిణం చేస్తూ యిలా పాడింది.)

చిలుక : చిలుకను నేను. బంగారు పలుకుల మొలకను నేను
వనదేవత మా అమ్మ, భూదేవికి మొలచిన కొమ్మ
సరస్వతి చేతి బొమ్మను నేను, పిల్లాపాపల నేస్తం
నేను, చిలుకను నేను! బంగారు పలుకుల మొలకను
నేను!

చెట్టు : (ఆశీర్వదించినట్టు చేయి కదిపింది)

చిలుక : అమ్మకు దండం పెడతాను. అమ్మకు అందం
తెస్తాను. మా అమ్మకు ఆనందం కలిగిస్తాను.

(అని ముమ్మారు తిరిగి ఒక పక్కకు వెళ్ళి పోయింది).

(సస్పెన్స్, భయవాతావరణాన్ని సూచించే ధ్వని)



ట్రలవాడు : (ఒక ప్రక్క నుంచి వస్తూ) చెట్టూ కొట్టే; పిట్టా పట్టే మడిసిని నేను, కొమ్మా కొట్టే; బొమ్మా చేసే మడిసిని నేను, ఒక్క వేటుకు చెట్టు కూల్చే పుట్టెడు కట్టెలు చేతపట్టె మడిసిని నేను, ఓకు, మద్ది, వేప, మర్రి ఏ చెట్టునైనా కొడతాను వాగొడ్డ లికి నైవేద్దం పెడతాను చెట్టూ కొట్టే పిట్టా పట్టే మడిసిని నేను.

(అని చెట్టు చుట్టూరా తిరిగి నాణ్యం పరిశీలించి మరొక ప్రక్కకు వెళ్ళి చెట్టు కొట్టే ప్రయత్నం చేశాడు.)



చెట్టు : (కదిలింది. కళ్ళు తెరిచింది. చిలుకవైపు చూసింది) వనదేవతను నేను, నవజీవన దాతను నేను, పూలూ, పళ్ళూయిస్తాను, ఆకులు కొమ్మలు యిస్తాను, వేళ్ళ నిండా మట్టిని పట్టే భూసారాన్ని కాపాడతాను, రంగు రంగుల పక్షులకు ఇంటిని నేను, పంచరంగుల లోకానికి ఆక్సిజన్‌ని నేను,

నన్ను కొట్టే ఆమనిషిని చూడు వాడి దురాగతాన్ని ఆపు!

చిలుక : (చెట్టు చుట్టూ తిరుగుతూ) అలాగేనమ్మా! అలాగే నమ్మా! అహంకార మనిషి దురాగతం ఆపుతాను, నిన్ను నేను రక్షిస్తాను.. రక్షిస్తాను..

(లైట్లు ఆరిపోయాయి - మరల వెలిగాయి)

కట్టెలవాడు : (గొడ్డలి పదును చూసుకొని చెట్టుకి వేగంగా, లయ బద్ధంగా ప్రదక్షిణం చేసి ఒక కొమ్మపై వేటు వేయ బోయి ఆశ్చర్యంగా, హఠాత్తుగా ఆగిపోయాడు. ఆ కొమ్మ దగ్గర మెరుపు మెరసినట్లనిపించింది. మరల గొడ్డలి పదును చూసుకొని రెండవ నైపు వేటు వేయబోయి అక్కడేదో కనిపించినట్లు స్తంభించి పోయాడు. ఈ సారి ముందు నైపునకు వచ్చి వేటు వేయబోయాడు. లైట్లు ఆరిపోయాయి. వెలిగే సరికి చెట్టు మొదలు దగ్గర చిలుక ఒక బోర్డు పైకెత్తి నిల చివుంది. ఆ బోర్డుపై ఇలా వ్రాసి వుంది. '' ఇవాళ వద్దు! రేపు! ''



కట్టెలవాడు : (ఏమనుకొన్నాడో గొడ్డలి భుజాన వేసుకుని దిగాలుగా వెళ్ళిపోయాడు).

చిలుక : (ఆనందంగా) అమ్మకు దండం పెడతాను. అమ్మకు అందం తెస్తాను. మా అమ్మకు ఆనందం కల్గిస్తాను.

(అని చెట్టు చూట్టూ తిరుగు తూ నృత్యం చేస్తుంది).

చెట్టు : (దీవిస్తుండగా)

నేపథ్యంలో : ''వృక్షోరక్షతి రక్షితః''


(అని గంభీరంగా వినిపిస్తుంటుంది)

(లైట్లు ఆరిపోయాయి) (అయిపోయింది.)

చిన్నమాట :

ఈ అంశాన్ని బాలబాలికలు తమ తమ స్కూల్స్ వార్షికోత్సవాలలో సులభంగా ప్రదర్శించుకొనవచ్చును. అలా ప్రదర్శించే వారు రచయితకి చిన్న కార్డుపై తెలియ చేయండి.

పురాణపండ రంగనాథ్,
29-10-30
సూర్యారావు పేట
విజయవాడ-2



ఇ జరగదనీ అతడు చెప్పాడు. ఆ రోజున ఇంత చక్కటి ఆలోచన చెప్పిన వారు కూడా లేరు.

ఎమెరిక్ క్రూస్: ఇతడు ఫ్రాన్స్ దేశీయుడు. తన పూర్వులకంటే ఎంతో విశాల దృక్పథంతో ఆలోచించాడు. అతడి ఆలోచన యూరప్ ఖండానికి మాత్రమే పరిమితం కాలేదు. భారతదేశాన్ని, చైనాను కూడా చేర్చి ఒక ప్రపంచ సమితికి 1623 లో పథకం రూపొందించాడు. ఇది జరిగి మూడువందల యాభైసంవత్సరాలు దాటింది. యుద్ధాలు సంభవించడానికి గల ఆర్థిక కారణాలను గురించి ఆ కాలానికి సరిపోయే భావాలు ఎన్నో అతడికి వున్నాయి. అవి ఈ రోజున మనం దినపత్రికలలో చదివే వార్తల మాదిరిగా ఉండేవి. 'స్వేచ్ఛా వ్యాపారాన్ని' ప్రోత్సాహించడం అతడి ప్రపంచ సమితి లక్ష్యం. అంటే ఒక దేశపు సరుకుల మీద మరో దేశం దిగుమతి పన్నులు విధించకుండా, అన్ని దేశాలు ఒక అంగీకారానికి రావడం శాంతి సాధనకు, వాణిజ్య సహకారం అతిముఖ్యమని అతడు విశ్వసించాడు. ఆహారం, స్నేహం తగినంతగా లేకపోవడమే అనేకనేక అంతర్జాతీయ వివాదాలకు మూలకారణమని క్రూస్ 350 ఏళ్ళక్రితమే స్పష్టంగా గుర్తించాడు. అతడు సూచించిన ప్రపంచసమితికి "శాశ్వత మండలి ఉంటుంది. అది ఒక 'తటస్థ నగరం' లో సమావేశమవుతూ వుంటుంది. రెండు వేర్వేరు దేశాల నడుమ సంభవించే వివాదాలలో ఏ పక్షాన్నీ సమర్థించకుండా మౌనం వహించేది తటస్థ నగరం. ఇటువంటి నగరంగా 'వెనిస్' ను అతడు సూచించాడు. మండలి ఓటింగ్ పెట్టి, అధిక సంఖ్యాక సభ్యుల అభిప్రాయం ప్రకారం వివాదాలను పరిష్కరిస్తుంది. చర్చలు విఫలమైతే, సంఘర్షణ సంభవిస్తే, దానిని అణచివేయడానికి, క్రమస్థితిని కాపాడటానికి 'ప్రపంచ పోలీసు దళం' ఒకటి వుంటుంది." ఇవీ అతని భావపరంపరలో కొన్ని అంశాలు.

(అయిపోయింది.)



జవాబులు :

1. 1928సం., కందుకూరి వీరేశలింగం
2. పొట్టి శ్రీరాములు, 1952 అక్టోబరు19న, మద్రాసులో
3. 1954 సం.లో గుంటూరు నందు
4. సత్యదూత.
5. శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ. శ్రీ)
6. మంగళంపల్లి బాలమురళీ కృష్ణ
7. సరోజినీ నాయుడు
8. జి. పున్నయ్య శాస్త్రి
9. కార్నూలు, టంగుటూరి ప్రకాశం పంతులు
10. భోగరాజు పట్టాభి సీతారామయ్య
11. అగ్గిదొర, మల్లుదొర, గరటందొర
12. చింతపల్లి, 1922 ఆగష్టు 22న
13. పింగళి వెంకయ్య
14. దుర్గాబాయి దేశ్‌ముఖ్
15. 1918 జనవరి 22న, కొండా వెంకటప్పయ్య, న్యాపతి సుబ్బారావు
16. బైబిల్ క్రీ.శ. 1747.




మీకు తెలుసా ?

భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో 1942 ఆ. 8వ తేది సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. ఆరోజు అఖిల భారత కాంగ్రెస్ మహాసభ బొంబాయిలో సమావేశమై "క్విట్ ఇండియా" తీర్మానాన్ని ఆమోదించింది.

2. ఆనాటి నినాదమే కరో యా మరో - గాంధీజీ





కలౌ వెంకటేశాయ ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయనమః కలౌస్కందాయ



శ్రీ వల్లీ దేవ సేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి
దేవస్థానం - ఇంద్రకీలాద్రి,
కొత్త పేట, విజయవాడ - 1.

దేవస్థాన నిర్మాత: శ్రీ యిద్దిపిల్లి గురువులు దాను

-: పూజా రుసుము వివరములు :-

శాశ్వత నిత్యపూజ	1116-00
కృత్తిక లేక శుద్ధ షష్టి శాశ్వత పూజ	500-00
శాశ్వత పూజ (సంవత్సరమునకు ఒకసారి)	250-00
నిత్యపూజ (నిత్యము 1 సంవత్సరమునకు)	150-00
కృత్తిక లేక శుద్ధ షష్టి (సంవత్సరము చందా)	50-00
సంవత్సరమునకు ఒకసారి నిత్యపూజ	30-00
కృత్తిక లేక శుద్ధ షష్టి పూజ ప్రతినెల	10-00
11 ద్రవ్యముల అభిషేకములు	150-00
శాంతికళ్యాణము	600-00

గమనిక: ఉభయదాతలు పూజసమయమున రాని యెడల వారికి ప్రసాదు పోస్టుద్వారా పంపబడును. చిరునామాలో మార్పు ఉన్నఎడల తెలుపగలరు.

గమనిక: దేవస్థానము తెరచి వుంచువేళలు ఉ. గం. 6 మ. 12,5 రాత్రి 8 వరకు

ఇట్లు
యిద్దిపిల్లి సత్యనారాయణ
వంశపారంపర్య ధర్మకర్త



చిన్నకథ



"ఆదర్శ బాలుడు"

రచన: కోటంరాజు

అది రామాపురం అనే చిన్న పల్లె. ఆ పల్లెలో ఒక పల్లెటూర్లో ప్రకాశరావు అనే రిక్షా కార్మికుడు వున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. పెద్దవాని పేరు రామారావు, రెండవవాని పేరు భాస్కరరావు. అయితే వీరిది చాలా పేద కుటుంబము. పొలము, పుట్ర, నగ, నట్ర ఏమియూ లేవు. వారి తండ్రి ఐన ప్రకాశరావు రిక్షాత్రొక్కి సంపాయిస్తున్న చాలీ చాలని సంపాదన తోనే వారు జీవనాన్ని గడపాల్సి వచ్చేది. జీవనం చాలా కష్టంగా వున్నా పరిస్థితులలో చిన్న కుమారుడైన భాస్కరరావును ఆ గ్రామములో వున్న ప్రభుత్వ హాస్టలులో చేర్పించాడు. పెద్ద కుమారుడైన రామారావు తల్లితో కలసి పొలముపనులకు వెళ్ళి జీవనం సాగిస్తున్నారు.


హాస్టల్ లో చదువుచున్న భాస్కరరావుకు బట్టలు పూర్తిగా చినిగి పోయినాయి. తండ్రిని అడగటానికి చాలా బాధపడ్డాడు. తండ్రి సంపాదించిన డబ్బు కుటుంబానికే సరిపోవటములేదు. ఇంకా నాకు బట్టలు ఏం కుట్టించగ లదు అనుకొని అట్లాగే కాలం గడుపుచున్నాడు. అలాకొంత కాలం గడిపేడు. బట్టలు పూర్తిగా చినిగి పేలికలు అయిపోయినవి. తండ్రిని డబ్బు అడుగుట తప్ప లేదు భాస్కరరావుకు.

ఒకరోజు భాస్కరరావు తండ్రి "నాన్నా, నాన్నా బట్టలు పూర్తిగా చినిగిపోయినవి. బట్టలు కుట్టించవా అని అడిగాడు. పాపం తండ్రి దగ్గర డబ్బులు లేవు. అయినప్పటికి చేసేది లేక గ్రామములో వున్న వడ్డీ వ్యాపారి దగ్గరకు ప్రకాశరావు, భాస్కరరావు వెళ్ళి రిక్షాను తాకట్టు పెట్టుకొని ఒక వంద రూపాయలు ఇమ్మని అడిగాడు ప్రకాశరావు. వడ్డీ వ్యాపారి సరే ఇస్తానని చెప్పాడు.







కాగితాలపై ప్రకాశరావు వ్రేలిముద్ర వేశాడు. 100 రూపాయలు తీసుకొచ్చుకున్నాడు. పాపం భాస్కరరావుకు 100 రూపాయలు పెట్టి బట్టలు కుట్టించాడు. క్రొత్త బట్టలు వేసుకున్నాక బూట్లు కావాలని కోర్కె వచ్చింది. తండ్రిని బూట్లు కొని పెట్టమని అడిగినాడు. డబ్బు లేదు గదా నాయనా అప్పుతీసుకున్నా 100 రూపాయలు నీబట్టలకే సరిపోయాయి కదయ్యా అని జాలి ముఖంతో కుమారుని తలపై చేయి వేసి దీనంగా చెప్పేడు ప్రకాశరావు. అంతటితో భాస్కరరావు తటాలున తండ్రి వైపు చూసి, అదేమిటి నాన్నగారు, నిన్న మీరు ఆ వడ్డీ వ్యాపారుని దగ్గర 150 రూపాయలు తీసుకున్నారు కదా! 100 రూపాయలు బట్టలకు పోను ఇంకా 50 రూపాయలు వున్నాయి కదా! అని ఆశ్చర్యంగా అడిగాడు. లేదయ్యా నేను ఆ వ్యాపారి దగ్గర తీసుకున్నది 100 రూపాయలు మాత్రమేనయ్యా అని చెప్పినా వినకుండా భాస్కరరావు వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్ళి నిన్నటి రోజున మా నాన్న ప్రకాశరావు వ్రేలిముద్రలు వే కాగితాలు ఒక్కసారి చూపించ వడ్డీ వ్యాపారిని అడిగేడు. వ్యాపారి కాగితాలుతెచ్చి చూపించాడు. దానిమీద ప్రకాశరావు150 రూపాయలు అప్పుగా తీసుకున్నట్లుగావ్రాసివున్నవి. వడ్డీ వ్యాపారిని భాస్కరరావు నిలదీశాడు. ఆ వ్యాపారి భాస్కరరావును తప్పు జరిగినందున క్షమించమని కోరాడు. అంతట భాస్కరునికి మనస్సులో బాధ కలిగింది. మానాన్నకు చదువు రాని కారణాన కదావడ్డీ వ్యాపారి మోసం చేయటానికి తలపడ్డాడు. ఈగ్రామంలో ఈ విధంగా ఎందరు చదువు రానివారు దళారుల మోసానికి గురౌతున్నారో నని 10వ తరగతి చదువుచున్న భాస్కరరావు గ్రామములో చదువు రాని వారందరకు రాత్రిపూట వీధి దీపాల క్రింద చదువునేర్పుట ప్రారంభించాడు. వారిలో భాస్కరరావు తండ్రి లేక ప్రకాశరావు కూడా భాస్కరరావుకు శిష్యుడే! ఒక్క ఆరు మాసాలలో ఆగ్రామములో వున్న నిరక్షరాస్యులలో 80%ను




అక్షరాస్యులుగా చేయగలిగాడు భాస్కరుడు. ఈ విషయం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వా నికి తెలిసింది. వెంటనే భాస్కర రావును ప్రభుత్వము గుర్తించి తగిన బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి ప్రదాన ఉత్సవంలో పాల్గొన్న అనేక ప్రభుత్వ అధికారులు, అనధికా రులు భాస్కరరావును కొనియా డుతూ నీవు పేరుకు తగినట్లుగానే ప్రకాశిస్తున్న సూర్యుని లాంటివా డివి. నీ యొక్క తెలివి తేటలతో గ్రామములోని వారంతా చదువుకు న్నారు. నీలాగ ప్రతి గ్రామములో విద్యార్థులు గ్రామ ప్రజలను అక్షరా స్యులుగా చేయాలని నీవు వారంద రికి ఆదర్శ భాస్కరుడు కావాలని కొనియాడారు. మరియు అతనికి "యువ భాస్కరుడు" అని ప్రభుత్వం బిరుదు ప్రదానంచేసి, భాస్కరరావుకు ప్రభుత్వం తరు పున ఉన్నత విద్య చెప్పించటానికి ఏర్పాటు చేసింది.



పంచగంగలు	:	కావేరి, తుంగభద్ర, కృష్ణవేణి, గౌతమి, భగీరధి.
తల్లులు	:	రాజు భార్య, అన్న భార్య, గురుభార్య, భార్యను గన్న తల్లి, తన్ను గన్న తల్లి.
తండ్రులు	:	తన్ను గన్నవాడు, తన కల వేడుకల చేసిన వాడు, చదువు చెప్పిన వాడు, ఆపదయందు భయము తీర్చి రక్షించినవాడు, విపత్తులో అన్నము పెట్టి కాపాడిన వాడు.
పంచాంగములు	:	తిధి, వారము, నక్షత్రము, యోగము, కరణము
పంచకావ్యములు	:	రఘువంశం, కుమారసంభవం, మేఘసందేశం, మాఘం, భారవి.
పంచవన్నెలు	:	తెలుపు, ఎరుపు, నలుపు, ఆకుపచ్చ, పసిమి.
పంచామృతములు	:	ఉదకం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె.
పంచప్రాణములు	:	పానము, అపానము, వ్యానము, ఉదానము, సమానము.








ఆంధ్ర నాయక శతకము

పరిచయం: శ్రీకానుల పురుషోత్తమ కవి భట్ట రాజ వంశజుడు. కాలము క్రీ.శ. 18 వ శతాబ్ద ప్రాంతం. పురుషోత్తమ కవి ప్రధానంగా భక్తి భావ - సౌందర్య పోషణం భగవంతుడ్ని వ్యాజ స్తుతిచేయడం. ఈ శతకంలో కనిపిస్తుంది. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు అనేక మహాసభలలో బమ్మెర పోతరాజు భాగవతం వ్రాయకపోతే పురుషోత్తమ కవి వ్రాసే వాడని మహోత్సాహంతో, కిన్నెర కంఠంతో ఆయన పద్యాలు పఠించవారని నానుడి. భట్టరాజ కులంవారి స్తోత్రాలతో సరస్వతీదేవి 'పరికల్పిత సాన్నిధ్యం' కలదిగా కాళిదాసుని అభివర్ణనం. ఈ మహనీయుడ్ని కన్న పుణ్య దంపతులు రమణమాంబ, అప్పలరాజులు ధన్యజీవులు. అద్దంకి తిరుమలాచార్యులు. వీరి గురువై తరించాడని నానుడి.

మాన్యహితుడేనని తనను గూర్చి చెప్పుకొన్నాడు. ఈ మహనీయుని జన్మస్థలం కృష్ణాజిల్లా దివిసీమకు చెందిన పెరంప్రోలు గ్రామం. ఇతని వంశీకులు ఇప్పటికీ ఆ గ్రామంలో ఉన్నారు. వారిది కాశ్యప గోత్రం. ఈ కవి మనసా హరిపాదము లాశ్రయింపవే, పరాకు భద్ర శైల రామా! భక్త కల్పకద్రుమా! అను మకుటములుగల రెండు శతకాలను, ఆంధ్రనాయక శతకమునూ, హంసలదీవి గోపాల శతకమునూ రచించినాడు. ఆంధ్ర శతక సాహిత్యములో ఆంధ్ర నాయక శతకమునకు విశిష్ట స్థానం ఉన్నది. చిత్ర చిత్ర ప్రభావ! దాక్షిణ్యభావ! హత విమత జీవ! శ్రీ కాకుళాంధ్ర దేవ! అనేది యీ శతకానికి మకుటం. కృష్ణామండలంలో శ్రీకాకుళ పుణ్య క్షేత్రంలో వెలసిన ఆంధ్రవిష్ణు దేవుని వ్యాజనిందా సుందరంగా ఈ కవి స్తుతించినాడు. వ్యాజనిందా రూపమున రచింపబడ్డ శతకం బహుశా ఆంధ్ర భాషలో ఇదేనేమో. విశ్వనాథసత్యనారాయణగారికి నచ్చిన శతకాలలో ఆంధ్ర నాయక శతక మొకటి. ఒక్క ఆంధ్ర నాయక శతకంలోనే

ఆలు నిర్వాహకురాలు భూదేవి యై
యఖిలభారకు డనునాఖ్య దెచ్చె
నిష్ట సంపన్నురాలు ఇందిర భార్యయై
కామితార్థదు డన్న ఘనత దెచ్చె
కమల గర్భుడు సృష్టికర్త తనూజు డై
బహుకుటుంబకు డన్న బలిమి దెచ్చె
గలుష విధ్వంసని గంగ కుమారి యై
బతిత పావను డన్న ప్రతిభ దెచ్చె

నాంధ్రు బిడ్డలు దెచ్చు ప్రఖ్యాతి గాని
మొదటి నుండియు నీవు దామోదరుడవె
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమత జీవ, శ్రీ కాకుళాంధ్ర దేవ

చిత్ర చిత్ర, ప్రభావ = మిక్కిలి ఆశ్చర్యకరములైన మహిమలు కలవాడా; దాక్షిణ్య భావ = దయతో గూడిన మనస్సు గలవాడా; హత, విమత, జీవ = కొట్టబడిన శత్రువుల ప్రాణములు గలవాడా; శ్రీ కాకుళ + ఆంధ్రదేవ = శ్రీకాకుళ క్షేత్రమునందు ఆంధ్ర విష్ణువు అను పేరుగల స్వామీ; నిర్వాహకురాలు = సమర్థురాలై భరించు; భూదేవి = భూమి; ఆట + ఐ = ఒక భార్య అగుటచేత; అఖిల భారకుడు = సమస్తమును మోయువాడు; అను = అను; ఆఖ్యన్ = పేరును (కీర్తిని); తెచ్చెన్ = నీకు తెచ్చెను; ఇష్టసంపన్నురాలు = కోరిన సంపదకలిగిన; ఇందిర = లక్ష్మీదేవి; భార్యయై = భార్య అగుటచేత; కామితార్థకుడు = కోర్కెలను ఇచ్చువాడు; అన్న = అను; ఘనతన్ = గొప్పతనమును; తెచ్చెన్ = నీకు తీసికొని వచ్చెను; సృష్టికర్త = సకలమును సృజించినవాడు; తనూజుడై = కన్నకొడుకగుటచేత; కమల గర్భుడు = బ్రహ్మ; బహు

కుటుంబకుడు = పెద్ద సంసారము గలవాడు; అన్న = అను; బలిమిన్ = బలమును (అతిశయమును); తెచ్చెన్ = నీకు కలిగించెను;

కలుష విధ్వంసిని = పాపములను నశింపజేయు; గంగ = గంగానది; కుమారియై = కూతురు అగుటచేత; పతిత పావనుడు = పాపులను పవిత్రులను జేయువాడు; అన్న = అను; ప్రతిభన్ = ఉన్నతిని; తెచ్చెన్ = నీకు తెప్పించెను; ఆండ్రు = భార్యలును; బిడ్డలు = సంతానమును; తెచ్చు = సంపాదించు; ప్రఖ్యాత = ప్రతిష్ఠ; కాని = తక్క; మొదటినుండియన్ = ఆది నుండియు; నీవు = నీవు; దామోదరుడవె = నిష్ప్రయోజకుడవె;

తాత్పర్యము: స్వామీ! శ్రీ కాకుళ పుణ్యక్షేత్రమున వెలసిన ఆంధ్ర విష్ణువు అనుపేరు గలదేవా! సర్వాన్నీ మోసే భూదేవి అనే భార్యవల్ల అఖిల భారకుడనీ, గొప్ప సంపద కలిగిన లక్ష్మీదేవి అనే మరో భార్య వల్ల కామితార్థ ప్రదాయకుడనీ, సృష్టికర్త అయిన బ్రహ్మ అనే కొడుకు వల్ల పెద్ద సంసారి అనీ, పతిత పావని అయిన గంగానది అనే కూతురువల్ల పతిత పావనుడనీ, ఇలా భార్యవల్లా, పిల్లలవల్లా నీకు ప్రఖ్యాతి కలిగింది. అంతే గాని స్వయంగా నీవు ఏమీ చేతగానివాడవే. కష్టమొకరిది ఖ్యాతి నీది. నీవే కాదు నీ కుటుంబమంతా గొప్పదే అనే స్తుతి ఈ నిందా పద్యంలో గర్భితంగా ఉన్నది.

దామోదరుడు = ఉదరంపై వనమాల కలవాడని అర్థం (విష్ణుదేవుడు) లోకంలో నిష్ప్రయోజకుడు అనే అర్థంలో కూడా వాడతారు.



వ్యాఖ్యాత: శ్రీ శనగన నరసింహస్వామి
ప్రధాన అధికారి తెలుగు విభాగం (రిటైర్డ్)
ఆంధ్రలయోలా కాలేజి, విజయవాడ - 8.

మర్రిచెట్టు క్రింద నెమలి, కోయిల తమ మిత్రులైన కుందేలూ, కోతి కోసం ఎదురుచూడ సాగాయి. సమయం కోసం కాచుకొని కూర్చున్న ఎలుగుబంటు, నక్క, తమకు చక్కటి అవకాశం చిక్కినందున సంతోషించాయి. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుందేలు, కోతీ, కోయిలా, నెమలుల మధ్య కలహాన్ని పెట్టాలని అనుకొన్నాయి. అనుకోవడమే తడవుగా నక్క, ఎలుగుబంటూ మర్రిచెట్టు దగ్గరకు వెళ్ళాయి. వీటిని చూచి చెట్టు క్రింద నున్న నెమలి, కోయిలా ఒకళ్ళ ముఖం ఒకళ్ళు చూసుకొన్నాయి.

నక్క వాటిని మాటల్లోకి దింపుతూ, ''నెమలిగారూ! మీ నాట్యం అద్భుతం! మీలాగా గొప్పగా నాట్యం చేసే వాళ్ళు ఈ ప్రపంచం మొత్తంలో ఎవరూ లేరు - అని నానమ్మకం. మీ నృత్యం ఎంత భావయుక్తంగా వుంటుందనీ'' అంది.

నెమలి ఈ మాటలకు నవ్వి ఊరుకొంది. నక్క అక్కడితో ఆగకుండా ''కోయిలమ్మా! నీ పాట మాత్రం తక్కువదా! నీవు కమ్మని కంఠమెత్తి పాడుతుంటే లోకాలన్నీ స్తంభించి పోతాయి. నిజంగా నీది గంధర్వ గానం అనుకో'' అంది.

నక్క యిలా మాట్లాడటం నెమలికీ, కోయిలకూ వింత అన్పించింది. నక్క మాత్రం ఎలుగుబంటు వైపు తిరిగి ''ఎలుగు మావా! నువ్వు నెమలిగారి నాట్యాన్ని చూశావా! కోయిలమ్మ పాటను విన్నావా?'' అని అడిగింది.

ఎలుగుబంటు లేదంటూ తల అడ్డంగా తిప్పింది.

''అరరె! భలేవాడివే! కోయిలమ్మ పాటకు నెమలి గారు నాట్యం చేయటం చూసేవాళ్ళకు ఆకలిదప్పులు కూడా తెలియవు'' అంటూ నక్క - నెమలీ, కోయిల వైపు తిరిగి, ''మా ఎలుగు మావ మీ ఆటపాటలు యింతవరకు ఎరుగడంట, ఒక్కసారి మీరు మాకు అదృష్టం కలిగించండి'' అంటూ ప్రార్థించింది.

నెమలికి, కోయిలకు వాటి మీద జాలికలిగింది. కానీ అవి మాత్రం ఏంచెయ్యగలవు? తమ మిత్రులు కుందేలు, కోతి లేవుకదా! యిక డప్పు ఎవరు వాయిస్తారు? తాళం ఎవరు వేస్తారు? అదే మాట అవి నక్కతో అన్నాయి.

అందుకు నక్క - ముఖం విచారంగా పెట్టి "అయ్యో మీరింత అమాయకులు గనుకే మిమ్మల్నిద్దరినీ ఆ కుందేలూ, కోతి మోసం చెయ్యగలుగుతున్నాయి. మీరు మాత్రం యింకా తెలివితక్కువగా "కుందేలు అన్నా" 'కోతిబావా' అంటూ వాళ్ళ కోసం కలవరిస్తున్నారు" అంది.

ఈ మాటలకు నెమలీ, కోయిలా ఆశ్చర్యపోయాయి. నెమలి ఆశ్చర్యం నుండి తేరుకొంటూ, "అదేమిటి నక్క బావా! కుందేలన్నా, కోతిబావా, మమ్మల్నేం మోసం చేశారు?" అని అడిగింది.

నక్క తన ఎత్తు పారుతున్నందుకు లోలోన సంతోషిస్తూ గొంతుసర్దుకుని. "ఈ రోజు ఉదయం నేను కళ్ళారా చూశాను, కుందేలూ, కోతి కొండ అవతల ప్రక్కన ఉన్న సరోవరం దగ్గర హంసతో స్నేహం కలిపి దానిని ఒకటే పొగిడేస్తున్నాయి."

"అందులో తప్పేముంది? రేపు నేనూ, కోయిలా కూడా వెళ్ళి ఆ నూతన మిత్రుడిని కలుసుకుంటాం" అంది నెమలి.

"మీరెంత పిచ్చి మొహాలో నాకర్థమయింది. హంసను మెచ్చుకోవడంలో తప్పులేదు - కానీ నిన్నూ, కోయిలనూ, అనవసరంగా తిట్టాయి. అబ్బా! నేను వినలేకపోయాననుకో!" అంది చెవులుమూసుకొంటూ.

"ఏమన్నాయి? చెప్పు!" అన్నాయి నెమలి, కోయిలలు.

"నెమలి గారూ! మీ నాట్యం కంటే హంసనడకే ఎంతో బాగుంటుందట. మీవి అన్నీ పిచ్చిగంతులట. ఇక కోయిలమ్మా! ని గురించేమందో తెలుసా? నువ్వు కారు నలుపట, బొగ్గులా, నల్లగా



కెళ్ళొచ్చేరు కళ్ళజోడు, విసన కఱ్ఱా, బెత్తం తెచ్చి పెట్టడానికి.

'సర్లేండి! ఎవరు తింటే యేం? ఎవరో ఒకరు తిన్నారు కదా' అంటూ ఆవిడ లోపలి కెళ్ళి పోయింది.

నువ్వు కొంచెం మతిమరుపు తగ్గించుకో! అనలు నువ్వే తిని మా మీద పద్తున్నావేమో అనవస రంగా' అన్నారు మేస్టారు వెనుక నించి.

ఆవిడ వినిపించుకోలేదు. లోపలికెళ్ళి పోయింది. మరునిమి షంలో లబలబ లాద్తూ వెనక్కొ చ్చింది. చేతిలో ఒక స్టీలుప్లేటుంది. అందులో ఆరు లడ్డూలున్నాయి.

మనిషి మొత్తం ఒణికి పోతుంది.

'ఏమిటే! ఏమైందీ-? అన డిగేరు మేస్టారు.

'కొంప మునిగిందండీ! పొద్దున సామాను సద్దుతూంటే పురుగుల మందు మూడు లడ్డూల మీద ఒలికి పోయింది. ఈ ఆరూ పక్కన పెట్టి ఆ మూడు పక్కనపెట్టేను. బయట పారేద్దా మని మళ్ళీ ఏదో పనిలో పడి మర్చేపోయేను. ఈ ఆరు లడ్డూలు చూస్తే అది గుర్తుకొచ్చింది. ఈ లోపు వాటినెవరో తినేశారు. ఎలాగండీ ఇప్పుడూ? ఆ తిన్న వాళ్ళకి ప్రాణంమీద కొస్తే మన పీకల మీదకొచ్చినట్టు కాదండీ?

'అనుభవించు! ఎప్పుడూ మతి మరుపే! ఐనా ఎవరూ తినంది ఏం ప్రమాదం ముంచు కొస్తుందిలే? ఇంట్లో ఎలుకలెక్కువే కదా! ఏ ఎలికలో లాక్కెళ్ళి ఉంటాయి. రేపు చచ్చిపడున్నవి కనబడ్తే గానీ తెలీదు ఎన్ని తిన్నాయో?

ఆ ముక్క వింటూనే మొదటి కుఱ్ఱాడు కెవ్వుమని అరచి కిందపడి గిలగిలా కొట్టుకుంటూ బిగ్గరగా ఏడవసాగేడు.

'ఏమిట్రా? ఏమైందీ' అనడిగేరు మాస్టారు కంగారుగా 'ఆ లడ్డూలు నేనే తిన్నాను మాస్టారు! ఎవరికీ తెలీదులే అని కక్కుర్తి పడ్డా మాస్టారూ! నే



చచ్చిపోతో స్తారూ! నన్ను బతికించండి మాస్టారూ!

మేస్టారి మొహాన చిరునవ్వు మెరిసింది. 'లే!లే! ముందులేచి ఏడుపాపి కళ్ళు తుడుచుకో' అన్నారు.

పిల్లలందరూ ఆశ్చర్యంగా చూసేరుమాస్టారు వంక. ఆవిడ గూడా నవ్వుతోంది వాళ్ళని చూసి.

మాస్టారు గొంతు సవరించు కున్నారు.

'వినండి పిల్లలూ! ఇది నేను మీకు చెప్పే మొదటి పాఠం. మీరు ముగ్గురూ మొదటిసారిగా మా యింటి కొచ్చేరు. రేపట్నించీ ఇంట్లో పిల్లల్లా నాలుగు మూలలా తిరుగుతూ ఉంటారు. ఎక్కడైనా ఏమైనా విలువైన వస్తువులూ, ఇష్టమైన వస్తువులూ కంటబడచ్చు. మీలో ఏమైనా దొంగ గుణం ఉందనుకోండి. అది మీకు మంచిది కాదూ! మాకూ మంచిది కాదూ! అవునా-'

అవునన్నట్టు తలూపేరు పిల్లలు. 'అందుకే చిన్న చిట్కా వేసేను. మిమ్మల్ని ఒక్కొక్కరుగా పక్కగదిలోకి అది తెమ్మనీ, ఇది తెమ్మనీ పంపడం అంతా నాటకం. అక్కడ లడ్డూలు ఉంచింది మేమే. అందులో మందేమీ లేదు. ఎవరి మనసన్నా చెదుర్తుందాలేదా అని చూడడమే మాపని. ఒకడు దెబ్బ తిన్నాడు.'

మొదటి కుఱ్ఱాడు అది విని తలవంచుకున్నాడు. 'తలవొంచు కోకు. ఇప్పుడే తలెత్తాలి. తప్పు చేశావ్ సరే! అదీ అందరికీ సహజమే! దాన్ని ధైర్యంగా ఒప్పుకుని మళ్ళీ చేయక పోడమే బాగుపడ్డానికి మార్గం. ఒక విషయం తెలుసుకో. గదిలో ఎవరూ లేక పోయినా మదిలో ఎవరూ లేరను కోకు. నిన్ను గమనించేవాడు బైట లేడు. లోపలే ఉన్నాడు. వాడు సాక్ష్యం చెప్పినా నీ నోటంట చెప్పాల్సిందే. అలా ఒప్పుకునే పరిస్థితి ఒస్తే ఏమైపోతావ్. అంతకు ముందు బుకాయించిందంతా ఏమ వుతుందీ-' ఆగేరు మేస్టారు.



'దేనికైనా తుది హెచ్చరిక పొందకముందే మీకు మీరే బాగుపడ్డం మంచిది. మంచి వాడంటే మంచి గుణాలు కలవాడు కాదు. చెడ్డగుణాలు లేనివాడు. అన్నిట్లోకీ దొంగగుణం మరీ చెడ్డది. దాని మూలాన నీకూ నష్టం. అవతలి వారికీ నష్టం. ఈ పాఠం మీకు చెబుదామనే ఈ ఏర్పాటు చేసేను. మీలో ఎవ్వరూ దానిజోలికి పోకుండా ఉంటే నేను మరీ సంతోషించే వాడిని. స్వయంగా నేనే తెచ్చి ఇచ్చి అభినందించేవాణ్ణి. ప్చ్! ఐనా ఇప్పుడు మునుచుకు పోయిందేమీ లేదు. నువ్వు బాగుపడ్డావు. ఇకనుంచీ ఈ దొంగ గుణం మానేస్తావా?'

మానేస్తానన్నట్టు తలూపేడు మొదటి కుఱ్ఱాడు. 'ఈ గుణం ఇక్కడితో నశిసిపోతే ఈ విషయం మన మధ్యే సమాధి ఐపోతుంది. కానీ మళ్ళీ ఎప్పుడన్నా ఇదే కక్కుర్తి పడ్డావా ఇంతకన్నా పెద్ద అవమానం, పైగా ఇంతకన్నా పెద్ద శిక్ష. అసలిప్పుడు శిక్షలేదు. నువ్వు వెంటనే ఒప్పుకున్నందుకు బహుమతిగా రెండు లడ్డూలు. మీరు కక్కుర్తి పడనందుకు చెరో రెండు లడ్డూలు.'

మేష్టారి భార్య నవ్వుతూ అందరి చేతుల్లోనూ రెండేసి లడ్డూలుంచింది.

'ఊ! ఎలా ఉందర్రా'? మొదటి పాఠం తియ్యగా ఉందా?'


పిల్లలు ఆనందంగా తలలూపేరు.

మేష్టారు పడక్కుర్చీలో హాయిగా, తృప్తిగా వెనక్కివాలేరు.









రమణక్క పేట కేంద్రోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం

రమణక్క పేట కేంద్రోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం స్థానిక వి.ఎం & సి.వి.ఎస్.ఎం.పి. ప్రాథమిక పాఠశాలలో ఏప్రిల్ 23 సాయంత్రం 5గం.లకు జరిగింది. ముసునూరు మండల అధ్యక్షులు శ్రీ దేవినేని ధాలారాం అధ్యక్షత వహించింది. నూజివీడు నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ కోటగిరి హనుమంత రావు ముఖ్య అతిథి కాగా, శ్రీ మేకా ప్రతాప అప్పారావు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ కె గోపాలరావు (బి.ఇ.) ముసునూరు మండల అభివృద్ధి అధికారి సభానిర్వహణ చేశారు.

మండల విద్యాశాఖాధికారి (ముసునూరు) శ్రీ టి. డేనియల్, ఎన్.టి.యు. జిల్లా నాయకులు శ్రీ డి డి. విజయకుమార్, ఎస్.టి.యు. మండల అధ్యక్షులు శ్రీ జి ఆనందరావు సామ్యూల్; యు.టి.ఎఫ్. జిల్లా నాయకులు శ్రీ కె.సిహెచ్. మల్లేశ్వర రావు; ఆంధ్రబాల సంపాదకులు శ్రీ వి. అంజంరాజు ప్రసంగిస్తూ రేపటి ఉత్తమ పౌరులుగా ఆంధ్రబాలలను రూపొందించ వలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై వున్నదని, అంకితభావంతో వారు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉద్బోధించారు. ప్రభృతి పెద్దలు ప్రసంగించారు.

పదవీవిరమణ చేస్తున్న శ్రీ వి. మంగరాజులు (ప్రధానోపాధ్యాయులు రమణక్కపేట, వి.ఎం. & సి.వి.ఎస్.ఎం.పి. ప్రాథమిక పాఠశాల) గారికి, కేంద్ర ఉపాధ్యాయ సంఘ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు సమిష్టిగా ఘన సన్మానం చేశారు.

వీరి సన్మానానంతరం, బాచవరప్పాగ ఎం.పి. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నక్కా లక్ష్మినారాయణ గారిని, వణుకూరు డా. శ్రీ. డి. కోదండ రామాచార్యులు, సూరేపల్లి ప్రాథ



మిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. జె. సుధాకర్ గారిని విజయవాడకు చెందిన డా. డి. పరా త్పర రావు గారు, ముసునూరు ఎం.పి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు ప్రసిద్ధ రంగస్థల నటుడు శ్రీ ఎన్. జయరాం గారిని కేంద్ర ఉపాధ్యాయ సంఘం ఘన సన్మా నాలు జరిపారు.

రమణక్క పేట ఎం.పి. ప్రాథమిక పాఠశాల టీచర్ శ్రీమతి ఎ. భాగ్యలక్ష్మి ఆధ్వర్యాన బాల బాలికలచే సాంస్కృత ప్రదర్శనలు జరిగాయి. బాలురకు శ్రీ వంక దారు రామారావు (గుడివాడ), బాలికలకు శ్రీ చిట్లూరి సత్యనారా యణ (రమణక్క పేట) బహుమ తులను పంచారు.

అక్కిరెడ్డి గూడెం ఆర్.సి. ఎం. పాఠశాల ప్రధానోపాధ్యయులు, కేంద్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎన్.డి. జాన్సన్ వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

ఉదయం 8 గంటలకు రమ ణక్క పేట గ్రామ సర్పంచ్ శ్రీ రంగు సత్యనారాయణ జండా వందనం చేయించారు. ఉదయం 11 గంటల నుండి వైజ్ఞానిక ప్రదర్శన మొదలయింది. ఈ ప్రదర్శనను శ్రీ ఎ.జి. కోటేశ్వర రావు (రమణక్కపేట పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు) ప్రారంభం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీ మంగరాజు



వీరు కృష్ణాజిల్లా హనుమంతపురంలో ది. 17-02-1937న శ్రీ వడాలి గోపరాజు, శశిరేఖమ్మలకు జన్మించినారు. వీరి తండ్రి ప్రసిద్ధ పౌరాణికులు. వీరి ప్రాథమిక విద్య స్వగ్రామములోను, సెకండరీ విద్య కపిలేశ్వరపురం, ఉన్నత పాఠశాలలోను జరిగినది. వీరు 1990 సం.లో బి.ఎ. ఉత్తీర్ణులైనారు.

వీరు ది. 18-11-57 న అప్పటి జిల్లా బోర్డు ప్రాథమిక పాఠశాల ముదునూరులో పది మంది ఉపాధ్యాయులు గల పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగములో చేరి, కొద్దికాలము నంది గామ తాలూకా హనుమంతు పాలెంలో పనిచేసి ది. 9-5-59 నుండి 13 సం.లు దిగవల్లిలోను ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి, ది. 21-7-76 నుండి ది.01-8-85 వరకు నూజివీడులోనూ, మరల 8-8-85 నుండి నేటి వరకు రమణక్కపేటలోను ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది, విద్యాక్షేత్రంలో ఒక ప్రత్యేక ఒరవడిలో పనిచేసి, విద్యార్థుల, వారి తల్లిదండ్రుల అభిమానమును చూరగొన్నారు.

విద్యాప్రమాణములు పెంచుటతోపాటు తోటి ఉపాధ్యాయులందరకు సేవచేయుటలో కూడా వీరు పలువురకు ఆత్మీయులైనారు. 1991 సం.లో నూజివీడుల యన్స్ క్లబ్ వారు, 1992 సం.లో నూజివీడు నియోజక వర్గ రైతు సంఘం వారు వీరి సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించి యున్నారు. 1993 సం.లో కృష్ణా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాబడి, కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి గారిచే సత్కరింపబడినారు. ముసునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె. గోపాల రావు గారు 1994 సం. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు వీరి పేరు సిఫారసు చేసి పంపియున్నారు.

సంఘ సేవలో వీరు నిరంతరం పనిచేస్తూ, రాష్ట్రోపాధ్యాయ సంఘం, నూజివీడు సమితి శాఖకు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర సంఘ ఆర్థిక కమిటీ సభ్యులుగా, నూజివీడు సమితి ప్యాప్టో కన్వీనరుగా పనిచేసి, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలోను, ప్రభుత్వ జి.ఓ.లను సకాలంలో అమలు జరిపించుటలోనూ వీరి కృషి అందరకూ తెలిసినదే.

నూజివీడు, ఆగిరిపల్లి, బాపులపాడు, ముసునూరు మం

డల టీచర్స్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ సొసైటీ నెలకొల్పుటలో కృషి చేసి రెండుసార్లు సొసైటీ డైరెక్టరుగా ఎన్నికకాబడిరి. 1993 సం.లో పై సొసైటీ అధ్యక్షులుగా ఎన్నుకొనబడి, ఆ సంఘ అభివృద్ధికి కృషిచేసి ప్రస్తుతం లాభాల బాటలో నడిపి సభ్యుల, అధికారుల ప్రశంసలను పొందియున్నారు.

వీరు ది.30-4-1995న పదవీ విరమణ చేయుచున్న సందర్భంలో రమణక్కపేట కేంద్రోపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయ బృందంచే ది.23-4-95వ తేదీన సన్మానసభ జరిగింది.







బుల్లి బుల్లి చేతుల్తో
చల్ల చేస్తున్నది పాప



పాప: పి. శ్రీలత

అసహ్యంగా వుంటావట. హంస తెల్లగా మల్లెపూవులా ఎంతో అందంగా వుంటుందట. హంస కాలిగోటికి కూడా నీవు సరిపోవట. ఇంకా ఏమేమో అన్నాయనుకో! యిక నేను చెప్పలేను'' అంది నక్క.

''అబద్ధం! నువ్వు చెప్పిందంతా పచ్చి అబద్ధం. మా కుందేలన్నా, కోతిబావా ఎప్పుడూ అలా అనరు. నువ్వు చెప్పింది మేము నమ్మం! నువ్వు జిత్తుల మారి నక్కవి, మాలో మాకు కలహం పెట్టడానికి యిలా అబద్ధాలు చెబుతున్నావు'' అన్నాయి నెమలి, కోయిల కోపంగా.

''పోనీండి! మీరు అన్నట్లు నేను 'జిత్తుల మారి నక్క'నే - నా మాట నమ్మకపోతే 'ఎలుగు బంటు' మావను అడగండి-'' అంది. దానికి ఎలుగుబంటు - ''ఇంకా మీక్కు అనుమానంగా వుందా? నక్క అల్లుడు చెప్పిందంతా నిజమే'' హంసతో కుందేలూ, కోతి ఆడే ముచ్చట్లూ, ఆ పకపకలూ, యికయికలూ, నాకు తల దిమ్మెక్కిపోయిందనుకో అవి ఎట్లా ఏడిస్తే ఎవరిక్కావాలి? మిమ్మల్ని తిట్టడం ఏమిటి?'' అంది.

ఈ మాటలు వినడంతో నెమలి, కోయిలలు బాధపడ్డాయి. ఆ బాధతో అవి కన్నీళ్ళు కార్చసాగాయి. నక్క, ఎలుగు బంటు మెల్లగా అక్కడనుండి జారుకున్నాయి.

మరునాడు ఉదయం వరకూ నెమలి, కోయిలా చెట్టు క్రిందే కూర్చొని ఉండిపోయాయి. నక్కా, ఎలుగు బంటూ అటువైపుగా వచ్చాయి. కోయిలా, నెమళ్ళను చూడగానే నక్క ''ఇదేమిటి నెమలిగారూ! ఇదేమిటి కోయిలమ్మా! యిలా విచారంగా కూర్చున్నారేమిటి? ఆ కుందేలు, కోతి లేకపోతే మాత్రమేం? మేము లేమా? మాతో స్నేహం చెయ్యకూడదా?'' అంది.

నెమలి ఈ మాటలకు ఊరడిల్లి ''అదేమిటి నక్క బావా!

నీతో ఎందుకు స్నేహం చెయ్యగూడదూ? మనం ఇకనుండీ స్నేహంగానే ఉందాము'' అంది నెమలి.

''మళ్ళీ ఆ కుందేలు, కోతి వస్తే!'' అనుమానం వెళ్ళబెట్టింది నక్క. ''వచ్చినా నేనూ, కోయిలమ్మా వాళ్ళతో మాట్లాడము'' అన్నది నెమలి ధృడంగా.

తన ఎత్తు పారినందుకు నక్క లోలోన సంతోషిస్తూ... ''అయితే కోయిలమ్మా! నువ్వు పాడు! ఎలుగుబంటు మావ డోలు వాయిస్తాడు, నేను తాళం వేస్తాను, నెమలిగారు నాట్యం చేస్తారు'' అంది. నెమలి, కోయిలలు, నక్క, ఎలుగుబంట్ల మాటలు నమ్మాయి. కోయిల పాడసాగింది. పాటకు ఎలుగుబంటు డోలు వాయించసాగింది. దానికి డోలు వాయించడం కుదరలేదు. నక్కకు తాళం వేయడం కుదరలేదు అందువలన కోయిల సరిగా పాడలేకపోయింది. నెమలి సరిగా నాట్యం చెయ్యలేకపోయింది.

కొంచెంసేపటికే నెమలి నాట్యం ఆపివేసింది. కోయిల పాడటం ఆపేసింది. ఎలుగుబంటూ, నక్క ఏమిటన్నట్లు నెమలి, కోయిలలవైపు చూశాయి. నెమలి నిర్భయంగా ''ఛీ! ఛీ! నీకు డోలు వాయించడం చేతకాదు సరికదా, ఆ నక్కకు తాళం వేయడం అసలేరాదు'' అంది.

దాని మాటలకు నక్కకు, ఎలుగుబంటుకు కోపం వచ్చింది. వెంటనే నక్క కోయిలను, ఎలుగుబంటు నెమలినీ నోట కరుచుకుని పరుగెత్తాయి వాటి నోళ్ళలో చిక్కిన నెమలి, కోయిలా ''అయ్యో ఈ దొంగనక్క, ఎలుగ్గొడ్డు మాటలువిని మోసపోయామే! ఇప్పుడు కుందేలు అన్నా, కోతి బావా వస్తే బాగుండును, మమ్మల్ని ఏదో ఉపాయంతో రక్షిస్తాయి'' అని భోరున ఏడ్వసాగాయి




ఏ ఏ పేజీలో ఏమేమిటి?

ఆంధ్రబాల

పిల్లల సచిత్ర మాస పత్రిక

బాలల్లో పఠనాసక్తి [illegible]

సంపుటి : 1 జూన్ 1995 విడి ప్రతి రు : 5/-

సంచిక : 3 సంవత్సర చందా : రు. 60/-

గౌరవ సంపాదక వర్గం

ఆరతీమూర్తి

రసరాజు

శ్రీ వాసవ్య

ప్రధాన సంపాదకులు	వడాలి అంజంరాజు
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్	బి. శ్యామ సుందర్
లేజర్ టైప్ సెట్టింగ్	అలకనంద, విజయవాడ.
చిత్రకారుడు	వి.ఎస్. ప్రకాష్
ముద్రణ	ప్లానో గ్రాఫర్స్, విజయవాడ.

సంపాదకీయం

పదండి బడికి

ప్రేమస్వరూపులైన! ఆంధ్రబాలలారా!
విద్యార్థినీ - విద్యార్థులారా!

గడచిన విద్యా సం.లో అనేక ఆటు - పోట్లకు తట్టుకొని మిక్కిలి ధైర్యంలో, అచంచలమైన దీక్షలో పట్టుదలతో రేయింబవళ్ళు కష్టించి, శ్రమించి, అలసి సొలసి బాగా చదివి తీరా పరీక్షలు వ్రాయుకాలానికి, పైను తుఫాను లాంటి పరీక్ష పత్రాలు బజారుకెక్కడం, అందుకు అభము - శుభము ఎరుగని విద్యార్థి లోకాన్ని ఆవేదనలో ముంచెత్తింది. మరియుఎన్నో ఆశాసౌధాలను నిర్మించుకొన్న విద్యార్థినీ - విద్యార్థులకు ఆరని ఆవేదన, మనోవికలతను, మానసిక ఆవేదనను ఆందోళనను కలిగించి విద్యార్థి లోకాన్ని తీరని సంకట పరిస్థితిలో పడవేసింది. తప్పు చేసినది ఒకరు. ఫలితాన్ని అనుభవించిన వారింకొకరు ఇది ఎక్కడి న్యాయం?

ఎవరో సంఘ విద్రోహులు చేసిన నీతి బాహ్యమైన చర్య = అరిష్టాలనుంచి తట్టుకొని, మనోధైర్యంతో రేయింబవళ్ళు ఆంధ్రబాలలు కష్టపడి చదివి, పరీక్షలువ్రాసి మంచిఫలితాలను పొందినారు సంతోషం.

వేసవి శెలవలకు పిల్లలు తమ తాత-ముత్తాతల యిండ్లకు, అమ్మమ్మవద్దకు అత్తల యిండ్లకు స్నేహితుల, బంధువుల ఇండ్లకు సరదాగా గమ్మత్తుగా శెలవులు గడిపేందుకు వెళ్ళినారు.

అక్కడ పూర్తి స్వేచ్ఛ. టి.వి.లు, కాసెట్లు, వీడియోలు,ఆడియోల ధ్యాసలో మనోహరంగాకాలం గడిపినారు. కాలగమనం ప్రకృతితెచ్చి ఇచ్చిన మంచి, మంచిఫలాలలను పనస, మామిడి, సపోట, అనాస ఆరగించి, అరటి, కర్జూరాదులను మెక్కి, తాటి ముంజలు జుర్రుచూ, చెఱుకు గెడల రసాన్ని గ్రోలుచూ, ఎంతో ఉత్సాహంగా ఎంచక్కగా బంధుమిత్రుల విందులు, విన్యాసాలు ఆరగించుచూ— కొత్త ఆవకాయ రుచులలో ఉలవచారు ఊరటలలో మనసూరించే మనోగ్నమైన మల్లెల

సువాసనల గుబాళింపులో, కొత్త పెండ్లి సంబరాలతో వివాహ భోజనాలు - వింతైన వంటకమ్ములతో పంచభక్ష్య పరమాన్నములు, అపర ఘటోత్కచునిలాగా ఎంచక్కాగానో, ఈ సెలవు దినములు హాయిగా, జాలీగా, మజాగా, బోరు తెలియకుండా గడిచిపోయినవి.

తిరిగి పాఠశాలలు, కళాశాలలు తెరవ బడినవని తెలియగానే మీమనస్సులు ఝల్లు మన్నవి. మీరు కష్టపడి చదివిన చదువుకు మంచి ఫలితాలను పొంది, బంధుమిత్రులకు, తల్లి-దండ్రులకు సంతోషాన్ని పంచి, సరికొత్త క్లాసులలో చేరి, కొత్త-కొత్త సోదర, సోదరీమణులతో సరికొత్త అనుభూతిని క్రొంగొత్త. వేషధారణలతో - మానసికోల్లాసంగా, ఎంతో ఆనందంతో నూతన విద్యాలయ ప్రవేశ ప్రారంభోత్సాహ అనుభూతి అతిమధురం. మనోహరం. అమృతము కంటె - తేనె కంటె ఆ అనుభూతి వర్ణనాతీతః

ఈ సం. ఇంటర్ ఉత్తీర్ణత 43.36%

గత ఏడాది ఇంటర్ రెండో సం. ఉత్తీర్ణత 31.72 శాతమైతే ఈ ఏడాది 43.36 శాతం. గుంటూరుజిల్లా 57.17 శాతం ఉత్తీర్ణ సాధించి అగ్రస్థానంలో నిలువగా, మెదక్ జిల్లా 14.92 శాతం. అతి తక్కువ శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

బాలికలదే పై చేయి రాంకుల్లో బాలుర ముందంజ

1. కె. పవన్ కుమార్, ఎం.పి.సి. స్టేట్ ఫస్ట్, మార్కులు : 972
2. బి. రమేష్ ఎం.పి.సి. సెకండ్ ర్యాంక్, మార్కులు : 971 సాధించారు.
3. బాలికల ఉత్తీర్ణతా శాతం 49.06 కాగా బాలురు 40.28 మాత్రమే. ఉత్తీర్ణులయ్యారు.

పై ఫలితాల ను బట్టి బాలురు యింకా బా గా ఉత్సాహంగా చదివి రాగల సంవత్సరం పరీక్షలలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణత సాధింపుతారని ఆశిద్దాం.

HELP - EVER

HURT - NEVER

త్రికరణశుద్ధిగా దీనిని పాటించండి. ఇది మీ ఆధ్యాత్మిక పురోగతిని సుగమం చేస్తుంది.

భవదీయ

వడాలి అంజరాజు

సంపాదకుడు

ఓం శక్తి దుర్గామాత

బాలల జ్యోతిష్య ప్రశ్న

ఆంధ్రబాల పాఠకులకు అద్భుత కానుక



అనాదిగా జ్యోతిష్య శాస్త్ర [illegible] నకు [illegible] ముఖ్యత [illegible] ఇతర [illegible] ఈనాటికి ఇప్పుడు [illegible] ఉన్న స్థితికి వేరుకొనుట జరిగినది. అలాగే మిగిలిన అన్ని రంగాలలో కూడా [illegible] మార్పులు, వేరు [illegible] గుణంగా మారుట [illegible] నించుచున్నాము [illegible] అప్ప టికి, ఇప్పటికి [illegible] టికి మార్పులే [illegible] రబోనిది జ్యోతిష శాస్త్రము ఒక్కటే. జ్యోతిష శాస్త్రమునకు తన నమ్మకమే తనకు ముఖ్యం కాని మన నమ్మకాలతో దానికి పనిలేదు. అందుకే చతుర్వేదా నేత్రః చతుర్వేదాలకు సైతం నేత్రం వంటిది అన్నారు జ్యోతిష శాస్త్రమును. అటువంటి జ్యోతిష శాస్త్రమునకు అనుబంధ శాస్త్రములే వాస్తు, సాముద్రిక, సంఖ్యా శాస్త్రములు.

మేషం మొదలు మీనం వరకు గల పన్నెండు రాశులు అశ్వని మొదలు రేవతి వరకు గల ఇరవై ఏడు నక్షత్రములు మానవ మనుగడపై తమ ప్రభావమును చూపు చుండును. రవి, చంద్ర, కుజ, బుధ, గురు, శుక్ర, శని, రాహు, కేతువులు నవగ్రహములు. వీనిలో రాహుకేతువులు ఛాయాగ్రహములు, ఇవి కాక మిగిలినవి సప్తగ్రహములు. ముఖ్యంగా ఈ ఏడు గ్రహములే మానవ జాతినే కాక సమస్త జీవజాలము పై తమ ప్రభావమును చూపుచున్నవి. సప్త ధాతువులతో కూడిన మానవ దేహమందు సప్త వర్ణములు కలవు. ఒక్కొక్క గ్రహమునకు ఒక్కొక్క రంగు నిర్దేశించ బడినది. ఈ ఏడు రంగుల మిశ్రమమే మానవ శరీరము.

ఇక రాశుల విషయమునకు వస్తే 12 పన్నెండు రాశులు మేషం, వృషభం, మిథునం, కర్కాటకము, సింహం, కన్యా, తులా, వృశ్చికం, ధనస్సు, మకరం, కుంభం, మీనం.

వీనిలో మేషరాశి వారి గురించి తెలుసుకొందాము. అశ్వనీ నక్షత్రం భరణీ నక్షత్రం, కృత్తిక 1వ పాదమందు జననమయిన వారు (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ) మరియు ఆ అక్షరములు నామములుగా గలవారు పై రాశికి చెందిన వారు

మేషం అగ్ని తత్వపు రాశి, దీనికి అధిపతి కుజుడు కుజుడు యుద్ధగ్రహము బాలుడు కాబట్టి వీరు ఆవేశ పూరిత మనస్తత్వం కలవారు ఉద్రేక పరులుగా ఉందురు మేషం అంటే మేక కాబట్టి వీరు సంచార జీవులు వీరి ముఖము పై ఏదైనా దెబ్బ(గాని మచ్చలు గాని ఉండును [illegible] న్యాయం కోసం పోరాడుదురు దయా దాక్షిణ్యములు, అధిక స్నేహ లక్షణములు [illegible] వారు వీరు తమ మనస్సులోని అభిప్రాయములను నిర్మొహమాటంగా చెప్పుదురు అందువలన వీరికి వ్యతిరేకులు ఏర్పడుదురు వీరి మాటలు కఠినముగా ఉండును మంచి మేధాశక్తి గలవారు శరీరశ్రమను సహించలేరు వీరు సూర్యోపాసన (లేదా) శివపూజ చేయుట మంచిది చిక్కులు కష్టములు తొలగును అదృష్టము కలిసి వచ్చును

ప్రస్తుతం మేషరాశి వారికి గోచార రీత్యా కష్టకాలం నడుచుచున్నది గత సంవత్సరము నుండి వీరికి కష్టకాలము మొదలైనది ఈ సంవత్సరము అంత అనుకూల గ్రహస్థితి కన్పించటం లేదు. కాబట్టి వీరు చిక్కులు కష్టముల నుండి తప్పుకొనుట కొరకు తగిన గ్రహశాంతి చేయించుకొనుట శ్రేయస్కరము దీని వలన రాబోవు ఆపదలను రాకుండా చేసుకొన[illegible] [illegible] పిల్లలకు [illegible] ఆటంకము [illegible] ద్రవ్యలాభములు [illegible] ఈ రాశి [illegible] వివాహములను, కొత్త వస్తువులను [illegible]

వీరికి అదృష్ట సంఖ్యలు ; 9,2.

ఇంటి అడ్రస్:
శ్రీ రాజరాజేశ్వరీ జోతిషాలయం,
పువ్వాడ బ్రదర్స్ (సిద్ధాంతులు,
తుళ్ళూరు (P O) (M O.L)
గుంటూరు (D T) Pin 522 237

శ్రీ రాజరాజేశ్వరీ జోతిషాలయం,
P. వెంకటేశ్వరరావు B.A
P. నాగ రమేష్ M.Com, సిద్ధాంతులు
C/O రావ్ పిన్ చిట్‌ఫండ్ బిల్డింగ్,
27 - 6 - 121 పెద్దిబొట్లవారి వీధి
గవర్నర్ పేట, విజయవాడ.
PHONE: 76858

బుధ, గురు, శుక్ర, శని వారములందు ఈ క్రింది సమయములలో ఆఫీస్ పని చేస్తుంది. A M 10-00 To 1-00 P.M 2-00 A.M To 4 00 P పై టైమింగ్స్‌లో సంప్రదించవచ్చును. కూపన్ నింపి పూర్తిచేసి పంపిన వారికి మాత్రమే సమ నం ఆంధ్రభూమిలో ప్రచురించబడును.

భూమిలో జ్యోతిష్య ప్రశ్న కూపన్

వయస్సు

లు చిరునామా:

వాలవాసు కూపన్

వయస్సు:

ప్రశ్న వ్రాసిన టైము:

చిరునామా:

...ం ...స్తనా హరించడం వల్ల తన ద్రవ్యం నశిస్తుంది.

త్రికరణశుద్ధిగా త్యాగ భావంతో చేయాలి.




అమ్మఉంటే నాకీ ప్రపంచంలో ఏమీ వద్దు
అమ్మ నా ఆకలి చూస్తుంది — నా ఆలనా, పాలనా చూస్తుంది
అమ్మ నాకు అమ్మేకాదు ఆటబొమ్మ కూడా
పులిలా గాండ్రించి, పిల్లిలా మ్యావ్‌మని
ఎన్నో రకాలుగా నన్ను వినోదింప చేస్తుంది
అన్నం తినకుండా నేను మారాంచేస్తే - నింగిలోని
చందమామను అద్దంలోకి దింపుతుంది -
చుక్కల్ని నామెడలో హారంగా నిలుపుతుంది
నాన్నకు నా మీద కోపం వస్తే అమ్మే నాకు రక్షణగా నిలుస్తుంది
నాకెప్పుడైనా జ్వరం వస్తే - అమ్మ తన కళ్ళలో దీపాలు వెలిగించుకొని
నా ఆరోగ్యం కోసం వేన వేల దేవుళ్ళను వేడుకుంటుంది
అమ్మ నా ఉనికే కాదు ఉన్నతి కూడా
అందుకే, అమ్మఉంటే నాకీ ప్రపంచంలో ఏమీవద్దు!

"మేలు"

కోయిల ఆమని గీతం పాడుతుంది
నెమలి మలయ మారుత నాట్యం చేస్తుంది
చేప తళతళా మిలమిలా ఈదుతుంది
మిణుగురు కారుచీకట్లో కాంతిపుంజమై వెలుగుత:
చిలుక మాటకు మాట జవాబు చెబుతుంది
కుక్క మ ంటే విశ్వాసంగా మసలుతుంది
కోడి వేకు తెలిపి, నిద దుతుంది
ఆవు అమ్మలేని బిడ్డలకు శ్రేష్ఠమైన పాల
ఎద్దు నేల తల్లిని సస్యశ్యామలంగా మార్చే తుంద
కాకి చుట్టాలొస్తున్నారనే శుభవర్తమానం ందిస్తుంది
సృష్టిలో పశుపక్ష్యాదులు మానవాళికి చేసే మేలు
మనిషి జన్మజన్మలకు మరువక నిలుపుకుంటే చాలు

— యన్.కె. నాగేశ్వరరావు

ప్రైవేటు మాష్టారి కథలు

రచన: పిశుపాటి ఉమామహేశ్వరమ్, 23-23-1/1, శివరామవీధి, సత్యనారాయణపురం, విజయవాడ-11.



వెనుక దెబ్బ

ఒ రోజు మేష్టారు హఠాత్తుగా ఊరెళ్ళ వలసొచ్చింది. ఆవేళ ప్రైవేటు కాన్సిల్ చేస్తూ-

'ఇవేళ ప్రైవేటు లేదు గానీ ఈ ఆరు ప్రశ్నలూ బాగా చదువుకురండి రేపటికి. ఇందులో మూడు ప్రశ్నలు అడుగుతాను. జవాబులు రాయాలి -'

అని ఆరు ప్రశ్నలు డిక్టేట్ చేసి ఊరేళ్ళిపోయేరు ఇంకే ముందీ! పిల్లలకు ఆటవిడుపు దొరికింది. చదువులేసి రిలీఫ్‌ఇచ్చిన ఆనందంతో మొహాలు వెలిగిపోయేయి. 'రేయ్! ఏంచేద్దాంరా' అని ప్రశ్నించుకున్నారు. 'ఇక్కణ్ణించి తిన్నగా ఇవుడే ఇంటికెళ్ళిపోతే పెద్దాళ్ళే పన్లు పురమాయిస్తారు. లేకపోతే బుద్ధిగా చదూకుంటూ ఓమూల కూచోమంటూరు. -'

'మరే! చదువూ చదువూ చదువూ - ఎప్పుడూ చదువే! పాడు చదువు. హాయిగా ఏ ఊరు చివరకోపోయి ఆడుకుందాం'

ఈ ఆలోచన అందరికీ నచ్చింది.

'రైటో' అంటే 'రైటో' అనుకున్నారు.

'ఛలో' అంటే 'చలో' అనుకున్నారు.

ఊరు చివర చెరువు గట్టు నున్న ఆలయానికెళ్ళారు.

కోతి కొమ్మచ్చు లాడుకున్నారు. ఈతలు కొట్టారు గుడి మంటపంలో బట్టలారబెట్టుకున్నారు. పూజారిగార్ని కొసరి కొసరి ఏడిపించి కడుపు నిండా ప్రసాదం తిన్నారు.

ఇక అలసి పోయి ఎసుగొచ్చేక ఇళ్ళ ముఖం పట్టేరు.

ఆడి పాడి ఒళ్ళు పులిసి పోయి ఉన్నారేమో యమాగా నిద్ర పట్టేసింది అందరికీను

ఎవరికి వారు రేప్రొద్దున చదూకుందాంలే అనుకున్నారు మర్నాడు మేష్టారు పెడ్తానన్న పరీక్ష జ్ఞాపకం వొచ్చినప్పుడు

మర్నాడు కథ మామూలే

మార్కులు హోం వర్క్ చేస్కు బడికి ఎగిగొట్టి సరి ప్రైవేటులో పరీక్ష సంగతి 'హుష్! కాకీ' ఐపోయింది.

రంపస్‌గా టైముకి ప్రైవేటుకి వొచ్చేక గానీ అందరి గుండెల్లోనూ రాయి పళ్ళేదు

'నువ్వు చదివేవా' అంటే 'నువ్వు చదివేవా' అనుకొన్నారు

రాజు గారి పొలగంగాళంలో అందరూ నీళ్ళు పోసినట్టు ఎవరూ చదువలేదు

'ఇప్పటికి ఇలా పోయి ఎక్కడున్నా కూర్చుని చదువుకొన్నామా' అన్నాడొకడు.

'అసలీ వాళ్ళు అందరూ ఎగ్గొట్టేం రేపొస్తే? బాగా చదూకుని -' అన్నాడింకోడు.

ముందు [illegible] మెల్లగా జారుకుని ఏదో ఆలోచించ బోయేంతలో మేష్టారి భార్య కంటపడనే పడ్డారు.

'ఏవిట్రా! అక్కడే నిలబడి పోయారూ! రండి లోపలికి' అన్నదామె. ఇక చేసేది లేక అందరూ సైలెంట్‌గా లోనికి నడిచేరు

'ష్! నెమ్మదిగా వెళ్ళి మాటాడకుండా ఏమన్నా చదూకుంటూ కూర్చోండి. అలిసి పోయి వొచ్చేరేమో నిద్రపట్టినట్టుంది. ఇప్పుడే కూర్చోండి' అన్నదామె.

పడకుర్చీలో సన్నగా గురక పెడ్తూ నిద్రపోతూన్నారు మేష్టారు

పిల్లలు చేసేదేమీ లేక ఒకళ్ళ మొహాలొకళ్ళు చూస్కుంటూ మేష్టారి ముందు కూర్చున్నారు.

ఈలోపు ఓ కుఱ్ఱాడి దృష్టి మేష్టారు చదువుతూ నిద్రలోకి జారుకోబోతూ పొట్టమీదే వొదిలేసిన న్యూస్ పేపరుమీద పడింది

దాని మీద ఏదో ఎడ్వర్టైజ్ మెంట్ మీద ఉన్న ఖాళీలో చిన్ని చిన్ని అక్షరాల్లో ఆరు ప్రశ్నలు రాసున్నాయి. కాపీ అందులో మూడింటి ముందు 'X' ఇంటూ మార్కులు కొట్టేసి ఉన్నాయి.

దాన్ని చూడగానే ఆ కుఱ్ఱాడి బుఱ్ఱలో ఏదో వెలిగింది.

సైలెంటుగా పక్క కుఱ్ఱాళ్ళకి చూపించేడు దాన్ని. అందరూ ప్రశ్నార్థకంగా చూసేరు దాని వంక.

మొదటి పిల్లాడు వాళ్ళ చెవిలో గుసగుసలు పోయేడు. 'ఆరు ప్రశ్నల్లో మూడింటికి ఇంటూ మార్క్కొట్టేరంటే ఆ మిగతా మూడు ఇస్తారన్న మాట పరీక్షకి. మనం రాబోయే ముందు గుర్తు కోసం రాసి పెట్టుకున్నారు.'

'ఇంపార్టెంటు తెలిసింది. కానీ ఇప్పుడెలా? చదవలేదుగాఅమూ డైనా'

'దొడ్లో కూర్చుని చదూ కుందాం! మేస్టారు లేచే లోపల' ఈ ఐడియా అందరికీనచ్చింది. నరే' అంటే 'నరే' అనుకున్నారు. కదు గబగబా నోటు బుక్కు మీద ఆ మూడు ప్రశ్నలు గిలికాదు కనుసైగల్తోనే 'రైట' నుకున్నాక పిల్లి నెమ్మదిగా అడుగులో దుగేస్కుంటూ బైటికొచ్చేరు. వరండాలో పప్పుచెరుగుతూన్న మేస్టారి భార్య ఏంటీ అనడిగింది.

'దొడ్లో చప్టా మీద చదూ కుందామనీ -' నసిగేడో కుఱ్ఱాడు. 'మేస్టారింకా లేవలేదు' నంజాయిషీ ఇచ్చేడింకో పిల్లాడు. 'నరే! కానీండి -' అందామె. బ్రతుకు జీవుడా అంటూ వెళ్ళి అందరూ బాదం చెట్టు కింద చేరేరు.

టకటకా ఆ మూడు ప్రశ్నలూ మాన్కుని గడగడా చదవసాగేరు. ముందు ఒచ్చిందనుకున్నాక వాళ్ళలో వాళ్ళే అప్పజెప్పుకున్నారు. తర్వాత ఒకళ్ళ కొకళ్ళు అప్పజెప్పుకునే కార్యక్రమంలో ఉండగా మేస్టారు కళ్ళు నులుము కుంటూ దొడ్లో కొచ్చేరు.

'ఏమిట్రా ఇక్కడున్నా రూ' అనడిగేరు ఆవలిస్తూ 'చదూ కుంటున్నాం సార్'

'అక్కడైతే మీరు డిస్టర్బ్ అవుతారనీ' ధీమాగా చెప్పేరు పిల్లలు ఏదో ఘనకార్యం చేసినట్లు.

'ఏవిటోరా! కళ్ళలా కూరు కుపోయేయీ! ఊఁ రాస్కోండి ప్రశ్నలు చెబుతాను. అవుస్తకాలూ అవీపక్కన పెట్టండి'

పిల్లలు ఉత్సాహంగా పుస్తకాలు పక్కన పెట్టి పరీక్ష నోటు బుక్కులు తీసి సిద్ధమయేరు.

'రాస్కోండి'' అంటూ మేస్టారు మూడు ప్రశ్నలు డిక్టేట్ చేసేరు. చేసి -

'అందరూ తలో మూలా కూచోండి పోండి, ఈలోపు మొహం కడుక్కొనొస్తాను.' అంటూ కదిలేరు. పిల్లల ఉత్సాహ మంతా జారిపోయి మొహాన నెత్తురు చుక్కలేకుండా పోయింది ఆ ప్రశ్నలు రాస్కున్నాక.

అందరూ ఒకళ్ళ మొహాల్లోకి ఒకళ్ళు చూసున్నారు. వాళ్ళు చదివిన మూడు ప్రశ్నల్లో ఆ మూడు పోగా మిగిలినవి.

ఎవరికీ ఏంచైడానికీ పాలు పోలేదు. పుస్తకాలు తీసి చదువు దామంటే ఎదురుగానే మేస్టారూ, ఆ వెనకనే ఆయన భార్యా.

అందరూ బొమ్మల్లా అలానే కూర్చుండి పోయేరు. మేస్టారు

తాపీగా మొహం కడుక్కు వొచ్చి 'అదేవిట్రా! ఎవరూ ఏమీ రాయట్లేదేం? కొంపదీసి రాయడంగాని ఐపోయిందా?' అనడిగేరు ఆశ్చర్యంగా.

ఎవరూ మాట్లాడ్లేదు ఒకరి వంక ఒకరు చూసుకోడం తప్ప.

'ఏమిట్రా మాట్లాడరూ! ఏదో ఉంది వ్యవహారం. రేయ్! నువ్వు చెప్పరా' అంటూ ఓ కుఱ్ఱాణ్ణి వేసేరు. వాడు బిత్తర పోతూ, తత్తర పడుతూ -

'ఆ మూడు ప్రశ్నలూరావు సార్- 'అన్నాడు.' ఏం ?ఎందుకనీ-

'చదవలేదు సార్! ఆ మిగతా మూడు ప్రశ్నలూ ఇవ్వండి సార్ ఇంటూ 'ట్టనివి అవి రాసేస్తాం' దొంగతనం బయట పడిపోయింది.

'ఇంటూ కొట్టనివేః ఓహ్!.. అదా.. నాపోట్ట మీదన్న పేపర్‌చూశారా' చూసేమన్నట్టుగా తలూపేరు అందరూ. మేస్టారు నవ్వేస్తూ- 'తిన్నార్రా దెబ్బ -' అన్నారు.

పిల్లలందరూ అర్థంకాక ఒకరి మొహాలొకరు చూస్కుంటూంటే 'చెబుతాను' అన్నారు మేస్టారు నవ్వాపి.

'పరీక్షంటే మీ దృష్టి ఇంపార్టెంట్ మీదికి పోతుందని నాకు తెలుసు. అది పిల్లల్లోని బలహీనత. ఆ బలహీనత చదువు పట్ల బద్ధకః నిరాసక్తత మించి ఒచ్చింది. మీ లోంచి ఆగుణాన్ని బైటకి లాగాలనే నేనీ వెమ్కి వేసేను. మీరు రాబోయే ముందు ఆరు ప్రశ్నలూ రాసి మూడు ప్రశ్నల్ని ఇంటూ మార్కుతో కొట్టేసేను. మిగతావి చదూతారనీ తెలుసు. నిద్ర ఉత్తి నాటకం. మిమ్మల్నో కంట నేను కనిబెదుతూనే ఉన్నాను. కొట్టెయ్యని ప్రశ్నలు హోరా హోరీగా చదువుకోడం అక్కడికి వినబడుతూనే ఉంది.' ఆగేరు మేస్టారు.

పిల్లల మొహాలు సిగ్గుతో ఎఱ్ఱబడి పోయినె. 'సిగ్గు కండి. విషయం తెల్సుకోండి.. అన్ని ప్రశ్నలూ చదవాలి. సిలబస్ అంతా థరోగా ఉంటేనే ధైర్యంగా పరీక్ష రాయగలరు. ఇంపార్టెంటుని ఎప్పుడూ నమ్మొద్దు. అది కుక్కతోకే గోదాట్లు ఇవాళ మీకు చెప్పదల్చుకున్న పాఠం ఇదే. ఇంపార్టెంట్ ఎప్పుడూ ముందు నించికాదు. వెనకనించి కొడ్తుంది దెబ్బ ఇప్పుడా మిగిలిన మూడు ప్రశ్నలూ చదివేయండి. ఆరు ప్రశ్నలూ ఒచ్చేట్టౌతుంది.' 'మేస్టారూ పరీక్ష' అన్నాడో పిల్లాడు.

'పరీక్ష మీ ప్రవర్తనకిరా! ప్రశ్నలకి కాదు. చదవండి వెధవాయిల్లారా'

పిల్లలు కిక్కురుమనకుండా మిగిలిన మూడు ప్రశ్నలూ చదవసాగేరు.

(మూడో పాఠం జులై సంచికలో)

ఆంధ్రబాలలు చెయ్యవలసిన పనులు

1. బుద్ధిమంతులతోను, మూర్ఖులతోను, మిత్రులతోను, గురువులతోను, వాగ్వాదానికి దిగకూడదు.
2. నిత్యమూ చేతికి డబ్బు అందుతూ ఉండడము. ఆరోగ్యము, ప్రియంగా మాటలాడే ప్రియురాలైన భార్య, చెప్పిన మాట వినే కొడుకూ, ధనసంపాదనకు ఉపయోగించే విద్యా, ఈ ఆరూ మానవులకు సుఖసంతోషాలను కలుగ జేస్తాయి.
3. శత్రువులైనా ఇంటికి వచ్చినప్పుడు అతనికి తగువిధంగా ఆతిథ్యం ఇవ్వాలి. తనను నరకడానికి వచ్చిన వాని నుంచి కూడా చెట్టు తన నీడను ఉపసంహరించదు.
4. మేఘం నీడ, దుష్టుల స్నేహం, సిద్ధమైన అన్నం, స్త్రీలు, యౌవనం, ధనం, వీటి భోగం చాలా స్వల్ప స్వల్పకాలమే.
5. ఎవరి హృదయము శాంతితో నిండియుండునో, ఎవరి వాక్కు సత్యముతో కూడి యుండునో, ఎవరి దేహము పరోపకారం నిమిత్తమై పాటుపడునో, అట్టి మానవుని, కాలి ఏమీ చేయజాలదు 'బాబా'.

మీకు తెలుసా ?


గాంధీజీని అమ్మ కొట్టెను. గాంధీజి తల్లి గారికి ఒక వ్రతము ఉండెదట. ప్రతిదినము కోయిల కూసిన తరువాతనే తాను ఆహారము స్వీకరించెడిదట. ఒకనాడు గాంధీజీ కొంటెతనానికి, తమ తల్లి కోయిలకూతకై చాలా సేపు వేచి యుండుట గమనించి తల్లి భోజనానికి ఆలశ్యమగునని తలంచి, వెంటనే బయటకు వెళ్లి తాను కోయిల వలె కూసాడట. అమ్మా కోయిల యిందాకే కూసినది నీవు భోజనం చేయవచ్చునని అబద్ధం చెప్పినాడట. అసలు విషయం గ్రహించిన తల్లి గాంధీజీని రెండు చెంపదెబ్బలు కొట్టింది. అప్పుడు తల్లి ఆవేదనను గ్రహించిన గాంధీజీ అసత్యమాడరాదని ప్రతిజ్ఞ పూనినాడట.

మంచి నడవడికను ఏనాడూ విడపకూడదు.

English తెలుగు हिन्दी

మన ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన త్రిభాష సూత్రము ననుసరించి ప్రపంచ భాషయైన ఇంగ్లీషు, జాతీయ భాషయైన హిందీ, మాతృ భాషయైన తెలుగు - నేర్చుకోవలసిన ఆవశ్యకత విద్యార్థులపై ఎంతో ఉన్నది. ఈ త్రిభాషలలో అంతో యింతో ప్రాధమిక జ్ఞానం కలిగి వుండటం పెద్దవారికి సైతం దైనందిన జీవితానికి గూడా ఎంతో అవసరం.

A	ఎ	ఒక	एक	ఏక్
Abasement	ఎబేస్‌మెంట్	అవమానము	अपमान	అప్‌మాన్
Abate-ment	ఎబేట్‌మెంట్	తగ్గింపు	कटौती	కటౌతీ
Abbey	ఎబె	మఠము	मठ	మఠ్
Abbot	ఎబ్బట్	మఠాధిపతి	मठाधिकारी	మఠాధికారీ
Abbreviation	ఎబ్రివియేషన్	సంగ్రహము	संक्षेप	సంక్షేప్
Abdomen	ఎబ్డామన్	కడుపు	पेट	పేట్
Abed	ఎబెడ్	ప్రక్కమీద	बिस्तर पर	బిస్తర్ పర్
Abetment	ఎబెట్‌మెంట్	ప్రోత్సాహము	उकसाहट	ఉక్‌సాహట్
Abhorrence	ఎబ్‌హారెన్స్	అతిద్వేషము	अतिद्वेष	అతిద్వేష్
Ability	ఎబిలిటీ	శక్తి	ताकत	తాకత్
Abjurement	ఎబ్‌జోర్‌మెంట్	పరిత్యాగము	परित्याग	పరిత్యాగ్
Ableness	ఏబుల్‌నెస్	ప్రవీణత	प्रवीणता	ప్రవీణతా
Ablepsy	ఎబ్‌లెప్సి	గుడ్డితనము	अंधापन	అంధాపన్
Abode	ఎబోడ్	నివాసస్థానము	मकान	మకాన్
Abolition	ఎబాలిషన్	తొలగింపు	मिटाव	మిటావ్
Abomination	ఎబోమినేషన్	ద్వేషము	घृणा	ఘృణా
About	ఎబౌట్	దాదాపు	करीब	కరీబ్
Above	ఎబొవ్	పైన	ऊपर	ఊపర్
Abrupt	ఎబ్‌రప్ట్	అకస్మాత్తుగా	अचानक	అచానక్
Absence	ఏబ్‌సెన్స్	గైరుహాజరు	गैर हाजिरी	గైర్ హాజిరీ
Absolution	ఎబ్సల్యూషన్	విముక్తి	छुटकारा	ఛుట్‌కారా
Absorb	ఎబ్‌సార్బ్	పీల్చుట	चूसना	చూస్‌నా
Abstinence	ఎబ్‌స్టినెన్స్	ఓర్పు	संयम	సంయమ్
Absurdity	ఎబ్‌సర్డిటీ	వివేకము	विवेक	వివేక్




పిల్లల సీరియల్

దేవుని ఎదుట

కర్రి సరోజ్.



అ[illegible] మహారాజు [illegible]

[illegible]

కాక ఈమె అతి దుర్భరస్థితికిలోనై జీవించవచ్చు లేక మరణించవచ్చు" అన్నాడు ఫకీరధుడు కఠినంగా.

"అంతమాట అనకండి స్వామి ఈ చిరంజీవి నాచెంత లేకపోతే నేను బ్రతకలేను" అన్నాడు మహారాజు గద్గద స్వరంతో



క్షీరధుని మాటలు, చేష్టలు గమనిస్తున్న మహామంత్రి సోమదత్తుని మనసులో ఏదో తెలియని అనుమానం పొడచూపింది.

"ఏమిటి సోమదత్తా! దీర్ఘంగా ఆలోచిస్తున్నావు!" అన్నాడు మాంత్రికుడు గంభీరంగా!

ఆ మాటలు విన్న మంత్రి మనస్సులో వులిక్కి పడ్డాడు 'దీని కోసం యువరాణిని తమతో తీసుకొని వెళ్ళవలసిన అవసరం ఏమిటి మా ద్వీపంలోనే ఎక్కడైనా నేర్పొచ్చును కదా ఆ ప్రాంతాలకు ఎవ్వరూ రాకుండా కట్టుదిట్టం చెయిస్తాం' అన్నాడు మంత్రి

క్షీరధుడు తల అడ్డంగా ఆడించి "లేదా ఎంత మాత్రం వీలుకాదు ఈ ద్వీపంలో ఉండి విద్య నేర్చుకునే [illegible] మీయిష్టం" అన్నాడు.

"గురుదేవా! [illegible] కావున్నా నేను మీవెంట రావడానికి సిద్ధంగా వున్నాను" అంది అలకా దేవి [illegible]

"అమ్మా అలకా" అన్నాడు మహారాజు ఆందోళనగా

మంత్రి మౌనం వహించాడు

మాంత్రికుడు మందహాసం చేసాడు

"అయితే తక్షణమే మన ప్రయాణం" అన్నాడు

"ఊ! అందుకు నేను సిద్ధమే" అన్నదామె.

"యువరాణి మీరు తొందరపడుతున్నారు" అన్నాడు మంత్రి

"అనవసర ప్రసంగం" అందామె కోపంగా!

మంత్రి మరి మాట్లాడలేదు

"నాన్నగారు! వెళ్ళి వస్తాను" అందామె

మహారాజ కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి

"[illegible] యువరాణి [illegible] మాత్రం [illegible]

[illegible]

[illegible] అన్నాడు క్షీరధుడు.

"పదండి గురుదేవా" అంది అలకాదేవి

[illegible]

[illegible] క్షీరధుడు [illegible]

[illegible]

మాంత్రికుని అజ్ఞతో రథం గాలిలోకి లేచింది

" పింగళా " గంభీరంగా పిలిచారు శతానందులు.

" ఏమిటి గురుదేవా " వినయంగా అడిగాడు పింగళుడు.

ఈ రోజు మనం కుంభీర ద్వీపానికి బయలుదేరి వెళ్ళుతున్నాం "

" ప్రయాణానికి సిద్ధం చెయ్యమంటారా ! "

" అవశ్యం " అన్నాడు శతానందుడు

వెంటనే పింగళుడు ప్రయాణానికి కావలసిన సంబారాల్ని తీసుకొని సముద్రతీరాన పడవలో చేర్చాడు

ఇంతలో శతానందుడు కూడ అక్కడకు చేరుకున్నాడు

ఇరువురు పడవలో కూర్చున్నారు పింగళుడు తెడ్డువెయ్యడం ప్రారంభించాడు

పడవ మెల్లగా కదలిపోగింది అలా వెళ్ళ సముద్రంలోనించి పొడుస్తూ వచ్చిన సూర్యుడు ఒడిసెత్తి [illegible] వేసుకున్నాడు.

ఆ సమయంలో ఆకాశంలో [illegible] వేగంగా దూసుకుపోతున్న [illegible] రథం వాళ్ళ దృష్టికి పడింది

అప్పుడు పింగళుడు రథంలో వున్న అలకాదేవిని చూసి, " గురుదేవా ఆమె మా యువరాణి " అతనెవరు అన్నాడు ఆశ్చర్యంగా.

అతను ఖిఖీరథుడు " మాంత్రికుడు " అన్నాడు శతానందుడు శాంతంగా.

" అయితే యువరాణిని వెంటనే రక్షించాలి సెలవియ్యండి గురుదేవా " అని వేగిర పడ్డాడు పింగళుడు. .

దానికి శతానందుడు నవ్వి " ఆమెకు యిప్పుడు వచ్చిన ప్రమాదం ఏమిలేదు " అన్నాడు.

" అదేమిటి గురుదేవా " అన్నాడు పింగళుడు ఆశ్చర్యంగా

" చెబుతాను సావధానంగా విను " అని ఒక్క క్షణం మౌనం వహించాడు

" చెప్పండి గురుదేవా "

ఈ ఖిఖీరథుడు నేను ఒకే గురువు వద్ద చదువుకునే వాళ్ళం అప్పట్లో అతని పేరు అనలుడు

మా గురువుగారు సూర్యదేవుడు ఆయనకు అనలుడు ప్రియ శిష్యుడు

అలా వుండగా ఒకమారు మా గురువులు మాయిద్దర్ని తీసుకొని అడవిలోకి వెళ్ళారు.




అక్కడ ఓ అందమైన చెరువు కనిపించింది, దాని నిండా కలువలు తామర పూలు విచ్చుకొని వున్నాయి.

ఆ కొలను చూస్తునే గురువుగానికి స్నానం చేయాలని కోరిక కలిగింది.

'నేను ఈ కొలనులో స్నానం చేసి వస్తాను మీరు ఇక్కడ వేచి వుండండి' అన్నారాయన

మేము అక్కడే నిలబడ్డాము

గురువుగారు కొలనులో దిగి స్నానం చేయడం ప్రారంభించాడు.

"శతానంద! ఓగమ్మత్తు చేద్దామా" అన్నాడు ఆనందుడు

"ఏమిటీ" అన్నాను నేను

"సరదాగా కొలనులో ఓ మొసలి సృష్టిద్దామా" అన్నాడు

నాకు భయం వేసింది.

'వద్దు వద్దు' అన్నా

"నీకేం తెలదు" అని అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయాడు

అంతలో గురువుగారు "రక్షించండి రక్షించండి" అని అరవడం వినిపించింది

నేను కొలను కేసి చూసాను గురువుగారి కాలిని మొసలి పట్టుకొని లాక్కుపోతోంది

నేను మరేం ఆలోచించకుండా కొలనులో దూకి మొసలితో తల పడ్డాను.

ఉన్నట్టుండి మొసలి గురువుగారి కాలుని వదిలేసి నాకాల్ని పట్టుకొంది

మొసలి వేగంగా నన్ను కొలను మధ్యలోనికి లాక్కొని పోసాగింది నేను దాని పట్టు విడిపించు కోవటానికి శతవిధాల ప్రయత్నించాను నన్ను రక్షించడానికి గురువు గారు కూడా మొసలితో తలపడ్డారు

వెటుక్కున ఇది ఆనందుడు పని ఏమోనని నాకు అనుమానము వచ్చింది

వెంటనే నేను గురువు గారూ ఇది ఆనందుడు పని" అన్నాను

నా మాటలు విన్న గురువు గారు తక్షణమే ఏదో మంత్రం పఠించి మొసలి తోకను గట్టిగా పట్టుకొన్నారు మరుక్షణమే మొసలి కలువపూవ్వులా మారిపోయింది

దగ్గర నిలబడి వున్న ఆనందుడు వెంగబడి నవ్వుతున్నాడు

"ఆనందా!..." అని గురువుగారు గర్జించారు

నవ్వడం ఆపివేసి బిత్తర పోయి చూస్తున్నాడు అనలుడు, గురువు గారు, నేను వొడ్డున చేరుకొన్నాము. అనలుడు అలాగే భయంతో నిలబడి వున్నాడు. కోపంతో వున్న గురువుగారి వద్దకు వెళ్ళి, క్షమించండి గురువు గారు [illegible] నన్ను క్షమించాలి

గురువుగారు ఒక్క క్షణం మౌనం వహించి ఏమిటీ [illegible] అనలా [illegible]

''[illegible]'' [illegible]

[illegible] అయిపోయినట్టు [illegible] గురువుగారు

''కాదు కాదు'' అన్నాడు అనలుడు.

[illegible] పనులు [illegible] అని గురువుగారు మందలించారు

ఆ నాటినుండీ గురువు గారికి [illegible] మీద [illegible] తగ్గడం ప్రారంభించింది అప్పటి నుండే [illegible] కోసం [illegible] అంతేగాక గురువుగారికి నామీద ప్రేమ అధికం కావడం [illegible] అనలుడికి నామీద కోపం మరింత ఎక్కువ యింది

మా చదువులు పూర్తి అయ్యేనాటికి మేము యిరువురం బద్ధశత్రువులం అయిపోయాము

ఆ రోజులలో మా ద్వీపానికి ఉత్తరంగా ఓ చిన్న ద్వీపం వుండేది దాన్ని భైరవద్వీపం అనేవారు ఆ ద్వీపానికి రాజు కృతసేనుడు.

ఒకనాడు కృతసేనుడు మా గురువుగార్ని తన ద్వీపానికి పిలిపించాడు ఆయనతో పాటు నేను కూడా వెళ్ళాను

మాకు సకల మర్యాదలుచేసి, ''గురువర్యా నాకు చిరకాలంగా ఒక కోరిక వుంది'' అన్నాడు రాజు

''ఏమిటి నాయనా అది?''

''ఈ భైరవ ద్వీపం నడిబొడ్డున భైరవ నాథునికి ఆలయం నిర్మించాలని అనుకొంటున్నాను'' అన్నాడు రాజు.

''చాలా మంచిది నాయనా! తప్పకుండా నిర్మించు'' అన్నాడు గురువుగారు.

ఓ శుభముహూర్తం చూసి ఆలయం కట్టించడానికి పూనుకు న్నాడు కృతసేనుడు.

చుట్టుప్రక్కల వున్న ద్వీపాల నుండి అనేక మంది శిల్పులను రప్పించి, చిత్ర విచిత్రమైన శిల్పాలతో గుడిని కట్టించారు.

నిలువెత్తు భైరవనాథ విగ్రహం రూపొందించబడింది.

ఆ రోజుకు ద్వీప ద్వీపాల నుండి అనేక ప్రజలు భైరవద్వీపానికి చేరుకొన్నారు.

మంగళ వాద్యాలతో మంత్ర ఘోషతో విగ్రహ ప్రతిష్ఠ జరుపబడింది ఆ సమయంలో మాగురువుగారు, నేను కూడ అక్కడే వున్నాం.

అప్పుడు ఆకాశంలో నుండి ఒక దివ్యమైన కాంతి పుట్టుకొచ్చింది ఆ కాంతిలో లీలగా భైరవ దేవుని రూపం కనిపించింది

అక్కడ వేచిన ప్రజలంతా భక్తితో ఆ దేవ దేవునికి మోకరిల్లారు కృత సేనుడు భక్తితో ప్రణమిల్లాడు

"కృతసేనా! నీకు నా యెడల గల భక్తి ప్రపత్తులకు సంతోషించాను" నీకు దివ్యాంశ సంభూతమైన త్రిశూలాన్ని ఇస్తున్నాను దీన్ని నీ నా విగ్రహం వెనుక వుంచు ఇది ఈ విగ్రహం వెనుక వున్నంతకాలం నీకు అపజయమన్నదే లేదు అంతేకాక ఇది ఇక్కడ వున్నంత వరకు నీ వంశజులు తప్ప మరెవ్వరు దీన్ని తాకలేరు"

"ధన్యుడ్ని మహాదేవా" అని కృతసేనుడు సాగిలపడి మ్రొక్కాడు.

"కృతసేనా! ఈ త్రిశూలం నీ వంశజుల చేయిదాటి పోకుండా కాపాడుకో. ఏటేటా నాకు ఘనంగా ఉత్సవాలు జరిపించు. నీకు శుభం కలుగుతుంది" అని పలికింది భైరవనాథుని కంఠం

"తప్పకుండా జరిపిస్తాను మహాదేవా! కానీ నాదొక చిన్న కోరిక." అన్నాడు కృతసేనుడు.

దానికి నవ్వి "నీ మనసులో కోరిక నాకు తెలుసు నేటికి పది రోజులలో ద్వీపానికి వుత్తర తీరానికి వెళ్లు నీ కోరిక నెరవేరుతుంది" అని అదృశ్యమైనాడు భైరవనాథుడు

భక్తి పారవశ్యంతో పొంగిపోతున్న భైరవ ద్వీపాధిపతి దగ్గరకు వెళ్ళి "కృతసేనా!" అని భుజం తట్టి పిలిచారు మా గురుదేవులు

"నీతో నా జన్మ ధన్యమైంది మహర్షి!" అన్నాడు రాజు పట్టరాని ఆనందంతో

"అదృష్టవంతుడివి నాయనా భైరవ నాథుని కటాక్షం లభించింది" అన్నారు గురువుగారు.

"గురుదేవా! నేటి నుండి ఈ పదిరోజులూ భైరవ నాథునికి

ఉత్సవం జరిపించాలని అనుకుంటు న్నాను అన్నాడు క్షత్రసేనుడు

"అలాగే అవశ్యం జరిపించు దాము" అని "ఇక మేము వెళతాము" అన్నాడు గురుదేవులు

ఆ మాటలకు రాజు కలవర పడుతూ "గురుదేవా మీరు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని జరిపించాలి [illegible]

[illegible]

"[illegible]

[illegible]

[illegible]

తరువాత [illegible]

[illegible]

[illegible]

తెల తెల వారబోతోంది మేమంతా ఏం జరగబో తుందా అని ఎదురు చూడ సాగాము

చెప్పడం ఆపేడు శతానం దుడు "తరువాత ఏమయిందో చెప్పండి గురుదేవా!" అని అడిగాడు పింగళుడు

"కాసేపు విశ్రాంతి తీసు కోండి నాయనా!"

"అలాగే గురువుగారు"

శతానందుడు నడుము వాల్చి పడకలో నిద్రకుపక్రమిం చాడు

పింగళుడు మెల్లగా పాట పాడుతూ తద్దు వేయ సాగేడు [illegible] పరుచుకొన్న వెన్నెల [illegible] నీటిలో ప్రతిఫలించి స్తోంది [illegible] సాగిపో తోంది

[illegible] యువరాణి [illegible] క్షేమంగా [illegible] తన [illegible] పరుచుకున్నాడు

అతని వెనుక అలకాదేవి కూడా క్రిందకు దిగింది

"యువరాణీ! ఈ గుహలో నీవు ఉండలేవు అందుచేత నీకోసం ఇక్కడ ఒక భవనాన్ని నిర్మిస్తాను

భరతుడు రాముని భాగ మిమ్మని కోరెను దీని వెనుక గాధ క్లుప్తంగా వ్రాసి పంపిన వారికి ఆంధ్రబాల చిరు కానుక ప్రకటిస్తుంది

1 HELP EVER HURT NEVER నీకు సహాయం చేయుట చేతకానప్పుడు నోరుమూసుకొని పడిఉండు. ఇతరులకు హాని చేయకుండా ఉండటమే గొప్ప సహాయం. (బాబా)

2. అష్టాదశ పురాణేషు వ్యాసస్య వచన ద్వయిం పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం

3 "ఈశావాస్య మిదం సర్వం" భగవంతుడు అందరిలోనూ ఉన్నాడు. నీతో ఉన్న ఆత్మయే యెదుటివాని యందున్నది. ఎదుటివాని యందున్న ఆత్మయే నీయందున్నది కాబట్టి ఇతరులను హింసిస్తే నిన్ను నీవు నాశనము చేసుకొన్నట్లే


4. పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించగనే పుట్టదు జనులా పుత్రుని కనుగొని, పొగడగ పుత్రోత్సాహంబు నాడు పొందునుగా

పుత్రుడు గుణవంతుడైతే గృహస్థునికి అది స్వర్గమే.

క్విజ్ సమాధానాలు

1) ఆంధ్రశాతవాహన వంశం 2) కోదూరు, ఘంటశాల కృష్ణాజిల్లా, ద్వంద్వంలోని గ్రామములు. 3) చక్రవర్తుల రాజగోపాలాచారి 4) లీలాసేన్ (హిమాచల్ ప్రదేశ్) 5) శ్రీమతి సుచేత కృపాలానీ (ఉత్తరప్రదేశ్) 6) శ్రీమతి ఆరతి గుప్త మహాసేన్ 7) శ్రీమతి బంచేంద్రపాల్ 8) హరిజన గ్రామాల సందర్శనకు. 9) జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభిసీతారామయ్య సంఘం 10) 1948 సెప్టెంబరు 13న.

తల్లి దండ్రుల్ని దుర్గతి పాలవకుండా రక్షించేవాడే పుత్రుడు.




మన దేశంలోని ముఖ్య జాతీయ రహదారులు

1.	నేషనల్ హైవే	1	451	న్యూఢిల్లీ నుండి అమృత్‌సర్ మీదుగా పాకిస్తాన్‌కు సరిహద్దు వరకు
2.	నేషనల్ హైవే	1 A	663	ఢిల్లీ నుండి జలంధర్, జమ్మూల మీదుగా యూరి వరకు
3	నేషనల్ హైవే	2	1495	ఢిల్లీ నుండి ఆగ్రా వారణాసి మీదుగా కలకత్తా
4.		3	1160	ఢిల్లీ నుండి గ్వాలియర్ థానా మీదుగా బొంబాయి వరకు
5.		4	1235	ఢిల్లీ-థాణ-పూనా - బెంగుళూరు మీదుగా మద్రాసు
6.		5	1547	ఢిల్లీ నుండి గ్వాలియర్ - ఇండోరు, కటక్, భువనేశ్వర్, విశాఖపట్టణము, విజయవాడ మీదుగా మద్రాసు
7		6	1645	ధూలే - నాగపూర్ - కలకత్తా
		7	2437	వారణాసి, నాగపూర్, హైదరాబాద్, బెంగుళూరు, సేలం మీదుగా కన్యాకుమారి వరకు
9		8	1437	ఢిల్లీ జైపూర్ మీదుగా బొంబాయి
10		9	800	బొంబాయి నుండి పూనా, హైదరాబాద్ మీదుగా విజయవాడ

స్పెషల్ క్విజ్ ప్రశ్నలు No. 2

ఆంధ్రదేశాన్ని పాలించిన తొలి రాజవంశం ఏది?
తూర్పుతీరమున శాతవాహనులు నిర్మించిన రేవుపట్టణాలేవి?
భారత యూనియన్ మొదటి భారతీయ గవర్నర్ జనరల్ ఎవరు?
మొదటి మహిళా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
ప్రథమ భారతీయ మహిళా ముఖ్యమంత్రి ఎవరు?
ఇంగ్లీషు ఛానల్ ఈదిన తొలి భారతీయ మహిళ ఎవరు? ప్రథమ భారతీయ[illegible] ఎవరు?
ఎవరెస్టు ఎక్కిన తొలి భారతీయ మహిళ ఎవరు?
గాంధీజీ 1922 సం.ములో ఆంధ్ర దేశానికి వచ్చిన కారణము?
9 జె వి పి సం[illegible] ఏమి?
10 హైదరాబాద్‌పై సైనికచర్య భారత ప్రభుత్వము ఎప్పుడు జరిపినది?



కుందేలు తెలివి

దీప్తి సరోజ్



(నక్కనూ, ఎలుగుబంటునూ -
బోల్తా కొట్టించిన కుందేలు కథ)

ఆరోజు సాయంత్రం కుందేలు కోతి మర్రిచెట్టు దగ్గరకు వచ్చేసరికి కోయిల పాడుతోంది ఎలుగుబంటు డప్పు వాయిస్తోంది. నక్క తాళం వేస్తోంది నెమలి నాట్యం వేస్తోంది

కుందేలు, కోతి అదిరిపోయాయి నక్క, ఎలుగుబంటు, ఏవో మోసపు మాటలు చెప్పి నెమలి కోయిలలతో స్నేహం కలిపి ఉంటాయని అవి అర్థం చేసుకున్నాయి.

ఈ దృశ్యం చూసిన నక్క, ఎలుగుబంటూ

యింకా ఏమేమి చేస్తాయో చూద్దామని పొదలవెనక నక్కి చూస్తుండగానే అవి కోయిలను, నెమలిని నోట కరుచుక పోవటం జరిగింది.

నెమలి, కోయిల ''మోసం! మోసం! రక్షించండి.' అంటూ ఘోరున ఏడ్వసాగాయి. జరిగిన దానికి కుందేలు, కోతి, ఎంతో బాధపడినాయి. ఎలాగయినాసరే తమ మిత్రులైన కోయిలా, నెమలిని రక్షించుకోవలయునని నిశ్చయించుకొన్నాయి అందుకోసం అవి ఒక ఉపాయం ఆలోచించుకొని కోయిలా నెమలిని, రక్షించడానికి [illegible]

ఇక అటు కోయిలా, నెమలిని ఎత్తుకపోయిన నక్కా ఎలుగుబంట్లు, పరిగెత్తి ఒక చెట్టు కింద ఆగాయి

నక్క, ఎలుగుబంటుతో ''ఎలుగుమామా! ఈ కోయిలనూ, నెమలినీ ఈ రాత్రికి [illegible] రేపొద్దుట్నే మసాలా [illegible] వండుకు [illegible]! మన [illegible], రేపు మాంసపు [illegible] విందు [illegible]'' అంది [illegible] ఎలుగుబంటు [illegible] తలూపింది

నక్క కోయిలను తన ఇంటిలోని ఓ గదిలోపల పెట్టింది. ఎలుగుబంటు, నెమలిని తన ఇంటిమధ్య స్తంబానికి కట్టేసింది.

కానీ నక్కకు, ఎలుగుబంటుకు ఆ రాత్రి కంటిమీద కునుకులేదు. అవి తాము రేపు చేసుకోబోయే విందును గురించి కలలు కనసాగాయి.

రాత్రి నగం గడిచిందో లేదో కుందేలువచ్చి ఎలుగుబంటు ఇంటి తలుపు తట్టింది. తలుపుతీసిన ఎలుగుబంటు ఎదురుగా కుందేలును చూచి గతుక్కుమంది అయినా తమాయించుకొని ''ఏమిటి కుందేలు అల్లుడూ! యింత రాత్రిపూట ఇలా వచ్చావు?'' అంది. దానికి కుందేలు ''మరేమీ లేదుమామా! మా యింటిదానికి కాలిమీద దెబ్బతగిలింది ఒకటే మూలుగు నిద్దరపట్టక, నీ దగ్గర నుండి ఏదైనా మందు తీసుకుపోదామని ఇలా వచ్చాను నక్కబావ యింటికి వెడితే లేదు పొమ్మని గసురుకొన్నాడు ఏదో విందు చేసుకుంటున్నాడు కాబోలు, యింట్లో నుండి మషాలా వాసనలు గుప్పుమని వచ్చాయి'' అంది ఆ మాటలకు ఎలుగుబంటు ఉలిక్కిపడింది

''ఆ ఏమిటల్లుడూ! నక్క అల్లుడు యింట్లోనుండి మషాలా

వాసనలు వస్తున్నాయా! ఎంత మోసం? వాడిపని ఇప్పుడే ఎట్టా నుండు!" అంటూ నక్క ఇంటి వైపు పరుగు తీసింది ఎలుగు. కుందేలు వెనుక నుండి "ఏమిటి ఎలుగుమావా! ఎక్కడకు పరుగెత్తుతున్నావు?" అని అరిచినా వినిపించుకోక ఎలుగుబంటు పరుగు తీసింది.

వెంటనే కుందేలు, ఎలుగుబంటు ఇంటిమధ్య స్తంభానికి కట్టివేసిన నెమలిని విడిపించి తనతో తీసుకుపోయింది.

ఇక్కడ ఈ [illegible] జరుగుతున్న [illegible] అక్కడ కోతి, నక్క ఇంటి [illegible] తట్టింది [illegible] ఇలావచ్చావు" అంది.

కోతి [illegible] బావా! [illegible] కాలంలో [illegible] ఏదైనా [illegible] మోసపు ఎలుగుమామ ఇంటికి పోతే తిట్టి తలుపులు బిగించుకొన్నాడు. ఇంట్లో ఏదో విందు చేసుకొంటున్నాడు కామోసు [illegible] ఒకటి మనిషిలా [illegible] ఎంత [illegible] అనుకొన్నావు!" అంది.

నక్క ఆ మాటలకు అదిరిపోయింది. "ఆ! ఏమిటి?" అంది తేరుకొంటూ.

"నిజమే! కావాలంటే వెళ్లిచూడు" అంది కోతి.

"[illegible] ఇంటిముందుకెళ్లేసరికి [illegible] కుంటుతూ వెళ్ళేసరికి [illegible] ఎలుగుగొడ్డుగాడు [illegible] ముగిసి [illegible] అంటూ [illegible] పూర్తి [illegible] నుండే ఎలుగుబంటు [illegible]

[illegible] కోతి [illegible] కోయిలను [illegible]

[illegible]

[illegible] కుందేలు, [illegible] కోయిల [illegible]

[illegible] వేయాలి




"అలాగే గురుదేవా" అంటి [illegible]


[illegible]

[illegible]

"యువరాణీ! నీవు లోనికి వెళ్ళి విశ్రాంతి తీసుకో" అన్నాడు శశిధరుడు.

"అలాగే గురుదేవా!" అని [illegible] లోపలికి [illegible] భవనం లోకి వెళ్ళిపోయింది.

(సశేషం)



[illegible]




మీకు తెలుసేమో చదవండి

ఆవు పాలు, గేదె పాలు తెల్లగానే వుంటాయికదా! కాని యాక్ (ఒక రకం జడల బర్రె) పాలు [illegible] రంగులో వుంటాయి మరి!

46 డిగ్రీల దగ్గర ఫారన్ హీట్, [illegible] ఫర్మామీటర్లు ఏకీభవిస్తాయి

★ ఊపిరి తీసుకోవడంలో [illegible] కంటె ఆడవాళ్ళే గొప్ప. [illegible] కంటే ఆడవాళ్ళు [illegible] 13వ [illegible] ఎక్కువగా [illegible] తేడిన్ [illegible]!

మానవ [illegible] అందగత్తెలని, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వక్షోజ [illegible] [illegible] [illegible] [illegible] వుండాలని. [illegible] [illegible] [illegible] [illegible] మనసాయింపు. చక్కదనం [illegible].

[illegible] [illegible] [illegible]

[illegible] వుంది కాన్సర్ కరగాలకు.

★ మనం [illegible] [illegible] కోజులో 19,871 సార్లు రెక్కలు [illegible]!

★ [illegible] బరువు [illegible] [illegible] బరువు [illegible]

★ మన [illegible] [illegible] ఒకే [illegible]

★ [illegible] [illegible] [illegible] [illegible] వుంది

★ [illegible] 47 [illegible].

★ [illegible] [illegible] [illegible]

★ [illegible] [illegible] [illegible] [illegible] అందువల్లనే భారతంలో 18 పర్వాలు వున్నాయి. భారత యుద్ధం 18 రోజులు జరిగింది [illegible] [illegible]

సేకరణ: శ్రీనివాస్

వందే మాతరం!

పురాణపండ రంగనాథ్

మనదే! మనదే!
పావని భరతావని మనదే!
గంగా సింధు సాగర మధ్య భూమి
సేతు, శీతనగావృత పృథ్వి (మ)

రఘురాముని గణనీయత
యదునందను మహనీయత
నారీ మణులు మురిసిన దేశం
మనదే! పావని భరతావని మనదే
(మ)

ధర్మం, కర్మం సమన్వయనం సాగిన
కురుక్షేత్ర ధర్మక్షేత్రము
సత్యసజ్ఞానము వెలసిన అవని
విజ్ఞాన విపంచి పలికిన ధరణి(మ)

శాంతి కాంతిలో మురిసిన పుడమి
సోదర భావం పంచిన తల్లి
మనదే! మనదే!
పావని భరతావని మనదే (మ)

బాలగేయం

సంపదలు

బెలగాం భీమేశ్వరరావు

రాలే చినుకులు
పారే ఏరులు
వీచే గాలులు
పూచే పుష్పాలు
అందరివీ అవి
అందరికీ అవి

ఉషోదయాలు
మబ్బుల నీడలు
తారల తళుకులు
వెన్నెల వెలుగులు
అందరివీ అవి
అందరికీ అవి

వేణు నాదములు
కోయిల పాటలు
దేవుని గుడులూ
బాలల బడులూ
అందరివీ అవి
అందరికీ అవి

దురలవాట్లు

రచన: మాధవవరపు కృష్ణ, తణుకు

ప్రసన్న కాన్వెంటు స్టూడెంటు. తండ్రి వేణుగోపాల్ ప్రభుత్వోద్యోగి. తల్లి రాధ విద్యావతి.

ఒక ఆదివారం రాధ తన స్నేహితురాలు ఇంటికి వెళ్ళింది. ఇంటినున్న తండ్రి కొడుకులు టి.వి. చూస్తున్నారు. వేణుగోపాలుకి చూసి చూసి విసుగేసింది కాబోలు ప్రసన్నని పక్క యింటి వారినడిగి దినపత్రిక తెమ్మన్నాడు.

తదేక దృష్టితో వీక్షిస్తున్న ప్రసన్నకి చెప్పింది చెవిలో పడ లేదు. అందుకే వేణుగోపాల్ మరోసారి చెప్పేడు. ప్రసన్న విననట్టు టి.వి చూస్తున్నాడు

"పేపరు తెచ్చి యిస్తే చాక్లెట్లుకి డబ్బులిస్తాను" వేణుగోపాల్ అనాలోచితంగా అన్నాడు. మరుక్షణం ప్రసన్న పరుగున వెళ్ళి పేపరు తెచ్చి యిచ్చి చేయి చాచేడు.

వేణుగోపాల్ యిచ్చిన రూపాయి పెట్టి చాక్లెట్లు కొన్న ప్రసన్న లేత బుర్రలో లంచం విత్తు నాటబడింది. అలా నాలుగైదు మార్లు వేణుగోపాల్ ఆశపెట్టి డబ్బు లివ్వడం వల్ల లంచం విత్తు ప్రసన్నలో మొలకెత్తింది.

ఒక రోజు పొద్దుట రాధ ప్రసన్నని కిరాణా కొట్టు నుండి కంది పప్పు తెమ్మంది.

ప్రసన్న విని కూడా తలెత్త కుండా హోమ్ వర్కు చేస్తున్నాడు. ఎందుకంటే చాక్లెట్లకి డబ్బులిస్తేనే తేవాలను కున్నాడు. కాని రాధ మరోసారి గద్దించి చెప్పింది తప్ప లంచం ఆశపెట్ట లేదు.

తల్లి నైజం తెల్సిన ప్రసన్న, "తెస్తాను గాని చాక్లెట్లకి డబ్బులిస్తావా?" అని బేరం పెట్టేడు

రాధ విని ప్రసన్న ధోరణికి నిస్చేష్ట పోయింది. ఈ పాడు లంచం అలవాటు ఎలా దాపురించిందో అర్థం కాలేదు. వంటింటికి దారి తీసింది.

చెప్పింది చెప్పినట్టు చేసే వాడు పెడితే తప్ప ఏదీ నోరు తెరిచి అడిగే వాడు కాదు. మరి ఈ దురలవాటు ఎలా వచ్చిందో

అని రాధ ఆలోచిస్తుంటే 'అన్నం పెట్టు కాన్వెంటుకి వెళ్ళాలి' అని ప్రసన్న అడిగినప్పుడే బైట నుండి వచ్చిన వేణుగోపాల్ కూడా భోజనం పెట్టమన్నాడు రాధని పిలిచి.

రాధ వంట చెయ్యని కారణం చెప్పింది.

వేణు గోపాల్ ప్రసన్నని మందలించలేదు. పైగా పిల్లర డబ్బులిస్తే తెచ్చును కదా అన్నాడు రాధతో!

ఎప్పుడు భర్త చేసిన లంచం అలవాటు పసిగట్టిన రాధ, పిల్లలికి పైసలిచ్చి చిరుతిళ్లు తినబెట్టి పనులు చేయిస్తే అది అలవాటై పోయి ప్రతీ పనికి లంచం ఆశిస్తారు. దానిని నిరోధించక పోతే పెద్దయ్యాక లంచగొండులై కుటుంబానికి సమాజానికి చెడు తేవడమే కాదు, తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకుంటారు. కాబట్టి పెద్దలు లంచం కలుపు మొక్కని బాల వనంలో పెరగనివ్వ కూడదు. వేళ్ళతో పీకి పారవేస్తే లేత మనస్సులు నిర్మలంగా ఉంటాయి." అని ముగించిన అర్ధాంగిలో, తన తప్పు తెల్సుకొన్న వేణుగోపాల్ ఏకీభవించి ప్రసన్నని క్రమశిక్షణలో పెట్టాడు.

ఆంధ్ర బాలలు చేయరాని పనులు

1. నిండు ప్రవాహములో ఈదరాదు.
2. ఎక్కువ బలముగల శత్రువులను ఉపాయము చేత జయింపవలెను.
3. ఆకలి గొన్నవానికి భోజనము పెట్టడము, ధనికునికి దానము చేయుడం వ్యర్థము.
4. పిలువని పేరంటమునకు పోరాదు.
5. పెద్దలను అవమానించరాదు
6. పెద్దల ఆశీర్వచనము వ్యర్థము కాదు
7. సన్యాసులలో కోపము గలవాడు నీచుడు
8. దొంగతనము చేయరాదు.
9. విద్య నేర్చుకొను సమయములో సిగ్గు పడరాదు
10. తనకు ఎంతటి ఆపద వచ్చినను అబద్ధమాడరాదు.

ఆంధ్ర బాలల ఆరోగ్య రక్షణకు చిట్కాలు

మీ కడుపులో పాములుంటాయి... జాగ్రత్త...!!

డా. టి.వి. పూర్ణచంద్
BAMS
[illegible] నర్సింగ్ హోం.
[illegible]పురం, విజయవాడ - 2
ఫోన్ : 423078

[illegible]

బతికేస్తాయి.

మనుషుల కడుపుల్లో కూడా ఇలాంటి పరాన్న జీవులు (PARASITES) కొన్ని పెరుగుతుంటాయి

కడుపులో పాములు ప్రవేశించాయని మనం అంటుంటాము... [illegible]

[illegible] ROUND [illegible] TAPE [illegible] HOOK [illegible] [illegible]

ఈ పాములు మనుష్యుల కడుపుల్లోనే కాదు, కుక్క, పంది గొర్రె వంటి జంతువుల కడుపుల్లో కూడా పెరుగుతూ దొంగతిండి తిని, తెగబలిసి నిక్షేపంగా తిరుగుతుంటాయి. ఇవి పిల్లల్ని

కనడంకోసం గుడ్లు పెడతాయి. విరేచనం ద్వారా ఆ గుడ్లలో కొన్ని బైటకు కొట్టుకొస్తాయి.

పిల్లల్లో కొంతమంది రోడ్లు పక్కన మలవిసర్జన చేస్తూంటారు కదా జంతువులైతే నేరుగా రోడ్ల మీద వెడతాయి ఈ 'మలం' ఎండకు ఎండి దాన్లో వున్న గుడ్లు గాలికి కొట్టుకొచ్చి మన ఇళ్ళలో, వాకిళ్ళలో ఎక్కడ పడితే అక్కడ పడుతుంటాయి గాలి కన్నా తేలికగా, నలక కన్నా చిన్నవిగా వుంటాయి. కాబట్టి వీటిని మనం గుర్తించలేం మనం వండుకున్న ఆహార పదార్థాల మీద మూత లేకుండా వుంటే ఎగిరొచ్చి వాటిల్లోనూ పడతాయి

అంతేకాదు, మీరు ఏ జీడీనో, మైసూరు పాకాన్నో కొరికేప్పుడు సగం ముక్క విరిగి నేల మీద పడిందనుకోండి. దాని అలాగే తీసుకొని నోట్లో వేసేసుకున్నారంటే, ఆ నేల మీద ఇందాక మనం చెప్పుకున్న గుడ్లు పడివున్నాయేమో మనకు తెలియదుగా ఆ గుడ్లు ఆ మైసూరు పాకానికి అంటుకొని తిన్నగా మన కడుపులోకే వెళ్ళి పోతాయి.

మీకు నోట్లో వేళ్ళు వేసుకొనే అలవాటు గానీ గోళ్ళు కొరుక్కునే అలవాటు గానీ వున్నా కూడా, మీ వేళ్ళకు అంటిన మట్టి ద్వారా ఆ గుడ్లు మీ కడుపులోకి చేరే ప్రమాదం వుంది.

చేరి.. అక్కడ అవి పిల్లలుగా మారి.. పెరిగి పెద్దవై, మీరు తినే ఆహారాన్ని అవి తినడం మొదలు పెడతాయి.

కడుపులో పాములుంటే మీరు చిక్కిపోవడం ఒక్కటే గాదు. తరచూ దగ్గూ జలుబూ, ఆయాసం, దురదలు, దద్దుర్లూ, రక్తం తగ్గిపోవడం, జ్వరం, ఎప్పుడూ కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, జిగురు విరేచనాలు.... ఇలా ఎన్నెన్నో బాధలొస్తాయి.

ఈ బాధల్లో ఏవైనా మీకు వస్తుంటే ముందు మీ పెద్ద వాళ్ళకి చెప్పండి మంచి డాక్టర్ గారికి చూపించుకొంటే, ఆయన అన్ని పరీక్షలు చేసి, మీకు పాములు పడిపోయే మందులిస్తారు. మీ ఆరోగ్యం బావుంటుంది. మీరు బలంగా పెరుగుతారు. ఒక విధంగా దీన్ని "సర్పయాగం" అన వచ్చున్న మాట!!

మీరు శక్తి వంతులుగా ఎదిగారనుకోండి ఉత్సాహంగా చదూకోవడానికి అవకాశం కల్గుతుంది అప్పుడు కాపీలు కొట్టే ప్రయత్నాలు చేయాల్సిన పనేముండదు పేపర్లు లీకౌతాయేమోనని ఎవరు చూడనవసరము వుండదు.

పరాన్న జీవిలో, పేరసైటిలో మనం ఇతరుల మీద ఆధార పడటంకాక స్వంత బుర్రతో రాణించ వచ్చున్నమాట!!

ఏకలవ్యుడు


పట్టుదల ఉంటే మనిషి ఏదైనా సాధించగలడు పట్టుదల అనేది ప్రతి ఒక్కరిలోనూ ఉండాలి. చాలా సంవత్సరాల క్రితం హస్తినాపురం అనే పట్నం ఉండేది. ఆ పట్నంలో కౌరవులూ పాండవులూ ఉండేవారు. వాళ్ళు రాజకుమారులు. ఆ రాజకుమారులకు గురువు ద్రోణాచార్యులు. ద్రోణాచార్యులు రాజకుమారులందరికీ విలువిద్య నేర్పేవారు అంటే బాణాలు వేసే విద్య. అర్జునుడు అంటే ఆ గురువు గారికి చాలా ఇష్టం. అర్జునుడు ఈ బాణాలు వేసే విద్యలో గొప్ప నేర్పు కలవాడు

ఆ కాలంలో ద్రోణాచార్యులు విలువిద్య నేర్పడంలో మంచి పేరు పొందిన గురువు ఆ గురువు గారి పేరు తెలియని వారు లేరు దూర దేశాల నుంచి కూడా రాజకుమారులు వచ్చి వారి వద్దవిలువిద్య నేర్చుకునేవారు. ఏకలవ్యుడు ఒక కొండజాతి యువకుడు అతనికి ద్రోణాచార్యుల గురించి తెలిసింది. ద్రోణాచార్యుల వద్ద విలువిద్య నేర్చుకోవాలని కోరిక పుట్టింది

అందుకని ఏకలవ్యుడు ఇల్లు వదిలిపెట్టాడు. ద్రోణాచార్యుల దగ్గరకు వచ్చాడు. గురువుగారి పాదాలకు నమస్కారం చేశాడు.

ద్రోణాచార్యులు ఏకలవ్యుని చూసి నువ్వు ఎవరు? ఇక్కడికి ఎందుకు వచ్చావు? అని అడిగారు. ఏకలవ్యుడు నేను ఆదివాసిని. నా పేరు ఏకలవ్యుడు. నేను మీ వద్ద విలువిద్య నేర్చుకోవాలని వచ్చాను అని చెప్పాడు. అందుకు ద్రోణాచార్యులు ఒప్పుకోలేదు. రాజకుమారులకు మాత్రమే నేను విద్య నేర్పుతాను. వేరే వారికి నేను నేర్పను అని చెప్పారు. ఈ సమాధానంతో ఏకలవ్యుడు మనసులో బాధపడ్డాడు. అయితే చేసేదేమీ లేక వెనుతిరిగాడు.

ఏకలవ్యుడు ద్రోణాచార్యులనే తన గురువుగా భావించాడు ఒక పెద్ద అడవిలోకి వెళ్ళాడు. మట్టితో ద్రోణాచార్యుల బొమ్మను చేశాడు. ఆ బొమ్మకు ఎదురుగా కూర్చున్నాడు ద్రోణాచార్యులను మనసులో తలచుకుంటూ బాణాన్ని చెట్టు కొమ్మకు గురిపెట్టాడు మనసులో గురువుగారిని నా గురి సరియైందా అని అడిగాడు



మట్టి బొమ్మలో నుండి గురి సరిగ్గా ఉంది. బాణాన్ని వదులు అన్నట్టు వినిపించింది. బాణం నేరుగా వెళ్ళి చెట్టు కొమ్మకు గుచ్చుకుంది. ఏకలవ్యుడు రోజూ అదే విధంగా సాధన చేసేవాడు. గురి చూసి బాణం వదిలితే కొమ్మల చివర ఉన్న పండు కింద పడేది ఒక బాణంతో. కిందకు రాలే ఆకును రెండుగా చీల్చేవాడు. ఒక రోజు ఒక వేటకుక్క అక్కడికి వచ్చింది. ఆ కుక్క ఏకలవ్యుని చూసి మొరిగింది

ఏకలవ్యుడు తన శక్తిని పరీక్షించుకోవాలనుకున్నాడు. కొన్ని బాణాలను కలిపి కట్టగా చేసి ఒక పెద్ద బాణంగా చేశాడు. ఆ బాణాన్ని గురి చూసి కుక్క మీదకు వదిలాడు. ఆ బాణం నేరుగా కుక్కనోటిలోకి వెళ్ళింది. కానీ ఆ కుక్కకు ఏమీ దెబ్బ తగలలేదు. నోటిలో బాణాలు ఉండడంతో కుక్క అరవలేకపోయింది. కుక్క నోరు మూయలేక పోయింది. అది తిరిగి తన వాళ్ళ వద్దకు వెళ్ళింది. ఆ కుక్క రాజకుమారుల వేటకుక్క. కుక్కను ఆ స్థితిలో చూసి వాళ్ళకు

శ్వర్యం కలిగింది.

అర్జునుడు దాన్ని చాలా శ్రద్ధగా పరిశీలించాడు. విలువిద్యలో నన్ను ఓడించేవాళ్ళు ఎవరో ఉన్నారు అనుకున్నాడు. ఇంత అద్భుతంగా బాణాన్ని వదిలిన వారు ఎవరా ? అని రాజకుమారులు వెతకడం ప్రారంభించారు.

రాజకుమారులకి సాధన చేసుకుంటున్న ఏకలవ్యుడు కనిపించాడు. కుక్క నోటిలోకి బాణాన్ని వదిలిన వాడు ఏకలవ్యుడే అని తెలుసుకున్నారు. రాజకుమారుడు వాళ్ళ గురువు వద్దకు వెళ్ళి అడవిలో జరిగింది చెప్పారు. ద్రోణాచార్యులు, రాజకుమారులు ఏకలవ్యుడు ఉన్న చోటికి వెళ్ళారు. ఏకలవ్యుడు గురువు గారిని చూశాడు. ఆయన పాదాల మీదపడి మొక్కాడు. ద్రోణాచార్యులు ఏకలవ్యుని గుర్తుపట్టాడు. ఏకలవ్యుని చూసి నీ గురువు ఎవరు అని ప్రశ్నించాడు. అందుకు ఏకలవ్యుడై తాను తయారుచేసుకున్న గురువు గారి మట్టి బొమ్మను చూపించాడు. ఈయనే నా గురువు.


ఈయనే నాకు విలువిద్య నేర్పారు అని చెప్పాడు. ద్రోణాచార్యులకు అంతా అర్థమయింది. ద్రోణాచార్యులు కొద్దిసేపు ఆలోచించాడు. ఎవ్వరూ ఓడించలేని విలుకాడుగా చేస్తానని నేను అర్జునుడికి మాట ఇచ్చాను. కానీ ఇదే విధంగా జరిగితే ఏకలవ్యుడు విలువిద్యలో అర్జునుడిని ఓడిస్తాడు. అని అనుకున్నాడు

ద్రోణాచార్యులు ఏకలవ్యుని చూసి నీవు నన్ను గురువుగా అనుకుంటే మరి గురుదక్షిణగా నాకేమిస్తావు అని అడిగాడు. అందుకు ఏకలవ్యుడు మీరు ఏది అడిగితే అది ఇస్తాను అని చెప్పాడు.

ద్రోణాచార్యులు వెంటనే ఏకలవ్యుడిని కుడిచేతి బొటనవేలు కావాలని అడిగాడు. ఏకలవ్యుడు సందేహించకుండా వెంటనే తన కుడిచేతి బొటనవేలుని కత్తితో కోసి గురువుగారి ముందు ఉంచాడు. రాజకుమారులు అతని త్యాగానికి చాలా ఆశ్చర్యపోయారు.

ద్రోణాచార్యులు ఏకలవ్యుని చూసి నీ గురుభక్తి చాలా గొప్పది. నీ పేరు ప్రపంచంలో శాశ్వతంగా నిలిచిపోతుంది. అని దీవించాడు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏముంది ? గురువుగారు విద్య నేర్పకపోయినా అతను ఎంత పట్టుదలతో విలువిద్య నేర్చుకున్నాడో చూశారా ? విద్య గొప్పదనాన్ని ఏకలవ్యుడు గుర్తించాడు కదా !








ప్రశ్నల కూపన్

1) అర్జునుడా - ఏకలవ్యుడా ఎవరు గొప్ప ? ఎందువలన ?
2) ద్రోణాచార్యులు గురు దక్షిణగా ఏకలవ్యుని కుడిచేతి బొటనవేలు కోరుట న్యాయమా ? ఎందువలన ?

పై ప్రశ్నలకు క్లుప్తంగా పది పంక్తులకు మించకుండా సరియైన సమాధానము వ్రాసి పంపిన ఆంధ్రబాలలకు ఆకర్షణీయమైన బహుమతి అందజేయబడును కూపన్ తప్పక జతపర్చవలెను

ఈతలో మేటి - ఈ బాల కిశోరం

బ్రిటన్, ఫ్రాన్సు దేశాల నడుమ 37 కిలోమీటర్ల దూరమున్న ఇంగ్లీషు ఛానల్‌ను అవలీలగా ఈది భారతదేశ ఖ్యాతిని మరొక్కసారి ఖండాంతరాలలో జయభేరి మ్రోగించిన నేటి ఈతలో - మేటి. ఈ బాల అభిమన్యు మద్రాసుకి చెందిన కుట్రాలీశ్వరన్. అతని వయస్సు కేవలం 13 సంవత్సరాలు మాత్రమే. ఈ చిరంజీవినిగన్న తల్లి-దండ్రులు ధన్యజీవులు. వారికి మా ఆంధ్రబాల అభినందనలు.



8వ తరగతి చదువుతున్న కుట్రాలీశ్వరన్ ఏప్రిల్ 12వ తేదీనాడు మొట్టమొదటిసారిగా పాక్ జలసంధిని ఈది పతాక శీర్షికలకు ఎక్కాడు. తర్వాత అకుంఠిత దీక్షతో ఆగస్టు 15వ తేదీనాడు అవరోధాలను, శక్తిమంతమైన అలల ఉధృతిని సైతం లెక్కచేయక ఇంగ్లీషు ఛానెల్‌ను విజయవంతంగా ఈది, అంతర్జాతీయ క్రీడావేదికపై భారత ఖ్యాతి పతాకను సుప్రతిష్ఠించాడు అంతే కాదు పిన్నవయసులోనే ఇంగ్లీషు ఛానెల్‌ను అధిగమించిన తొలి దక్షిణాది బాలుడిగా కీర్తి గడించాడు భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా క్రీడాభిమానులకు చక్కని కానుకనందించిన ఈ వండర్ బాయ్ మరెన్నో విజయాలను సాధించాలనే ధ్యేయంతో ఉన్నాడు

ప్రభుత్వ ప్రోత్సాహకాలు

ఈతలో నైపుణ్యం కనబరుస్తున్న కుట్రాలీశ్వరన్‌కు తమిళనాడు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తోంది పాఠశాల యాజమాన్యం ఫీజులు రద్దు చేయటమే గాక, వార్షిక పరీక్షలు రాయాల్సిన అవసరం లేకుండా చేసి తనవంతు ప్రోత్సాహాన్ని అందిస్తోంది పాక్ జలసంధిని అధిగమించినప్పుడు భారత నావికాదళాధికారులు ఈ బాల కిశోరాన్ని వేనోళ్ల పొగిడారంటే అతిశయోక్తి కాదు

విజయ పరంపర...

మిహిర్‌సేన్‌ను ఆదర్శంగా తీసుకొని చిన్న వయసులోనే ఇంగ్లీషు ఛానెల్‌ను ఈదాలని నిర్ణయించుకొన్నానంటాడు కుట్రాలీశ్వరన్ ఆవడిలో జరిగిన ఈత పోటీలో కుట్రాలీశ్వరన్ దూరయానానికి శ్రీకారం చుట్టాడు. గుజరాత్ ప్రభుత్వం నిర్వహించిన ఈత పోటీలో కుట్రాలీశ్వరన్ చక్కని ప్రతిభాపాటవాలు కనబర్చాడు. ధరంతార్ - గేట్‌వే ఆఫ్ ఇండియా, జియాగంజ్ - కోరాబజార్‌ఘాట్, బర్హంపూర్ తదితర ప్రదేశాల్లో జరిగిన ఈత పోటీల్లో కుట్రాలీశ్వరన్ చక్కని ప్రతిభాపాటవాలు కనబర్చాడు. ధరంతార్ - గేట్‌వే ఆఫ్ ఇండియా, జియాగంజ్ - కోరాబజార్‌ఘాట్, బర్హంపూర్ తదితర ప్రదేశాల్లో జరిగిన ఈత పోటీల్లో విజయాలు ఇతడినే వరించాయి ఆస్ట్రేలియాలోని పెర్త్, అమెరికాకు చెందిన మాన్‌హట్టన్, బహామా కాలువలూ ఈ బాల ఈతగాడి జాబితాలో ఉన్నాయి. ఈ అక్టోబరులో ఆస్ట్రేలియాలోని జిబ్రాల్టర్ జలసంధిని, టర్కీలోని దాడినాల్ జలసంధిని అధిగమించాలన్నదే అతని ప్రస్తుత ధ్యేయం.

మహా మహా ఆంధ్రబాలలారా! ఈ చిన్నారి సాహసము - ధైర్యం, పట్టుదల కాన మీరు కూడా శ్రద్ధా సక్తులతో మీ మీ రంగాలలో అకుంఠితమైన దీక్ష, పట్టుదలతో కృషిచేసి ప్రథమస్థానాన్ని పొంది ఉన్నతమైన నైతిక విలువలతో దేశ సమగ్రతకు దేశ సౌభాగ్యానికి పాటుపడగలరని ఆశిస్తుంది ఆంధ్రబాల

ఆంధ్ర బాలలు తెలుసుకోవలసిన సంగతులు

అమృతము :

దేవతలకు స్వర్గమందును, చకోరములకు చంద్రుని యందును, రాజులకు యుద్ధమందును, కవులకు వాక్కుయందును, భక్తులకు భగవంతుని యందును, రోగులకు ఔషధమందును, స్త్రీలకు అధరమునందును, అమృతముండును

నక్కజిత్తులు కుందేలుఎత్తులు

ఆరతీమూర్తి



ఈయటకు మాత్రం తన భయం కనిపించకుండా బింకంగా కూర్చుంది నక్క. వాగువిహారాన్ని కుందేలు పొదల్లో నుండి చూడసాగింది.

'' ఏమిటి నక్కబావా! ఏమీ మాట్లాడకుండా అలా బిగుసుకుపోయి కూర్చున్నావేమిటి? ఏదో పైకి నాకు భయం లేదు అన్నావే గానీ, నీకు వచ్చేంత భయంగా వుంది కదూ'' అంది తాబేలు.

'' అబ్బే .అదేం లేదు తమ్ముడూ! ఈ వాగులో ఇలా విహారం చేస్తుంటే చల్లగాలి శరీరానికి తాకుతుంటే ప్రాణం అలా — అలా గాలిలో తేలిపోతుందనుకో! ఆ హాయిని అనుభవిస్తూ కూర్చున్నాను అంతేగానీ భయ

సేది కాదు" అంది నక్క.

"నక్క నాయాలా! నాకే అబద్ధం చెబుతావా? నీవు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కూర్చున్నావని నాకు తెలియదా? నీవు అబద్ధాలు చెబితే మాత్రం నేను నమ్ముతాననుకొన్నావా?" అని మనసులో అనుకుంది తాబేలు.

పైకి మాత్రం - "ఆహా సంగతి! అందుకనా అలా కూర్చున్నావ్? భలే భలే! ఇక నుండి రోజూ నాకు దగ్గరకు వస్తూవుండు మనిద్దరం ఎంచక్కా వాగులో విహారంచేస్తూ మాట్లాడుకోవచ్చు" అంది తాబేలు.

"అలాగే తాబేలు తమ్ముడూ! అలాగే! ఇకనుండి రోజూ వస్తానుగా! అంది నక్క.

మనసులో మాత్రం "ఈ డిప్ప వెధవ ఏ నిమిషాన వాగులో ముంచుతాడోనని ప్రాణాలు గుటుక్కు గుటుక్కు మంటూనే వున్నాయి".

"నక్క బావా! ఏమిటి యింకా విశేషాలు?" అడిగింది తాబేలు.

ఏమీలేదు తాబేలు తమ్ముడూ! ఇక వాగు విహారం చాలు పద ఒడ్డుకు పోదాం. ఇంటి దగ్గర మీ అక్క నా కోసం ఎదురు చూస్తూ వుంటుంది" అంది నక్క.

"అలాగే నక్కబావా" అంటూ ఒడ్డును చేరుకుంది తాబేలు. నక్క బ్రతుకు జీవుడా అనుకొని వెంగున ఒడ్డు మీదకు దూకింది.

"ఏమిటి నక్కబావ అంత పెద్ద గెంతు గెంతావు? యింటికి చేరుకోవాలని మరీ ఖంగారు ఎక్కువైనట్లుందే" అంది.

"అదేం కాదుగానీ.. ఒక్క విషయం మర్చిపోయానురా తమ్ముడూ! ఆ కుందేలుగాడు గానీ వచ్చి నీ ఏదయినా మాయ మాటలుగానీ చెప్తాడేమో, నమ్మకు! వాడు వెధవ తెలివితేటలు ఉపయోగించి మనిద్దరి మధ్య మళ్ళీ ఏదయినా గొడవ తెచ్చి పెడతాడేమో జాగ్రత్త! వాడసలే తెలివితేటలు అమితంగా వున్న వెధవ!" అంది నక్క.

"అదేమిటి నక్కబావా? తెలివితేటలు ఆ కుందేలు ఒక్కడి సొత్తేనా? నీకుమాత్రం తెలివితేటలు ఏం తక్కువ?" అంది తాబేలు

"అది సరేననుకో! కానీ వాడికున్న తెలివితేటలు నాకెక్క

" అవే గనుక వుంటే వాడి చేతిలో నేనిన్నిసార్లు చావు దెబ్బలు తింటానా ? నాకిప్పుడదే ప్రాణానికి ముప్పుతెచ్చింది. ఎలాగయినా సరే నీవు నాకొక సహాయం చేయాలిరా తమ్ముడూ !'' అంది నక్క.

"ఏమిటది నక్క బావా? నాకు చేతనైన సహాయమైతే తప్పకుండా చేస్తాను" అంది తాబేలు

"ఆ కుందేలు పిసుగగాడికి అన్ని తెలివితేటలు ఎలా వచ్చాయో చెప్పావంటే నేనూ తెలివితేటలు సంపాదిస్తాను. ఇక మన స్నేహానికి ఏమీ ఢోకా వుండదు. ఆ కుందేలుగాడి ఎత్తులు మనమీద ఏం పని చేయవు

ఆ కిటుకేదో చెప్పరా'' అంది నక్క.

"ఆ విషయం నాకు తెలియదు బావా ?''

"పిచ్చివాడివి తమ్ముడూ కుందేలుగాడి ప్రాణస్నేహితుడివి నువ్వు వాడి విషయం నీకు తెలియదంటే ఎలానమ్మమంటావురా !'' అంది నక్క.

"నిజం నక్కబావా! నిజంగా నాకు తెలియదు నీకు అంతగా కావాలంటే ఆ విషయం కుందేలు గాడిని కనుక్కొని రేపు చెబుతాను

"అలాగేలే తమ్ముడూ మర్చిపోకు తప్పకుండా కనుక్కొని చెప్పు. అప్పుడే చీకటి పడిపోయింది. ఇంటి దగ్గర నీ అక్క ఎదురు చూస్తూ వుంటుంది. వస్తాను కుందేలు వెధవని ఆ విషయం కనుక్కోవడం మాత్రం మర్చిపోకే'' అంటూ ఇంటిదారి పట్టింది నక్క.

"అలాగేలే నక్కబావా! మర్చిపోనులే'' అంది తాబేలు పైకి.

లోపల మాత్రం "అలాగేరా నక్కసన్నాసీ! నీ పని పడతాను ఎక్కకుండా ఎలా వదిలిపెడతాను? మా కుందేలు తమ్ముడురాసీ!'' అనుకొని వెనుదిరిగింది

ఇంతలో పొద చాటునుండి చెంగున బయటకుదూకి "తాబేలన్నా తాబేలన్నా! అంది కుందేలు

కుందేలును చూస్తూనే తాబేలు ముఖం వికసించింది అంది సంతోషంగా "రా కుందేలు తమ్ముడూ! రా నీకోసమే ఎదురు చూస్తున్నాను. ఇందాక ఆ నక్క వెధవవచ్చి '' ఇంకేదో చెప్పబోయింది తాబేలు.

"అంతా విన్నాను తాబేలన్నా! నా కంతా తెలుసు. నీతో నేస్తం కలిపింది నేను తెలివితేటలు ఎలా సంపాదించాలో తెల్సుకోడాని కేగా!" అంది కుందేలు.

"అవునవును ఆ విషయం ఆ నక్కగాడు నన్ను అడిగాడు. నిన్ను కనుక్కొని రేపు చెపుతానని చెప్పాను." అంది తాబేలు.

అన్నీ విన్నాను తాబేలన్నా నాకు తెలుసు, నువ్వు వాడిని డింకీ కొట్టించడానికే వాడితో నేస్తం పట్టించావని నాకర్థం అయింది.

"అయితే రేపు ఆ వెధవవస్తే ఏం చెప్పను!" అంది తాబేలు.

"ఏది చెబుతావ్! నన్ను కొంచెం ఆలోచించనీయ్!"

"బాగా ఆలోచించు తమ్ముడూ! మంచిఉపాయం ఆలోచించు ఈ దెబ్బతోఆ నక్క భడవగాడి టిక్కు పూర్తిగా కుదిరేటట్టు పథకం వేయి" అంది తాబేలు.

కొంచెం సేపు ఆలోచించిఒక్కసారి ఎగిరి గెంతింది కుందేలు, "భలే మంచి ఉపాయం.... భలే పసందయిన ఉపాయం" అంటూ.

"ఏమిటది కుందేలు తమ్ముడూ?" అడిగింది తాబేలు.


"నేను రోజూ ఆ కనిపించే మొక్క ఆకును నమిలిమింగి, ఆ ఆకుల రసాన్ని ఒళ్ళంతా రాసుకుంటానని చెప్పు అందువల్లే నాకు తెలివితేటలు ఎక్కువయ్యాయని చెప్పు!" అంది కుందేలు.

"అరరే!అది దురదగొండాకు మొక్కకదూ?" అంది తాబేలు.

"అదేనన్నా మనప్లాను ఆ దెబ్బతో ఆ నక్క వెధవ ఒళ్ళంతా దురదపుట్టి గోక్కోలేక చావాలి" అంది కుందేలు.

నీతి వాక్యము

జూదమాడి, నలచక్రవర్తి దుఃఖపడెను.
పరస్త్రీ మోహము చేత రావణుడు నశించెను.
తమ్ముని పగచేత వాలి మృతి బొందెను.
పరద్రవ్యాశ చేత దుర్యోధనుడు కీడునొందెను.
అహంకారము చేత హిరణ్యకశిపుడు హానిజెందెను.

సూక్తులు

1 కాలానికి కరుణ తెలియదు ధర్మమే తెలుసు.

2 కాల ప్రవాహానికి ఎదురీదాలని ప్రయత్నించకు, కాలాన్ని ఉపయోగించుకో.

3 గొప్ప తన వేరు - మంచ తనం వేరు.

విద్య నేర్పిన వ్యక్తి - అవుతాడు దేశానికి శక్తి

కాలం కదిలేది - ప్రాణం వదిలేది.

సత్యం పలికేవా కి లభ్యం కా ెదంటూ వుండదు.

ధనం లేని వాని మాట హితకరమేఅయినా వినరు

ధనం లేని వాణ్ణి భార్యకూడా అవమానిస్తుంది.

9 తియ్య మామిడి చెట్టయినా పూలు లేకపోతే తుమ్మెదలు దరికిచేరవు

0 వయస్సుని బట్టివేషం వుండాలి.

1 గురువుచెప్పినట్టునడుచుకొనే వాడే శిష్యుడు

పూజ్యులలో తల్లి గొప్పది

అందరికి అలంకారం ధర్మం

అన్ని అవస్థలలోనూ తల్లిని పూజించాలి

5 వినయ సంప న్న మై ద్య అలంకారానికే అలంకారం

6 తల్లి కొట్టినా పిల్లవాడు అమ్మా! అమ్మా! అనే ఏడుస్తాడు.

7 పనులు సక్రమముగా నిర్వహించడం వల్ల రాబడికి దారులు పెరుగుతాయి

18 ధర్మం సుఖానికి మూలం.

19 ఆలోచనలు బైట పెట్టిన వాడు అన్ని పనులూ చెడగొట్టు కొంటాడు.

20 ఆపదలలో కూడా స్నేహంగా ఉన్నవాడే మిత్రుడు.

21 మిత్రుల్ని సంపాదించడం వేత బలం చేకూరుతుంది.

22. శక్తి లేని వాడు బలవంతుణ్ణి ఆశ్రయించాలి.

23. కామాసక్తుడు ఏపని చేయులేదు.

ఆరు సంఖ్యలు గలవి.

షణ్మతములు : శైవము, వైష్ణవము, శాక్తము, గాణా పత్యము, సౌరము, కపాలము.

షడ్రసములు : ఉప్పు, పులుపు, కారము, తీపి, చేదు, వగరు.

అరిషడ్వర్గములు : కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము

ఈతిబాధలు : అతివృష్టి అనావృష్టి మిడుత, పందికొక్కులు, చిలుకలు, సన్నిహిత రాజులు.

షట్శాస్త్రములు : తర్క శాస్త్రము, వ్యాకరణ శాస్త్రము, ధర్మశాస్త్రము, మీమాంస శాస్త్రము, వైద్య శాస్త్రము జ్యోతిశ్శాస్త్రము

షడ్గుణములు సంధి చేయుట, కలహించుట, యుద్ధమునకు పోవుట, యుద్ధకాల మెదురుచూచుట, భేద పరచుట, బలవంతుల నాశ్రయించుట.


షట్చక్రవర్తులు హరిశ్చంద్రుడు, నలుడు, పురుకుత్సుడు, పురూరవుడు, సగరుడు, కార్తవీర్యార్జునుడు.

ఏడు సంఖ్యలు గలవి

సప్తవ్యసనములు : అబద్ధమాడుట, స్త్రీల గోరుట, కల్లు త్రాగుట, వేటాడుట, కఠినపుమాట లాడుట, పరుల సొమ్మునపహరించుట, పరుల నిందించుట

సభాసప్తాంగములు : కవీశ్వరులు, విద్వాంసులు, పౌరాణికులు, పూర్వ కథలు చెప్పెడివారు, స్తుతి పాఠకులు, హాస్య కారులు, గాయకులు.





ఎనిమిది సంఖ్యలు గలవి

అష్టఐశ్వర్యములు : దాసీజనము, భృత్యులు, పుత్రులు, మిత్రులు, బంధువులు, వాహనములు, ధనము ధాన్యము.

అష్టభోగములు : అన్నము, వస్త్రము, గంధము, పుష్పము, పాన్పు, తాంబూలము, స్త్రీగానము, మర్యాద.

అష్టకర్మములు : దాస్యము, దారిద్రము, భార్యగా లేక యుండుట, స్వయంకృషి చేజారిపోవుట, అడిగిన లేదనుట, అప్పుఅడుగుట, త్రోవనడచుట.

అష్టవసువులు : వరుణుడు, వృషభుడు, నహుషుడు, జయుడు, అనిలుడు, విష్ణుడు, విభాసుడు, ప్రత్యూషుడు

అష్టావధానము : చతురంగము కవిత్వము, వ్రాయుట, చదువుట, గణితము, సంగీతము, యుక్తి చేయుట, వ్యస్తాక్షరి

ఆకలితో బాధపడుతూన్నా సింహం గడ్డిమేయదు

మంచి, విషయం చిన్నపిల్లవాడు చెప్పినా వినాలి.

పాలను, ఆశ్రయించిన నీరు పాలే అయిపోతుంది.

రాజులకి పరాక్రమమే ధనం

ధర్మానికి పుట్టినిల్లు దయ

పరాయివాడైనా హితుడు బంధువే


దొంగల మీద నమ్మకం పనికిరాదు

ధనం సంపాదించేటప్పుడు "నాకు మరణం లేదు" అన్నట్లు సంపాదించాలి.





ఆధునిక దేవాలయం
నాగార్జున సాగర్



కుబుసం విడిచిన కృష్ణ సర్పంలా ఉవ్వెత్తున ఎగసి పడుతూ సుడులు తిరుగుతూ పరుగెత్తి కృష్ణాజలాలను ప్రజోపయోగం కోసం పంట చేలలోకి, మళ్ళించే ఉద్దేశంతో మహోన్నతమైన ఆధునిక దేవాలయాన్ని యిక్కడ నిర్మించారు. అదే నాగార్జున సాగర్ ఆనకట్ట.

ఇది ప్రపంచములోనే అతిపెద్ద రాతి కట్టడపు ఆనకట్ట. దీనికి 1955 డిశంబరు 10వ తేదీన నాటి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు.

ఈ ఆనకట్ట వల్ల 110 చదరపు మైళ్ళ విస్తీర్ణం గల మానవ నిర్మిత మహాసాగరం ఏర్పడినది ఈ సాగరాన్ని ప్రస్తుతిస్తూ జాషువా కవి ఘన నాగార్జున సాగరంబు వెలిసెన్ గంగమ్మ కాల్చాచి.
యెండిన క్షేత్రంబులం నిద్రమేల్కొలిపె పండించెన్ సువర్ణంబు
చక్కని ప్రాజెక్టులనిక్కదేశము సుభిక్షంబై ప్రకాశించె బుద్ధుని శిష్యావళి పాదపద్మముల యందు పుణ్యబెంతున్నాదో" అన్నారు.


1. కుడికాలువకు జవహర్ కాలువ అని పేరు. 276 మైళ్ళ పొడవుగలది. ప్రపంచములో అది పెద్ద పంటకాలువ.


   9000 మైళ్ళ పొడవు గల పిల్లకాలువలున్నాయి. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 11.7 లక్షల ఎకరాలు సాగుచున్నది

2. ఎడమకాలువ పేరు. లాల్ బహదుర్ కాలువ 140 మైళ్ళ పొడవు. నల్లగొండ, ఖమ్మం. కృష్ణాజిల్లాలో 3 లక్షల ఎకరాలు సాగు అగుచున్నది.







టైమ్‌ని చెప్పడానికి యెన్నో పద్ధతులున్నాయి. రెండింటిని గురించి చెబుతాను.

ఒక అబ్బాయి వున్నాడు. ఎవరేనా టైమెంతైందని అడిగితే వాళ్ల మామ్మ దగ్గరికి పోయి గడియారం చూడమంటాడు. ఆమె చూసి రెండనో, మూడనో యెంత టైమ్ అయితే అంత అతనికి చెప్తుంది.

యిది వొక పద్ధతి

యింకో అబ్బాయి వున్నాడు. అతను గడియారం దగ్గరికి వెళ్లి కాసేపు చూసి యెప్పుడూ పొరపటు చెయ్యకుండా తనంతట తనే టైమ్ చెప్తాడు.

మనం యీ రెండో పద్ధతిని నేర్చుకుందాం.

మొదలెట్టే ముందు నువ్వు ఒకటి గుర్తు పెట్టుకోవాలి టైమ్‌ని పెద్దా, చిన్న అనే భాగాలుగా విభజించారు. చాలా కాలం కితమే లోకులు దాన్ని గురించి ఒక మాటకు వచ్చి, ఆది అలా వుండాలని నిర్ణయించారు.

ఆ భాగాలకి పేర్లు పెట్టారు:

పెద్దదాన్ని గంట అన్నారు,

చిన్నదాన్ని నిముషం అన్నారు,

అతి చిన్నదాన్ని సెకను అన్నారు.

టైమెంతయింది?

నీ ముద్దొచ్చే అట్ట గడియారం తీసుకో. అచ్చంగా యిది అసలు గడియారం లాగానే వుంది.

యిది ఒక వృత్తం, అంటే ముఖం. దాని మీద ఒకటి నుంచి పన్నెండు దాకా అంకెలు వున్నాయి.

దీనికి రెండు ముళ్లున్నాయి. ఒకటి పెద్దదీ. యింకోటి చిన్నదీ.

దీనికి లేనిదల్లా యీ ముళ్లని

తిరిగేటట్టు చేసే మరలే. పోన్లెండి, మరలు లేకుండా మనం గడియారాన్ని తిప్పుదాం.

పెద్దా, చిన్నా ముల్లులు రెండింటినీ 12 అంకెమీద పెడదాం. అలా పెడితే యేమిటో తెలుసా? టైమ్ పన్నెండు గంటలయిందని.

పెద్ద ముల్లుని అక్కడే వుంచేసి చిన్న దాన్ని తిప్పు.

దాన్ని 1 అంకె మీదకి తిప్పు. అలా పెడితే ఏమిటో తెలుసా? టైము ఖచ్చితంగా ఒంటి గంట అయిందని.

చిన్న ముల్లుని 2 మీదకి తిప్పితే? అంటే అప్పుడు రెండు గంటలైందన్న మాట.

అక్కణ్ణుంచి 11 అంకె దాకా తిప్పితే యేమవుతుంది?

టైమ్ పదకొండు గంటలైనట్టు.

పెద్ద ముల్లు 12 దగ్గరుండగానే, చిన్న ముల్లు సూటిగా వుండే తన కొనని ఒకటో, రెండో, అయిదో, ఏడో, పదకొండో, పన్నెండో యే అంకె మీదకి తిప్పితే అంత టైమైందన్న మాట. ఓ అమ్మ "టైమెంతయింది?" అని అడిగితే ఖచ్చితంగా అంత అని నువ్వు చెప్పగలవు.

యిప్పుడు పెద్ద ముల్లుని 6 మీద వుంచి చిన్న ముల్లుని తిప్పు.

చిన్న ముల్లుని 12కీ 1కీ మధ్య వుంచు. టైమెంతైంది? పన్నెండున్నర అయింది.

చిన్న ముల్లుని 1కీ 2కీ మధ్యన వుండేటట్టు పెట్టు.

టైమ్ ఒంటి గంటన్నర అయింది.

చిన్న ముల్లుని 2కీ 3కీ మధ్యన వుంచితే టైమ్ రెండున్నర.

గుర్తుంచుకో. పెద్ద ముల్లు 6 మీద వుండి చిన్న ముల్లు రెండు అంకెల మధ్యన వుంటే పన్నెండున్నరో, అయిదున్నరో, పదిన్నరో, చిన్న ముల్లు యే అంకె దాటిస్తే అంత టైమ్ అయినట్టు.

యిప్పుడు చెప్పు. పెద్ద ముల్లు 6 మీద వుంది. చిన్న ముల్లు 11కీ 12కీ మధ్య వుంది. టైమ్ యెంత అయినట్టు?

పదకొండున్నర.

నువ్వు చెప్పింది రైటే? అది రైటే అయితే టైమ్ చూడ్డం గురించి నీకు బోలెడు తెలిసిందన్న మాట.

సేకరణ రాజు

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

భయంలేని భీముడు

(చిన్నకథ)

జూన్ నెలలో వేడిగా వున్న ఒక రోజు. అయిదవ తరగతి పిల్లలు ఆవేళ అడవిలో గడుపుతున్నారు.

అడవి యెంతో సరదాగా వుంది పిల్లలు ఆటలు ఆడుకున్నారు. విడిది మంటమీద పాయసం వండుకున్నారు.

సాయంత్రం వేళకి చెట్ల వెనకనుంచి వున్నట్టుండి నల్లని మేఘాలు కమ్ముకున్నాయి ఆకాశంలో ఉరుములు గర్జించాయి పిల్లలు నేరుగా కొంతమంది గొర్రెల కాపరుల గుడిసెలోకి తల దాచుకునేందుకు పరిగెత్తి పోయారు చిన్న భీముడు వాళ్లతో బాటు పరిగెత్తి వెళ్లాడు హఠాత్తుగా ఆకాశంలో మెరుపు మెరిసింది చెవులు చిల్లులు పడే ఉరుము మోత యెత్తించింది భీముడు వణికిపోతూ ఒక పెద్ద ఓక్ చెట్టు కింద నొదిగి పోయాడు, కళ్లు ముడుచుకున్నాడు కళ్లల్లో నీళ్లు తిరగడానికి సిద్ధంగా వున్నాయి. అతను సాయం చెయ్యండోయ్ అని అరుద్దామని నోరు తెరిచేటప్పటికే అతని తోటి విద్యార్థిని సుజాత అతని పక్కన చేరింది

"నువ్వా, భీముడు?" అని ఆమె అరిచింది. "అమ్మయ్య, బతికాను నేను ఒంటరిగా లేను. యిప్పుడు నాకు అంత భయం లేదు" అంది.

భీముడు బిగపట్టి, చుట్టూతా చూశాడు కుండపోతగా కురిసే వానలో అడవి మునిగిపోయింది. క్షణకాలం పాటు చెట్లనీ, పొదల్నీ అరుణ కాంతిలో ప్రతిఫలింప జేస్తూ మెరుపులు మెరిశాయి అడవి ఊగిపోయింది, మూలిగింది తనూ, సుజాత యిద్దరే యీ ప్రపంచంలో వున్న మనుషులమని భీముడు అనిపించింది. యిప్పుడు భయపడ్డం అంటే అతనికి చచ్చేటంత సిగ్గనిపించింది. పక్కన ఆడపిల్ల వుండి, ఆమెని నువ్వు కాపాడవలసి వస్తే నువ్వు యెలా భయపడగలవు? భీముడు అన్నాడు

"భయపడకు, సుజాత! నాకు ఉరుమన్న, మెరుపన్నా భయం లేదు"

అతను ఆమె రాగి రంగు జడని నిమిరాడు యింక అతను తర్వాత భయపడనే లేదు, ఒక్కసారి కూడా సేకరణ **రాజు**

రాము యెందుకు యేడ్చాడు?

(చిన్న

అమ్మ రొట్టెల దుకాణం దగ్గరికి వెడుతూ పసివాడైన రాముని యింటి దగ్గర వదిలి పెట్టింది.

ఆమె వెళ్లిపోయిం తర్వాత, రాము తెరిచిన కిటికీ దగ్గరికి వెళ్లాడు.

కిటికీ తీనె మీద పూలకుండీ వుంది

పూలకుండీ అంచుమీద రంగురంగుల పెద్ద సీతాకోకచిలక వాలింది. రాముకి ఆ సీతాకోకచిల కని పట్టుకోందామని యెంతగానో అనిపించింది. అతను చేతుల్ని దొప్పలా చేసి, తీనె మీదకి పాకి, అందుకుని పూలకుండీని కిందకి తోసేశాడు అది పడిపోయి, ముక్కలు ముక్కలైపోయింది.

పాపం రాముకి భయం వేసేసింది. ''యేం చెయ్యాలి? అమ్మ యేముంటుందో?''

అతను ఆ ముక్కల్ని యేరి, వాటిని తోటలోకి తీసికెళ్లి, ఒక పార తోటి గొయ్యి తవ్వి పాతి పెట్టేశాడు అప్పుడు కిటికీ దగ్గర అమ్మ రాక కోసం చూస్తూ వుండిపోయాడు

అమ్మ తలుపు తియ్యగానే, అతను గుమ్మం దగ్గరికి పరిగెత్తుకుని పోయి వెళ్లగక్కేశాడు:

''అమ్మా, నేను కాదు పూలకుండీని పగలగొట్టింది, ఆ ముక్కల్ని తీసికెళ్లి, పారతో గొయ్యి తవ్వి, తోటలో పాతి పెట్టింది నేను కాదు'' అన్నాడు.

అమ్మ కళ్లలో రాముకి కోపం కనిపించింది.

''అయితే యెవరు పగల గొట్టారు పూలకుండీని?'' అమ్మ అడిగింది.

''సీతాకోకచిలుక'' అని మెల్లిగా అన్నాడు రాము అమ్మ నవ్వింది

''సీతాకోకచిలక పూలకుండీని పగల గొడితే పగలగొట్టిందే మోలే'' అంది అమ్మ కాని ఆ ముక్కల్ని తీసికెళ్లి, పారతో గొయ్యి తవ్వి, అందులో వాటిని యెలా పాతిపెట్టగలదు?'' అంది.

రాము అమ్మకేసి చూసి, యేడుపు లంకించుకున్నాడు

సేకరణ: రాజు.


ఆంధ్ర నాయక శతకము

పద్యం - 2

శతక కర్త: శ్రీ కాసుల పురుషోత్తమ కవి.

భిల్లాంగనాదంతపీడిత ఫలభుక్తి
     హేయంబు దోఁచలే దింత నీకు
సంక్రందనాత్మజ స్యందన సారథ్య
     మెరుసుగాఁ దోఁచలే దింత నీకు
గోపాలకానేక గోవత్సపాలనం
     బెగ్గుగాఁ దోఁచలే దింత నీకు
వ్రజబాలికా ముక్తవస్త్రాపహరణము
     హీనమై తోఁచలే దింత నీకు
నుచ్చనీచంబు లెఱుఁగక యిచ్చఁజేయు
చేష్ట లివి భక్త హితమతిఁ జేసి తంద్రు పిత్ర...

భిల్ల + అంగనా = శబర స్త్రీ యొక్క, దంతపీడిత = దంతములచే కొఱుకబడిన, ఫలభక్తి = పండ్లు తినుట, నీకున్ = నీకు, ఇంత = కొంచెమును, హేయంబున్ = నీచముగా (అసహ్యముగా), తోచలేదు = అనిపించలేదు, సంక్రందన = ఆత్మజ = ఇంద్రుని కొడుకు యొక్క, స్యందన సారథ్యము = రథమును నడుపుట, నీకున్ = నీకు, ఇంత = కొంచెమును, ఎరువుగాన్ = హేయముగా, తోచలేదు = అనిపించలేదు, గోపాలక = గొల్లల, అనేక = సమూహమును, గోవత్స = ఆవులను, దూడలను, పాలనంబు = రక్షించుట (మేపుట), నీకున్ = నీకు, ఇంత = కొంచెమును, ఎగ్గుగాన్ = అవమానముగా, తోచలేదు = అనిపించలేదు, వ్రజబాలికా = గోప యువతులచే, ముక్త = విడువబడిన, వస్త్ర = వలువలను, అపహరణము = దొంగిలించుట, నీకున్ = నీకు, ఇంత = కొంచెమును, హీనము + ఐ = నీచముగా, తోచలేదు = అనిపించలేదు, ఉచ్చనీచంబులు = గొప్పవియేవో, కొలదివియేవో, ఎఱుగక = తెలియక, ఇచ్చన్ = ఇష్టముతో, చేయు = చేసినటువంటి, చేష్టలు + ఇవి = పనులివి, భక్త హితమతిన్ = భక్తులకు మేలు జేయు తలపుతో, చేసితి = నీవు చేసితివని, అంద్రి = కొందఱు అందురు

నీవు రామావతారములో

తాత్పర్యము: శబరి ఎంగిలి చేసిన పండ్లు తింటివి. అర్జునుని తేట నడిపితివి. ఆవుల మందను మేపితివి గోపస్త్రీల చీరలను దొంగిలించితివి. ఇవి నీవు చేయదగని హీనకార్యకంబు. నీకు ఉచ్చనీచములు తెలియవు. అయినను కొందరు ఈ పనులు భక్తుల మీద ప్రేమతో చేసినవని సమర్థించుచున్నారు. అది నిజమే అని నిందాముఖమున స్తుతి.


భూగోళం

బాలకులారా! ఇపుడు భూగోళ శాస్త్రము గురించి చెప్పుకుందాం.

భూగోళ శాస్త్రమనగా భూమిని గురించి తెలిపెడి గ్రంథము. శాస్త్రజ్ఞులు భూమి నారింజపండు ఆకారముగా నున్నదని కనిపెట్టి యున్నారు అట్టి భూగోళమును రెండు సమాన భాగములుగా విభజించి ఒకదానికి పూర్వార్థగోళమనియు, రెండవ దానికి పశ్చిమార్థగోళమనియు పేరిడిరి ఆ భూమి ఉత్తర చివర నుండి దక్షిణ చివరకు 7,920 మైళ్లును, తూర్పు చివర నుండి పడమటి చివరకు 7,926 మైళ్ల పొడవును గలదు. అదియుగాక భూగోళము చుట్టుకొలత సుమారు 25,000 మైళ్లున్నదని కనిపెట్టిరి

అట్టి భూమి సుమారు మూడు భాగములు నీళ్లతోను, ఒక భాగము నేలతోను ఒప్పియున్నది ఆ ఒక భాగము భూమిని మరల ఐదు భాగములుగా విభజించిరి. ఆ ఐదు భాగములను ఖండములని పిలిచిరి ఆ ఐదు ఖండములను 1 ఆసియా, 2 ఆఫ్రికా, 3 అమెరికా, 4 ఐరోపా, 5 ఆస్ట్రేలియా అని పిలుతురు అటులనే జలభాగమును కూడా ఐదు భాగాములుగా విభజించి వానికి మహాసముద్రములని పేరిడిరి. ఆ జల భాగములను విభజించిరి 1 ఉత్తర మహాసముద్రము, 2 దక్షిణ మహాసముద్రము, 3 అట్లాంటిక్ మహాసముద్రము, 4 పసిఫిక్ మహాసముద్రము, 5 హిందూ మహాసముద్రము అని పిలుతురు

ఐదు భూఖండములలో ఆసియా ఖండము పెద్దది ఇది సుమారు 19,11,309 చ మై విస్తీర్ణమును కలిగియున్నది ఆసియా ఖండములో 1 రష్యా, 2 చీనా, 3 హిందూస్థానము, 4 పాకిస్థానము, 5 తూర్పు ఇండియా, 6 ఆఫ్గనిస్థానము, 7 బెలూచిస్థానము, 8 పారసీకము, 9 సింహళము మున్నగు ప్రదేశములు చేరియున్నవి 15 - 8 - 1947 వరకు ఆసియా ఖండమంతయు ఆంగ్ల పరిపాలనలో నుండెను .



దృష్టాంత వాక్యములు

1. బిడ్డలకు చిన్నతనము నందు నేర్పిన విద్య లెస్సగా బుద్ధియందు బట్టును వెనుక నేర్పిన విద్య లెస్సగా పట్టదు. రంగు నూతన వస్త్రము నందు బట్టినట్లు పాత వస్త్రమున పట్టదు గదా.

2. విద్య వచ్చిన వానికిన్ని విద్య రాని వానికిన్ని రూపమొకటిగాను న్నను విద్య వచ్చిన వాడే మేలు హంసకున్ను కొంగకున్ను రూపమొకటిగానున్నను నీళ్ళతో గలసిన పాలును వేరుపరచే హంస మేలు గదా.

3 విద్యగల వానికి రూపము లేక యుండినను మెప్పుగలదు. విద్య లేని వానికి రూపముండినను వానివలె మెప్పులేదు. సువానన గల కురువేరు రూపము లేక యున్నను మెచ్చబడును సువానన లేని మోదుగ పువ్వు రూపము గలిగియున్నను దానివలె మెచ్చబడదు గదా.

4 వివేకము గలవాడు దరిద్రుడైనను సభాపూజ్యుడౌను, వివేకము లేనివాడు భాగ్యవంతుడైనను వానివలె సభాపూజ్యుడు కానేరదు తెలివిగల కన్నులు సొమ్ములు లేకున్నను వానికెక్కుటయును తెలివిలేని చెతులు సొమ్ములు గలిగియున్నను వాటివలె వానికెక్క నేరవుగదా

5 మంచివాని నహవానము మంచి గుణము వెచ్చును చెడువాని నహవానము చెడుగుణము దెచ్చును వాన నీళ్లు రేగటి నేలబడి మంచినీళ్లవును, చవిటి నేలబడి యుప్పునీళ్లవును గదా

6 ఎల్లప్పుడు కఠిన వచనములు జేప్పేవానికి అవమానము గల్గును. ఎప్పుడు ప్రియముగా పలికే చిలుకకు పాలు పండ్లు పెట్టి పెంచుదురు కఠినముగా పలికే కాకిని రాళ్లతో కొట్టి తరుముదురు గదా.

7 బలవంతుడు వైకొని రాగా వంగిన వానికి మేలు గలదు. ఎదిరించిన వానికి చేటు గలదు ఏటి వరదకు వంగియున్న ప్రబ్బలీగలు మేలు పొందును ఎదుట నిలిచియున్న మ్రాకులు చేటు బొందును గదా.

8 గొప్ప వంశము నందు బుట్టినను గుణము లేనివాని నొకరును దగ్గిర తీసుకొనరు హీన వంశమున పుట్టినను గుణము గలవాని నందరును దగ్గిర తీసుకొనుదురు, వానన లేని చెరుకు పువ్వు లొకరికిని యోగ్యములు కావు, వానన గల గన్నేరు పువ్వు లందరికిని యోగ్యములౌను గదా

ఆంధ్రబాల

విద్యకంటె ముందు వినయమ్ము దొడ్డది;
వినయమున్న విద్య - విలువగాంచు!
"వినయవిద్య" తెలిసి - విజ్ఞాన పథములో
అడుగులిడిన మేలు! ఆంధ్రబాల!


తిండిపోతు జూచి దేశమ్ము దిగులొందు
కార్యకర్త జూచి గర్వపడును
దేశమునకు నీవు దీపమ్ముగా వలె
అదియె నీకు కీర్తి ఆంధ్రబాల!

చెలిమి చేయవలయు - కలనైన వీడక
పలక, బలపమట్లు కలిసి మెలసి,
అట్టి స్నేహమందు - అక్షర పాత్రలో
అమృతముద్భవించు ఆంధ్రబాల!

రసరాజు

అహా! పోలీసు బుర్రే బుర్ర

ఒక నేరస్తుడ్ని దొంగతనం మీద పోలీసు అరెస్టు చేశాడు అతడి యింటి దగ్గరే. ఇద్దరూ పోలీస్ స్టేషన్‌కు ఒయల్దేరి వెడుతుండగా దారిలో జోరున వాన మొదలయింది నేరస్తుడన్నాడు కదా "వాన పెద్దదిగా వుంది ఒక్క నిమిషం ఆగండి. మా ఇంటికెళ్ళి గొడుగు తీసుకవస్తాను" అని పోలీసుకు కోపం వచ్చింది. అసలే నేరస్తుడివి తప్పించుక పోదామనా? నీవే యిక్కడ వుండు నేను వెళ్ళి తీసుక వస్తాను అని చెప్పి దొంగ యింటి వైపు లెఫ్ట్‌రైట్ కొడుతూ వెళ్ళాడు ఆ పోలీసు




(చిన్న కథ)

మనిషికి వందేళ్ళు

మూలం: సి.వి. బాలాజీ
స్వేచ్ఛానువాదం: సుందర్

మనిషికి దీర్ఘాయుస్సు అంటే వంద ఏళ్ళు కదా? మనల్ని పెద్దవాళ్ళు "నూరేళ్ళు బ్రతుకు" అని ఆశీర్వదిస్తుంటారు గుర్తు వచ్చిందా? భగవంతుడు మనిషిని నూరేళ్ళు ఎందు బ్రతకమన్నాడు అని అనుమానం వస్తుంది కదా సహజంగా దీనికో కథ వుంది. చెప్పుకుందాం


ఒకరోజు భగవంతుడు బంగారపు సింహాసనం మీద దర్జాగా కాలుమీద కాలేసుకుని తన సృష్టి అంతా ఎలావుంది అని పరిశీలిస్తున్నాడట. అప్పుడు ఒక మానవుడు ఆయన దగ్గరకు వెళ్ళి భక్తిగా నమస్కరించి "ఓ భగవంతుడా! నాకు 40 ఏళ్ళు వయస్సు ప్రసాదించావు ఈ వయస్సు ఏ మూలలకు చాలడం లేదు. నాకు మరింత ఆయుస్సు యివ్వండి దేవా? అని ప్రార్థించాడట

భగవంతుడేమో నవ్వి "అదెలా కుదురుతుంది? నా సృష్టిలో జీవరాసులన్నిటికీ 40 ఏళ్ళ వయస్సే యిచ్చాను. నీ గొప్పేమిటి? మీమానవజాతి మాత్రమే ఎందుకు ఎక్కువ వయస్సు బ్రతకాలి? అయినా భక్తితో అడిగావు కాబట్టి చూస్తాను" అన్నారట.

ఇలా కొంతకాలం గడిచిన తరవాత ఒకనాడొక గాడిద దేవుని దగ్గరకు వచ్చి "ఓ దేవా! ఇలా పనికిమాలిన బ్రతుకు 40 ఏళ్ళు ఎలా బ్రతికేది స్వామి. నా జీవితకాలంలో సగం తగ్గించండి" అని ప్రాధేయ పడిందట అప్పుడు దేవుడు మనిషిని పిలిపించి "బాబూ నీకు వయస్సెక్కువ కావాలన్నావు కదా? ఈ గాడిదకు 20 ఏళ్ళు చాలుట. మిగిలిన 20 సంవత్సరాల ఆయుస్సు నీకు యిస్తున్నా. పో" అని చెప్పి పంపారట.

దానితో మనిషి 60 ఏళ్ళు బ్రతకడం ప్రారంభమయింది. మనిషి ఆశపోతుకదా? మళ్ళీ దేవుడి దగ్గరకు వెళ్ళి స్వామి 60 ఏళ్ళల్లో సగం కాలం నిద్రలో పోతుంది. మిగిలిన 30 ఏళ్ళలో 15 ఏళ్ళు ముసలితనం. స్వామీ మీరే కరుణించి మరి కొంతకాలం





బ్రతికేళ్లు అనుగ్రహించండి'' అని ప్రార్థించాడట.


మరికొంతకాలానికి ఒక కుక్క దేవుడి దగ్గరకు చేరి మెల్లగా తోకాడిస్తూ ''ఓ భగవాన్. మనిషుల సేవచేస్తూ, బానిసగా బ్రతకడానికి 40 ఏళ్ళపాటు నాకు శిక్ష విధించావా స్వామి? 20 ఏళ్ళు తగ్గించరాదా? అని మొరపెట్టుకుందట స్వామివారు కరుణించి ఆ 20 ఏళ్ళు గూడా ''నీవే బ్రతకరా మనిషి'' అని శాసించాడట అంటే అప్పట్నించి మానవుడు 80 సంవత్సరాలు బ్రతకడం జరిగిందన్నమాట.


మరి కొన్నాళ్ళు గడిచిన తరవాత ఒక గుడ్లగూబ దేవుని దగ్గరకు వచ్చి ''స్వామీ నా ఖర్మేం చెప్పను 40 ఏళ్ళపాటు నిద్రలేకుండా ఆముసిన కన్ను అంటూ లేకుండా ఎలా బ్రతికేది నామీద దయచూసి నానగం ఆయుస్సు ఉపసంహరించుకో'' అని బ్రతిమలాడే సరికి దేవుడు పాపం ఏమనుకున్నాడో ఏమో అలాగే నీవు 20 ఏళ్ళు బ్రతుకు ఆ మిగిలిన 20 మానవులకు యిచ్చేస్తాను. వాళ్ళ బాధే దోష వాళ్ళే పడతారు అని ఓదార్చి పంపేశారట

తిరిగి మనిషిని పిలిచి ''మరో 20 ఏళ్ళు బోనస్ క్రింద వయస్సు శాంక్షన్ చేశాను దీనితో నీ పూర్తి ఆయుర్దాయం 100 ఏళ్ళు అవుతుంది మంచిగా బ్రతుకు'' అని చెప్పి పంపాడట.

ఆనాటి నుంచి మన మానవ జాతి వయస్సు 100 ఏళ్ళుగా నిర్ణయమయింది అయితే మంచిగా వందేళ్ళు బ్రతకడం మనిషికి సాధ్యం కావడం లేదు రాజకీయ నాయకులకు, సినిమా స్టార్లకు, కోటీశ్వరులకు వందేళ్ళు బ్రతకడమంటే చాలా తక్కువ కాలం బ్రతుకుతున్నట్లు అనిపిస్తున్నదట. విజ్ఞాన శాస్త్రవేత్తలు (సైంటిస్టులు), ప్రజలకు మంచి చేయాలనే తపనతో వుండేవాళ్ళు, పరిశోధకులు వందేళ్ళకు మించి బ్రతికితే దేశానికి మేలు జరగవచ్చు కాని గూండాలు, మోసగాళ్ళు, రౌడీలు, ఎన్నేళ్ళు బ్రతికితేనేం - (శ్రీ) శ్రీగారు చెప్పినట్లు ''గొందుల్లో పందుల్లా''గా.

అందుకని వందేళ్ళల్లో కొద్ది సంవత్సరాలు, బాల్యం, మరికొద్ది ఏళ్ళు వృద్ధాప్యంలో పోయినా, మిగిలినన్ని సంవత్సరాల జీవితం మంచి చేయడానికి, మంచిగా బ్రతకడానికి ప్రయత్నించాలి ఆంధ్ర బాలలు లేకపోతే అర్థాయుష్కుల క్రిందనే లెక్క. తోటివారు మెచ్చరు భగవంతుడూ మెచ్చడు మన బ్రతుకు రహస్యం ఇది





స్థాపితం 1985

ఫోన్స్ 540477
541580

విజయవాడ-8

[illegible]	[illegible]	[illegible]	[illegible]	100%
[illegible]	[illegible]	[illegible]	[illegible]	85%
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	88%
[illegible]	[illegible]	[illegible]	[illegible]	82%

విజయవాడ-8

1990-91

మొదట నుండి
EAMCET కు
[illegible]
కోచింగ్
ఇవ్వబడును

అడ్మిషన్ నోటీస్

● గ్రూపులు : MPC, [illegible]
● ఇంగ్లీషు & తెలుగు మాధ్యమములు
● బాలుర కళాశాల - బాలికల కళాశాల వేర్వేరు
క్యాంపస్‌ల యందు నిర్వహించబడును

డైరెక్టర్
శ్రీ పర్వతనేని శాంతి కిషోర్
M Com L L B

1990-91 సం॥ రకు
జూ॥ ఇంటర్ అడ్మిషను
జరుగుచున్నవి

రూ 25/- చెల్లించి అప్లికేషన్ ప్రాస్పెక్టస్ పొందవచ్చును

[illegible] వారి అంజంరాజు, [illegible] రోడ్
[illegible] విజయవాడ - 2
[illegible] అంజంరాజు

RNI No 61381/95 ANDHRA BALA JUNE 95 Postal No H/VJ/286

పుస్తకం

చందమామ



ఏ ఏ పేజీల్లో ఏమేమిటి?


ఆంధ్రబాల

పిల్లల సచిత్ర మాస పత్రిక

బాలానాం పఠనం బలం

సంపుటి : 1 జూలై 1995 విడి ప్రతి రు : 5/-
సంచిక : 4 సంవత్సర చందా : రు. 60/-

ప్రధాన సంపాదకులు వడాలి అంజనరాజు
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఓ. శ్యామ సుందర్
లేజర్ టైప్ సెట్టింగ్ అలకనంద, విజయవాడ.
చిత్రకారుడు వి.ఎస్. ప్రకాష్
ముద్రణ ప్లానో గ్రాఫర్స్, విజయవాడ



సంపాదకీయం

తొలికరి జల్లులు

ఏరన్న - రాక మునుపే - ఏర్వాక వచ్చేరన్నా!
ఎవరింట నుందువన్నా! ఓరన్న జీతగాడా!

పరీక్షా ఫలితాలు రాకమునుపే విద్యాలయాలు తెరచేరన్నా అడ్మిషన్సు రద్దీగా ఉందిరన్నా ఏ పాఠశాలలో చదివెదవన్నా! ఓరన్నా విద్యార్థి!

ఏరువాక పౌర్ణమి నాటి నైరుతీ ఋతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించడం తొలికరి జల్లులు ప్రారంభంమాయె రైతన్నలు సమష్టిగా నాగళ్ళు గట్టి ఏర్వాకా సాగుట ఆన్వాయతీ అనగా ఏర్వాక రాకతో రైతన్నలు భూమిని దున్నుట, మెట్ట పైరువేయుట ఆకుమళ్ళు పోయుట మొదలగు వ్యవసాయపు పనులు ఉత్సాహంగా సకాలములో సక్రమముగా సంప్రదాయంగా కొనసాగించెదరు.

నేటి యువతరానికి రైతన్నలకు వ్యవసాయ కూలీలకు, రాజకీయవాదులకు తొలికరి ఇప్పుడే

ఈ ఏడు నైరుతీ ఋతుపవనాలు కొంత ఆలశ్యమైనా ఆశాజనకంగా వర్షాలు సకాలంలో పడే అవకాశమున్నదని మన శాస్త్రజ్ఞుల పరిశోధన వెల్లడి ఇది శుభతొలకరి

ఇక మన రైతన్నలకు, వ్యవసాయ కార్మికులకు పొలం పనులు ముమ్మరంగా సాగినట్లు. మండుటెండలకు సూర్యుని ధాటికి పుడమి తల్లి బీటలువారి పొలాలు నెర్రెలు కొట్టి వర్షం కోసం స్వాతిముత్యంలా నోరు తెరుచుకుని వున్న సమయంలో నైరుతి ఋతుపవనాల రాకతో భూమితల్లి పులకలెత్తుతుంది రైతన్న నాగలి పట్టి చలువ దుక్కి దున్ని ఆకుమళ్ళ పని పూర్తి చేసుకుని వరి నాట్లకు సిద్ధం అవుతాడు అధిక దిగుబడికి సంకర జాతి వంగడాలు నాటడం వలన అదికోత్పత్తి సాధిస్తున్న సంగతి జగమెరిగిన సత్యం

మన పిల్లలకు చిన్నతనంలో విద్యాభ్యాసంనాడే తొలికరి కావున వారికి చిన్నతనం నుండి మంచి కథలు పాటలు - పద్యాలు - సాహసగాథలు

చెప్పించుతూ వుంటే - వాళ్ల లేత హృదయాలల్లో - మంచి భావాలు నాటుకొంటాయి. తల్లి దండ్రుల, గురువుల బాధ్యత ఈ కార్యక్రమం.

నేడు పిల్లలను టి.వి.లు సినిమాలకు అలవాటు చేసి వారి సుకుమారమైన సున్నితమైన హృదయులలో - హింస, అశ్లీలాలతో చోటుచేసుకొనే విధంగా తయారు చేసినచో వారు పెరిగి పెద్దవారైన తరువాత వారు రకరకాళ వ్యాధిగ్రస్త మనస్తత్వాలతో విపరీతంగా - వింతగా ప్రవర్తిస్తారు. పిల్లలను - బాధ్యత గల పౌరులుగా సుశిక్షితులుగా తయారు వేయవలసిన బాధ్యత పెద్దల పైన యున్నది. అందువలన తోటకూర తెచ్చిన నాడే మందలించాలి. తీర్చిదిద్దాలి. పిల్లలను సత్ప్రవర్తన పరులుగా మెలగుటకు బాటలు వేయడం తల్లిదండ్రుల విద్యుక్త ధర్మంగా భావించాలి.

నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం. కళాశాలల్లో - పాఠశాలల్లో దేశ సమైక్యత - సమగ్రతకు, ఐక్యతకు - దోహదపడు విధంగా బోధనా పద్ధతిని విద్యారంగములో ప్రవేశపెట్టాలి. పాలనా పరంగా బ్రతుకుదెరువుకు ఉపకరించు రీతిగా, సిలబస్‌ను నిర్ణయించి - పాఠ్యపుస్తకాలలో - కుల, మత, ప్రాంతీయ, అసమానతల భేదాలకు తావుండని విధంగా పాఠ్యాంశములను ముద్రించి అందించవలసిన గురుతరమైన నైతికమైన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది.

ప్రేమస్వరూపులైన - తల్లిదండ్రులు అక్షరాస్యులైనా నిరక్షరాస్యులైనా నేడు విద్యా పరిణామాల కనుగుణ్యంగా, తమ బిడ్డలకు మంచి భవిష్యత్తును సృష్టించకలగాలి.

బాల - బాలికలను బడులలో చేర్పించి విద్య కొనసాగునట్లు చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపైనే వున్నది.

గడిచిన సంవత్సరం మనకెన్నో సంగతులు అందించింది. వాటిని దృష్టిలో పెట్టుకొన్న మనకు ఎన్నెన్నో ఆశలు - ఆశయాలు. అన్నీ సఫలం కావాలని కోరుతూ తొలకరికి స్వాగతం చెపుదాం.



భవదీయుడు
ఎ. అంజం రాజు
సంపాదకుడు

ఆంధ్రభాల




మాతృభాషతోడ మరికొన్ని భాషలు
నేర్వవచ్చు - జ్ఞాననిధిని పెంచ;
తల్లిబాస విడచి - తదితర బాసల
నభ్యసింప తప్పు - ఆంధ్రబాల!

గాంధితాత చూడు -, గావంచ కట్టెను!
వేమన కవి గోచి పెట్టెకాదె!
వేషభాషలందు విలువయే పాటిది?
ఆశయమ్ము గొప్ప! ఆంధ్రబాల!

శాంతిలోన కలవు సర్వసౌఖ్యమ్ములు -
శాంతిలేనివాడు జగము సున్న -
శాంతిదూత నెహ్రు సాధించె సత్కీర్తి
అనియె అడుగుజాడ! ఆంధ్రబాల!


రసరాజు



3వ పాఠం

ప్రైవేటు మాష్టారి కథలు

రచన: పిశుపాటి ఉమామహేశ్వరమ్, 23-23-1/1, శివరామపేట
సత్యనారాయణపురం, విజయవాడ - 11



గడగడా

ఓరోజు మేస్టారు లేచేసరికి బాగా ఆలస్యమైంది పిల్లలొచ్చేసరికి ఇంకా తయారు కాలేదు అప్పుడే మార్నింగ్ కాఫీ ముగించేరు పేపర్ ముగించబోతుండగా వొచ్చేరు పిల్లలు

"కూర్చుని చదూకుంటూ ఉండండి స్నానంచేసి వస్తాను" అని లోపలికెళ్ళారు

పేపర్తో పాటుగా ఓ పిల్లల పత్రిక గూడా పడుంది అక్కడ

అందరికళ్ళూ మెరిసేయి ఆ పుస్తకాన్ని చూడగానే తీసి మూసేరు మార్కెట్లోకి నిన్ననే విడుదలైన ఆనెల సంచిక అది తీసిచూడగానే చదవాలన్న ఉత్సాహం కలిగింది

ఒకే పుస్తకాన్ని అందరూ తలోమూలకూ లాగేరు చిరిగి పోతుందేమోనన్న భయంవేసి ఆగారు ఈ పెనుగులాటంతా సైలెంటుగా జరిగింది గొడవ జరిగితే మేస్టారొస్తారన్న భయంతో అందరూ కళ్ళతోనే సైగలు చేస్తూంటూ అంతా కలిసే చదవాలని తీర్మానానికొచ్చేరు

మేస్టారు స్నానానికెడ్తే అంతే సంగతులు. అరగంట. ఆపైన పూజ. అది మరో అరగంట ఎంత లేదన్నా కనీసం చాలాసేపు పడ్తుంది. హాయిగా తీరిగ్గా చదువుకోవచ్చు

పుస్తకాన్ని సెంటర్లో ఉంచుకుని అందరూ మీదపడి దీక్షగా చదవసాగేరు.

పురాణ గాథలూ, రాజకుమారుల కథలూ, ప్రపంచ వింతలూ ఒకదాని తర్వాత ఒకటిగా వారి మనసుల్లో అద్భుత ప్రపంచాలని ఆవిష్కరిస్తున్నాయి

'ఏమేవ్! ఉతికి ఆరేసిన పంచెక్కడ?' అన్న మేస్టారి అరుపుతో పిల్లలందరూ ఒక్క ఉదుటున ఈ లోకంలో పడ్డారు

తామే పరిస్థితిలో ఉన్నదీ అప్పుడర్థమైంది వారికి. మేస్టారొచ్చేస్తున్నారు పిల్లల పత్రికలోపడి పాఠాల్ని నిర్లక్ష్యం చేసినందుకు విరుచుకుపడతారు. చిరుచెమట్లు పోసేయండరికీను

గబుక్కున పుస్తకాలు తీసేరు సంచీల్లోంచి పత్రికని అవతల పడేసి

మేస్టారు తయారయి ఒచ్చేసరికి సీనంతా మారిపోయింది. అంతా బుద్ధిగా కూర్చుని చక్కగా గడగడా చదూకుంటున్నారు.

మేస్టారి భార్య కాఫీ తెచ్చి ఇచ్చింది

కాఫీ నెమ్మదిగా తాగుతూ మళ్ళీ పేపర్ తిరగేయ సాగేరు మేస్టారు.

పిల్లలు గోలగోలగా నిర్విరామంగా చదువుతూనే ఉన్నారు.

మేస్టారు కాఫీ తాగడం పూర్తయింది.

'ఏరా! ఏమిటి? అప్పజెబుతారా' అనడిగేరు.

పిల్లలు ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకున్నారు. ఎవరికీ సరిగ్గా రాలేదు పాఠం.

'అప్పుడే కాదు మాస్టారూ'.

'సరే చదవండి గబగబా ..'

పిల్లలు రెట్టించిన ఉత్సాహంతో మరింత బిగ్గరగా చదవసాగేరు

ఇల్లంతా చేపల మార్కెట్లా గోలెత్తిపోతోంది. మేస్టారి భార్య ఒచ్చి ఓసారి గయ్యిమన్నది.

'ఏవిటా అరుపులు? ఇంటి కప్పు లేచిపోయేట్టు' పిల్లల నోళ్ళు ఒక్కసారిగా మూతబడ్డాయి ఆవిడ ఓసారి గుర్రుమని వెళ్ళిపోయింది లోపలికి

మేస్టారు కుర్చీలో సర్దుకు కూర్చుని— 'ఇక అప్పచెప్పండ్రా' అన్నారు

ఒక్కొక్కళ్ళూ గుడ్లు మిటకరించి, గుటకలు మింగుతూ నట్టు గొడ్తూ అప్పచెప్పసాగేరు. ఎక్కడా పొంతన కుదరడంలేదు ఉడికీ ఉడకని అన్నంలాగ వచ్చీరాని

పారంగూడా ఈజీగా తెలిసిపోతుంది.

'ఏమిట్రా ఈ చదువూ... ఎండా కాలంలోనే వానాకాలం చదువూ.. ఇందాకట్నించి టూపెగ రగొట్టారు బుఱ్ఱలో కేమెక్కింది రా ' అనడిగేరు మేస్టారు

పిల్లలు కిక్కురుమనలేదు .

మేస్టారన్నారు

'ఇందాకే ఈ పుస్తకంలో ఓ కథ చదివేను బుజ్జి అని ఓ కుఱ్ఱాడిని వాళ్ళమామ్మ....' అని ఏదోకథ వివరించబోయేంతలో పిల్లాడొకడు అడ్డు తగిలి —

'బుజ్జికాదు సార్ బాజీ.. వాళ్ళ మామ్మకాదు . తాతయ్య .' అని సరిదిద్దేడు

'ఆ. అదే . ' అంటూ మేస్టారు కొనసాగించేరు.

ఆయన ఏదో ధోరణిలో కథ చెప్పుకుపోతూండడం. . ఆ కథ ఎక్కడో గాడితప్పితే పిల్లలు ఆయన్ని వెనక్కి లాక్కొచ్చి సరిదిద్ద డం ఆయన మళ్ళీ ముందుకెళ్ళ డం గాడి తప్పడం. వీళ్ళు మళ్ళీ వెనక్కి లాగడం . చివరికి పిల్లలు నవ్వేసేరు

'ఎబ్బెబ్బే. లేదు మాస్టారు .. మీకాకకథ సరిగ్గా గుర్తులేదు. ' అని.

అప్పుడు మాస్టారు వాళ్ళని చూసి నవ్వేరు.

'నా జ్ఞాపకశక్తిని అలాఉంచం డ్రా.. మీ సంగతేమిటి? దాన్ని గూర్చి ఆలోచించండి'.

పిల్లలకి అర్థం కాలేదు

'ఈ కథ మీకెలా తెలిసిందీ! నేనిందాక స్నానానికెళ్ళినప్పుడు జా గ్రత్తగా సైలెంటుగా చదివేసేరు. అవునా ?'

పిల్లలు గత్యంతరంలేక అవున న్నట్లు తలూపేరు.

'మఱి అప్పుడు ఇంత మంది కలిసి ఒక్క పుస్తకం మీద పడి నిశ్శబ్దంగా లోపల్లోపల చదివేస్తేనే ఇంతచక్కగా ఒక్కసారి బుఱ్ఱల్లో కెక్కిందే. అలాంటిది మఱి పారాం పుస్తకాలు తెరిచి ఇంత ఇంటికప్పు ఎగిరిపోయేట్టు చదివితే ఒక్కముక్క గూడా బుఱ్ఱల్లో కెక్కలేదేమిట్రా '

పిల్లలు గతుక్కుమని ఒకరి కళ్ళలోకి ఒకరు చూస్కున్నారు వాళ్ళకి సమాధానం తట్టలేదు.

''వెఱ్ఱి మొహాలెయ్యకండి, చెప్తావినండి ఇది కేవలం మీ ఇంట్రస్టుకు సంబంధించిన విషయం. అంటే ఆసక్తి అన్నమాట కథల పుస్తకాలంటే మీకు ఆసక్తి మెండు ఎక్కడ యిష్టమూ, ఆసక్తి ఉం టాయో అక్కడ ఏకాగ్రత దానం తట అదే సమకూరుతుంది అప్పుడు ఆస్థితిలో మీరు ఒకసారి దేన్ని చూసినా, చదివినా ఒక మిగతా జీవితాంతం శాశ్వతంగా నిలిచిపో



తుంది.

అదే పాఠాల విషయానికొస్తే చేదుమందులాగా మనసు ఎదురు తన్నుతూంటుంది మనసుకే ఎక్కకపోతే ఇక బుఱ్ఱకేం ఎక్కుతుందీ ఒట్టిగొడ్డుకి అరుపులెక్కువని అదుకే మీకా అరుపుల చదువులు లేకపోతే కథలైతే లోపల్లోపల చదూకుని పాఠాలకి దిక్కులేక గుక్కలు పెట్టడం ఎందుకూ? బలవంతంగానైనా ఎక్కుతుందేమోనని జనా మూర్ఖుల నించి మనసుద్వారా బుఱ్ఱ కెక్కని కాడికి నోటి అరుపుతో చెవిద్వారా నీ మనసులోకే వెళ్ళని నీ బుఱ్ఱకే ఎలా ఎక్కుతుందీ? నేనే శాంపిల్. ఈ పిల్లల పత్రిక ఇక్కడ ఉంచేను ఏమీ తెలీనట్టు తప్పుడు కథచెప్పి అసలు కథ మీసించి రాబట్టేను

గుర్తుంచుకోండి ఏకాగ్రత లేని ఏపనైనా, ఏపద్ధతైనా దండగే"

"మరి ఇంట్లో అందరూ పైకి చదవరా వెధవా - అని తిడ్తారు గదండీ"

"ఆ పాయింటుకే వొస్తున్నాను ఇందులో రెండు పద్ధతులు ఉన్నాయి

ఒకటి:

"ఉచ్చారణ దోషాలు గ్రాలా ఉంటే సరిదిద్దడానికి ఈ పద్ధతి ఉపయోగిస్తుంది కానీ అది ఒకటి రెండు సార్లకే చాలు

ఇక రెండోది:

పెద్దలు కనుమరుగైతే పిల్లలు ఆకతాయి చేష్టలకి పోతారనీ, కునికిపాట్లుపడి నిద్రపోతారనీ కొంత మందికి భయం అందుకని ఎవరెక్కడ ఏపనిలో ఉన్నా ఓ చెవిన పిళ్ళ చదువు వినబడ్తూ ఉంటే అదో ధైర్యం పిల్లలు బుద్ధిగా చదూకుంటున్నారని కానీ బుఱ్ఱలోకి ఎక్కుతోందా లేదా, ఎక్కితే ఎంత మేరకు ఎక్కుతోందీ, ఆ ఎక్కింది ఎంత కాలం ఉంటోందీ ఇవేమీ ఆలోచించరు నాకా బాధలేదు నా దగ్గర పిల్లలు మనసుపెట్టి శ్రద్ధగా చదవాలి గానీ చప్పుళ్లా పెదవులు ఆడడం కాదు కావలసింది "గడగడా చదివి టకటకా అప్పజెప్పి మర్చిపోవడం, ముద్దలు చేసేపని తెలివైన పిల్లలు చేసేపని కాదు తెలిసిందా?"

పిల్లలు తెలిసింది అన్నట్లు తలూపేరు

"ఇక రోజూ మెప్పుకోసం గడగడా చదూతారో జ్ఞానం సంపాదించుకోడం కోసం నేర్చుకుని శ్రద్ధగా చదూకుంటారో మీ ఇష్టం" అన్నారు మేష్టారు ప్రశాంతంగా ఈజీ ఛైర్లో వెనక్కి వాలిపోతూ

పిల్లలు తలొంచుకుని ఎవరి పని వాళ్ళు మెల్లగా చదువుకోడంలో లీనమయ్యారు

భూగోళము నెం. 2

ఆసియాఖండము నందలి దేశములలో భరతఖండము చాలాప్రసిద్ధి. చెందినది. అట్టి భారత దేశమును ఆంగ్లేయులు తూర్పు ఇండియా వర్తక సంఘమను పేరుతోవచ్చి అచ్చటచ్చట అనగా కలకత్తా బొంబాయి చెన్న పట్టణములలో తమ వర్తక సంఘముల స్థాపించిరి కలకత్తాలో పోర్టువిల్లియం కోటను, బొంబాయిలో సెంట్ డేవిడ్ కోటను, చెన్న పట్టణములో పోర్టు సెయింట్ జార్జి కోటను నిర్మించుకొనిరి

ఆంగ్లేయులు చెన్న పట్టణమునకు రాకపూర్వము ఆ భాగమునంతయు విజయనగర రాజ వంశీకుడగు శ్రీరంగరాయలు చంద్రగిరి నుండి పాలించుచుండెను అనగా చెన్న పట్టణము ఆ కాలమున బెస్తవారు నివసించుచుండిన ఒక చిన్న పల్లెటూరుగానుండి ఆంధ్రరాజగు శ్రీ రంగరాయలవారి రాజ్యములో జేరియుండెను. అట్లుండగా ఆంగ్లేయ వర్తక సంఘనాయకుడు మెల్లగా శ్రీరంగరాయలను బ్రతిమాలి ఆ స్థలమును దానముగా యిప్పించుకొనిపోయి ఆ స్థలమున ఒక గిడ్డంగిని కట్టించి వర్తకము సాగించుచుండెను

ఆవల ఆంగ్లదేశమును పరిపాలించుచుండిన శ్రీ విక్టోరియా మహారాణిగారు హిందూదేశములో వర్తకము సాగించుచుండిన ఈస్టిండియా కంపెనీని తమ స్వాధీనము చేసికొని ఆ సంస్థ కార్యములను సాగించుటకు కొందరు ప్రతినిధులను ఏర్పాటు గావించి కడపట 1858 వ సంవత్సరమున మన దేశములో తమ రాజ్యమునే స్థాపించగలిగెను. ఆ విధముగా స్థాపించిన రాజ్యము విక్టోరియా మహారాణియు ఆమె సంతతివారు 1858-1950 వ సంవత్సరము వరకు భారతదేశమును పాలించుచుండిరి.

అవిధముగా ఆంగ్లేయులు భారతదేశమును పరిపాలించుచుండగా భారతదేశ నాయకులలో ప్రముఖులగు దాదాబాయినౌరోజి, గోపాలకృష్ణ గోక్లే, బాలగంగాధర తిలక్ మరికొందరు కలసి 1885 వ సంవత్సరమును భారతజాతీయ కాంగ్రెసును స్థాపించి ఆ సంస్థద్వారా ఆంగ్లపరిపాలనలోని లోపములను వెల్లడించుచు, భారతీయులకు తమ దేశమును తామే పరిపాలించుకొను శక్తికలదు కనుక ప్రభుత్వమును భారతీయులు వశము గావింపుమనిరి. ఆంగ్లేయులు అందుకు ఇష్టపడ లేదు. అంతలో బాలగంగాధర తిలక్‌గారు మరణించిరి. అతని స్థానమును తిలకు శిష్యుడగు మోహన్ దాస్ కరంచందు గాంధిగారు అలంకరించి ''స్వరాజ్యం నా జన్మ హక్కు'' అని చాటిన లోకమాన్య బాలగంగాధర తిలక్‌గారి వలెను ''భారతీయులు బానిసలు కారు'', అని చాటుచు భారత స్వాతంత్ర్యమును సాధించు వరకు వదలనని పట్టుపట్టి శాంతి యుద్ధమును

ప్రారంభించి, ఒక రక్తపు చుక్క కూడపడకుండ ఆంగ్లేయుల నుండి రాజ్యము లాగికొని 15 ఆగస్టు 1947 - వ సంవత్సరమున భారత స్వతంత్ర ప్రభుత్వము స్థాపించి "మానవ సేవయే మాధవసేవ" అని చాటి పరమపదించెను అటు పిమ్మట 26 1 - 1950 వ సంవత్సరము నుండిసంపూర్ణ స్వతంత్ర ప్రజా ప్రభుత్వము స్థాపించబడెను

భారత ప్రజారాజ్యమునకు అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాదు, ఉపాధ్యక్షుడు డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణయ్య, భారత ప్రభుత్వమునకు ప్రధానామాత్యుడు పండిత జవహర్ లాల్ నెహ్రూ, ఉప ప్రధానమంత్రి వల్లభాయి పటేలు ఈ యిరువురు పెక్కుంగల మంత్రివర్గ సహాయముతో ప్రజా ప్రభుత్వమును సాగించుచుండిరి

మనదేశమున ప్రజాప్రభుత్వమును స్థాపించి దానిని 15 రాష్ట్రములుగా విభజించిరి అవి బంగాళము, బొంబాయి, మదరాసు, సంయుక్త పరగణాలు, పంజాబు, మధ్యపరగణాలు, అస్సాం, వాయువ్య పరగణాలు, బీహారు, ఒరిస్సా, బర్మాలు ఈ రాష్ట్రములను గవర్నర్లు పాలింతురు ఢిల్లీ బిటిష్-బెలూచి స్థానము, అజ్మీర్ మార్వార్, కొడగు, అండమాను నికోబాకు దీవులు ఈ రాష్ట్రములను చీఫ్ కమీషనర్లు పాలింతురు

మదరాసు రాష్ట్రమున మొదట శ్రీకాకుళము, విశాఖ పట్టణము తూర్పుగోదావరి, పశ్చిమ .గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, బళ్లారి, అనంతపురము, కడప, చిత్తూరు చెంగల్ పట్టు, సేలం, ఉత్తర ఆర్కాడు, దక్షిణ ఆర్కాడు, నీలగిరి, తంజావూరు, తిరుచిరాపల్లి, మధుర, రామనాథపురము, తిరునల్వేలి, కోయంబత్తూరు, కన్యాకుమారి, మలబారు అని మొత్తము 24 జిల్లాలుగా విభజించియుండిరి

ఆవల ఆంధ్రులు తమకు ప్రత్యేక రాష్ట్రము కావలెనని ఆందోళన సలిపిరి అందులకై ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశము శ్రీ పొట్టి శ్రీరాములు మిక్కిలి పాటుపడిరి కడకు పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రమునకై తన ప్రాణమును అర్పించుటచే ఆంధ్రులకు 1-10-53 వ సంవత్సరమున ఆంధ్ర రాష్ట్రమును యేర్పాటు గావించిరి ఆరీతి క్రొత్తగా ఏర్పరచిన ఆంధ్రరాష్ట్రమునకు హైదరాబాదును ప్రధాన నగరము నొనరించిరి

ఇపుడు ఆంధ్రరాష్ట్రములో రాయలసీమ, ఉత్తరాంధ్ర, తెలంగాణా భాగములు కలవు అందులో రాయలసీమ జిల్లాలు కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, అటులనే శ్రీకాకుళము, విశాఖపట్టణము, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఉత్తరాంధ్ర జిల్లా, తర్వాత హైదరాబాదు, మహబూబ్ నగరము, కరీంనగరము, ఖమ్మము, మెదక్, నల్లగొండ, నైజామాబాదు, వరంగల్, తెల్లంగాణా జిల్లాలు, అన్ని జిల్లాలు కలిపి ఆంధ్రరాష్ట్రములో 20 జిల్లాలు కలవు ఆంధ్రరాష్ట్రము విస్తీర్ణము సుమారు 63,417 చ మైళ్లును ఆనాడు 2,05,07,801 జనసంఖ్యను గలిగియున్నది

బాలగేయాలు :

మేముంటాం

రచన: బొగ్గరపు ఇందిరా కృష్ణ

పొద్దున నిద్దుర లేస్తాం
బుద్ధిగా కూర్చుని చదివేస్తాం
చక్కగ స్నానం చేసేస్తాం
దేవుని ధ్యానం కావిస్తాం
గురువుకు భక్తితో నమస్కరిస్తాం
పాఠాలను శ్రద్ధగ ఆలకిస్తాం.
సాయంకాలం హాయిగ ఆడుకుంటాం
చెట్టాపట్టా లేసుకు పాడుకుంటాం.

అమ్మ చెప్పిన పనులన్నీ
కిమ్మన కుండా చేసేస్తాం
నాన్నగారితో బజారు కెళ్లి
మిఠాయిలన్నీ కొనిపిస్తాం
ఇంటి పనంతా రాత్రే రాసేస్తాం
రేపటి పాఠాలు తిరగేస్తాం
అన్నిట ఫస్టుగ మేముంటాం
అమ్మకు నాన్నకు పేరు తెస్తాం.

పిచ్చుకలు - పాప

రచన: బెలగాం భీమేశ్వరరావు

వసంతాన
రంగురంగు పిచ్చుకలు
[illegible] వాలెను
పిచ్చుకల చూసి పాప
చిందులేసి
అచ్చెరువున
తలలు ఎత్తెను

చపల బుద్ధితో పాప
కర్ర పట్టెను
రివ్వుమంటు పిచ్చుకలు
ఎగిరి పోయెను
ఆదరిస్తే ఎవ్వరైన
దరికి వత్తురు
అదిలిస్తే ఎవ్వరైన
పారిపోదురు.

రోగి : డాక్టర్ మళ్ళీ కడుపునొప్పి వచ్చిందండి
డాక్టర్ రొట్టెలే తినమన్నారుకదా? ఎన్ని తిన్నావేంటి?
రోగి మీరు నాలుగన్నారు. మా ఎదురింట్లోని డాక్టరుగారు నాలుగే తినమన్నారు. మొత్తం ఎనిమిది తినక తప్పలేదు. సార్.

అందిన ద్రాక్షపళ్ళు తియ్య

దీపి సరోజ్



(తెలివిగా మొసలి దంపతులను మోసగించి
ఏరుదాటి ద్రాక్షపళ్ళు తినివచ్చిన నక్క కథ)

ఒకరోజు నక్క మామిడిచెట్టు నీడన కూర్చుని తీరిగ్గా కూనిరాగాలు తీయసాగింది. ఇంతలో ఒక పంచవన్నెల రామచిలుక వచ్చి ఆ చెట్టు మీద వాలింది.

"ఏం! చిలకమ్మా! కులాసానా?" అని అడిగింది నక్క.

"నీ దయవల్ల క్షేమమే నక్కబావా" అంది చిలుక.

"ఏమిటి! అడవిలో విశేషాలు?

విశేషాలకేంగానీ, నీకు ద్రాక్ష పళ్ళంటే చాలా ఇష్టం

[illegible] రాక్షపళ్ళే! ఎక్క

[illegible] వాటి క[illegible]సం [illegible]

[illegible] [illegible]" అంది

[illegible] [illegible]నక్క[illegible]

లేదు కానీ, ఏరు దాటితే అవతలగా ద్రాక్ష తోటలో కావలసినన్ని ద్రాక్షకాయలు గుత్తులు గుత్తులుగా వ్రేలాడుతున్నాయి' అంది చిలక.

"ఎంత [illegible] [illegible] [illegible] చప్పావు చిలక[illegible]! కానీ ఏరు దాటడం ఎలా? నీలా రెక్కలైనా వుంటే బాగుండును. ఎంచక్కా ఎగిరి ఆ ద్రాక్ష తీగ మీద వ్రాలే వాడ్ని."

"నిరాశపడకు నక్కబావా! నీవు తలచుకుంటే ఈ చిన్న యేరేమిటి? సముద్రాన్నే దాటగలవు. నీ బుద్ధి బలం నాకు తెలియదా!" అని చిలక ఎగిరిపోయింది.

నక్క ఏటి ఒడ్డుకు వెళ్ళి 'ఎలా ఈ ఏరు దాటి అవతలి వొడ్డు చేరటం ఎలా! ద్రాక్షపండ్లను తినడం' అని దీర్ఘంగా ఆలోచించసాగింది.

ఇంతలో నీళ్ళలో నుండి మొసలి, వొడ్డున వున్న నక్కను చూసింది. హాయిగా దాన్ని తినవచ్చనుకుంది.

మొసలి వెంటనే [illegible]క్క దగ్గరకు వచ్చి, "ఏమిటి అల్లుడు దీర్ఘంగ ఆలోచిస్తున్నావు" అని పలకరించింది.

నక్క మొసలిని చూస్తూనే దాని బుద్ధి చురుకుగా పని చేసింది. మొసలి ఆలోచనలను యిట్టే పసిగట్టేసింది. కానీ దాన్ని ఎలా అయినా బోల్తా కొట్టించి ఏరుదాటి రావాలనుకొంది.

"మరేంలేదు మామా! ఏటికవతల అడవిలో విపరీతంగా కుం

వేళ్ళు ఉన్నాయట వెళ్ళి తెచ్చుకుం దామంటే ఈ ఏరు ఎలా దాటాలో అర్థం కావటంలేదు" అంది నక్క విచారంగా

కుందేలు మాట వినగానే మొసలికి నక్కమీద నుండి మనసు కుందేళ్ళ మీదకు మళ్ళింది

"యింత మాత్రానికి ఆలోచన ఎందుకు ? రా ! నా వీపుమీద కూర్చో! ఒక్క క్షణంలో అవతలి ఒడ్డుకు చేరుస్తాను" అంది మొసలి

"ఎంత మంచివాడివి మామ నువ్వు! ఏమైనా నేనంటే నీకు అభిమానమే" అంటూ మొసలి వీపు మీద ఎక్కి కూర్చుంది

"నాకు కూడా కుందేళ్ళను తెచ్చిపెట్టు కుందేటి మాంసం తిని చాలా రోజులయ్యింది" అన్నది మొసలి

"భలేవాడివి మామ! నీకు కాకపోతే ఎవ్వరికి తెచ్చి యిస్తా!" అంది నక్క

సగం దూరం వెళ్ళేసరికి మొసలికి నక్క మీద అనుమానం కలిగింది వెంటనే ఆగిపోయి, 'ఏయ్! గుంటనక్కా, నీ మాట నిజమేనా ? నువ్వు అసలే జిత్తులమా రివాడివి ఒడ్డు చేరాకా నా సంగతి మరిచిపోతావా! అలా అయితే ఇప్పుడే నిన్ను తినేస్తా" అంది మొసలి

'అమ్మ దొంగ పీనుగా! ఎంత అనుమానంరా నీకు అని మనసులో అనుకొని పైకి గట్టిగా, "ఎంతమాట! ఇంత సహాయం చేస్తున్న నిన్ను మోసం చేస్తానా! ఎన్నడూ అలా చెయ్యను" అని అతి వినయంగా చూసింది నక్క

అయితే నాకు ఆరు కుందే ళ్ళను తెచ్చి పెట్టాలి" అంది మొసలి

"ఓ అలాగే!" అంది నక్క.

మొసలి నక్కను ఒడ్డు చేర్చింది నక్క వెంటనే ఒడ్డుకు దూకి, "ఇక్కడే వుండు, కుందే ళ్ళను పట్టుకొస్తా" అని అడవిలోకి పరుగుతీసింది

పిల్ల చెప్పినట్లు అక్కడ ఎక్కడ చూసినా ద్రాక్ష తీగలు అల్లుకుని గుత్తులు గుత్తులుగా ద్రాక్ష పళ్ళు వ్రేలాడు తున్నాయి

నక్క కడుపునిండా ద్రాక్ష పళ్ళు తిని తృప్తిగా త్రేన్చింది అప్పుడు దానికి ఒడ్డున వున్న మొసలి మాట గుర్తుకొచ్చింది దానికి "ఏమిటి చెప్పటం" అని ఆలోచించ సాగింది

ఇంతలో ఏటి ఒడ్డున అల్లంతదూరాన ఆడ మొసలి వచ్చి యిసుకలో గుడ్లు దాయటం

"నక్క పరుగె[illegible] కొని ఆడ మొసలి దగ్గరకు వెళ్ళి, "అత్తా! అత్తా! నీకు ఈ సంగతి తెలుసా! మామ అవతలి ఒడ్డున [illegible] సరసాలాడుతున్నాడు" అని చెప్పింది.

"ఏమిటీ? నిజమే! ఉండు ఇప్పుడే వెళ్ళి [illegible]" [illegible] వెళ్ళిపోయింది.

"అత్తా! ఆగాగు. మామ ఎక్కడున్నా[illegible] తెలు [illegible]

[illegible]

[illegible] అంది ఆడ [illegible]

ఇవతలి ఒడ్డుకు చేర్చింది. నక్క ఒడ్డుకు దూకి, "అరే! ఇందాక ఇక్కడే చూశాను. ఎక్కడికి పోయిం దబ్బా" అంది నక్క ఆశ్చర్యపోతు న్నట్టుగ.

"ఒరే అల్లుడూ. ఇలా అయితే ఈ మొగుడితో నేనేం కాపురం చెయ్యను?" అంది కన్నీళ్ళతో.

"నువ్వు బాధపడకు అత్తా!" అని చుట్టూ చూస్తూ "అదుగో చూడు! అవతలి ఒడ్డున" అని ఆ మొసలికి మొగ మొసలిని చూపిం చింది.

ఆ! అక్కడున్నా[illegible]! వస్తు [illegible] కూడా [illegible]

[illegible] అయినా చెప్పకుండా వెళ్ళి [illegible] అంది ఆడ మొసలి.

ఆడ మొసలి మగ మొసలి [illegible]రకు వెళ్ళి, "పెళ్ళయి పెళ్ళాం [illegible] ఇవేం బుద్ధులు నీకు" అని మగ మొసలికి తన తోకతో [illegible] దాలించింది.

జపాన్‌కు వెళ్ళారటండీ!

[illegible] జమదగ్ని శర్మగారున్నారా!

[illegible] జపాన్ కెళ్ళారండీ

[illegible] యంత్రమేకదోయ్ నాతో [illegible] డింది. తెల్లారేసరికి

[illegible] వెళ్ళాడయ్యా. మరి యింత [illegible]!

[illegible]


[illegible] వెళ్ళారన్నమాట.

* * *

విజ్ఞానం

ప్రపంచం అంతా ఒకే గోళం. టైం మాత్రం పలువిధాలు

"గ్రీన్‌విచ్"లో టైమ్ మధ్యాహ్నం 12 గంటలు అయినప్పుడు మిగతా ప్రపంచంలో కనీసం మనకు సంబంధమున్న దేశాల్లో టైము ఎంత వుంటుందో తెలుసుకోవాలని వుంటే - క్రింద చూడండి.



మన భారతదేశంలో సాయంత్రం గం. 5-30 ని. [illegible]
[illegible] ([illegible]) రాత్రి గం. 7-30 ని.
ఇరాన్‌లో రాత్రి గం. [illegible] 30 ని.
ఇరాక్‌లో రాత్రి గం. 3-00 ని.
[illegible]
[illegible] రాత్రి గం. [illegible]
[illegible] రాత్రి గం. 7-30
ఆస్ట్రేలియాలో రాత్రి గం. 10-00
కెనడాలో (టొరెంటోలో) అయితే ఉదయం గం. 7-00
వాంకోవర్‌లో అయితే తెల్లవారు ఝాము గం. 4-00 ని
బ్రెజిల్ ఉదయం గం. 8 ని
[illegible] రాత్రి గం. 2-00 ని.
ఆఫ్రికాలో మధ్యాహ్నం [illegible] గం. 12-00 ని
[illegible] రాత్రి గం. 1-00 ని
[illegible] పాకిస్థాన్‌లో సాయంత్రం గం. [illegible]
[illegible] ఉదయం గం. 8-00, ని
దక్షిణ ఆఫ్రికా [illegible] మధ్యాహ్నం గం. 2-00 ని
అమెరికా ([illegible]) [illegible]
అదే దేశం [illegible] ఫ్రాన్సిస్కోలో సాయంత్రం 4 గంటలు
రష్యా (మాస్కో)లో సాయంత్రం గం. 4 ని.
[illegible] సాయంత్రం గం. [illegible]-00 ని.



బీలే ధ్యానయోగం

రచన: పురాణపండ రంగనాథ్

ఆటలంటే పిల్లలందరి వలెనే బీలేకి కూడ చాలా యిష్టం. స్నేహితులతో కలసి రకరకాల ఆటలు ఆడేవాడు. ఏ ఆట ఆడినా బీలేతన ప్రత్యేకతను నిలుపుకొనేవాడు. ఒకసారి వామనగుంటలు ఆడేవారు. ఒక్కొక్క సారి పులిమేక ఆట ఆడేవారు. మరొకసారి రాజా దర్బారు ఆట [illegible]రొకసారి పిల్లలందరీ [illegible] పద్మాసనం వేసుకొని ధ్యానం చేసేవారు.

ఈ ఆటలో బీలే ప్రత్యేకత కనబరిచేవాడు. అతడు పద్మాసనం వేసుకొని, కనులు మూసుకొని జపం ముద్రలా చూసి కల్లుయితే [illegible] కనిపించేవాడు. [illegible] గిళ్ళో అతడు ఈ [illegible] విపోయేవాడు. కనులు మూసుకొని దైవధ్యానం చేసుకొంటుం [illegible] పట్టూ ఏంజరుగు [illegible] చేసుకొనే [illegible] స్నేహితులు ఎకువ కాలం ధ్యానయోగంలో వుండలేక [illegible] కొద్దిసేపటికే మూసిన తెరవ [illegible]ండా ఉండలేకపోయేవారు. ప్రక్క వాడు ఏంచేస్తున్నాడో చూడాలని ఎవరైనా కళ్ళు తెరిచేసేవాడు. ఒకనాడు [illegible] దైవధ్యానం ప్రారంభించాడు. స్నేహితులు కొద్దిసేపటికే కళ్ళు తెరచి చుట్టూ చూశారు. కొందరు భయపడ్డారు. కొందరు ఆశ్చర్యపోయారు. కొందరు అలా స్తంభించి చూస్తుండిపోయారు.

అటుగా ఒక త్రాచు పాము పాకుతూ వస్తోంది. పిల్లలందరు భయవిభ్రాంతులై చెదరిపోయారు. బీలే మాత్రం నిశ్చలంగా జపం చేసుకొంటూనే ఉన్నాడు.


ఒకరిద్దరు పిల్లలు అతడని హెచ్చరించారు.

"ఒరే! బీలే! విషం పామురా! లే! నీవైపే పాకుతోంది. కరుస్తుంది. లేవరా!" - అనివారు భయంగా కేకలు వేశారు. అయినా బీలే చలించలేదు. నిశ్చలంగా అతడు దైవ జపం చేస్తూనే ఉన్నాడు. పిల్లలు ఏం చేయలేక దూరంగా నిలచిపోయారు.

ఆ త్రాచు పాము కొంత సేపు అటుయిటు పాకి వెళ్ళిపోయింది. బీలేని ఏం చేయలేదు. పిల్లలందరు 'హమ్మయ్య' అని నిట్టూర్చారు.

అటువంటి సాధన చిన్ననాటి నుంచి ఉన్నవాడు కనకనే బీలే పెరిగి పెద్ద వాడై ఖండ ఖండాంతరాలలో విశిష్ట పురుషుడుగా, స్వామి వివేకానందగా చిరస్మరణీయుడయ్యాడు.





గజ్జిని గట్టిగా ఎదుర్కోవడం ఎలా?

- డా. జి.వి. పూర్ణచంద్, BAMS
సుశ్రుత నర్సింగ్ హోం, విద్యాధరపురం,
విజయవాడ-12.

"కాళ్ళగజ్జె కంకాళమ్మ" పాట పాడుకొంటూ ఆడుకొంటూ వుంటారు కదా మీరంతా! మీకు తెలుసా ఈ పాటలో కాళ్ళకు వచ్చే గజ్జి తగ్గడానికి ఆయుర్వేదం మందుకు సంబంధించిన ఫార్ములా వుంది!

సరే అసలా వుందాం.

అసలీ గజ్జి కురుపులు ఎంగతె మిటి ఇవి వచ్చాయంటే ఒక పట్టాన వదలవు ఎందుకని? గజ్జి తగ్గించడానికి ఉపాయాలు లేవా [illegible] గట్టిగా ఆలోచిస్తాం.

ఎవరికి వస్తే ఊరంతా పట్టుకొంటుంది గజ్జి. స్కూల్లోనో, హాస్టల్లోనో ఒక స్టూడెంట్‌కి ఈ గజ్జి సోకిందంటే చాలు, అక్కడ చదివే వాళ్ళందరికీ ఈ వ్యాధి సత్వరమే అంటుకొంటుంది.

గజ్జి కురుపులలోంచి ఈ చిన్న పురుగు నెమ్మదిగా [illegible] [illegible] రోగి కట్టు [illegible] బట్టలను, కప్పుకున్న దుప్పటి [illegible] అంటుకొంటుంది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మనిషికి [illegible] [illegible] గజ్జి! [illegible] [illegible] కాదు. [illegible] ఇంట్లో [illegible] ఈ వ్యాధి రాదనే [illegible] ఈ [illegible] [illegible] గజ్జికురుపులు [illegible]

గజ్జి కురుపుల్ని గుర్తించడం ఎలా?

[illegible] కారణా [illegible] కురుపు [illegible] కురుపులు [illegible] కొన్ని [illegible]

టాయి. అవి మీరు తెలుసుకొన్నా రను కోండి. ఈ కురుపులు మీరు అంటుకోకుండా ముందు జాగ్రత్త పడడానికి వీలౌతుంది కదా...!

కాలి వేళ్ళు, ముఖ్యంగా చేతి వేళ్ళ మధ్య, వేళ్ళకు పక్క భాగాల్లోనూ ఈ కురుపులు వస్తాయి.

చేతి ణికట్టు (రిస్ట్ ముంజయి మీద, గాచేతి కలు, మలు బొడ్డు చుట్టూ పిర్రల మీద, తొడల మీద, జననాంగాల చుట్టూ వస్తాయి

సాధారణ జ్జి ముఖం ముఖ్యం/

ముందు చిన్న నీటి పొక్కు మాదిరి బ దేరుతుంది. ఈ పొకు గజ్జి గు కట్టుకున్న చిన్న 'ఇల్లు' అనుకోండి. ఆ ఇంట్లో తీరికగా కూర్చుని చర్మంలోని తనకు వలసిన ఆహారాన్ని తిని తొంగొంటూ వుంటుంది.!

దీని వలన విపరీతమైన దురద పట్టగ అనేది ముఖ్య లక్షణం. ఈ దురద కూడా సాయంకాలం నుంచి రాత్రి దాకా విపరీతంగా వుంటుంది. నిద్రపోయే సమయానికి దురద హెచ్చు పెరిగి నిద్ర పట్టక పిల్లలు చిరాకు పడుతుంటారు.

అతిగా గోకడం వలన గోళ్ళు తగిలి చర్మం మీద గీతలు పడి, అవి కూడా నొప్పి పాటుతో బాధ పెడ్తుంటాయి.

ఈ కురుపుల్లోంచి చీము, రసి కారి, ఈగలు ముసిరి... ఆ బాధ చెప్పడానికి వీల్లేనిది కాదూ...

జ్జి తగ్గాలంటే ఏం చెయ్యాలి?

గజ్జి కురుపులు తగ్గడానికి మామూలుగా పుళ్ళు తగ్గే పెన్సిలిన్ మందులు, ఆయింట్‌మెంట్‌లు రాస్తే ఉపయోగం వుండదు. అందులో రసి, చీము తగ్గుతాయే గాని, గజ్జి కురుపులు పోవు.

గజ్జి కురుపులు పోవాలంటే గజ్జి పురుగుని చంపే మందులు వాడి, ఆ పురుగుల్ని సమూలంగా మన శరీరం మీద ఒక్కటికూడా లేకుండా చావగొడితే గానీ ఈ పురుగులు తగ్గవు.

అలా గజ్జి పురుగుని చంపే మందుని "బెంజైల్ బెంజొయేట్" అంటారు. "ఎస్కాబియాల్" "స్కాబాల్సిడ్" "స్కాబోమా" ఇలాంటి పేర్లతో ఇప్పుడు చాలా శక్తి వంతమైన ఔషధాలు దొరుకుతు

న్నాయి. గమ్మా బెంజ్ హెక్సాక్లోరైడ్ అనే మందు ఇప్పుడువిరివిగా వాడకంలో వుంది దీన్నే "లిండేన్ లోషన్" అని కూడా అందురు.

గజ్జి కురుపులు ముఖం మీద రావుకాబట్టి, ముఖం మీద వదిలేసి, మెడ దగ్గర మొదలు పెట్టి, చంకలు, గజ్జలు, అరికాళ్ళు, అరిచేతులతో సహా మొత్తం శరీరం అంతా ఈ మందును రోజు పడుకోబోయే ముందు రాసుకొని పడుకోవాలి. ఇలా చేస్తే వారం రోజులలోపు గజ్జి కురుపులు [illegible]ం అవుతాయి.

[illegible]దేక! ఇంట్లో [illegible]క వ్యక్తికి [illegible]జ్జి కురుపులు వస్తే ఈ లిండేన్ లోషన్ని ఆ వ్యక్తే కాకుండా ఇంటిల్లి పాదీ ముఖం మీద తప్ప మిగిలిన శరీరం అంతా రాసుకొంటే గజ్జి కురుపులు వాళ్ళకి రాకుండా వుంటాయి.

కేవలం గజ్జి కురుపులతో బాధ పడే వ్యక్తికే ఈ లోషన్ని వాడించి నందువలన ఉపయోగం లేదు. అతని నుంచి ఇతరులకి, ఇతరుల నుంచి మళ్ళీ అతనికీ ఈ వ్యాధి అంటుకొంటూనే వుంటుంది. ఇదంతా 'నాలుగు స్తంభాలాట' అయిపోతుంది చివరికి!'

ముఖ్య విషయం :

గజ్జి కురుపులు వచ్చిన వ్యక్తికి లిండేన్ లోషన్ [illegible] ఒక [illegible]టిని [illegible] మీద [illegible] మీద పడుకోబెట్టి తెల్లవారిన తర్వాత ఆ దుప్పటిని ఉడకబెట్టే, దుప్పటికి అంటుకున్న పురుగులు చచ్చిపో తాయి. ఇది మంచి ఉపాయ[illegible]

అదేంట్రాబాబు!

రామారావు : అదేంట్రా మీ అమ్మ చనిపోతే మీ ఆవిడ మధ్య మధ్య నవ్వుతూ ఏడుస్తున్నది ?

సుబ్బారావు : మా ఆవిడ టి.విలో న్యూస్ రీడర్‌గా [illegible] ఏడ్చేటప్పుడైనా సరే తల త్రిప్పుతూ నవ్వుతుండాల్సిం[illegible]

దివ్య తేజ, నందవరం.

స్పెషల్ - క్విజ్ నెం. 3

1. బెజవాడ పట్ట[illegible] తొలి మునిసి పల్ [illegible] ఎ[illegible]రు?
2. 1901లో హైద[illegible]బాదు నందు స్థాపించిన గ్రంథాలయం పేరేమి? ఎవరు స్థాపించిరి.?
3 1857లో పళ్ల మిడి పితూరి నాయకుడు ఎవ[illegible]?
4. ఈస్టిండియా [illegible] పెనీ నైజామ్ నవాబులో జరి[illegible]న చర్చల్లో ముఖ్యపాత్ర వహి[illegible]చిన దుబాసి [illegible]వరు?
5. రాజారామ్మోహన[illegible]వు ఏ ప్రాంత [illegible] చెందినవ[illegible]డు? ఆయన స్థాపించిన [illegible] ఏది?
6 [illegible]ంటూరును ఆంగ్లేయులు ఎప్పుడు పొందిరి
7. బొబ్బిలి యుద్ధ[illegible]లో ప్రముఖ పాత్ర వహించిన [illegible]ంచి ఉద్యోగి [illegible]వరు?

[illegible] మొట్టమొదట [illegible]గు పెట్టిన [illegible]గ్లీష్ వారె [illegible] ఎప్పుడ[illegible] ఎక్కడికి [illegible]రు?

[illegible]దాసు [illegible] న్మస్థలమేది?

[illegible] అతను వ్రాసిన [illegible] కమేది?

"దేశ భాష[illegible]ందు తెలుగు [illegible]" అన్న[illegible] రాజెవరు?

11. వసు చరిత్రము వ్రాసిన కవి ఎవరు?
12. శ్రీ కృష్ణ దేవరాయులు ఎప్పుడు మరణించెను?
13. తిరుపతిలో కళ్యాణ మండపము కట్టించినదెవరు?
14. విజయనగర సామ్రాజ్యము 'రోమ్' అంత పెద్దదని వర్ణించిన చరిత్రకారుడు ఎవరు?
15. ఎవరి సహాయంతో శ్రీకృష్ణ దేవరాయలు తన సామ్రాజ్యంలో నీటిపారుదల సౌకర్యములను మెరుగు పరిచెను?
16. శ్రీనాథుడు తన పండిత ప్రతిభతో ఎవరి కంచుఢక్కను పగుల గొట్టించెను?
17. శాతవాహనుల తొలి రాజధాని ఏది?
18. నాగార్జున కొండ స్తూపాన్ని విహారాన్ని నిర్మించిన దెవరు?
19. ఆంధ్రులు పట్టణాలలో నివసించేవారని తెలిపిన చరిత్రకారుడెవరు?
20. మొదటి హిందూ దేవాలయాన్ని నిర్మించిన ఆంధ్ర వంశమేది? అది ఏ దేవాలయము?

జోక్స్

చిన్నపిల్ల: నాన్నగారూ పిల్లలకంటే తండ్రులకే ఎక్కువ తెలివివుంటుంది కదా?

తండ్రి: సహజంగా అంతే

చిన్నపిల్ల: స్టీమ్ ఇంజన్ కనిపెట్టింది ఎవరండి?

తండ్రి: జేమ్స్ వాట్

చిన్నపిల్ల: మరివాట్ కన్నా వాళ్ళ నాన్నగారు తెలివిగలవాడు కదా? ఆయనే ఎందుకు కనిపెట్టలేదు?

తండ్రి: అమ్మ! చంపేశావే

• • • • • • •

రాము: మా నాన్న లివర్, బ్రెయిన్ ఎక్స్‌పర్ట్ తెలుసా?

సోము: అరే నాకు తెలీదే మీ నాన్నగారు అంత పెద్ద డాక్టరా?

రాము: కాదురా బ్రదర్ వృత్తిరీత్యా కసాయివాడు

• • • • • • •

భీము: చేపలు నీళ్ళల్లో ఎందుకీదుతాయ్?

రాము: నీళ్ళల్లో నడవడానికి వీల్లేదు కదా? అందుకని

• • • • • • • •

టీచర్: "ఫిజికల్" — ఎలా అంటావో చెప్పు?

విద్యార్థి: ఫిజ్జికాల్

టీచర్: డిక్షనరీలో అలాగే వ్రాసివుందా ఉచ్ఛారణ?

విద్యార్థి: కాదు టీచర్ నేను అనే విధం చెప్పమన్నారు కదా? అందుకని నేనెలా అంటున్నానో వినిపించాను

టీచర్: బడికి ఎప్పుడూ లేటుగానే వస్తావేంరా రాముా?

రాము: ఏవేం ఖర్మంగాని నేను స్కూల్లోకి వచ్చేసరికే గంటమ్రోగిస్తారు టీచర్

• • • • • • • • • • •

పిల్ల: నాన్నగారూ మన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పేరేమిటండీ?

తండ్రి: నాకు గురుతేదమ్మా.

పిల్ల : మీకు గుర్తులేకపోయినా ఫరవాలేదు. కాని, నాకు గుర్తులేదంటే [illegible] టీచర్ ఏమి [illegible] ఇస్తారు మరి?

రెండు కీటకాలు [illegible] ఒక [illegible] ఆ [illegible] ఒక కీటకం [illegible] రెండో కీటకం [illegible] మన [illegible]

టీచర్ : ఆగష్టు 15న గాంధీతాత సహాయంతో మనం ఏం సంపాదించాం?


విద్యార్థి : హాయిగా ఒకరోజు శెలవు.

టీచర్ : ఏనుక్కూ, గుఱ్ఱానికి తేడా ఏమిటిరా?

రాము : గుఱ్ఱానికి ఒకవైపుననే తోక వుందును. ఏనుగుకు రెండువైపులా తోక యుండును.

[illegible] : మీ ఆవు పాలు యిస్తుందా?

రాము : లేదు మేమే పితికి తీసుకుంటాం.



తెలివి ఏ ఒకరి సొమ్మూ కాదు

రచన: శ్యాం

ఒక వూళ్ళో సువర్ణముఖి అని పెద్ద స్త్రీ వుండేది. ఆవిడ అందం చందం చూసి, ఆ వూళ్ళో డబ్బు గల పెద్దలు ఆమెకు అండగా నిలుస్తుండే వారట! ఆమె ఆడింది ఆట. పాడింది పాట. ఎంత పొగరో మనిషికి చెప్పలేము. ఆవిడ కంటప డిన ప్రతి వస్తువూ ఆవిడ స్వంతం అయ్యేదాక నిద్రపోయేది కాదు. నయానో, భయానో అండవున్న అధికారుల పలుకుబడితోనో సాధిం చుకొనేది. అంత పెద్ద పేరుగల స్త్రీ ఏ కాలంలోనూ లేదని కధలు కధలుగా చెప్పుకునేవారు.

ముఖి నిద్రపోదు. ఎందువల్ల నంటే, నిద్రపోయే సమయంలో ఏ ఖరీదయిన వస్తువయినా తనకంట పడకుండా పోతుందేమోనని. డబ్బు యావ అంత జాస్తి. ఎంత డబ్బు యావకలదో అంత పిసినారి కూడాను.

ఆవిడకు మరో రోగం వుంది. తనకు కలలో ఎవరు కన్పిస్తే వారు తను కోరినంత ధనం యివ్వాలని. దేశం రాజుగారిని బుట్టలో వేసుకుని వుండడంతో ఆమె మాటలే చలామణి. "నిన్నె ప్పుడూ నేను చూడలేదు బాబు" అని మొత్తుకున్నా విడిచిపెట్టదు. మగవారయితే ఆస్తిపాస్తి, ఆడవారైతే ఆభరణాలు అరాక్షసి ఎదానపోసి నెత్తిన చెయవేసుకుని వెళ్ళాల్సిందే. అలా చేయని వాళ్ళని ఆ దేశ ప్రభువు దారుణంగా శిక్షించేవాడు.

ఇలా జరుగుతూ వుండగా ఒక యాత్రికుడు అరాకాసి వుండే పట్టణం చేరాడు. ఓ పూటకూలి యింట్లో విడిది చేశాడు. అంటే ఈనాటి బోర్డింగ్, అండ్ లాడ్జింగ్ లాంటి చోట అన్నమాట. ఆ లాడ్జింగుకు ఓ పేదరాసి పెద్దమ్మ యజమానురాలు. ఆవిడ ఓ చిన్న సైజు రేడియో. వార్తాపత్రిక. ఊళ్ళో సమాచారాలన్నీ సేకరిస్తుంది. లాడ్జిలో దిగిన వారికి చెప్తుంటుంది. అందువల్ల ఆ లాడ్జికి పేరు ప్రఖ్యాతులెక్కువ. యాత్రి కుల్లో ఎక్కువ మంది వ్యాపారస్థులు అక్కడే విడిది దిగేవారు. అయితే ఆ పేదరాశి పెద్దమ్మ చాలా మంచిది. తన లాడ్జిలో దిగిన వారందరికి ముందుగానే సువర్ణ




ముఖి విషయం చెప్పి జాగ్రత్తపడ మని వార్నింగ్ యిచ్చేది అలాగే ఈ క్రొత్త యాత్రికుని చెవిన గూడ ఈ సువర్ణముఖి ప్రమాదాన్ని గురించి నాలుగు మాటలు వేసింది

మన యాత్రికుడు చాలా మొండివాడు అంతకంటే ఉపాయ శీలి కావడంతో ఎత్తుకు పైఎత్తు వేశాడు సన్యాసివేషం వేసుకు న్నాడు ముందుగా సువర్ణముఖి యింటికి కబురెట్టాడు సన్యాసుల వల్ల ఖర్చు అవుతుంది గాని లాభమేముంటుంది అని ఆలోచిం చింది సువర్ణముఖి అయితే ఆవిడ పనికత్తె ఒకతె వున్నది. అది యజమానురాలి కన్నా ఎక్కువ ఆలోచన గలది ముఖితో అన్నది గదా ''అమ్మా సన్యాసులని తీసిపా రవేయ గూడదు వాళ్ళకు చాలా శక్తులుంటాయి కొంతమంది సన్యాసులు బంగారం తయారు గలరు వాళ్ళ దగ్గర మూలికలువుం టాయి మనం వాళ్ళ నోళ్ళు గొట్టి, పిళ్ళ నోళ్ళు గొట్టి ఎంత సంపాదించినా కొంత బంగారమే సంపాదించగలం అలాటి సిద్ధుడైన ఒక్క సన్యాసిని పట్టా రంటే ప్రపంచంలోని బంగారం, అయిశ్వర్యం అంతా మనదే అవు తుంది'' అని హితబోధ చేసింది.

ఆ ' ధోరణి బాగా వచ్చింది సువర్ణముఖికి. డబ్బు వున్నవాడు స్వాములారయితేనేం, సన్యాసి అయితేనేం. డబ్బులేని రాజుకన్నా, పరిమిత ఐశ్వర్యం గలదేశ ప్రభువు కన్నా గొప్పవాడే కదా అని నిర్ణయించుకుని మన దొంగ స్వామిని తన యింటికి రమ్మని ఆహ్వానించింది, ఒకవేళ పనికిమాలి నవాడైతే తన్ని తరిమేయ వచ్చునని నిశ్చయించుకున్న మీదట.

మన స్వాములవారు సువర్ణ ముఖి యింటికి వచ్చిరావడంతోనే ''హుష్'' అని ఒక వజ్రాల హారం గాలిలోంచి తీసి ఆవిడకు యిచ్చారు దానితో దిమ్మెత్తి పోయింది కాళ్ళు కడిగి నెత్తిన చల్లుకుంది గాలిలోంచి ఆభరణాలు సృష్టించగల మహనీయుడ్ని గట్టిగా ఆశ్రయిస్తే తనెంతైనా అయిశ్వర్యం సంపాదించి ప్రపంచంలో కల్లా గొప్ప ధనికురాలు కావచ్చునని పగటికలల్ని, మేల్కొనే కనడం మొదలేసింది పరవశమయి పోయింది

అన్ని మర్యాదలూ చేసింది మన దొంగ స్వాములవారు దర్జాగా చాకిరి చేయించుకుంటున్నారు. పూటకూలి ఖర్చులేదు. హాయిగా నడుస్తున్నది. తిండి, పడక సౌక



ర్యం చాలా వసతిగా కుదిరింది రోజూ ఒక ఖరీదైన బహుమతి సువర్ణముఖికి యిస్తునే వున్నాడు తన స్వంత సొమ్మేంకాదు. ఆ సొమ్ము ఎక్కడ్నించి ఎలావస్తున్నది ఆ ధనపిశాచికేం తెలుసు ఆ సంగతి మన స్వాములవారికీ తెలిసిన రహస్యం అదేమిటో తరవాత మనకీ తెలుస్తుంది

మెల్లగా ఈ వార్త దేశ ప్రభువు చెవిలో పడింది గాల్లోంచి ఆభరణాలు, బంగారం తీసి యిస్తున్నాడంటే సామాన్యమైన స్వామి అయివుండడని ఆయన నమ్మారు సువర్ణముఖిని, స్వాముల వారిని అంతపురానికి ఆహ్వానించారు "దొరికాదురా పిట్ట" అని మన స్వామి అనుకున్నాడు

కొన్నాళ్ళు హాయిగా భోగాలనుభవిస్తూ, సువర్ణముఖిని రాజుగారిని బాగా బుట్టలో పెట్టుకున్నాడు "ఆనందో బ్రహ్మగా" జీవితం గడిచిపోతున్నది

ఒకనాడు రాజుగారితో స్వామి యిలా అన్నారు "రాజా ఇలా అప్పుడప్పుడు నేను యిచ్చే బహుమతులు మీకేమంతగా లెక్కలోకి రావు శ్రీ మహావిష్ణువు వుండే వైకుంఠానికి మిమ్మల్ని శరీరాలతోనే తీసుకువెడతాను. అయితే ఘనలోభం వున్నవారిని ఆయన వైకుంఠంలో అడుగుపెట్టనీడు. నీ సామ్రాజ్యాన్ని నాపేర వ్రాసి యిచ్చేయి. నన్ను పట్టాభిషిక్తుడ్ని చేయి ఆ పైన నిన్నూ సువర్ణముఖిని వైకుంఠానికి పంపిస్తాను నేను సొమ్ము ఏంచేసుకుంటాను గనక మీకే కదా అంతా వైకుంఠం నించి మీరు చింతామణి తెచ్చుకుందురు గాని. అది రోజుకు పదిమణుగుల బంగారాన్ని యిస్తుంది మీరు వైకుంఠానికి వెళ్ళి వచ్చారు గనక మీకు చావు వుండదు. వయసు పెరగదు ఎప్పుడు యువతీ యువకుల్లా హాయిగా వుంటారు. ఆలోచించి చెప్పండి తొందరేం లేదు"

రాజుగారు సువర్ణముఖి ఆ రాత్రి చాలాసేపు గూడుపుఠాణి చేశారు వైకుంఠం నుండి తిరిగి వచ్చిం తరవాత ఈ స్వామిని సఫాచేద్దాం మనకప్పుడు వాడితో పనేమి వుండబోదు కదా నీ ఆస్తి కూడ వాడిమొహాన పారేయ్ అన్నాడు రాజు అసలే పరమలోభి సువర్ణముఖికి ప్రాణం ఒప్పలా "స్వామిని బుట్టలో వేసుకుంటే చాలదా? తిరిగి వచ్చిం తరువాత ఈ రాజు నాగులాం కద్దా?" అనుకుంది ముందుగా మీరు





వైకుంఠానికి వెళ్ళిరండి మహారాజా! గొప్పవారు మీరు. మాబోటి వాళ్ళు వైకుంఠం దాపుకు గూడా పోదగిన వాళ్ళం కాదు'' అని రాజుగార్ని ఉబ్బేసింది రాజుగారు ''అయిన్'' అయిపోయారు. పైగా ఒకవేశ్యను తన వెంట వైకుంఠానికి తీసికొని వెళ్ళడం నామోషీగా భావించి ''సరే'' అన్నారు.

స్వామి వారితో చెప్పారు అసలు సంగతి రెండో రోజు దేశం అంతటా దండోరా వేయించారు. స్వామివారికి పట్టాభిషేకం అని స్వామివారిని సింహాసనం మీద కూర్చోపెట్టారు అభిషేకం జరిగింది ఆయన ఆ క్షణంనించి ఆ దేశానికి రాజు పాత రాజుగారు చేతులుకట్టుకుని సింహాసనం ముందు నించున్నారు. ''అయ్యా ఏమి నా సంగతి. వైకుంఠానికి ఎప్పుడు పంపుతారు'' అని అడిగారు ''రేపే నన్నారు'' స్వామి అనే కొత్తరాజు.

నగరంలో దండోరా వేశారు ''పాత రాజుగారు వైకుంఠానికి పోబోతున్నారు. జనం వచ్చి చూడవచ్చు'' అని. జనం ఎగబడ్డారు విచిత్రం చూద్దామని.

ఊరి బయట ఒక దున్నపోతు, ఒక గాడిదలను కట్టిన బండి సిద్ధంగా వుంది. దానిమీద పొడుగ్గా ఓ పెద్ద దూలం నిలువుగా నిలబెట్టి వుంది దానికొక కొక్కెం వ్రేలాడుతున్నది. గొఱ్ఱెల్ని, ఇతరాలను ఎక్కిస్తారే అటువంటి శిడిమాను అది

కొత్తరాజుగారు పాత రాజు గారిని ఆసిడిమాను ఎక్కించాడు బలవంతాన ''ఇదేమి దారిరా బాబూ వైకుంఠానికి'' అని పాత రాజులబో దిబోమంటున్నాడు. ఆతన్ను శిడిమ మకు వున్న కొక్కానికి వ్రేలాడవేశారు. పది క్షణాల్లో రాజుగారు చచ్చి వూరుక్కున్నారు పాపం పోయేదే అన్నవాడు లేడు ఎన్ని కొంపలు తీశాడో సువర్ణముఖితో కులకడం కోసం, డబ్బుకోసం. అప్పటికే సువర్ణముఖిని బందీ చేశారు రాజ సైనికులు. ఆవిడ సొమ్ము వగైరాలన్నిటినీ పేదవారికి పంచారు. కట్టుగుడ్డల్తో వదలివేశారు.

కొత్త రాజుగారు మంత్రిగారిని పిలిచారు అంతఃపుర ఖజానాలో ''ఏమేమి పోయాయి. ఆ సొమ్ము అంతా ఎక్కడెక్కడ వుంది ఆరాతీయమన్నారు.'' అన్నీ సువర్ణముఖి యింట్లోనే దొరికాయి. అప్పుడు కొత్తరాజు గారు దర్బారు చేసి తానెలా ఆ సొమ్ముకాజేసి

గాలిలో చౌ స్పృష్టించినట్లు నటం చింది. దేశానికి సువర్ణముఖి దుష్టరా జుల పీడావదిలిందని ప్రజలు సంతోషంతో మన కొత్తరాజుకు జయజయ ధ్వానాలు చేశారు

పాపం సువర్ణముఖి మాత్రం పిచ్చిదైపోయింది "నా సొమ్ము, నా వైకుంఠం" అని ఏడుస్తూ రోడ్ను పట్టింది. మరెప్పుడైనా ఆవూరు వెడతారేమో! ఆ దయ్యాన్ని చూసి భయపడకండి అదిప్పుడు ఎవ్వరినీ ఏమి చేయ లేదు కోరలు తీసిన పాము ఎవరైనా దయదలచి పిడికెడు అన్నం పెడితేనే తిండి. పాతగుడ్డ యిస్తేనే గుడ్డ.

అతి లోభం ఎంత పని చేస్తుందో చూచారా ఆంధ్ర బాలలు. కష్టపడి సంపాదించుకోవాలి. పరుల ధనం కొల్లగొట్టి బాగుపడాలని చూచే ప్రతి లోభికి సువర్ణముఖికి, పాతరాజుకు పట్టిన గతే పడ్తుంది. అదే మనకు చరిత్ర చెప్పే గుణపాఠం

(అయిపోయింది)

జోక్)

స్మృత్యంజలి ఎందుకు?

ఒక వ్యక్తి: అరే నాయకులు పదవీ స్వీకారం చేయగానే, మరణించిన నాయకుల సమాధుల దగ్గరకు వెళ్ళి స్మృతి చిహ్నంగా అంజలి ఘటిస్తారెందుకని "


రెండో వ్యక్తి: ఎందుకంటావేమిటి? వాళ్ళు చనిపోబట్టి వీరికి పదవులు దక్కాయి అందుకు కృతజ్ఞతలు చెల్లించుకోడానికి భక్తీ లేదు, పాడూ లేదు

నూరుసార్లు వినాల్సిందే!

జైలర్: నా మాటవిని దొంగతనాలు మానేసి గౌరవంగా బ్రతకమని ఎన్నోసార్లు చెప్పాను ఇప్పటికి 25 సార్లు దొంగగా జైలుకు వచ్చావు నా మాటంటే లెక్కలేదన్న మాట.


ఖైదీ: కాదుసార్ నాకు ఎవరైనది చెప్పినా వందసార్లు చెపితే గాని బుర్రకెక్కదు

జైలర్ అయితే మరి 75 సార్లు మళ్ళీ జైలుకు వస్తావన్న మాట మా ఖర్మ






- ఆకుల శాంతి భూషణ
వనపర్తి



"ఓం శక్తి దుర్గామాత"

బాలల జ్యోతిష్య ప్రశ్న

ఆంధ్రబాల పాఠకులకు అద్భుత కానుక



వృషభరాశి వారి-లక్షణములు - ఫలితములు

కృత్తిక నక్షత్రమందలి 2,3,4 పాదములు రోహిణి నక్షత్రమందలి నాలుగు పాదములు మృగశిర యందలి మొదటి రెండుపాదములు వృషభరాశికి చెందినవి ఈ,ఉ,ఎ,ఒ,వా, [illegible]

[illegible] కి చెందిన వారిగా [illegible]

ఇవి వృషభరాశి [illegible] లక్షణములు తెలుసుకొందాము. వృషభరాశికి [illegible] [illegible] [illegible]

[illegible] వారి స్వభావములు [illegible] సౌందర్యం కలవారు శాంత స్వభావులు, మంచి మాటకారి గలవారు [illegible] ఇతరులకు ఆదర్శమైనటువంటి [illegible] [illegible] వృషభరాశి పిల్లలు ఎంతో మమకారం గల వారు [illegible] ఇతరులు కంటే ఎక్కువగా తమ [illegible] సామర్థ్యమును [illegible] ఈ రాశి పిల్లలను పొగిడితే పొంగిపోగలరు [illegible] ఎట్టి సమయములోనూ నిరుత్సాహ పడరాదు ప్రోత్సాహం ఉంటే ఎంతటి అసాధ్యమైన పని అయినా సులభంగా చేయగలరు. వృషభరాశి వారు బలమైన కష్టములను సైతం ఎదుర్కొను మనోనిబ్బరం వీరికి ఉంటుంది ఎటువంటి పరిస్థితిలో కూడా చలించని తత్వం కలవారు ఇది వీరిలో గల ఒక ప్రత్యేక లక్షణం వీరికి జీవితంలో అనేక [illegible] [illegible] వీరికి [illegible] వీరికి ఉంత [illegible] వృషభరాశి వారికి [illegible]

[illegible] మంచి [illegible] మిత్రులు, కష్టములు [illegible] వీరికి 6,10 అదృష్ట సంఖ్యలు.

వృషభరాశి వారికి జరిగిపోయిన 3 నెలలు ప్రతికూల కాలముగా చెప్పవచ్చును ప్రస్తుతం గ్రహములు అనుకూలముగా ఉన్నది సెప్టెంబరు నెలనుండి పూర్తి అనుకూలంగా ఉండును కార్యసిద్ధి కలిగిన పనులలో అంతరాయం లేకుండా ఉండును [illegible] శుభకార్యములు జరుగును, విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులు కాగలరు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు లభించును అవివాహితులకు వివాహ యోగం ఉద్యోగస్థులకు ప్రమోషన్లు లభించును మొదలగు శుభ పరిణామాలు సంభవించును.

"ఓం తత్సత్"

"ఓం శక్తిమాత"

మిధునరాశి


(మృగశిర నక్షత్రమందలి 3,4 పాదములు ఆరుద్రయందలి 4 పాదములు పునర్వసు నందలి మొదటి 3 పాదములు కా, కి, కూ, ఘు, జ్ఞ, ఛ, కే, కో, హ అను అక్షరములు నామములుగా కలవారు మిధునరాశికి చెందినవారు) మిధునరాశికి అధిపతి బుధుడు ఈ బుధుడు శ్లేష్మ ప్రకృతి కలవాడు సునిశిత మేధాశక్తి గలవాడు మిధునరాశి నందు జననమొందిన వారు ఈ క్రింది చెప్పినటువంటి లక్షణములు కలిగి ఉండగలరు వీరు పరేంగిత జ్ఞానం కలవారు సరళ స్వభావులు క్రయ, విక్రయముల యందు నేర్పరులు ఇతరుల రహస్యములన్ని కనిపెట్టగలరు వీరు రాయబారులుగా పేరు పొందగలరు మధ్యవర్తిత్వంలో వీరికి వీరే సాటి ఇరువురి వ్యక్తుల మధ్యగల విభేదములను పునర్ఘు చేసి రాజీ కుదర్చగల కౌచాతుర్యము గలవారు ధర్మాధర్మములను బాగుగా ఆలోచించగలరు స్థిరమైన అభిప్రాయములు ఉండవు కొంత కాలము పాటు ఒక రకమైన జీవితము కొంత కాలము పాటు మరొక రకమైన జీవితము గడపగలరు వీరు ఒకే సమయములో రెండు రకములైన ఆలోచనలు చేయగలరు రెండు విధములైనటు వంటి విభిన్న మనస్తత్వము కలవారు వీరి మనస్సులోని విషయములను తెలుసుకొనుట చాలా కష్టము మిధునరాశి బాలురు మంచి చురకైన మనస్తత్వము కలిగి యుందురు వీరి దృష్టి ఒక విషయం మీద కేంద్రీకృతం అయినట్లయితే దానిలో పూర్తిగా నిమగ్నలు కాగలరు కాని ఏకాగ్రత తక్కువ మిధునరాశి వారు విలాస జీవితము కాంక్షించుదురు వ్యాపార వ్యవసాయ రంగములు పాస్యము అన్న ఇష్టము కలవారు వీరు కనకదుర్గను పూజించటము, స్త్రీ దేవతలకు పూజచేయుట వలన అదృష్టము కలిసి వచ్చి అభివృద్ధి గాంచగలరు అదృష్టసంఖ్య 5,3

మిధునరాశి వారికి ఈ సం ఏమంత అనుకూల కాలము కాదు శత్రు, రోగ, ఋణ బాధలతో ఉండగలరు గత సం కూడా వీరికి అనుకూలము లేదు 94 మే మరియు జూన్ నెల నుండి వీరికి వ్యతిరేకముగా ఉన్నది వ్యాపారము లలో భాగస్వాములతో విభేదాలు రావటం గాని కావటం ఈరాశి పిల్లలకు విద్యలో ఆటంకములు పరీక్షలలో అపజయం తద్వారా మానసిక ఆందోళన ఉండగలదు ప్రస్తుత గ్రహస్థితిని బట్టి పరిశీలించగా ఈ సం ఏమంత అనుకూల గ్రహస్థితి కన్పించటం లేదు మిధునరాశి వారు మానసికంగా ఆందోళనలో ఉన్నారు కార్యాటంకములు, అపరోధములు, అవమానములు, సంతాన బాధలు ఉండగలవు తద్వారా నివార్ణార్థము దుర్గాదేవి పూజ, రుద్రాభిషేకములు చేయించుట వలన రాబోవు ఆపదలను రాకుండా చేసుకొనవచ్చును వీరు అన్నదానము చేయవలయును మరియు గురు, రాహు, కేతు, శని గ్రహములకు శాంతి జప, దానములు జరిపించవలెను

" ఓం తత్ సత్ "

శ్రీ నందూరి నా

19 పంచాయతీలకు కేంద్రమైన
అమరావతి మండల ప్రజాపరిషత్
అధ్యక్షులుగా మార్చి 18, 1995న
ఎన్నికై, పదవీ స్వీకారం
చేసిన శుభసందర్భాన—




మండలంలో ఉత్తమ రైతుగా ఎన్నికయిన
మహోత్తమ కార్యకర్త

శ్రీ నాగేశ్వరరాజు గారు
మాన్యశ్రీ నందూరి రామచంద్రరాజు
శ్రీమతి లక్ష్మీనరసమ్మ గార్ల
5వ సంతానం. 1952లో జన్మించారు.

...శ్వరరాజు గారు

"ఆంధ్ర బాల"కు

శుభాశీస్సులు అందిస్తున్నారు



ది. 4-6-95న ఎర్రాయిపాలెంలో

రక్షిత మంచినీటి పథకం,

బస్ షెల్టర్‌కు ప్రారంభోత్సవం చేశారు

శ్రీ నాగేశ్వరరాజు గారు

త్రిభాషా సూత్రము - English తెలుగు हिन्दी - No. 2

Abusiveness	ఎబ్యుసివ్‌నెస్	దూషణ	गाली	గాలీ
Aburtment	ఎబర్ట్‌మెంట్	సరిహద్దు	सीमा	సీమా
Abyas	ఎబ్యాస్	పాతాళము	पाताल	పాతాల్
Accede	ఎక్సీడ్	అంగీకరించు	मानना	మాన్‌నా
Acceleration	ఎక్సిలరేషన్	అధికవేగము	तेज चाल	తేజ్ చాల్
Acceptance	ఏక్సెప్టెన్స్	అంగీకారము	सहमति	సహమతి
Accident	ఏక్సిడెంట్	దుర్ఘటన	दुर्घटना	దుర్ఘట్‌నా
Accla	ఎక్లా	జయనాదము	जयनाद	జయ్‌నాద్
Accompany	ఎకంపని	వెంటపోవు	हमराह होना	హమ్‌రాహ్ హోనా
Accomplish	ఎకాంప్లిష్	పూర్తిచేయు	पूरा करना	పూరా కర్‌నా
Accordance	ఎకార్డెన్స్	అనుసారము	अनुसार	అనుసార్
Account	ఎకౌంట్	వివరము	हिसाब	హిసాబ్
Accrument	ఎక్రూమెంట్	వృద్ధి	बढोत्तरी	బఢోత్తరీ
Accumbancy	ఎకుంబన్సి	జన	टिकाव	టికావ్
Accurate	ఎక్యూరేట్	సరియైన	ठीक	ఠీక్
Accusation	ఎక్యూజేషన్	నిందారోపణము	अभियोग	అభియోగ్
Accustom	ఎకస్టమ్	అలవాటుగు	आदी होना	ఆదీ హోనా
Ache	ఏక్	బాధ	दर्द	దర్ద్
Achievement	ఎచివ్‌మెంట్	ఘనకార్యము	बडा काम	బడాకామ్
Acid	యాసిడ్	ఆమ్లము	आम्ल	ఆమ్ల
Acidity	యాసిడిటీ	పులుపు	खट्टापन	ఖట్టాపన్
Aconite	ఎకొనైట్	వసనాభి	कुचला	కుచ్‌లా
Acquaintance	ఎక్వైటెన్స్	పరిచయము	जान-पहचान	జాన్‌పహ్‌చాన్
Acquire	ఎక్వైయిర్	పొందు	पाना	పానా
Acquirement	ఎక్వైయిర్‌మెంట్	కౌశలము	कौशल	కౌశల్
Acrid	ఎక్రిడ్	కారము	तीखा	తీఖా
Acridity	ఎక్రిడిటి	కారముగల	तीखापन	తీఖాపన్
Acrimony	ఎక్రిమోని	క్రూరత్వము	तीव्रता	తీవ్రతా
Across	ఎక్రాస్	అడ్డముగా	आडा	ఆడా
Act	యక్ట్	నటించు	अभिनय करना	అభినయ్ కర్‌నా
Action	యాక్షన్	నటన	अभिनय	అభినయ్
Active	యాక్టివ్	చురుకైన	फुर्तीला	ఫుర్తీలా
Activity	యాక్టివిటీ	చురుకుదనము	फूर्ती	ఫుర్తీ

దేవుని ఎదుట

కొర్ని సరోజ్

3వ భాగం

(జరిగిన కథ: క్షుద్ర [illegible] [illegible] భైరవనాథుడు [illegible] [illegible] [illegible] ఉత్తరానికి [illegible], [illegible] [illegible] [illegible] ఆదేశించేరు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రయోగం [illegible] అక్కడ [illegible] [illegible] కోసం సంకల్పంతో భవనాన్ని నిర్మిస్తాడు [illegible] ఆమె భవనంలోకి [illegible] ఇక చదవండి)

[illegible] భవనంలోకి [illegible] [illegible] పిలుపుతో కళ్ళు తెరవాడు [illegible] [illegible] [illegible] [illegible] మాంత్రికుడు.

[illegible] [illegible] [illegible] భైరవుడు

"[illegible] గురు!" [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]!"

"[illegible] గురూ!" [illegible] గుడిలోకి వెళ్ళాడు శిష్యుడు

[illegible] దిగిపోతున్న సూర్యబింబాన్ని చూసి కళ్ళు మూసుకొని ధ్యాన ముద్ర [illegible] [illegible] భైరవుడు

"[illegible] గురు" [illegible]

పెద్ద పెద్ద అడుగులు వేసు[illegible] గుడిలోకి వెళ్ళాడు

ఎదురుగా ఉన్న కాళికాదేవి [illegible] [illegible] [illegible] [illegible]తో దేవి విగ్రహం పై [illegible] కుంకుమాక్షతలు జల్లి నమస్కరిల్లాడు

లేచి అక్కడ ప్రజ్వరిల్లుతున్న అగ్నిగుండంలో గుగ్గిలం వేసాడు

ఒక్కసారిగా అగ్ని జ్వాలను గుడి అంతర్భాగమంతా పొగతో నింపేసింది





'' నమో కాపాలికా! నమో శాంభవీ! నమో శివనారీ! నమో చండీ! చాముండీ! '' అని కాళికను స్తోత్రం చేసి, '' తెచ్చాను మాతా! తెచ్చాను కుంభీర యువరాణి అలకాదేవిని తీసుకొని వచ్చాను. '' అన్నాడు

ఇంతలో గుహదద్దరిల్లి పోయేలా వికటాట్టహాసం వినిపించింది.

ఉలిక్కిపడ్డాడు ఖడిగముడు

'' ఏమిటది '' '' అన్నాడు బిగ్గరగా నవ్వు ఆగిపోయింది

హే విశంభా! ఏమిటిది!
అని ప్రశ్నించాడు మాంత్రికుడు.

'' హెచ్చరిక హెచ్చరిక '' అన్నాడు హెవిశంబుడు

'' ఏమిటిది ? '' అన్నాడు. క్షీరేంధముడు ఆశ్చర్యంగా

తరువాయి 47 పేజీలో

అందరికీ తెలీనిది

బాక్సింగ్ అని మనం వింటుంటాం. టి.వి.లో చూస్తుంటాము. పేపర్లలో చదువు తుంటాము. ఇదే ముష్టియుద్ధం. మన తెలుగులో చెప్పుకోవాలంటే "పిడిగ్రుద్దులజగడం". ఈ క్రీడ చాల అపాయకరమైనది. కొంతమంది బాక్సింగ్ క్రీడాకారులు తలల మీద తగిన దెబ్బలవల్ల చనిపోతుంటారు గూడ. ప్రపంచంలో మహమ్మదాలీ, టైసన్, కిడీకార్బ్రన్ అలా అనేక మంది గొప్ప బాక్సింగ్ యోధులు వున్నారు.

ఈ క్రీడలో పాల్గొనడానికి కొన్ని షరతులున్నాయి. క్రీడాకారుని (బరువు) తూకాన్ని బట్టి అతడు ఏ తరగతివాడో నిర్ణయిస్తారు. అతడు ఆ తరగతి వారితోనే పోటీలో పాల్గొన వలసి వుంటుంది. అంటే జట్టీ ఎప్పుడూ సమానుల మధ్యే జరుగుతుందన్న మాట. క్రీడాకారున్ని ఏయే తరగతుల క్రింద విభజించారో చూద్దాం.

బబుల్ ఖుట్ ఫెదర్ వెయిట్; పేపర్ వెయిట్; మిజెట్ వెయిట్ లైట్ వెయిట్. మస్కిటో వెయిట్, వెల్టర్ వెయిట్ నాట్ వెయిట్ మిడిల్ వెయిట్, ఫ్లై వెయిట్. లైట్ హెవీ వెయిట్, బాంటమ్ వెయిట్, హెవీ వెయిట్. మొత్తం 13 తరగతులు. ఇన్ని తరగతుల్లో సర్వ సాధారణంగా 7 తరగతుల్లో ఎక్కువగా పోటీలు జరుగుతుంటాయి. అవిఇవి. ఫెదర్, లైట్, మిడిల్, ఫ్లై, లైట్‌హెవీ, బాంటమ్ హెవీ, వెయిట్.

ఈ పోటీల్లో తలపైన తగిలే గ్రుద్దులకు క్రీడాకారుడు చనిపో కుండా వుండడానికై "హెల్మెట్స్" పెట్టుకోవాలని కొత్తగా ఒక నిబంధన (రూల్) పెట్టబోతున్నారు. జగడం జరుగుతున్నంత సేపూ నెత్తురు కారుతూ, భయంకరంగా వుండే ఈ క్రీడను నిషేధించడం మంచిదని ప్రపంచంలో కొందరు డిమాండ్ చేస్తున్నారు.

ఫ్యాన్ గ్యారంటీ విధానానికి స్వస్తి చెప్పడం ఎలా?

"ఫ్యాన్ గ్యారంటీ" అంటూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్న కుక్క గొడుగుల్లాంటి పాఠశాలలు జాతి పతనానికి ఎంతగా దోహదం చేస్తున్నాయో తెలీని వారు లేరు. స్వంత లాభం దండిగా గుంజుకోటానికై ఈ ఫ్యాన్ గ్యారంటీ పథకాలు, చక్కగా చదువుకునే పిల్లల గొంతులు తడిగుడ్డలతో కోయడానికై ఏర్పడిన వధ్యశాలలు ఈ తరహా పాఠశాలలు. పాఠం చెప్పాల్సిన ఉపాధ్యాయుడు, చక్కని నడవడి నేర్పాల్సిన మాష్టారు, కాపీ కొట్టడంలో తర్ఫీదు యివ్వడానికి సిద్ధమవడం కన్నా దారుణం మరేముంది?" మార్కులు వేయిస్తాం. లేదా ముందుగా పేపరు "అవుట్" వేయిస్తాం. ఇళ్ళ దగ్గర, లాడ్జిల్లోనే పేపర్లు రాయించి, ర్యాంకులు ...

ఇలాంటి విద్యావిధానం, ఇలాంటి కుసంస్కారవంతులైన ఉపాధ్యాయులు మన ఆంధ్రప్రదేశ్‌లోనే వుండడం సిగ్గుచేటు.

ప్రశ్నా పత్రాలు 'లీక్' అవడంలో ప్రభుత్వోద్యోగుల పాత్ర మిగతా తప్పుడు పనుల్లో ఉపాధ్యాయుల పాత్ర వంచనా శీలంతో విద్యార్థుల నైతిక విలువలను నాశనం చేస్తున్న విద్యావంతులైన ఈ పశువులను కబేళాలకు పంపించడం ఉత్తమం. మా భాష తీవ్రమనిపిస్తే అనిపించుగాక.

ప్రభుత్వం కళ్ళు తెరిచి అప్రమత్తంగా లేకపోతే, మన ప్రజాస్వామ్యం, ధనస్వామ్యం, దగా స్వామ్యం, గుండా స్వామ్యంగా మారిపోక తప్పదని మేము గూడ హెచ్చరించక తప్పడం లేదు.

సంపాదకుడు.

కంత్రీతనం

కామాక్షి: క్రింతం సారి నా 'బర్త్‌డే' కి నెక్లెస్ కొని యిచ్చారు గదా? ఈసారి ఏమిటి ప్రజంటేషన్?

కామేశం: ఈసారా? దాన్ని అమ్మేస్తే పోలా?

- ఎమ్. సన్ని, విజయవాడ.

పెద్ద కథ

నక్కజిత్తులు కుందేలుఎత్తులు

—ఆరతీమూర్తి

(గత సంచికలో కుందేలు, తాబేలు కలిసి ఆలోచించి. నక్కగారికి తెలివి తేటలు కావాలంటే ద ... పూసుకోవాలని, ఆ మొక్క ఆకు ... దాని పొగరు దించాలని ప్లాన్ వేయడం తరువాతేమైంది యిప్పుడు చదవండ.)





(గత సంచిక తరువాయి)

అనుకొన్నట్టుగానే మరునటి రోజు నక్క తాబేలుదగ్గర కొచ్చింది. వస్తూనే "ఆ విషయం కుందేలు నన్నాసిగాడి దగ్గర కనుక్కున్నావా తాబేలు తమ్ముడూ!" అంటూ అడిగింది.

ఆ.... ఆ... కనుక్కున్నాను నక్కబావా!" అంటూ దురదగొండాకు మొక్కవైపు చూపించి కుందేలు చెప్పినట్లే చెప్పింది.

"అలాగా? అయితే యిప్పుడే ఆ పని చేస్తాను. తెలివి తేటలు వెంటనే సంపాదిస్తాను" అంటూ ఆదరా బాదరా పరుగెత్తింది.

దురదగొండాకు మొక్కల్ని పీకి గబగబా అకుల్ని నమిలి మింగింది. తరువాత ఆకులను అరచేతులతో నలిపి ఆ రసాన్ని ఒంటినిండా పట్టించుకొంది.

''ఎక్కువ రాసుకుంటే ఇంకా ఎక్కువ తెలివితేటలొస్తాయి నక్క బావా ?'' అంది తాబేలు.

ఆ మాటలు వినగానే మరిన్ని ఆకులుకోసి రసం పిండి ఒంటికి పట్టించుకొంది నక్క. ఆ రసం ఒంటినిండా పులుముకొన్న నక్క ఆకు పచ్చగా కన్పించింది తాబేలుకు.

'భళా నక్కబావా! ఇంక కొంచెం సేపయ్యేసరికి నీకు అమితంగా తెలివితేటలు పుట్టుకొస్తాయి చూస్తుండు'' అంది తాబేలు.

''నాకు తెలివితేటలు వస్తాయి [illegible]. నాకు తెలివితేటలు వస్తాయి [illegible]'' అంటూ [illegible] సాగింది నక్క.

కొంచెం సేపయ్యేసరికి నక్కకి మెల్లగా కాళ్ళమీద దురద ప్రారంభం అయింది. అది గబగబా అక్కడ కాళ్ళమీద గోక్కుంది. [illegible] [illegible] [illegible] ఒళ్ళంతా దురద!

ఆ దురదను ఆపుకోలేక ఒళ్ళంతా బరుక్కుంటూ ''ఇదేమిటి తాబేలు తమ్ముడూ! తెలివితేటలు వస్తాయన్నావ్ ఆ ఆకులరసం రాసుకొంటే! కానీ నాకు దురదలు వచ్చాయి'' అంది నక్క.

''తెలివి తేటలు వచ్చే ముందు అలాగే దురద పుడుతుందని మా కుంధేలు తమ్ముడు చెప్పాడు'' అంటూ మెల్లగా అక్కడినుండి జారుకొని వాగులోకి దూకింది తాబేలు.

నక్కకు దురద మరింత ఎక్కువయింది ఒళ్ళంతా ఎడా పెడా బరుక్కోసాగింది! ఎంత బరుక్కున్నా యింకా దురద! ఒళ్ళు బరుక్కోడానికి నాలుగు కాళ్ళు చాలనిపించింది.

దురద భరించలేక నక్క కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఏడుస్తూ, పెడబొబ్బలు పెడుతూ ''ఒరేయ్ దొంగ సన్యాసి నన్ను మోసం చేస్తావా? నువ్వూ ఆ కుంధేలు కలిసి నన్ను యిలా తిప్పలు పెడతారా? ఉండండి మీ పని చెప్తాను'' అంటూ ఒళ్ళు బరుక్కోసాగింది.

ముందు నీ ఒళ్ళు సరిగ్గా గోక్కో! ఆ తర్వాత మాపని చెప్పుదువుగాని'' అంది పొదలమాటునుండి బయటకు దూకిన

కుందేలు నవ్వుతూ

"ఒరేయ్ కుందేలు వెధవా! నీ మీద పగ తీర్చుకోకుండా వుండను. నిన్ను ఎలాగయినా సరే, ప్రాణాలతో వుండనివ్వను" అంది ఏడుస్తూ ఒళ్ళంతా బరుక్కుంటూ నక్క

"వాల్లేవోయ్ నక్క పీనుగా! నీ వెధవ డప్పాలు నా దగ్గర కాదు" ఆనందంగా గెంతుతూ అంది కుందేలు.

నక్క ఏడుస్తూ, ఒళ్ళంతా బరుక్కుంటూ యింటి ముఖం పట్టింది

★ ★ ★

తర్వాత కుందేలు తన యింటి ముందు చక్కని కాయగూరల తోట పెంచింది ఆ తోటలో తనకు కావల్సిన కారెట్‌లు, ముల్లంగి దుంపలు, చక్కెర కంద, క్యాబేజీ, కాలీఫ్లవర్ యింకా తనకత్యంత ప్రియమైన రామములగలు పండించింది

కుందేలుకు వ్యవసాయంలో దాని నేస్తాలయిన కోడి కాకి కూడా సాయపడుతూ ప్రతిఫలంగా పంటలో కొంతభాగం పుచ్చుకొంటూ వుండేవి

కుందేలు దాని నేస్తాలు కష్టపడి పండించుకొని, కాలు కదలకుండా అంటే ఆహారం కోసం అడవి అంతా తిరిగి అలసిపోకుండా ఇంట్లో కూర్చొని తమ కిష్టమయిన ఆహారం తినసాగాయి. అప్పుడప్పుడు తమ అడవికి రాజుగారైన సింహం రాజా వారికి మాత్రం కొన్ని కాయగూరలు తీసుకెళ్ళి సమర్పించుకొనేవి భక్తిగా.

ఇలా వుండగా ఒకరోజు జిత్తులమారి నక్క ఏదో పనిమీద అటుగా వెళుతూ.... కుందేలు తోటను చూసింది. పచ్చగావున్న తోటను చూసి కుందేలుమీద అసూయతో నిండిపోయింది దాని మనస్సులో పూర్వపు పగమళ్ళీ ప్రజ్వరిల్లింది.

"వ్రేలెడు లేదు కుర్రవెధవ! వాడికింత చక్కనితోటా అందుకే ఈ మధ్య వాడికి పొగరు హెచ్చింది. మహాఠీవిగా తల ఎగరేసి నడుస్తున్నాడు! ఎట్లాగయినా ఆ కుందేలు పొగరణచి దాన్ని తేనెలో ముంచుకు తింటాను. దాని తోటను తుక్కు తుక్కు చేస్తాను" అని శపథం చేసింది చువ్వనాతి గుంటనక్క పగతో.

రోజూ నక్క రాత్రివేళ కుందేలు తోటచుట్టూ తిరగడం మొదలిపెట్టింది. వీలు చిక్కితే

తోటలో జొరబడి దోచుకుందా మని కాని కుందేలు కళ్ళలో వత్తులు వేసుకొని కాపలాకాస్తుంది తోటను. అందుకని వీలుపడలేదు నక్కకు

కొన్నాళ్ళకు నక్క కోరిక నెరవేరింది. ఒకరోజు కుందేలు తన నేస్తాలతో సహా ప్రక్కవూరిలో బంధువుల యింటికి తప్పని సరిగా వెళ్ళవల్సి వచ్చింది ఆ రాత్రి నక్క కుందేలు తోటలో దూరి మొక్క లన్నీ పీకిపారేసి, కాయగూరలన్నీ పెద్ద సంచిలో వేసి యింటికి తీసుకుపోయింది ఆనందంగా గెంతులు వేస్తూ

మర్నాడు ఉదయం కుందేలు వూరినుండి వచ్చి తోటను చూసి ఆశ్చర్యపోయింది దాని నేస్తాలు కాకి, కోడి తమ తోట యిలా నాశనమయి నందుకు లబోదిబోమని ఏడవసా గాయి

ఏడుస్తున్న వాళ్ళను చూసి "ఎందుకలా ఏడుస్తారు? ఊరు కోండి నేనేం చేతకాని దద్దమ్మననుకొ న్నారా? ఇప్పుడే వెళ్ళి ఆ దొంగ వెధవ ఎవ్వరో అంతు తేలుస్తాను" అని కోపంగా యింటి నుండి బయలుదేరింది

అలా బయలుదేరిన కుందేలు అడవిలోని నేరేడు చెట్టు కింద కూర్చుని ఆలోచనలో పడింది. "ఎవ్వరు తన తోటను నాశనం చేశారు? అది తెల్సుకోకుండా నేనెవరిమీద పగ తీర్చుకుంటాను? కోతిబావ చేశాడా? ఛఛ! కోతిబావ అటువంటివాడు కాదే! అయితే ఎలుగుమావ చేశాడా? ఏమో, ఎలా తెలుస్తుంది? నక్క మాత్రం చేయడని ఏమిటి? కాస్సేపటికి దానికో ఉపాయం తోచింది వెంటనే లేచి సింహం రాజా వారివద్దకు పరుగెత్తింది

సింహం రాజావారికి కుందే లంటే చాలా అభిమానం దిగాలుగా వచ్చి నిలబడ్డ కుందేలును చూసి "అదేమిటోయ్ తమ్ముడూ! అలా దిగులుగా వున్నావ్! అంది సింహం.

"ఏం చెప్పను మహారాజా! ఎవరో రాత్రి నాతోటంతా పీకిపారే శారు ఒక్క ఉల్లి మొక్క కూడా లేదు' అని కంటనీరు కార్చింది.

సింహం కోపంగా "ఎవ్వరా నీచుడు యింత దారుణం చేసాడు" అని గర్జించింది

"అదే తెలియటం లేదు మహారాజా! తెలిస్తే ఈ పాటికి వాళ్ళపని పట్టేవాడ్నే కాదూ! నా తోట పాడైనందుకు బాధకంటే యికనుండి రాజావారికీ ఈ సేవ

కుడు కారెట్లు, టొమాటాలు తమకెంతో యిష్టమైన వక్కొరకంద సమర్పించుకోలేనని బాధపడుతున్నాను" అని కుందేలు వలవలా ఏడ్చింది

సింహం కుందేలుకి తన మీద కల అభిమానానికి కరిగిపోయి కుందేలు భుజంమీద చెయ్యివేసి, "ఏడవకు చిట్టి తమ్ముడు" అని బుజ్జగించి "నీకు అపకారం చేసిన వాళ్ళెవ్వరో వాళ్ళను బంధించి తెమ్మని యిప్పుడే నా భటులను పంపిస్తాను" అని ధీరంగా పొంకరించింది. అందుకు కుందేలు గాభరాపడి "వద్దు మహారాజా! అలా మీరు చేయిస్తే భటులను చంపి వాడు పారిపోతాడు అందుకని మనమే ఏదో వుపాయం చేసి వాణ్ని పట్టాలి" అంది కుందేలు

"ఏదేమైతే నువ్వు దక్కు తమ్ముడూ! మనమంతా కండబలమే గాని బుద్ధిబలం శూన్యం. నీకు తెలియనిదేముంది! అయినా నీకంటె ఎత్తులు వేయగల వారెవ్వరున్నారు" అంది సింహం

కుందేలు కన్నీళ్ళు తీరంగా తగ్గించి ఉత్సాహంగా "వుపాయం తోచింది మహారాజా" అంది

"అయితే ఆలస్యమెందుకు తొందరగా చెప్పు" అంది సింహం.

"మహారాజా! గోడలకు కూడా చెవులుంటాయి ఎందుకయినా మంచిది మీ చెవిలో చెప్తాను" అని కుందేలు రహస్యంగా సింహం చెవిలో చెప్పింది ఆ వుపాయం.

అది విని సింహం "ఆహా ఏమి నీబుర్ర తమ్ముడూ! నీ ఎత్తుకు ఆ దొంగ వెధవ ఎవ్వడో మనవలలో పడవలసిందే!" అంది కుందేలు తెలివితేటలకు మెచ్చుకొని

కుందేలు ఎత్తు ప్రకారం సింహం భటులను పంపించి జంతువు లన్నింటికి దండోరా వేయించింది.

ఏమంటే — "ఈ రాత్రికి రాజుగారు మన అడవిలోని జంతువు లన్నింటికి మంచి విందు భోజనం ఏర్పాటు చేసారు కనుక మీరంతా చీకటి పడేలోగా వచ్చి రాజభవనం చేరాలి! అని

ఆ దండోరావిని అడవిలోని జంతువులన్నీ వుత్సాహంతో గంతులు వేస్తూ, "రాజుగారి విందు, మహారాజుగారి విందు" అని పాటలు పాడాయి

(ఇంకా వుంది)



గేయం :

జేజేలు

రచన : నాగభైరవ వేంకటరావు

మాతా మాతా భారతమాతా
గాంధీ బుద్ధుల కన్న మాత
వేదశాస్త్రములు వ్రాసిన చరితా
భారత మాతకు జేజేలు

తాతా తాతా గాంధీ తాతా
[illegible]
[illegible]
గాంధీ తాతకు జేజేలు

చాచా చాచా నెహ్రూ చాచా
పిల్లలు మెచ్చిన చల్లని చాచా
శాంతికి మార్గం చూపిన చాచా
[illegible] నెహ్రూకు జేజేలు

శాస్త్రీ శాస్త్రీ బహదూర్ శాస్త్రీ
కిసాన్ జవానుల మెచ్చిన శాస్త్రీ
భావి తరాల ఆదర్శ మూర్తి
లాల్ బహదూరుకు జేజేలు

రకరకాల మరకల్ని పోగొట్టడం ఎలాగ?

సేకరణ: శైలజ

మనిషి వ్యక్తిత్వం, శీలం, ప్రవర్తన, మనసులకైన మరకల్ని తొలగించడం సాధారణంగా సాధ్యం కాదు గానీ ఒక్కో సందర్భంలో తప్ప.

కానీ, దుస్తుల మీద, ఇతరత్రా వాటి మీద పడిన మరకలను పూర్తిగా మంత్రం వేసినట్లు తీసివేసేందుకు మాత్రం కావలసినన్ని చిట్కాలు ఉన్నాయి. పిల్లలున్న ప్రతి తల్లి తెలుసుకోవలసినవే ఈ చిట్కాలు.

యాసిడ్ శరీరం మీద పడ్డా వెంటనే అమ్మోనియా ద్రావణంతో దాని శక్తిని తగ్గించవచ్చు. ఆల్కలీన్ వేటితోనైనా వెనిగర్‌తో తీవ్రత తగ్గించవచ్చు.

<u>నెత్తుటి మరకల్ని</u> ముందు చల్లని నీటిలో నానబెట్టి, గుంజి, అమ్మోనియాతో రుద్ది, ఆ తరువాత చల్లటి నీళ్ళు పోదుతున్న స్పాంజితో రుద్దితే, మరకలు పోతాయి. ఊలు, సిల్కు, లినెన్ ఉన్న గుడ్డలు వేటినైనా సరే పై పద్ధతితో శుభ్రపరచుకోవచ్చు.

ఏ రకం వస్త్రం, లేదా దుస్తులపైన వెన్న (బట్టర్) పడి మరకయితే నాఫ్తలీన్ లేదా కార్బన్ టెట్రాక్లోరైడ్‌తో బాగు చేసుకోవచ్చు.

<u>మైనం (కొవ్వు) లేదా</u> ఏదైనా దుస్తుల పై మరకలు పడితే, ముందు కొవ్వును తీసి వేసి బెంజీన్ ద్రావణంలో ముంచిన స్పాంజ్‌తో రుద్దితే ఆ మరకయిక కన్పించదు.

పిల్లలు నమిలి ఉమ్మేసినప్పుడు "<u>చూయింగ్ గమ్</u>" గుడ్డల మీద పడి మరక పడవచ్చు. అలాంటప్పుడు కార్బన్ టెట్రాక్లోరైడ్ లేక ఈథర్ రాస్తే సులువుగా మరకలు పోతాయి. ఊలు, లినెన్ గుడ్డల మీద కాఫీ లేదా చాకొలెట్ మరకలు పడితే, సలసల మరిగిన నీటిని ఆ మరకల మీద పోయండి. ఆ మరిగే నీటిని కనీసం 3 అడుగుల ఎత్తు నుంచి ఆ మరకల మీద పడేటట్లు పోస్తే మరకలు పోకయుంటాయా? చూడండి. అదే సిల్కు, ఉన్ని గుడ్డలు అయితే గ్లిజరిన్ మరకల మీద పూసి తరువాత హైడ్రోజన్ పెరాక్సైడ్ (వాడుకగా పొంగుడు మందు అని అంటుంటాం) చుక్కలు వేస్తే సరిపోతుంది.

మనం అనేక రకాల పండ్లను

తింటుంటాం కదా? మామిడి రసం, అరటి గుజ్జు వగైరా ఏవైనా సరే నూలు, లినిన్ గుడ్డల మీద పడి ఖరాబయితే, వెంటనే అయితే సబ్బు నీటితో శుభ్రపరచవచ్చు కాస్త ఆలశ్యమై మరకలు ఎండిపోయినప్పుడు, బ్లీచింగ్ పౌడరు కొంచెం ఘాటయిన రకాన్ని వాడండి గుడ్డలు యధాస్థితికి వస్తాయి. గోరువెచ్చని నీరు వాడండి

గడ్డి, ఐస్‌క్రీం మరకలు

లాన్‌లో గడ్డిమీద కూర్చున్నా, పొలాల్లో తడి నేల మీద గడ్డి గాదం మెలిచిన చోట కూర్చున్నా గుడ్డలు మరకలవడం సహజం ఒకరకం నీరు కాని మరకల్లా వుంటాయవి అలాంటప్పుడు నూలు, ఉన్ని, సిల్కు, లినిన్ ఏరకం వస్త్రమైనప్పటికీ ఆల్కహాల్‌లో స్పాంజి ముంచి మరకపై రుద్దండి. తరువాత సబ్బు పట్టించండి. మరక శాంపిల్‌కు గూడా అగుపడదు అదే ఐస్‌క్రీం పడి దుస్తులు ఖరాబయితే గాసోలిన్‌లో స్పాంజి ముంచి మరక పడ్డ భాగాల్ని బాగా తుడవండి లేదా కార్బన్ టెట్రాక్లోరైడ్ ద్రావణంతో తుడిచినా మరకలు పోతాయి

అయొడిన్ మరకలు పడ్డ పుడు వస్త్రం ఏ రకమైనా సరే ఆల్కహాల్‌తో శుభ్రంగా రుద్ది, తరువాత సోడియం థైసల్ఫేట్ ద్రావణంతో తుడిస్తే మరకలు పరార్

పిల్లలు చేతులకు, మూతులకు, వంటికి గుడ్డలకు పూసుకుంటూనే వుంటారు సిరాను ఎంతగా బాల్ పెన్‌ల వాడకం పెరిగినా యింకా సిరా వాడే వారు చాలా మంది వున్నారు సిరా గుడ్డల మీద పడితే అసహ్యంగా వుంటుంది. నూలు, లినిన్ గుడ్డల మీద సిరా మరకలు పడ్డ చోట మరిగ కాగిన నీళ్ళను సూటిగా పడేటట్లు పోయండి మరకలు పడిన వెంటనే అయితే, ఆక్జాలిక్ ఆమ్లంలో ముంచడం లేదా తాజాపాలలో వస్త్రాల నుంచి పాలు పులిసే దాకా అలాగే వుంచండి తప్పకుండా మరకలు పోతాయి. అదే సిల్కు, ఉన్ని గుడ్డల మీదగాని సిరా పపడితే హైడ్రోజన్ పెరాక్సైయిడ్‌ను స్పాంజి మీద వేసి మరకలు పడ్డ భాగాన్ని రుద్దండి తరువాత ఆక్జాలిక్ ఆమ్లం (ఆసిడ్) లేదా పాలతో శుభ్రం చేయండి

(మరికొన్ని చిట్కాలు ఆగష్టు సంచికలో)



"అలకాదేవి తెలివితక్కువగా నీ వెంటరాలేదు తెలుసా"

"ఏమిటి" అన్నాడు మాంత్రికుడు అదిరిపాటుగా

"అవును సర్వమంత్ర తంత్ర శాస్త్రాలు ఆమెకు తెలుసు ముఖ్యమైన విషయం ఆమె శతానందుని శిష్యురాలు"

శతానందుని పేరు వింటూనే పళ్ళు పట పట కొరికాడు ఫకీరుడు ఆగ్రహంతో.

"ఫకీరా ప్రస్తుతం అలకాదేవి తన భవనంలో దుర్గను ప్రతిష్ఠించి ఆవాహన చేస్తోంది"

ఒక్క క్షణం మౌనం వహించాడు మాంత్రికుడు.

వెంటనే దగ్గరగా నక్కి సమయానికి ఈ విషయం చెప్పావు. ఇప్పుడే మన ద్వీపాన్ని దిగ్బంధనం చేస్తున్నా!

ఎవరున్నా సరే ద్వీపాన్ని దాటిపోలేరు" అని కాళీదేవి విగ్రహం ముందు పద్మాసనం వేసుకొని కళ్ళు మూసుకున్నాడు.

అతని పెదవులు మెల్లగా కదలసాగాయి. మనసులో మంత్ర పఠనం ప్రారంభించాడు.

★ ★ ★

భవనంలోకి వెళుతూనే అలకాదేవి శుచిగా స్నానం చేసి వచ్చింది.

చెలికత్తెలు ఆమెను అలంకరించడానికి రాగా, వద్దని వారించి ఒక గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకొని ఈశాన్య మూలంగా శుభ్రంచేసి ముగ్గుపెట్టి దానిమీద పసుపుముద్దను పెట్టి దుర్గను ఆవాహన చేసింది.

కళ్ళుమూసుకొని మంత్రము జపిస్తూ కూర్చుంది. కళ్ళుమూసుకు కూర్చున్న అలకాదేవికి శతానందుని రూపం కనిపించింది.

తపస్సులో వున్న గురుదేవుని చూడగానే ఆమె మనసులో నమస్కరించింది.

"విజయోస్తు" అని దీవించాడు. శతానందుడు "గురుదేవా! క్షమించండి! తమ అనుమతి తీసుకోకుండా ఈ ఫకీరుడి వెంట వచ్చాను.

"మంచిపని చేశావమ్మా! కానీ నీవు నా శిష్యురాలివన్న విషయం ఫకీరుడికి తెలిసిపోయింది. అతడు ఈ దీవిని అష్టదిగ్బంధనం చేశాడు. నీవు అతి జాగరూకతతో వుండాలి".

అలకాదేవి మనసు కొద్దిగా కలవరపడింది. అంతలోనే ధైర్యం తెచ్చుకొంది.

"గురుదేవా! ఇప్పుడు నా కర్తవ్యమేమిటో చెప్పండి" అందామె.

శతానందుడు కొంతసేపు మౌనం వహించాడు

'ఈ మౌనమెందుకు గురుదేవా'

శతానందుడు తల పంకించి.

"నీవు కొంతకాలం యిక్కడే వుండాలి నేను వచ్చే శ్రావణ పున్నమి నాటికి భైరవ ద్వీపం చేరుకుంటాను ఆనాటికి నీవు కూడా ఖీఖీరథునితో కలసి అక్కడకి చేరుకోవాలి" అన్నాడు

"అలాగే గురుదేవా!"

"మరో విషయం నీవు నాతో మాట్లాడాలని అనుకున్నప్పుడు ఈ గదిలోకి వచ్చి నన్ను తలచుకో ఎందుకంటే మన సంభాషణ ఎవ్వరికి వినిపించ కుండా ఈ గదిని మంత్రబద్ధం చేస్తాను లేకపోతే హేవిళంబుడ ఇక్కడ జరిగే ప్రతి విషయాన్ని ఖీఖీరథునికి చెప్పగలడు"

"మంచి" అని ఏదో అనబోయింది అలకాదేవి

"నీ గురించి నాకేం భయం లేదు నేను సర్వవేళలా నిన్నుకని పరికిస్తుంటాను ఈ ఖీఖీరథుడు నిన్నేమీ చేయలేడు" అన్నాడు శతానందుడు నవ్వుతూ

"అదికాదు గురుదేవా"

"నీ సందేహం నాకు అర్థమయ్యింది పింగళుడు నా వెంటనే వున్నాడు సరి సరి హేవిళంబుడు మా మీదకు దాడికి వస్తున్నాడు నే వెళ్ళాలి" అన్నాడు శతానందుడు అతని రూపం ఆమె ముందు అదృశ్యమై పోయింది

కళ్ళు తెరచింది అలకాదేవి.

"యువరాణి... యువరాణి." అన్న చెలికత్తె పిలుపు విని లేచి నిలబడి వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా నిలబడివున్న చెలికత్తె "యువరాణీ మాంత్రికుల వారు తమర్ని తీసుకురమ్మన్నారు" అంది వినయంగా

"ఇప్పుడే వస్తున్నానని గురుదేవులతో చెప్పు" అందామె

"చిత్తం! యువరాణి!" అని వెళ్ళిపోయింది చెలికత్తె

అలకాదేవి తలుపులు మూసి నిలువుటద్దం ముందుకు వెళ్ళి నిలబడి విరబోసుకొని వున్న కురులను జడగా ముడి వేసుకొంది

మనసులో ధైర్యాన్ని కూడగట్టుకొని బయలుదేరి ఖీఖీరథుని వద్దకు వెళ్ళి వినయంగా నమస్కరించింది

చిరంజీవ 'అని దీవించి "రా కూర్చో యువరాణీ!" అన్నాడు

అతను ఎదురుగా వున్న

ఆసనంపై కూర్చుంది అలకాదేవి

"యువరాణి!" అన్నాడు ఖీర్ధుడు గంభీరంగా 'చెప్పండి గురుదేవా' అందామె

"నిన్ను నేను యిక్కడకు ఎందుకు తీసుకొని వచ్చానో తెలుసా

తెలియదన్నట్లు తలాడించింది అలకాదేవి "నీకు భైరవద్వీపం గురించి తెలుసా"

'విన్నాను గురుదేవా'

'మనం త్వరలో అక్కడికి వెళ్లాలి అందుకు నీవు సిద్ధమేనా" అని అడిగాడు ఖీర్ధుడు.

"నేను అందుకు సిద్ధపడి మా తండ్రిని కూడా ఎదిరించి తమతో వచ్చాను కదా గురుదేవా" అందామె

"అవును నిజమే కాని మనం వెళ్ళబోయే భైరవద్వీపం పిశాచాలకు రాక్షసులకు నిలయం"

"మహామంత్రవేత్తలు మీరు నాకు తోడుండగా నాకే భయం"

ఆమె మాటలకు ఖీర్ధుడు బిగ్గరగా నవ్వి "అదిసరే నాతోపాటు నీకు కూడా కొంత మంత్ర విద్యవచ్చి వుంటే మంచిది కదా" అన్నాడు

అతని మాటల్లోని మర్మాన్ని గ్రహించింది అలకాదేవి

"నేను కొంతకాలం శతానందుల వారి వద్ద మంత్ర విద్యనభ్యసించాను" అని చెప్పింది ఆమె.

"సంతోషం మరి నేను వెళ్ళి వస్తాను" అని హుందాగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు మాంత్రికుడు.

సముద్రం మీద పడవ మెల్లిగా సాగిపోతోంది.

శతానందుడు ప్రశాంతంగా నిద్రపోతున్నాడు.

పింగళుడు నిర్మలంగావున్న ఆకాశాన్ని చూస్తూ తెడ్లు వేస్తున్నాడు.

అంతలో తూర్పు దిక్కున ఒక నల్లటి చుక్కలాంటిది కనిపించింది. అది వేగంగా పడవకేసి రాసాగింది.

పింగళుడు వింతగా దానివంక రెప్పవేయకుండా చూడసాగేడు. దగ్గరవుతున్నకొద్దీ అది ఒక గండభేరుండ పక్షి అని గ్రహించాడు

పెద్ద పెద్ద రెక్కల్ని ఆడిస్తూ వస్తున్న గండభేరుండ పక్షి విపరీతమైన వేగానికి సముద్రపు నీరు ఎగిరి పడుతోంది. అంతవరకు శాంతంగా వున్నఆ ప్రదేశమంతా అల్లకల్లోలంగా మారిపోయింది

అమిత వేగంతో మీదకు వస్తున్న దాన్నిచూస్తూనే ప్రమాదాన్ని గ్రహించిన పింగళుడు, చటుక్కున కత్తిదూసి అలల కదలిక

లకు అల్లల్లాడిపోతున్నా పడవమీద నిలదొక్కుకుని నిలబడ్డాడు

పక్షి దగ్గరవుతున్న కొద్దీ సముద్రం మరింత ఎగిసిపడుతోంది పడవ తలక్రిందులవకుండా దృఢంగా నిలబడ్డాడు పింగళుడు

శతానందుడు మాత్రం ప్రశాంతంగా నిద్రపోతున్నాడు

అంత వరకూ రెక్కలాడిస్తూ ఎగురుతున్న గండభేరుండ పక్షి రెక్కల్ని నిలబెట్టి మెడ ముందుకు సాచి ముక్కు తెరచి కర్ణకఠోరంగా అరుస్తూ, అతని మీదకు రాసాగింది

దగ్గరకు వస్తూనే మెడముందుకు వంచి ముక్కుతో పింగళుడ్ని పట్టుకోవాలని ప్రయత్నించింది అతడు చటుక్కున కూర్చుండిపోయి దాని మెడ తెగవేయాలని కత్తినున్న చేతిని బలంగా విసిరాడు అప్రయత్నంగా తప్పించుకున్న పక్షి ఒక్కసారిగా రెక్కలల్లాడించింది అప్పుడు వీచిన గాలికి నీటిమీద పడవ బెండులా ఊగిపోయింది

వెంటనే గండభేరుండం కాళ్ళను ముందుకు సాచింది పింగళుడ్ని కాళ్ళతో తన్నుకుపోవాలని దాని కాళ్ళగోళ్ళు కత్తుల్లా మొనతేలి భయాన్ని కలిగిస్తున్నాయి

కానీ ధైర్యవంతుడైన పింగళుడు బెదరక రెండు చేతులతోనూ కత్తిని పట్టుకొని మెరుపులా దాని కాళ్లు నరికివేసాడు.

అంతే ——

గండభేరుండపక్షి భీకరంగా అరుస్తూ టప్‌మని పేలిపోయి బూడిదయిపోయింది.

ఒక్కసారిగా ప్రశాంత వాతావరణం నెలకొంది ఆ ప్రదేశంలో

"శహబాష్! పింగళా! ఆత్మ ధైర్యశాలివి నాయనా అన్నాడు శతానందుడు కళ్లుతెరుస్తూ

"అంతా తమ ఆశీర్వాదం గురుదేవా" అన్నాడు పింగళుడు వినయంగా

మందహాసం వేసాడు శతానందుడు

"గురుదేవా ఇదంతా ఏమిటి నాకు చాలా వింతగా వుంది" అని అడిగాడు పింగళుడు

ఆ మాటలకు బిగ్గంగా నవ్వేడు శతానందుడు

"ఇదంతా భీక్షీరధుని పని అతనికి హేవిళంబుడనే రాక్షసుడు వశుడై వున్నాడు. ఆ హేవిళంబుడే యిప్పుడు నిన్ను పట్టుకోవాలని ఈ గండభేరుండాన్ని నీ మీదకు పంపించాడు నీవు చాలా ధైర్యంగా దాన్ని ఎదుర్కొని నాశనం చేసావు. మన ఈ ప్రయాణంలో యిటువంటివి ఎన్నో ఎదుర్కోవాలి" అని

చెప్పాడు శతానందుడు

తప్పకుండా గురుదేవా '' అని మరి ఆ విశీరథుని వద్ద యువరాణి అలకాదేవి ఒంటరిగా ఎలా వుండగల దుఅని అడిగాడు సందేహంతో

'' పింగళా! అలకాదేవి నా శిష్యురాలు అన్నాడు శతానందుడు గంభీరంగా

'' అలాగా '' అన్నాడు పింగళుడు ఆశ్చర్యంతో

'' అంతేకాదు మేమిరువురం ఇచ్ఛామాత్రంగా ఒకరితో ఒకరం మాట్లాడుకోగలం ''

మరింత ఆశ్చర్యపోయాడు పింగళుడు

'' నేనింతకు ముందు వరకు ఆమెతో మాట్లాడుతున్నాను '' అని చెప్పాడు శతానందుడు

'' ఇంతలో ఆకాశంలో మెరుపు మెరసినట్లయింది

ఉలిక్కిపడి పైకిచూసారు పింగళుడు, శతానందుడు క్షణాల మీద పెళపెళారావాలతో మేఘావృత మైపోయింది ఆకాశం

జోరున వాన హోరున గాలి మొదలయింది

ప్రళయ భీకరంగా గర్జిస్తూ పిడుగులు పడసాగాయి

సముద్రం మీద అలలు ఉవ్వెత్తున ఎగిసి పడసాగాయి ఒక్క క్షణంలో అక్కడ వాతావరణం బీభత్సంగా మారిపోయింది

'' ఏమిటిది గురుదేవా!'' అన్నాడు పింగళుడు ఆశ్చర్యంగా.''

'' నే చెప్పాను కదా యిది కూడా హేవిళంబుని ఆగడం యివిగో ఈ విల్లంబులు తీసుకో! అని కళ్లు మూసుకొని మంత్రం పఠించాడు. క్షణంలో శతానందుని చేతిలో విల్లంబులు ప్రత్యక్షమయ్యాయి అప్రయత్నంగా అందుకుని వాటిని కళ్ళకద్దుకున్నాడు పింగళుడు.

'' కానీ. . ఎదుర్కో!'' అన్నాడు శతానందుడు ఆకాశంగా.

వింటికి నారిని సంధించి నారి మీటాడు అతను ఖంగున మ్రోగింది విల్లు పింగళుడు విల్లు ఎక్కుపెట్టి విడువసాగాడు మేఘాన్ని దూసుకుంటూ వెళ్ళాయి బాణాలు ఆకాశంలో నుండి హాహాకారాలు వినిపించసాగాయి

అంతే ఒక్క క్షణంలో ఏర్పడ్డ మేఘాలన్నీ మాయమైపోయి ప్రశాంత వాతావరణం నెలకొంది.

మెచ్చుకోలుగా చూసాడు శతానందుడు

వినయంగా నమస్కరించాడు పింగళుడు.

ఒక్కక్షణం వారిరువురి నడుమ మౌనం తాండవించింది

" తరువాత ఏమయ్యింది గురుదేవా ?"

శతానందుడు నవ్వి " చెబు తాకూర్చో" అన్నాడు.

"ఎక్కడ వరకూ చెప్పాను? "

" కృతసేనుడు" మీరు భైర వద్వీపం వుత్తర తీరానికి చేరుకు న్నారు.

" సరి సరి చెబుతా విను"

తెల తెల వారబోతోంది మేముంతా వుత్కంఠతో సముద్రం వైపు కన్నార్పకుండా చూడసాగాము

తూర్పున కొండ వెనక నుండి సూర్యుడు మెల్ల మెల్లగా పైకి రాసాగాడు.

అంతలో వుత్తరాన కనుచూపు మేరలో ఆకాశం మీద ఏదో ఎగురుతూ ముక్కలా కనిపించింది రెక్కలు అల్లల్లాడిస్తూ అది తీరంకేసే వస్తోంది

అంతా ఆశ్చర్యంగా చూడసా గేము.

దగ్గరవుతున్నకొద్దీ అది రెక్కల గుఱ్ఱంలా రూపు దిద్దుకుంది దానిమీద ఒక అందమైన యువతి కూర్చుని వుంది.

మేము అలాచూస్తూ వుండ గానే ఆ రెక్కల గుఱ్ఱం తీరాన్ని చేరుకుని నేలమీదకు దిగింది

అదే సమయానికి మా గురువుగారు సూర్యదేవుడు అక్క డికి చేరుకున్నారు.

రెక్కల గుఱ్ఱం మీద నుండి క్రిందకు దిగింది యువతి దివ్యాభర ణాలతో మెరిసిపోతున్న ఆమె దేవకన్య అయి వుంటుందని అనిపిం ఎంది నాకు.

కృతసేనుడు ఆమె చెంతకు వెళదామని రెండడుగులు వేసాడో లేదో " కృతసేనా ఆగు" అన్న గురువుగారి పిలుపుతో ఆగిపో యాడు

సూర్యదేవులవారు ఆమె దగ్గరకు వెళ్ళారు.

కృతసేనుడు ఆయనకు నమ స్కరించి " గురుదేవా ఈవింత చూ సారా" అన్నాడు

గురువుగారు మందహాసం చేసి " కృతసేనా నీవు యిక్కడే వుండు నేను ఆమె వద్దకు వెళ్ళి మాట్లాడి వస్తాను" అన్నారు

" అలాగే గురువర్యా"

అంతలో రెక్కల గుఱ్ఱం బిగ్గరగా సకిలించి దివ్వున ఎగిరి పోయింది.

ఆ యువతి మాత్రం నిస్సహా యురాలై అక్కడ నిలబడి పోయింది. మా గురువుగారు మెల్లిగా ఆమె వద్దకు వెళ్ళారు. ఆమె తలవంచుకుని నిలబడింది. (ఇంకా వుంది)....

ఆంధ్రనాయక శతకము

పద్యం – 3. శతకకర్త: శ్రీ కాసుల పురుషోత్తమ కవి

6 ఇంద్రనీలచ్ఛాయ లీను నెమ్మేనిపైఁ
కనకాంబరప్రభ గ్రందుకొనఁగఁ
బర్వసుధాంశు శోభా సముజ్జ్వలవక్త్ర
మున నూర్ధ్వపుండ్రము ముద్దు గుల్క
నెగుభుజంబుల ధగద్ధగితాంగద ద్యుతుల్
మూర్ధరత్న కిరీటమునఁ జరింప
వర్ణితోర స్థలి పై వైజయంతిక కౌస్తు
భాంతర శ్రీదేవి యందమమర
రమ్ము దర్శన మిమ్ము ఘోరములఁ జిమ్ము
మభయ మిమ్ము భవత్తత్త్వ మానతిమ్ము వి(ల.

ఇంద్రనీలచ్ఛాయలు = ఇంద్ర నీలములనే మణుల కాంతులు ఈను నెట్టి + మేనుపై = అందమైన శరీరముపై, కనకాంబర ప్రభ = బంగారు వలువ యొక్క కాంతి, క్రిందుకొనగా = వ్యాపించగా, పర్వసుధా - అంశు = పున్నమినాటి చంద్రుని, శోభా = కాంతివంటి కాంతిచే, సమ్ + ఉత్ + జ్వాల = బాగుగా ప్రకాశించే, వక్త్రమున = ముఖముపై, ముద్దుకులక = ముద్దారగా, ఎగు భుజంబుల = ఎత్తైన భుజములందు ధరించే, ధగద్ధగిత= ధగధగమని ప్రకాశించే, అంగద -ద్యుతుల్ = భుజకీర్తులయొక్క కాంతులు, మూర్ధ = తలమీది, రత్న కిరీటమున = రత్నములు పొదుగబడిన కిరీటమునందు, చరింపగా = సంచరింపగా, వర్ణిత = పొగడదగిన, ఉరఃస్థలిన్ = విశాలమైన వక్షమున, వైజయంతికల్ = వనమాలిక, కౌస్తుభ + అంతర = కౌస్తుభమణి లోపలి, శ్రీదేవి = లక్ష్మీదేవి, అందము + అమిద = వలెనుండగా, రమ్ము = రా, దర్శనము + ఇమ్ము = కన్పింపుము, ఘోరముల చిమ్ముము = పాపములను తొలగింపుము, అభయము + ఇమ్ము = భయములేదని చెప్పుము, భవత్తత్త్వము = నీకు సంబంధించిన యధార్థ జ్ఞానము, ఆనతి + ఇమ్ము = ఆజ్ఞాపింపుము

తా॥ ఇంద్రకీలముల కాంతల వంటి కాంతులు కలిగిన నీ నల్లని శరీరముపై పసుపుపచ్చని బంగారు కాంతులు ప్రసరించగా। పున్నమినాటి చంద్రుని కాంతివంటి కాంతిచే నొప్పు మోముపై ఊర్ధ్వపుండ్రములు ముద్దారగా। ఎత్తు భుజములపై తొడిగిన భుజకీర్తుల జిగేలుమనే కాంతులు పైకి వ్యాపించి శిరసున ధరించిన కిరీటముపై వ్యాపింపగా వెడద రొమ్మున దాల్చిన వనమాల కౌస్తుభము రత్నంలోపల నెలకొన్న లక్ష్మీదేవివలె నుండగా। ప్రత్యక్షమై మా పాపముల బాపుము • అభయదానము చేయుము నీ రహస్యము మాకు ఎఱుగజేయుము.

శ్రీ శనగన నరసింహస్వామి

మేలు కొలుపు

రచన: సి. హెచ్. వరప్రభుదాస్

రామాపురం అనే గ్రామంలో సత్యేంద్రుడు, జయసింహుడు, గోవింద రావు, అరవిందరావు అనే నాలుగు కుటుంబాలు ఎంతో అన్యోన్యంగా ఉండేవి ఆ గ్రామానికి వరాలయ్య పెద్ద అతను ఏది చెబితే అదే ఆ గ్రామ ప్రజలకు వేదవాక్కు. ఆ గ్రామానికి తానే మకుటం లేని మహారాజు

"ఆ రామాపురంలో ఒక్క పాఠశాల కూడా లేదు" ఎందువల్లనంటే ఆ గ్రామంలో ఏ ఒక్కరు అక్షరాస్యులైనా తనకే ప్రమాదమని వరహాలయ్య ఆ గ్రామంలో ఒక్క పాఠశాలను కూడా నిర్మించలేదు ఏనాడో పెద్దలు చేసిన అప్పులకు వడ్డీలు, చక్రవడ్డీలు కట్టి ఆ గ్రామస్తుల చేత పొలం పని చేయించుకుంటున్నాడు వరహాలయ్య వారికి వారానికి కొన్ని తిండి గింజలను ఇచ్చి వారితో పని చేయించుకుంటున్నాడు

ఒకనాడు జయసింహుడు, గోవిందరావు, అరవిందరావు, సత్యేంద్రుడు వారి పిల్లలను పట్నం పంపించి చదివించాలని లేకపోతే ఆ గ్రామంలో ఒక పాఠశాలను నిర్మించి వారి సహోదరుడు సోమేశ్వరరావుని పట్నం నుండి పిలిపించి వారి పిల్లలకు చదువు చెప్పించాలనే కోరికతో వరహాలయ్యతో ఆ గ్రామంలో ఒక పాఠశాలను నిర్మించమని అడుగుతారు. కానీ, వరహాలయ్య ససేమిరా ఒప్పుకోడు ఎందుకంటే వారి తర్వాత వారి పిల్లలు పొలం పనిచేయాలి వాళ్ళు గనుక చదువుకొని వెళ్ళిపోతే ఎవరు పనిచేస్తారు. అందుకని ఎంతో ఆశతో వచ్చిన జయసింహుని మిగతా వారిని నిరాశతో బయటికి పంపివేస్తాడు కానీ, జయసింహుడు వారి మిత్రులు తమ పిల్లల్ని చదివించాలని పట్టుదలతో జయసింహుని తమ్ముడు సోమేశ్వరుని పట్నం నుండి పిలిపించి జరిగిన సంగతి వివరించాడు.

జరిగిన వృత్తాంతమంతా వినిన సోమేశ్వరుడు ఎలాగయినా ~~వరహాలయ్య~~ ఆట కట్టించాలని ఒక ఉపాయం ఆలోచించి జయసింహుడు గోవిందరావులు ఏమి చెయ్యాలో చెప్పాడు

ఆ మరుసటి రోజు సోమేశ్వరుని సలహా మేరకు తమ పిల్లలు పనులకు వెళ్ళగానే జయసింహుడు, గోవిందరావు వరహాలయ్యను కలుసుకొన్నారు గోవిందరావు వరహాలయ్యతో "అయ్యగారూ! చాన్నాళ్ళ నుంచి నా పిల్లలు మేము మీ దగ్గర పనిచేస్తున్నాము కానీ మీరు మాత్రం జీతం ఇవ్వడం లేదు. కనుక ఆ జీతం కాస్త ఇప్పించండి దొరా!

అని అడిగాడు వరహాలయ్య కోపంతో నీ బాబు చేసిన అప్పుకు వడ్డీ కట్టి దానికి చక్రవడ్డీ కూడా వేస్తే నీ పిల్లలు, నీ పిల్లల పిల్లలు కూడా నా దగ్గర పనిచెయ్యాల్సి వుంటుంది. "ఏందో జీతం కావాలంట ఈడు పెద్ద అడగొచ్చాడు అంటూ గోవిందరావును వెనక్కి తోసేశాడు" ఈ లోగా సోమేంద్రుడు అక్కడకు వచ్చి పడిపోతున్న తనఅన్నను పట్టుకుని వరహాలయ్యతో ఏంటయ్యా ఈ దౌర్జన్యం మా పిల్లలు చేసిన దానికి మేము చేసిన పనికి జీతం అడగటంకూడా తప్పేనా! అసలు ఏనాడో పెద్దలు చేసిన అప్పుకు పిల్లల్ని వారి పిల్లల చేత పొలం పనంతా చేయించుకుంటారా! మర్యాదగా మాకు రావలసిన జీతం ఇప్పించండి లేదా పోలీసులతోచెప్పి మాడబ్బులు ఎలా రాబట్టుకోవాలోమాకు తెలుసు జాగ్రత్త అనగానే వరహాలయ్య కాస్త మెత్తబడి ఏదో పదో పరకో కావాలంటే తీసుకెళ్ళండి అంతేగానీ చిన్న విషయానికి పెద్దోళ్ళ దాకా ఎందుకురా గోవిందం. ఏమన్నా అవసరమైతే తీసుకెళ్ళు, నే కాదంటానా అని నక్క వినయాలు ప్రదర్శించబోయాడు వరహాలయ్య కానీ ఇందుకు గోవిందం, ఒప్పుకోలేదు వారు, వారి పిల్లలు చేసిన పనికి సోమేశ్వరుని తోటి లెక్క కట్టించి డబ్బులను ఇమ్మని అడిగారు. వరహాలయ్య తన ఇంటి పత్రాలు, పొలం పత్రాలు ఇచ్చి ఈ డబ్బే నా దగ్గర వుంది ఇంకేమీ లేదని ఆ ఊరు విడిచి వెళ్ళిపోవడానికి సిద్ధమయ్యాడు.

అప్పుడు గోవిందరావు "అయ్యా! మీరు ఈ ఊరు విడిచి వెళ్ళవద్దు ఈ ఊరిని ఒక మంచి మార్గంలో నడిపించండి అనీ డబ్బంతా తిరిగి ఇచ్చేశాడు. వెంటనే వరహాలయ్య ఒక పెద్ద పాఠశాలను నిర్మించమని ఊళ్ళో వాళ్ళందరూ ఆ పాఠశాలలో చదువుకోమని ఆజ్ఞాపించాడు. ఇన్నాళ్ళూ తమ అవివేకంలో నిద్రించినందుకు ఎంతో బాధపడ్డారు.

సోమేంద్రుడు ఆ పాఠశాల ఉపాధ్యాయునిగా వుండి అందరికి విద్యాబోధన చేశాడు అందరు గోవిందాన్ని, సోమేంద్రుని, అరవిందరావుని, జయసింహుని, సతేంద్రున్ని ఎంతో మెచ్చుకున్నారు. వరహాలయ్య తనను అవివేకంలోంచి పైకిలేపి వివేకంలోకి నడిపించినందుకు కృతజ్ఞతలను తెలియజేసుకున్నాడు.

★ ★ ★

అక్షరజ్యోతి వెలిగించండి

బడిఈడు పిల్లలను తల్లిదండ్రులు తప్పక బడికి పంపండి.

పెద్దవాళ్ళు రాత్రిబడికి వెళ్ళి అక్షరాలు దిద్దుకొని నిరక్షరాస్యతను నిర్మూలించండి.



సమాధానములు

1) అయ్యదేవర కాళేశ్వర రావు, 2) A శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయము B కొమర్రాజు లక్ష్మణరావు, 3) దండసేనుడు, 4) కంద్రేగుల జోగి పంతులు, 5) A బెంగాల్ B 1828 లో బ్రహ్మసమాజము, 6) 1788 సం.లో 7) బుస్సీ, 8) A ల్యాగ్లోబ్ B 1611 సం.లో మచిలీపట్నము, 9) ఖమ్మం జిల్లా నెలకొండపల్లి, దాశరథి శతకము, 10) శ్రీకృష్ణ దేవరాయులు, 11) రామరాజ భూషణుడు (భట్టుమూర్తి), 12) క్రీ.శ. 1529, 13) శ్రీకృష్ణ దేవరాయులు, 14) నన్నీజ్, 15) పోర్చుగీస్ ఇంజనీర్స్ 16) గౌడడిండిమభట్టు, 17) ప్రతిష్ఠానం - 2 ధాన్యకటకం (ధరణికోట) నేటి అమరావతి గుంటూరు జిల్లా, 18) యజ్ఞశ్రీ శాతకర్ణి, 19) మెగస్తనీస్, 20) A ఇక్ష్వాకులు B పుష్పభద్రస్వామి

నీతి సూత్రాలు

1 పెద్దవాళ్ళను, విద్యావంతులను సేవించడం వల్ల వినయం అలవడుతుంది

2. వృద్ధుల సేవ వలన - విజ్ఞానము కలుగుతుంది.

3. ప్రకృతి అన్ని విప్లవాల కంటె చాల గొప్పది. ప్రమాదకరమైనది.

4 తెలుగు తీపిదనము తెలియని దెవరికి? పాశ్చాత్యులు కూడ ఈ భాషను 'ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్' అని అందురు

5 గొప్పతనం వేరు - మంచితనం వేరు. మంచితనం లేని గొప్పతనం రావణునిలో ఉంది. గొప్పతనంతో కూడిన మంచితనం రామునిలో ఉంది

6. జీవిత సంగ్రామంలో మనల్ని ఉద్ధరించేది. భగవన్నామమే అంటారు. మహాభక్త శిఖామణి పండిత సూరదాసు



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం కార్యక్రమాలు

ది 22 7.95 శనివారం ఆడి కృత్తిక మహోత్సవం
ది 23 7 95 ఆదివారం స్వామి వారికి విభూతి అర్చన లక్ష్మీ నామావళీ సహితంగా పూజా మహోత్సవం

భక్తులు స్వామి వారి సేవలు తిలకించి తరించగోర్తాము.

ఆడి కృత్తిక కావడి సేవా మహోత్సవం

కలియుగములో మానవులు జీవన్ముక్తులగుటకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సేవ అత్యంత ముఖ్యమైనది శ్రీ బాలసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారు శివ - శక్తి సమాగమముచే ఉద్భవించి అగ్ని దేవునిచే ప్రోదిచేయబడి గంగానది ద్వారా శరములందు జన్మించి కృత్తికలచే పోషింపబడి షణ్ముఖుడై, దేవ సేనాధిపతియై తారకాసుర సంహారము కావించిదుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసి భక్తులకు కొంగుబంగారమై వెలుగొందుచున్నారు స్వామి వారి అనేక ముఖ్య పుణ్యక్షేత్రములలో విజయవాడ యింద్రకీలాద్రి కూడా ఒక ప్రసిద్ధ క్షేత్రము

ఇంద్రకీలాద్రి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానములో జరుగు ముఖ్య ఉత్సవములలో ఆడికృత్తిక ఉత్సవం ఒకటి సౌర మాసము ప్రకారము వచ్చు ఆడిమాసములో కృత్తికా నక్షత్రము. రోజున శ్రీ స్వామి వారికి అభిషేకములు చేయించుట ఎంతో ముఖ్యమైనది. ఆడి కృత్తిక రోజున శ్రీ స్వామి వారికి కావడి సేవ చేయుటయిష్ట కామ్యసిద్ధికి మోక్షమునకు సులభ మార్గము భక్తులు శ్రీ స్వామి వారికి సమర్పించదలచిన అభిషేక ద్రవ్యములు కావడి రూపమున మోసుకొని వచ్చుట కావడి సేవ అందురు. "కావడి సేవ" శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రమైనది ఇందులకు ఒక ఇతిహాసము కలదు

వింధ్య పర్వత గర్వము అణచుటకు దక్షిణాపథమునకు విచ్చేసిన అగస్త్య మహర్షి తిరిగికైలాసమును చూచుటకు వెళ్ళలేక బాధతో తన సేవకుడైన యిడుంబన్ అనే రాక్షసుని పిల్చి కైలాస పర్వతమందు గల శివగిరి, సత్యగిరి అనే రెండు పర్వతములను తీసికొని రావలసినదిగా ఆజ్ఞాపించెను. యిడుంబన్ రెండు పర్వతములను కావడి రూపముగా తీసుకొని వస్తూ మార్గ

మధ్యములో విశ్రాంతి నిమిత్తము కావడిని దించెను

ఆ సమయములోనే తల్లి దండ్రులైన పార్వతి పరమేశ్వరులతో కలహించిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు కైలాసమును వీడి భూలోకమునకు వచ్చి శివగిరి పర్వతముపై నిలచెను. సేదతీరిన యిడుంబన్ తిరిగి కావడినెత్తబోవ శివగిరి పర్వతము లేవలేదు. యిడుంబన్ విచారించి చూచి పర్వతముపై బాలుని చేరుకొని అతనితో "బాలుడా నీవు చిన్న వాడవు. నా బలము నీకు తెలియదు. పర్వతము నుండి దిగమని చెప్పెను". శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు నీ బలము నిరూపించుకొనమని తెల్పిరి.

వారిరువురు తీవ్రముగా యుద్ధము సలిపిరి యిడుంబన్ ఆ బాలుని సర్వశక్తిమయుడుగా గుర్తించి ప్రార్థింప స్వామి కరుణాపశుడై వరము కోరుకొనమన స్వామి దర్శనార్థము వచ్చు భక్తులు ముందుగా తనను చూడవలెననియు, స్వామి వారికి కావడి తెచ్చు భక్తుల కోర్కెలు నెరవేర్చ వలెననియూ కోరి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అనుగ్రహము బడసెను. కావున ఆడికృత్తిక రోజున కావడి సేవచేసి భక్తులందరు సఫలమనోరథులై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కృపకు పాత్రులగుదురు గాక!

కావడిలలో పాలకావడి, పంచామృతం కావడి, తేనె కావడి, నెయ్యి కావడి, కొబ్బరి జలముల కావడి, చాదనము కావడి, పన్నీరు కావడి, విభూది కావడి, పుష్ప కావడి, వాళ్ళు మొక్కుబడిని బట్టి అనేక రకముల కావడిలు తీయుదురు.

సంతానం లేనివారు, వివాహము కానివారు, ఆరోగ్యం బాగు లేని వారు మానసిక బాధలున్న వారు కావడి సేవచేసి సఫల మనోరథులై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కృపకు పాత్రులగుదురు గాక!

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకము, అర్చన, అలంకారము అన్నదానము అత్యంత ప్రీతిపాత్రమైనవి.

ఉభయదాతలకు ముఖ్య గమనిక

గణపతి హోమము, అలంకారము, అభిషేకము, అన్నదానము, అడ్వర్‌టైజ్‌మెంట్ ఉభయదాతలచే వారి వారి ఉభయము రోజున శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ప్రతిమకు ఏకవార క్షీరాభిషేకము, అర్చన జరిపించబడును. కనుక ఉభయదాతలుసకాలములో (ఉదయం 8గం. నుండి 10-30 గం.లోపుగా) విచ్చేసి శ్రీ స్వామివారి పూజ స్వహస్తములతో చేసుకొనవలసినదిగా ప్రార్థన.

ఆరోగ్య సూత్రాలు

పరిశుద్ధమైన భోజనమును, భోజనము జేసికొంచెము నడవడ మున్ను, స్నానపానముల యందు క్రమము తప్పక యుండుటయును, కాలము నందు జలమల విసర్జన మును, దినము నందు రెండుమార్లు భోజనమును, కాలము నందు నిదురయును, ఎడమ ప్రక్క శయ నించుటయు రోగమును బుట్టిం పవు.

అనారోగ్య పరిస్థితులు కలిగించు పదార్థములు

మితిదప్పిన భోజనమును, మనోదుఃఖమును, అధిక సంచార మును జలమల విరోధమును, భోజనము చేసి స్నానము చేయు టను, కాలము నందు నిద్రలేక పోవుటయును, క్రొత్తనీళ్లు త్రాగుట యును మంచి గాలి సోకుటయును అమితమగు స్త్రీ సంభోగము పొందు టయును రాత్రి పెరుగు త్రాగుట యును, లేత యెండ సోకుటయును, పాసిన కూరల భక్షించుటయును అపక్వ భక్షణము రోగమును పుట్టించునవి.

సొగసరి ఆంధ్ర బాలలకు గడసరి ప్రశ్న?

ఖర్జూరఫలములు గణికుండు కొని తెచ్చి నగపాలు మోహంబు సతికినిచ్చె నందు నాలవ పాలునలుగు తమ్మని కిచ్చె నష్టభాగం బిచ్చె నతని సతికి తగ తొమ్మిదో పాలు తనయునికి చ్చెను తన చేత నాల్గున్న తల్లికిచ్చె మొదట తెచ్చినవెన్ని మొహంబు సతికెన్ని బ్రాతకెన్ని వాని భార్యకెన్ని తనయునికెన్నిచ్చె తడయక తల్లికి నాలుగెట్టులాయెనయముతోడ గణిత మెరిగినట్టి ఆంధ్రబాలలారా మొత్తం ఎన్ని ఖర్జూరఫలములో తెలుపగ లరు.

సరియైన సమాధానం వ్రాసి పంపిన వారి పేర్లు వచ్చే సంచికలో ప్రచురించెదము.

దేవతలు:-- దేవతలు కన్న తండ్రి యును పోషించినవాడును విద్యజెప్పి నవాడును మంత్రముపదేశించినవా డును ఆపత్కాలమునందు రక్షించిన వాడును దారిద్ర్యమును పోగొట్టినవా డును భయమును పోగొట్టినవాడును వడుమునిచ్చినవాడును జ్ఞానమునుప దేశించినవాడును జ్యేష్ఠభ్రాతయును రాజు ఈశ్వర భక్తుడును వీరలు దేవునివలె నెంచబడుదురు.



దృష్టాంత వాక్యములు - 2

9. ఉపకారము మంచివానికి నొక మారు చేసి నట్టయిన పలు మారు ఫలమును బొందవచ్చును. చెడు వానికి నొకమారు దప్పినేని కొంచమైనను ఫలమును బొందరాదు. తాటి చెట్టు ఒకేదినము విత్తునాటి నీళ్లు బోసిన వానికి నెల్లప్పుడు ఫలము నిచ్చును. పోక చెట్టు ఒక దినము నందు నీళ్లుపోయని వానికి కొంచమైనను ఫలము నియ్యదు గదా

10. దానము యోగ్యుల యందు ప్రకాశించును, అయోగ్యుల యందు ప్రకాశించదు వాన చినుకులు ముత్యపు చిప్పలో బడెనేని ముత్యములుగా నగవడును, ఇసుకలో బడెనేని రూపమే యగువడదుగదా.

11. మానవంతుడు తన కెంత ప్రయాస వచ్చినను గొప్పపని గోరునుగాని చిన్నపని గోరదు. సింహము మెండాకలిచేత డస్సి యున్నను ఏనుగు మాంసమును కోరునే గాని పూరిమేయదు గదా.

12. మానహీనుడు చిన్నపని సంపాదించి నిండా సంతోషించును వానిచేత వాని ప్రయాస తీరదు. శునకము దుర్గంధమైన యెముకను సంపాదించి నిండా సంతోషించును నానిచేత దాని యాకలి తీరదు గదా.

13. భాగ్యవంతుడు తనయొద్దనున్న ధనమును పేదలకిచ్చి దరిద్రుడైనను కీర్తి హెచ్చి యుండును గాని తగ్గియుండదు, సానబెట్టిన మాణిక్యము యెత్తు తగ్గినను వెల హెచ్చియుండును గాని తగ్గియుండదు గదా.

14. దుష్టుడు। భాగ్యవంతుడైనను వానివద్ద జేరిన వానికి దుఃఖము వచ్చును గాని సుఖము రానేరదు, మాణిక్యమును బెట్టియున్న పాము వద్ద జేరిన వానికి ప్రాణాపదవచ్చును గాని మాణిక్యము రానేరదు గదా.

15. సంపద పొడుగుచుండగా మంచివాడు అణుకువగా నుండును దుష్టుడు మిట్టిపడును వృక్షము వలకాలము నందు అణిగియుండును ఏరు వర్షాకాలమున మిన్నంటి యుండును గదా.

16. ఘనమైన వాడు అల్పుని జేరగా వాని ఘనము చెడును అల్పుడు ఘనమైన వాని జేరగా ఘనము వచ్చును రాతికంబము తెప్ప జేరి నీళ్లమీద దేలును దారం పుష్పము జేరితల మీద నెక్కునుగదా.

❀ ❀ ❀

తొమ్మిది సంఖ్యలు గలవి

నవబ్రహ్మలు - మరీచి, భరద్వాజుడు, అంగీరనుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, దక్షుడు, వసిష్ఠుడు, వామదేవుడు, (నవరసములు) శృంగారరసము హాస్యరసము కరుణారసము రౌద్రరసము వీరరసము భయానరసము భీభత్సరము అద్భుతరసము శాంతరసము, నవరత్నములు - వజ్రం వైడూర్యం గోమేధికం పుష్యరాగం మరకతం మాణిక్యం నీలం ప్రవాళము ముత్యం.

నవధాన్యములు

వడ్లు, ఉలవలు, పెసలు, మినుములు, నువ్వులు, గోధుమలు, అనుములు కందుల, సెనగలు, నవనిధులు - మహాపద్మం పద్మం శంకం మకరం కశ్చవం ముకుందం కుందం నీలం వరం

పది సంఖ్యలు గలవి

మన్మధావస్థలు - కనులజూచుట మనసున గలుగుట సంకల్పించుట నిద్రబట్టకుండుట చిక్కిపోవుట అన్నిట వినుకుబుట్టుట సిగ్గువిడుచుట చిత్తభ్రమనొందుట మూర్ఛనొందుట మరణమునకు యత్నించుట

దశ దానములు

గోదానము, భూదానము, తిలదానము, హిరణ్యదానము, మృతదానము, వస్త్రదానము, ధాన్యదానము, గుడదాన్యము, రౌప్యదానము, లవణదానము.

పదనొకండు సంఖ్యలు గలవి

ఏకాదశరుద్రులు - ఉగ్రుధు సోముడు శరుదు మృగవ్యాధుడు రతింజాడు భిక్షకుడు యహిర్బుధ్నుడు పినాకి పాదుకేశ్వరుడు కాపాలికేయుడు భౌముడు భిషకుడు.

పండ్రెండు సంఖ్యలు గలవి

ద్వాదశాదిత్యులు - ఆర్యముడు మిత్రుడు వరుణుడు అర్కుడు భగుడ యింద్రుడు వివస్వంతుడు పూషుడు వర్జన్యుడు త్వష్టవిష్ణువు అజఘన్యుడు.

పదునాలుగు సంఖ్యలు గలవి

చతుర్దశ మనుములు - స్వాయంభువ మనువు స్వారోచిష మనువు ఉత్తమ మనువు తామన మనువు రైవతమనువు చాక్షుషమనువు, వైవస్వత మనువు సూర్య సావర్ణికమనువు దక్ష సావర్ణిక మనువు బ్రహ్మసావర్ణిక మనువు రుద్రసావర్ణిక మనువు ధర్మసావర్ణిక మనువు రౌచ్యమనువు భౌచ్యమనువు.

ఒకప్పుడు సుగుణమును విడువనివి

బంగారు పుటము బెట్టియు వన్నె మారదు, గంధపు చెక్క యరిగియు వాసన విడువదు, శంఖము భస్మమయ్యును తెలుపు మారదు. పాలు కాగి యిరిగియు రుచి విడువదు మాణిక్యము సానలో నలిగియు కాంతి విడువదు దాత యెంత లేడిమివచ్చియు దాతృత్వము విడువదు వీరుడు శత్రువులచే నరకబడియు పరాక్రమము విడువదు. మంచివాడెంత ప్రమాద మొందియు మర్యాద దప్పదు

ఒకప్పుడు దోషమును విడువనివి

వేపచెట్టుకు తేనెబోసి పెంచియు చేదుమానదు, పామునకు పాలుబోసియు విషము పోదు గాడిదె నెంత చక్క బెట్టియు జోడు కాలు మానదు, కుక్కతోక బద్దవేసి కట్టియు చక్కగాదు, గుడ్డి కంటికి కుంచెడు కాటుక బెట్టియు కనుపించదు, ఉల్లిగడ్డకు పన్నీరు బోసియు కంపు మానదు, మడ్డివాని కెంత జెప్పియు తెలివిరాదు

సమయమునందు నుపకరింపునవి

వయస్సున బుట్టిన పుత్రుడును కాలమునందు బెట్టిన పైరును ధాన్యము గల వాని యొద్ద నుంచిన ధనమును బాల్యము నందు నభ్యసించిన విద్యయు సత్పురుషుల సఖ్యమును మంచివానికి చేసిన యుపకారమును సమయము నందు నుపకరించును

సమయము నందు నుపకరింపనివి

ముదిమిని బుట్టిన పుత్రుడును, అకాలము నందు బెట్టిన పయిరును, పరుల గాని యొద్ద నుంచిన ధనమును, పుస్తకమందున్న విద్యయును, కపటము గలవాని సఖ్యమును, చెడువానికి చేసిన యుపకారమును, దేశాంతరము నందున్న పుత్రుని సంపదయును అప్పిచ్చిన యర్థమును సమయము నందు నుపకరించవు

ఒక దోషము చేత మరియొక దోషములు గలుగునవి

కామముచేత వ్రతనాశము, కోపముచేత [illegible]యమును, లోభముచేత దొంగతనమును, వంచనచేత నసత్యమును, శౌర్యముచేత భయమును లజ్జా[illegible]చేత నవివేకమును, దుష్టత్వముచేత శత్రుత్వమును, సాహసము చేత ప్రాణభయమును, గర్వముచేత [illegible]మును, [illegible]ని వలన [illegible], చెడు [illegible]చేత అపకీర్తియును [illegible] గలుగ నవును

ఓ ఆంధ్రబాల

— బెహరా ఉమామహేశ్వరరావు

తెలుగుబిడ్డల పరాక్రమమ్ములు
భరత మాతకు కంఠాభరణమ్ములు
గళము విప్పి వీరగీతికలు పాడరో
జాతి కీర్తిని చెప్పర ఓ ఆంధ్రబాల

శ్రీకాళహస్తీశ్వరుని ప్రాభవమ్ము
శ్రీశైల మల్లికార్జుని విభవమ్ము
ద్రాక్షార భీమేశ్వరుని వైభవమ్ము
త్రిలింగ దేశ మదియే ఓ ఆంధ్రబాల

కోస్తా ప్రాంతాలకు జోడు రాయల సీమ
వీటికి తెలంగాణ పరగణమ్ములు తోడు
నేటి తెలుగునేల ఆంధ్రప్రదేశమ్ము
పరికించి చూడవేర ఓ ఆంధ్రబాల

గోదావరి, కృష్ణా పవిత్ర జలమ్ములు
పరవళ్ళు త్రొక్కుచు ప్రవహించు నదులు
పాడి పంటల తుల తూగుచున్నదీ నేల
తెలుగుతల్లి అన్నపూర్ణర ఓ ఆంధ్రబాల

కుల మతమ్ముల భేదమే మరచి
మమత సమతలు పంచి చూడర
సఖ్యత పథమ్ము కంటె సౌఖ్యమే లేదుర
ఐకమత్యము మేలుగదర ఓ ఆంధ్రబాల //

ప్రింటర్ & పబ్లిషర్ వదాలి అంజం రాజా, సూర్యారావుపేట, విజయవాడ-2
ఎడిటర్ వదాలి అంజం రాజా

ఆంధ్రబాల

చిరంజీవులకు యువ ఉగాది కానుక



ఆంధ్రబాల

-పిల్లల సచిత్ర మాసపత్రిక

బాలానాం పఠనం బలం

సంపుటి : 1
సంచిక : 1

యువ ఉగాది
ఏప్రియల్ 1995

విడి ప్రతి : రూ.5/-
సంవత్సర చందా : రూ.60/-



ప్రియ పాఠకులకు,

ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు

యువ ఉగాది

శుభాకాంక్షలు

గౌరవ సంపాదక వర్గం

శ్యామ సుందర్

వాసవ్య

రసరాజు

ఆరతీ మూర్తి

లే అవుట్ ఆర్టిస్ట్ . ఎస్.వి.రమణ

లేజర్ టైప్ సెట్టింగ్


న్యూ ఇమేజ్ గ్రాఫిక్స్

ముఖచిత్ర రచన బాబు

సంపాదకుడు

వడాలి అంజంరాజు

కార్యాలయం : 29-13-30, కాళ్వేశ్వరరావురోడ్, సూర్యారావుపేట, విజయవాడ - 520 002.





తొలి మనవి

ప్రపంచం అతి వేగంగా మార్పు చెందుతున్నది. మనకు ముఖ్యంగా అన్ని రంగాలలో అనగా రాజకీయ, సాంఘిక, ఆర్థిక, విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలలో కొట్టవచ్చినట్లు కనిపించుచున్నది. మారుతున్న విలువలను దృష్టిలో ఉంచుకొని ప్రేమస్వరూపులైన తల్లి దండ్రులు తమ బిడ్డల బాగోగులకు మంచి మార్గాలను, అన్వేషించవలసిన సమయం ఆసన్నమైనది.

గత ముప్పది, నలుబది సంవత్సరముల పూర్వమునకు ఇప్పటికి, మానవతా విలువలలో, విద్యారంగంలో అనూహ్యమైన మార్పులు వచ్చాయి.

ఇదివరకటికి, ఇప్పటికీ పిల్లల మనస్తత్వానికి సంబంధించినంతవరకు అనేక విధముల అభివృద్ధి కనిపించుచున్నది. పిల్లలలో వ్యక్తిత్వం, స్వేచ్ఛా జీవనం పట్ల అభివృద్ధి కనిపించుచున్నది. కుటుంబ సంబంధాలకన్నా సామాజిక స్నేహ, ప్రేమ సంబంధాల పట్ల పిల్లలకు, ఆసక్తి పెరిగినట్లు కనిపించుచున్నది. ఇందుకు కారణము ఇదివరకటిలాగా సమిష్టి జీవన విధానం లేకపోవుట, ఉద్యోగ, వ్యాపార రీత్యా పెద్దలు పట్టణాలలో నివాస మేర్పరచుకొనుట. ఇత్యాది కారణాల వలన, పిల్లలు, పరిసర వాతావరణాన్ని బట్టి సామాజిక, స్నేహ వాతావరణానికి దోహదం చేస్తున్నారు. యువశక్తి ఉప్పెనలా ఎగిసి, గోదావరి వరదలా ప్రవహించిన వారు సాధించలేనిదేమిటి?

ఉప్పు సముద్రంపాలు అగునట్లుగాక, ఇట్టి తరుణంలో పిల్లల మనోభావాలను, దృష్టిని తల్లిదండ్రులు గమనించి, యువశక్తిని, వ్యక్తి వికాసం కొరకు సామాజిక అభివృద్ధి పథం వైపు మళ్ళించుటకు బృహత్తర బాధ్యత పెద్దలు తీసుకోవలయును.

ఈనాడు క్షుద్ర సాహిత్యం, అశ్లీలతో హత్యా, హింసాత్మక చర్యలు, ప్రధాన ప్రచార సాధనాలైన సినిమా, దూరదర్శనుల ద్వారా స్వేచ్ఛగా దోపిడీ విధానంవైపు ఆశక్తి కల్గించే రీతిగా ప్రదర్శించబడుచున్నవి.

అవే ఈ నాటి సమాజములో ఉండవలసిన లక్షణాలుగా నాటుకొనే రీతిగా విశృంఖలంగా కొనసాగుతున్న సత్యం.

ఇట్టి తరుణంలో ఆంధ్రబాల ద్వారా మావంతు కర్తవ్యంగా మాదంటూ ఒక బాణిలో బాల-బాలికలను, యువతీ యువకులను సత్యవంతులైన, శీలసంపన్నులైన దేశభక్తిగల, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటకు, మానవ విలువలు కాపాడుటకు పూర్వచనలు దోహదపడగలవని, పడాలని, అభిలాషతో, కుతూహలంతో చేయు ఈ కృషికి ప్రేమ స్వరూపులైన తల్లిదండ్రులు, పెద్దలు, హితులు, స్నేహితులు, సంఘ సేవకులు, రచయితలు, మాతో సహకరించవలసినదిగా మనవి.

భవదీయ
వడాలి అంజంరాజు

చిన్నారి సూర్యులు

బాల భానుని వెలుగులం
బాపూజీ చిరు నవ్వులం
భావి భారత పౌరులం
భావి భాగ్య విధాతలం   ॥ బాల ॥

మతము నెఱుగం, కులము నెఱుగం
వేష భాషల భేద మెఱుగం
కపట మెఱుగం, కుటిలమెఱుగం
మాయమర్మములసలె ఎఱుగం
ఎల్లరొకటను మాటమఱువం   ॥ బాల ॥

చదువు కోసమె బడికి వెడలాం
విద్దులెన్నో నేర్చుకుంటాం
పెద్దలను మేం గౌరవిస్తాం
హద్దుమీరక నడచుకుంటాం
బుద్ధిగా మేంమసలుకుంటాం   ॥ బాల ॥

భరతధాత్రికి, భరతజాతికి
భరత ఖ్యాతికి వారసులం
భరతావనికీర్తి చంద్రిక
ఎల్లెడల వ్యాపింపజేస్తాం
దిశదిశల మార్మోగిస్తాం   ॥ బాల ॥

-పిసుపాటి ఉమామహేశ్వరమ్
23-23-1/1, శివరావు వీధి
సత్యనారాయణపురం, విజయవాడ-11.

యమ్జీఆర్ బహుమతి



రామాపురంలో వున్న ముఖ్యమంత్రి, తమిళ సుప్రీం హీరో ఎం.జి.ఆర్. యింటికి స్టూడెంట్స్ ఎవరు వెళ్ళినా బ్రీఫ్‌కేసులోంచి ఒక రిస్ట్‌వాచీ తీసి ప్రెజెంట్ చేసేవాడు.

ఎంతమంది వచ్చినా 'రిస్ట్‌వాచీ' లే ప్రెజెంట్ చేసేవాడు. పర్సనల్ సెక్రటరీ 'రిస్ట్‌వాచీ'కి బదులుగా బుక్సు కొనివ్వచ్చు కదా అని సలహా ఇచ్చాడు.

అందుకు ఎం.జి.ఆర్. నవ్వుతూ "జీవితంలో మనిషికి ఏంవున్నా లేకపోయినా 'టైం విలువ' మాత్రం తెలిసి వుండాలి. ప్రతి నిముషం విలువ తెలుసుకో గలిగినపుడు చదువుతో సంబంధం లేకున్నా హాపీగా బ్రతగ్గలుగుతాడు. నా దృష్టిలో కష్టించి పని చేయడం, కాలం విలువ తెలుసుకొని కష్ట పడడం అన్నిటి కంటే విలువయింది. అందుకే ఈ 'రిస్ట్‌వాచీ'ల బహుమతి'' అన్నారు. ఎం.జి.ఆర్. విద్యార్థులందరితోనూ ఈమాటే చెప్పేవారు 'డోంట్ వేస్ట్ ఆఫ్ యువర్ వాల్యూడ్ టైమ్' అంటూ.

-యువ ఉగాది ఏప్రియల్ 95



ఆంధ్రబాల

సంపాదక మహాశయులకు -

ఆర్యా!

ఉగాది శుభాశీస్సులు

ఆంధ్రబాల పేరసచిత్ర మాస పత్రికను నడపాలనే మీ ప్రయత్నం సంతోషించదగింది. భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా సచ్ఛీలము, సౌహార్ద్రము, సౌమనస్యము అనే సుగంధ పరిమళాలను, తోటివారికి పంచగలిగిన శక్తియుక్తులు, అంకిత భావంతో మనగల పిల్లలను తయారుచేయడం, ఆ పథంలో వారిని నడిపించగల వ్యాసాలు, కథలు, తదితర అంశాలు ప్రచురించి జాతి సేవకు కంకణం కట్టుకోవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను. విశృంఖలత, అసభ్యకర స్వేచ్ఛ, హింస ప్రేరేపించే రచనలకు ఆంధ్రబాలలో తావునీయరని నా విశ్వాసం.


అభినందనలతో,

అశోక్‌నగర్,
హైదరాబాద్.

"భరత కళాప్రపూర్ణ" గౌ॥ నటరాజ రామకృష్ణ

యువ ఉగాది ఏప్రియల్ 95.

శుభాకాంక్షలతో......



పి. నాగేశ్వరరావు

శ్రేయోభిలాషి.

కొరితెచ్చుకొన్న విపత్తు

(శ్రీ మహా విష్ణువును ప్రార్థించి వరమడిగిన నక్క కథ)

అనగా అనగా ఓనక్క. అనగా అనగా ఓ అడవి. ఆ అడవిని ఏలే రాజు సింహం -

కానీ నక్కకు ఆ అడవి అంతకు రాజు కావాలని చిరకాలంవాంఛ! అయితే రాజ్యాన్ని పాలించే రాజు ఎంత గంభీరంగా, ఎంత ధైర్య సాహసములుకలదై వుండాలి!

చరిత్రలొ జంతుకథలు చూస్తే అడవి అంతకు రాజులుగా సింహిం తరవు వారసులు అనగా "సింహరాజులే"-

అడవి రాజ్యాన్ని పాలించేవాళ్ళు -

అడవిలో ఎన్నోవేల జంతువులూ రకరకాలైనవి వుంటున్నాయి. వాటిపైన తన అధికారం చెలాయించేందుకు తాను ఓ చిన్న సైజు నక్క మరి రాజ్యాన్ని పాలించడం ఎలా! అనే చికాకు ప్రశ్నలకు సమాధానం దొరకలేదు - నక్కకూ. అయినప్పటికీ పట్టుదల, కృషి, దీక్ష వుంటే పనులు చేయవచ్చు అని నక్క తెలుసుకొంది!

అందుకే శ్రీ మహావిష్ణువు గురించి ఘోరంగా తపస్సు చేయటం మొదలు పెట్టింది మన నక్క బావగారు. అందుకై తనకు ఏకాగ్రతగా వుండే అనువైన చోటు చూసుకొని ఓ మర్రిచెట్టుకింద కూర్చొంది!

రోజులు - వారాలు - నెలలూ దాటి పోయాయి!

నక్క తపస్సుకు లోకాలు తల్లడిల్లి పోయాయి!

అడవి అంతా నూతన తేజస్సుతో నిండిపోయింది. ఆ అడవిలోని అన్ని రకాల జంతువులకూ ఆశ్చర్యాన్ని కలగచేసిందా 'నూతన వెలుగు'.

ఆ మర్నాడులోగా, 'నక్క తపస్సు' ఫలించింది!

'శ్రీ మహావిష్ణువు' ప్రత్యక్షమై "నక్కబావా" అంటూ పలకరించాడు.

ఆ విధమైన ఆహ్లాదమైన పిలుపుకు నక్కబావ పరవశించిపోయి కళ్ళు తెరచి ఎదురుగుండా సకల ఆభరణాలతో నిల్చొనివున్న 'శ్రీ మహావిష్ణువు'ను కనులార తిలకించింది.

'శ్రీ మహావిష్ణువు' "నక్కబావా! ఏమి నీకోరిక ఎందుకు నాకై యింత ఘోరంగా తపస్సు చేశావు! నీకు కావలసినదేమిటో కోరుకో!" అన్నాడు.

అందుకై నక్క "మహాప్రభూ! ఈ అడవిలో గల జంతుజాలములు అన్నీ నశించేటట్లుగా వరము యివ్వవలసినదిగా కోరుతున్నాను"

ఓ క్షణం 'శ్రీ మహావిష్ణువు'ను నక్కబావ విచిత్ర కోరిక ఆశ్చర్యపరిచింది.

తదుపరి అలానే - అంటూ 'వరం' యిచ్చి అక్కడి నుంచి అంతర్ధానమై పోయాడు 'శ్రీమహావిష్ణువు'.

ఆ తదుపరి నక్కగారు 'తపస్సు' నుండి లేచి అడవి మార్గంగా బయలుదేరి రాజుగారి ఆస్థానానికి వస్తూ దారిలో గుట్టలు గుట్టలుగా పడివున్న రకరకాల జంతువుల మృతకళేబరాలను చూస్తూ ఆశ్చర్యపడి పోయింది! తీరా రాజుగారి కొలువు చేరుకొనేసరి!

అచ్చట "సింహరాజు" సింహాసనంపై చచ్చిపడి వుంటాడు. సింహాన్ని తన రెండు చేతులతో ఓలాగు లాగింది క్రిందకు. సింహంరాజుతోపాటు సింహాసనముకూడా క్రిందకు దొర్లింది. ఆ తదుపరి సింహాసనం ను క్రిందనుండి పైకి తీసికొచ్చి అచ్చట వేసుకొని దర్జాగా, ఠీవిగా, కాలుమీద కాలువేసుకొని తీరుబడిగా కూర్చొని చుట్టు ప్రక్కల ప్రాంతాలను చూచుకొంది! ఎక్కడా ఓ బ్రతికిజీవే కనబడలా! 'నక్క బావ'కు మెరుపులాంటిది, మెదడుకు స్ఫురించింది.

అప్పటికి తాను తెలిసికొంది. జంతువులు వగైరా పక్షులులేని అడవి రాజ్యానికి తాను ఓ మహారాజు!

వికటాట్టహాసం చేస్తూ - సింహాసనం నుండి దిగి అడవి అంతా 'పిచ్చికుక్కలా' తిరిగింది! అన్ని జంతువులపై అధికారాన్ని ప్రదర్శించవలసిన మహారాజుకు జంతువులే కరువైనాయి. ఆ అడవిలో నక్కబావకు మతిపోయి నట్టయ్యింది. అడవి అంతా తిరిగి తిరిగి చివరకు పిచ్చి ఎక్కింది నక్క - బావ. ఆహార పానీయాలు మానివేసి కృశించి, చిక్కి శల్యమైపోయి ప్రాణాలు విడిచింది!

తదుపరి 'శ్రీ మహావిష్ణు' ఆ అడవిపై ఓ చూపు చూశారు అంతే! తిరిగి అడవి అంతా జంతు జాలములతో నిండి కోలాహలంగా తయారైంది! నక్కబావ సిగ్గుపడ్డాడు.

తిరిగి "సింహంరాజు" అడవి రాజ్యానికి రాజైనాడు. అంచేత తారతమ్యాలు లేకుండా పదవులను కోరుకొనుట ప్రాణాలకే ముప్పు.

రచన : కీర్తిమూర్తి

సాహసబాల కథ

పులిని చంపిన కాళి

రచన : ఆర్. శైలజ

రాయవరం చిన్న పల్లెటూరు. చుట్టూ ఎటు చూసినా అడవి. రాయవరం బీద ఊరు కూడాను. ఆ ఊళ్ళో వాళ్ళల్లో చాలా మంది అడవికి వెళ్ళి కట్టెలు కొట్టుకుని ప్రక్కన ఆయిదారు కిలో మీటర్ల అవతల వుండే గ్రామాల్లో వాటిని అమ్మి, అలా సంపాదించిన సొమ్ముతో తినుబండారాలు అంటే బియ్యం, పప్పు, ఉప్పూ కొనుక్కుని సాయింత్రం దీపాలు పెట్టేలోపలే తిరిగి స్వంత వూరు చేరుకుంటూ వుంటారు.

రోజులు అలా జరుగుతునే వుండగా ఆ వూళ్ళో గేదెలు, ఆవులు, మేకలు మాయం అవడం మొదలయింది. గొడ్ల కొట్టాలు నెత్తురు మరకల్తో వుండడంతో ఏదో క్రూర జంతువు వాటిని ఎత్తుకుని పోయి చంపి తింటున్నదని గ్రామస్థులు నిర్ధారణకు వచ్చారు. వాళ్ళకు దగ్గర్లో పోలీసు స్టేషన్ గాని, అటవి శాఖ వారి కార్యాలయం గాని లేకపోవడంతో ఏం చేయాలో అర్థంకాని స్థితిలో పడ్డారు పాపం.

ఆ వూళ్ళో భీమారావు అనే ఒకాయన వున్నాడు. ఆయన మన దేశపు సైన్యంలో అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసి పించన్ తీసికొని కాలం గడుపుతున్నాడు. ఆయన భార్య, కాళి అనే పదేళ్ళ కుమార్తె వున్నారు. ఆయన అడపాదడపా పిట్టల్ని కొట్టడం మాత్రమే చేస్తుండేవాడు. ఆయనకు తుపాకీ లైసెన్స్ కూడా వుంది. వుత్త లైసెన్స్ మాత్రమే కాదు. తుపాకి గూడా వుంది.

పశువుల్ని ఎత్తు కెళ్ళుతున్నది ఒక పులి అని ఆయన ఆచూకి తెలుసుకున్నాడు. పులిని చంపడం ఎంత కష్టమో ఆయనకు తెలుసు. పులి చాలా దొంగ మృగం. చాటుగా మాటు వేసి దాన్ని ఎలా చంపాలో, అది కూడా అలా చాటుగా పొంచి వుండి ఎర మీదికి గాని, తన్ను చంపడానికి ప్రయత్నించే శత్రువు మీదకు గాని దూకి, పంజాతో చీల్చి, కోరల్తో గాయపరచి చంపి తింటుంది. గ్రామ ప్రజలు బాగా భయపడిపోయి కుటుంబాలతో సహా దూర గ్రామాలకు వెళ్ళి పోయారు. ఏవో ఒకటి రెండు కుటుంబాలు తప్ప.

భీమారావు దూర గ్రామం పోయి అక్కడి పోలీసు ఠాణాలో రాయవరం ఎలా నష్టపోతున్నది, ప్రజలు గ్రామం వదిలి పెట్టి పోతున్నది పోలీసుకు రిపోర్టు యిచ్చి వచ్చారు. మరి కొద్ది రోజుల్లోనే ఆ పులి అంతు చూస్తాం అని పోలీసు అధికారి హామీ యిచ్చారు. అప్పటికి రెండు మూడు రోజులు గడిచాయి. పులి దెబ్బ తింటూనే వుంది గ్రామం.

భీమారావుగారి అమ్మాయి అన్నది కదా వాళ్ళ డాడీతో "డాడీ! మీ దగ్గర తుపాకీ వుంది కదా? పులిని కాల్చి చంపితే మన వూళ్ళో వాళ్ళు హాయిగా వుంటారు కదా?"

"పులిని చంపడం చాలా కష్టమమ్మా! చాలా ప్రమాదంతో కూడిన పని" అని ఆ పాపతల్లి సముదాయించిది కూతురును.

"అయితే మనం గూడా వూరు వదిలి వెళదామా డాడీ?" అని అడిగింది కాళి. దాంతో భీమారావు ఆలోచనలో పడ్డాడు. తన కూతురు తనకంటే మంచిగా, గొప్పగా ఆలోచించింది. గ్రామాన్ని కాపాడడం కోసం తను ధైర్యంతో సాహసం చేయడం అవసరం అనిపించింది. ఇదివరలో తను పులులను వేటాడక పోయినప్పటికి తాను మంచి గురిగాడు. లక్ష్యాన్ని సూటిగా ఛేదించగలడు. సైన్యాధికారులు తన గురికి మెచ్చుకొని యిచ్చిన ఎన్నో బహుమతులు వున్నాయి. ఒక నిర్ణయానికి వచ్చాడు.

మరురోజు రాత్రి తన యింటి వాకిటి ముందు పశువులు రెంటిని ఘాటకు కట్టి వుంచాడు భీమారావు. ఎందువల్లనంటే తను అడవిలోకి వెళ్ళి చెట్టుమీద మంచెకట్టుకుని, చెట్టు క్రింద ఎరగా మేకనో, గేదెనో కట్టివేసి ఎంతో సేపు కాపలా కాయాలి. తన కోసం మాటు వేసారని పసి కట్టితే పులి ఆ ప్రక్కలకే రాదు. అలా అవసరమయితే కొన్ని రోజులు ఎదురు చూస్తుండాలి. గురి ఏ మాత్రం తేడా వచ్చినా దెబ్బ తిన్న పులి భయంకరమైన శత్రువుగా మారుతుంది. గ్రామంలో జంతువుల్నే కాదు మనుషుల్ని కూడ బ్రతక నీయదు. ఈ విషయాలన్నీ ఆయన పుస్తకాలు చదివి, షికారీల (అంటే వేటగాండ్రు) అనుభవాలు సేకరించి తెలుసుకున్న విషయాలు. ఆ రోజు ఉదయమే భీమారావు తుపాకీని శుభ్రంగా తుడిచి, దానిలో తూటాలు నింపాడు. తుపాకీని బాగా పరీక్ష చేసి మంచి స్థితి (కన్‌డిషన్) లో వుంచుకున్నాడు. ఆయన చేసే ప్రతిపనీ కాళీ చూస్తూనే వుంది. ఎలా చేస్తున్నరో జాగ్రత్తగా పరిశీలనగా తెలుసుకుంది.

చీకటి పడింది. పులి వల్ల భయంతో భీమారావుగారి వెంట ఆయన భార్య, కాళీ కూడ వున్నారు. రాత్రి పది అయింది. హటాత్తుగా వాకిటి ముందట చప్పుడయింది. పశువులు గింజాకుని తాడు తెంపుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. గోల గోలగా భయం భయంగా మోర ఎత్తి అరుస్తున్నాయి. భీమారావుగారు కళ్ళు యింత చేసుకుని పరిశీలనగా చీకటిలోకి చూశారు. రెండు కళ్ళు పచ్చగా చీకట్లో మెరుస్తున్నాయి. రెండు కళ్ళను గమనించి గురి చేసి పులి భ్రూమధ్యంలో (అంటే రెండు కళ్ళ మధ్య భాగంలో) కి తూటా తగిలేట్లు ప్రేల్చాడు. ఆ తూటా తగిలీ తగలక ముందే పులి ఒక్క దూకుదూకి భీమారావుగారి మీద పడింది. కాస్త వెనకే వున్న భీమారావు భార్య భయంతో మూర్ఛ పడిపోయింది. కాళి పాపం ధైర్యంగానే [illegible] పడి పోవడంతో తండ్రి మీకు పులి దూకడంతో ఏమి చెయ్యాలో అని ఒక్క క్షణం ఆలోచించింది. పడిపోయిన తండ్రి ప్రక్కనే వున్న తుపాకీ అందుకున్నది. ఆ మాత్రం చప్పిడికే పులి భీమారావు మీద నుండి తప్పుకుని కాళీ మీదకు పంజా విసురు తుండగానే, కాళి తుపాకీని ప్రేల్చింది. తుపాకీలో గుండు సరిగా పులి నోట్లో తగలడంతో, అంతకు ముందు భీమారావు ప్రేల్చిన గుండు నుదుట రెండు కళ్ళ మధ్య తగలడంతో, ఎగిరి వెనక్కి పడిపోయింది. పాపం కాళికి ఏం జరిగిందో తెలీదు. పులి తన మీద పడబోతున్నదనే భయంతో సొమ్మసిల్లి పడిపోయింది.

తుపాకీ చప్పుళ్ళకు పెద్ద పులి గాండ్రింపు విన్న. చుట్టు ప్రక్కల జనం కొంతమంది పరుగెత్తుకుని వచ్చారు. స్పృహ కోల్పోయిన భీమారావు కుటుంబాన్ని చూచి చల్లని నీళ్ళు వారి ముఖాలపై చిలకరించారు. అంతా సుఖంగా వుండడం, పులి చచ్చి పడి వుండడంతో గ్రామ ప్రజలు ఎంతో ఆనంద పడ్డారు.

మరు రోజు పోలీసులు వచ్చారు. వారి వెంట జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గూడ వచ్చారు. విషయం అంతా తెలుసు కున్నారు. కాళి లాంటి ధైర్యస్తురాలు, సమయస్ఫూర్తి గల పిల్లను కన్నందుకు భీమారావును అభినందించారు.

ఆ ఏడు జనవరి 26 రిపబ్లిక్‌నాడు జిల్లా కలెక్టర్ ధైర్యబాల "కాళి"ని అభినందిస్తూ బహుమతి ప్రదానం చేశారు. రాయవరం గ్రామస్తులంతా ఉషారుగా సంబరం చేసుకున్నారు. కాళీలా ధైర్యంగా వుండడం ఎంత మంచిది?

యువ ఉగాది

గత సంవత్సరానికి వీడ్కోలు. కొత్త సంవత్సరానికి స్వాగతం భారతదేశం అనేక మతాల కూడలి. ఈ దేశంలో చాలా మతాలు పుట్టి పెరిగాయి. మరియు ఇతర దేశాల నుండి కూడా మతాలు ఇక్కడకు వచ్చి స్థావరం ఏర్పరుచుకొన్నాయి. అందుచేతనే భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా చెప్పుకొంటున్నాము.

వివిధ మత భావనలు గల సద్గుణ సంపన్నులు, పెద్దలు తరచూ కలుసుకొని, చర్చించి పరస్పరావగాహన చేసుకోవటం వలన మత వ్యవస్థలతో సహనం సమన్వయం సాధ్యమైనది. విభిన్న మతముల మధ్య ఏ విధమైన సదవగాహన ఏర్పడినదో ఆ విధముగా జీవితములో విభిన్న రుచులు, కష్ట సుఖాలు, కలిమిలేముల మధ్య ఈ దేహానికి ఏ విధమైన సయోధ్యతో మనుగడ సాగించ గలుగుతున్నామో అదే విధముగా వివిధ మతముల మధ్య సదాభిప్రాయం. సాధ్యమగుచున్నది. అదేవిధంగా ఉగాది పండుగల ప్రాచుర్యం కూడ.

ఉగాది :

ఖగోళ గణిత శాస్త్రాన్ని అనుసరించి గుణించిన ఫలమే చైత్రమాస ఆరంభమే ఉగాది.

చంద్రుడు ఒక నక్షత్రం నుంచి మరొక నక్షత్రానికి చేసే సంచారాన్ని గుణించగా తెలుగు నెలలు ఏర్పడ్డాయి. చైత్రాది మాసాలు నక్షత్రాల పేరుతోనే వెలసినాయి.

ఉగాది దినం వర్తమాన సంవత్సరం లో తమ జీవితాన్ని నిర్ణయిస్తుందని, తెలుగు ప్రజల మనస్సులో నిండియున్న సత్యం. అందుకే కనీసం ఆ రోజైనా దైవచింతనతో అంటూ చాల హుషారుగా దైనందిన కార్యక్రమాలు నిర్వహించుకొంటారు.

ఉగాది రోజున పిల్లలు మొదలు వృద్ధుల వరకు అందరూ తెల్లవారు ఝామున లేచి తల అంటుకుని స్నానం చేసి, నూతన వస్త్రాలు ధరిస్తారు.

పెద్ద మనసు గల వారు వారి వారి విభవము కొలది బీదలకు అన్నదానం, వస్త్రదానం చేస్తారు.

మిగతా. 14 లో

పేజీ 13 నుండి

భోజనానికి ముందు మామిడి, వేప పువ్వు బెల్లం, చింతపండు మొదలగు విభిన్న రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ప్రసాదంగా స్వీకరించుట పవిత్రమైన ఆచారంగా భావించి అందరికీ పంచిపెడతారు.

ఉగాది పచ్చడి తీసుకొన్న తరువాతనే ఇతర పిండివంటలను భుజిస్తారు.

ఉగాదినాడు సాయంత్రం పవిత్రమైన స్థలంలో పురోహితులు, జ్యోతిష్కులు, పంచాంగశ్రవణం చేసి సంవత్సరంలో జరిగే ఫలితాలను వినిపిస్తారు. తమ భవిష్యత్తు తెలుసుకోవడానికి చాలమంది ప్రజలు అత్యంత కుతూహలంతో, ఉత్సాహంతో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొంటారు.

తెలుగు ప్రజలు ఉగాది ప్రత్యేక విశిష్టత గల పర్వదినంగా భావించుతారు. ఆ రోజున తమ, తమ జీవితాలలో ఆశాజనకమైన నూతనాధ్యాయం, ఆరంభమవుతుందని వారి విశ్వాసం. నమ్మకం. ఉగాది పర్వదినాన అందరికీ మా శుభాకాంక్షలు.


రచన :సి. శ్రీవిద్య (మున్ని)

అలవాట్లు





కథలు - గాథలు



ఈ బొమ్మలో కనపడుతున్న ఆట మెక్సికోలోని అజ్‌టెక్స్‌లో బాగా ప్రసిద్ధి పొందిన క్రీడ. దీనిని వారు 'పటోల్లీ' అని పిలుస్తారు. ఈ ఆటకు మనదేశం లోని లూడో ఆటకు చాలా దగ్గరి పోలికలు రూపంలో అయితే వున్నాయి. స్పెయిన్‌వారు మనదేశానికి ఎన్నో శతాబ్దాల క్రిందట వచ్చినప్పుడు ఈ ఆటపట్ల ఎంతో వ్యామోహ పడ్డారు ఆ వ్యామోహంతోనే వారు తిరిగా యూరప్ తరలి వెళ్ళేటప్పుడు ఈ ఆటను తమతోపాటు తీసుకు వెళ్ళి అందలం ఎక్కించారు. మన దేశంలో శతాబ్దాల క్రిందట ఎన్నెన్నో సంప్రదాయాలు, పద్ధతులు ఎల్లలు దాటి వెళ్ళి ఖండాతరాలలో పేర్లు మార్చుకొని విరాజిల్లుతున్నాయీనాడు.

- ఇకే



ఏనుగులకు ఎప్పుడైనా దంతాలపోటుగాని, కీళ్ళనొప్పులు గాని, ఇతర అనారోగ్యం ఏదయినా వచ్చినప్పుడు అవి చిరాకుతో, అసహనంతో పిచ్చిపిచ్చిగా గంతులేయడం ప్రారంభిస్తాయి ఆ సమయంలో ఆ మత్తేభం మిగిలిన వాటి నుండి విడిపోయి, ఒంటరిగానే అడవినంతటినీ కలచివేస్తూ పరుగులు పెడుతుంది. అలా అలా వెర్రిగా పరుగెడుతూ పల్లెటూళ్ళలోకి ప్రవేశించి కొంపగూడులను నాశనం చేస్తుంది. ఇంకా, తోచీ తోచక పంటపోలాలను కూడా ధ్వంసం చేస్తుంది. దానినే మదించిన ఏనుగు అని అంటారు. మదపుటేనుగు అంటే మంచి యవ్వనపు వయసు వచ్చిన ఏనుగు. ఈ రోజున మన దేశంలో ఏనుగుల సంఖ్య నానాటికీ తగ్గిపోతుండటం దురదృష్టకరం.

- ఇకే

అమ్మ

అమ్మ మాటలోన అనురాగమున్నది
అమ్మ [illegible]లోన హాయి కల[illegible]
అమ్మ [illegible] పుట్టును
అమ్మ మనసు వెన్న [illegible] ఆంధ్రబాల!

అమ్మ మనసులోని అచ్చమౌ ప్రేమయే
మల్లెపువ్వులోని తెల్లదనము!
అమ్మ అనగ ఎవరు? అవనికే దేవత!
అమ్మ మమత తీపి! ఆంధ్రబాల!

తల్లి మనసులోని చల్లని ప్రేమయే
చందమామలోని చల్లదనము !
తల్లికంటె గొప్ప ధరణిలో కనరాదు
అమ్మమాట వినుము ! ఆంధ్రబాల

- రసరాజు

గేయకథ

ముట్టె పొగరు బ్లాకీ నేర్చిన గుణపాఠం

రచన : సుందర్

ముట్టెపొగరు నల్లకుక్క
మూతి పగిలి ఏడ్చింది
దెబ్బకు దయ్యం పారింది
చక చక లెంపలు వేస్కుంది.
పిల్లల్లారా! బుడతల్లారా!
విన్నారా ఈ బుల్లి కథ!
ముట్టె పొగరు నల్లకుక్క
"బ్లాకీ" అని పేరుగలది
తేర తిండి తినీ తినీ
వూరపందిలా బలిసెను.
తోటి జాతి పనికిరాదు
"సింహంతో నైనా సవాల్"
నా దెబ్బకు తిరుగులేదు
నాముందెవ్వరునిలవరు!
భౌమన్న కుక్కనెల్ల
పికిపికి తరిమేది.
బ్లాకీ పేరంటే హడల్
కుక్క జాతి మొత్తానికి.
ఆలోచనలో పడ్డాయ్
ఆ వూళ్ళో కుక్కలన్ని.
బ్లాకీ పొగరడిచే
మార్గమెట్టులని వెదుకుచు.
ఎక్కడ విస్తరిపడ్డా
బ్లాకీ ఎగరేసుకు పోవును
ఏ కుండీ దగ్గరైన
బ్లాకీ వుంటే చాలును
జాతి కుక్కలన్నీ
పరుగో పరుగో పరుగు
తిండి లేక బక్క చిక్కి
కుక్కలన్ని ఏడుస్తుంటే
"బ్లాకీ" భౌ భౌ మంటూ
నవ్వుకుంటు తిరిగేది
ఒక్క ముద్ద అన్నం
ఒక్క ముక్క మాంసం
దక్కించుకోవాలనుకునె
కుక్క పెట్టాల్సిందే దణ్ణం
"బ్లాకీ" సిలొంగదీయ
సాష్టాంగం ఒకటే మార్గం.
చూచాడొక తిమ్మయ్య
కుక్కల పిరికితనాన్ని
పాపం! అని జాలి చెంది
దెబ్బ తీయ బ్లాకీని

యుక్తిగ ఎత్తును వేసె
కుక్కల చెవులను వేసె
తీరిగ్గా పడుకున్న ది బ్లాకీ
దగ్గర చేరిన కుక్కలు
బ్లాకీ గొప్ప దనాన్ని
ఈ రీతిగ పొగడినాయి.
బ్లాకీ నీ బలమెంత?
బ్లాకీ శక్తి ఎంత?
బ్లాకీ దెబ్బకు సింహం
మైళ్ళ కొలది పారిపోవు
కానీ తిమ్మయ్య యిప్పుడు
చాలెంజ్ అని బ్లాకీపై
తొడగొట్టిన వైనం
చెపితే తంటా నీతో
"ఏమేమి? తిమ్మయ్యకు
అంతదమ్ము ఎటువచ్చెను?
సింహంగూడా చూస్తేనను
అడవిలోన దాగుండును.
కీచుపళ్ళ తిమ్మయ్యకు
ఒళ్ళు అంత బలిసిందా?
బోడికోతి తిమ్మయ్య
నన్నా ఎగతాళి సేయు?
ఏమిటి? అంటున్నది తమ్ముడు?


ఏ విషయంలో అది పోటీ?
అప్పుడన్నవా కుక్కలు
పంతులయ్య మేడ మీది
తిమ్మయ్యతో సాటిగ నిలచి
పై నుంచి గుభాలు మంటూ
వీధిలోకి దూకాలి.
గోడ తగులరాదుకదా
గీసుక పోనైనా కూడదు.
చాలెంజ్ అని పంచెమేసి
తిమ్మయ్య పొగరును దించు.
శూరవీర బ్లాకీ
నీబలమెంతో చూపించుము.
"ఎక్కడుంది తిమ్మడు
దాని జిమ్మతీసి పారేస్తా
ఓడిస్తా! గట్టిగ ఝాడిస్తా
పందె మొద్దు గెలిచి దాని
కోరలు వూడగ పెరుకుత"
మండి పడి వేసెను చిందులు
పన్నాగం పారిందని
కుక్కలు సంతసమందెను
పంతులు మేడ వద్దకు
బ్లాకీ పరుగెత్తుట చూచి
కుక్కలు చంకలు కొట్టి

మిగతా... 46 లో,



అలనాటి మహారాజులు, చక్రవర్తులు ధరించే కవచాలను, శిరస్త్రాణాలను తయారు చేయడానికి అపరిమితమైన ఖర్చు అయ్యేది. అంతేకాదు, ఎంతో కాలం పట్టేది. ఎంతో శ్రమ వుండేది. చాలా మంది రాజులకు మూడు కవచాలు మాత్రమే ఉండటం ఒక సంప్రదాయంగా చాలాకాలం నడిచింది. ఆ మూడింటిలో బరువు తక్కువగా వుండి పటిష్టమైనది యుద్ధరంగంలోకి, బాగా మందంగా వుండేది క్రీడారంగానికి, లతలతో చెక్కి, శోభాయమానంగా, కనుమిరుమిట్లు గొల్పేది విందు వినోదాలకు వాడుకొనేవారు. రాజ వంశానికి చెందినవారు, రాజాస్థాన ఉద్యోగులకు ఒకటి లేదా రెండు మాత్రమే కవచాలు వుండేవి. చక్రవర్తుల కవచాలు బంగారు, వెండి లోహాల తాపడంతో వుండేవి. ఛార్లెస్ ఫిఫ్త్ చక్రవర్తిగారికి మాత్రం 28 కవచాలు వున్నట్లు చెబుతారు. ఖర్చుకు ఏ మాత్రం వెనకాడకుండా ఎప్పటికప్పుడు కొత్త తరహాలో కవచాలను తయారు చేయించుకోవడం ఆయనగారికి మహా సరదా! కష్టపడి సంపాదించిన సొమ్ము కాదు గదా!

- వికే



శుభాకాంక్షలతో......

గోపి లక్ష్మి
సాయి కట్ పీసెస్

చిల్లకల్లు

ప్రో. శ్రీమతి సరికొండ లక్ష్మి

ఉగాది బాలల పిక్నిక్



బొమ్మ చూసిన తరువాత మీకు ఏమి అనిపిస్తుందో రాసి పంపండి. బాగున్నవాటిని ప్రచురిస్తాం. పాస్ పోర్ట్ ఫొటోతో మీ పూర్తి చిరునామా రాస్తూ తిరుగుటపా ఖర్చు క్రింద రు.1/- పోస్టల్ స్టాంపు పంపండి.

- సంపాదకుడు

తల్లులకు చిట్కాలు

★ మీ పిల్లలెవరైనా చర్మ వ్యాధులతో బాధపడుతుంటే - మంట పుట్టకుండా- వూరికే గోక్కోని మరింత చికాకు పడకుండా వుండేందుకు -

"కిరణం - భాస్కరం" - శ్రీ స్వామి గణపతి సచ్చిదానంద పాడిన కాసెట్ వినిపించండి. ఆ వోపిక లేనివారు ఆ పాట ఒకసారి విని అదే బాణీలో పిల్లలకు వినిపించండి. దురదలు గిరదలు హుష్ కాకి.

★ పిల్లల మెదడు బాగా ఎదగక పోయినా, మందంగా, నాసిగా వున్నా "జుం జుం దత్తా" స్వామీజీ పాట వినిపించండి. పిల్లలెంత హుషారుగా మారిపోతారో చూడండి.

★ నిత్యజీవితంలో గృహిణులకు ఉపయోగించే కొన్ని చిట్కాలను విజయవాడ రైతు శిక్షణ కేంద్రం అధికారులు తెలిపారు. వానాకాలంలో అగ్గిపుల్లలు చెమ్మగిల్లి వెలగకుండా పోతాయని, కాగా ఆ అగ్గిపెట్టెలో వాలుగైదు బియ్యపు గింజలు వేస్తే దివ్యంగా వెలుగుతాయని సూచించారు. జాడీలోగాని, కుండలో గాని ఉప్పు ఉంచితే నీరు ఊరుతుందని, అయితే ఉప్పు పోసే ముందు ఒక బ్లాటింగ్ పేపరు ముక్క వేస్తే ఉప్పు పొడిగా ఉంటుందని చెప్పారు. బంగాళాదుంపకోసి ఒక ముక్కతో పాత్రలను రుద్దితే మచ్చలు పడవని, తళతళలాడుతాయని పేర్కొన్నారు. బూజుపట్టినట్లుగా గొడుగు పై భాగం తెల్లగా ఉంటే లిక్విడ్ అమ్మోనియా రెండు చుక్కలు గోరువెచ్చని నీటిలో వేసి బ్రష్‌తో లేదా పాత వస్త్రంతో రుద్దితే కొత్తగొడుగులా మెరుస్తుంది. తడిసిన జోళ్లు కొయ్య బారతాయి. కాగా రెండు బోట్లు గ్లిసరిన్, ఆముదం వేసి రుద్దితే ఎప్పటిలా మెత్తబడతాయి. పాలు స్టౌ మీద కాచేటప్పుడు గిన్నె మూతకు గ్లిసరిన్ రాస్తే పొంగి కిందపడవు, స్టౌ పాడవదని చెప్పారు. వర్షంలో తడిసిన వస్త్రాలకు వల్లమరకలవుతుంటాయి. ఓ చెంచాడు ఆముదం వేసిన వెచ్చని నీటిలో నానబెట్టి సబ్బుతో ఉతికితే ఆ మచ్చలు పోతాయి. వెండి సామగ్రి తళతళలాడాలంటే వెడల్పాటి గిన్నెలో నీరుపోసి కొంచెం వాషింగ్ సోడావేసి ఆ సామగ్రిని దానిలో పడేసి పొయ్యపైన మీద వేడెక్కనివ్వాలి. ముత్యాల నగలు

మెరుపు తగ్గితే ఊలుబట్ట ఆవనూనెలో అద్ది తుడిస్తే ధగధగలాడుతాయి. తవుడు నానిన నీళ్ళలో రంగు వస్త్రాలు తడిపితే దానిరంగు ఇంకొక దానికి అంటదు. శాలువలు, ఉన్నివస్త్రాలను న్యూస్ పేపర్లలో చుట్టబెడితే రంగు మారవు, దుమ్ము పట్టవు. కూరలు తరిగే కత్తులు, కత్తిపీటల మీద మరకలు పోవాలంటే బంగాళదుంప ముక్కను నాము సుద్దలో ముంచి రుద్ది, తర్వాత చన్నీళ్ళలో కడిగివేయాలని సూచించారు.

గద్యరూపంలో సంఖ్యాజ్ఞానం

1. ఒక్కడు దేవుడు
2. ఇద్దరు తల్లిదండ్రులు
3. మూడు లోకములు. స్వర్గ, భూతల, పాతాళాలు.
4 ఆవు పాదములు నాలుగు.
5. ఒకచేతికి వ్రేళ్ళు ఐయిదు.
6 రుచులు - తీపి పులుపు, చేదు, వగరు, కారం, ఉప్పు.
7 వారమునకు ఏడు దినములు.
8. దిశలు ఎనిమిది - తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, ఈశాన్యం, ఆగ్నేయం, నైఋతి, వాయువ్యం
9. ధాన్యములు - నవధాన్యములు - వడ్లు, పెసలు, మినుములు, పసుపు, జొన్నలు. గోధుమలు, కందులు, శెనగలు, ఉలవలు తొమ్మిది
10 హస్తములకు వ్రేళ్ళు రెండింటికి కలిపితే పది ఉంటాయి కదా?

ప్రపంచంలో అతి పెద్ద రాతి నాణెం
అయ్యబాబోయ్ ఎంత పెద్దదో






నేషనల్ ఎడ్యుకేషనల్ మైనారిటీస్ సొసైటీ శ్రీమతి ఎస్. హేమలత, బి.ఏ. గారి అధ్యక్షతన పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను 1984 నుండి నిర్వహిస్తున్న ఉత్తమ సంస్థ. ప్రకాశం జిల్లా కంభం కేంద్ర కార్యాలయంగా పెట్టుకుని గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో చాలా చురుకుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదీ సంస్థ. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, బావులు, గొట్టపు భావులు, చేతి పంపుల ద్వారా త్రాగేనీరు, వాడుక నీరు వనరులను కల్పించడం, 50కి పైగా అనియత విద్యా కేంద్రాల నిర్వహణం, పాడి పశువుల పంపిణీ తదితర ప్రజా సంక్షేమ పథకాల రచన, నిర్వహణ ఈ సంస్థ నిరంతర కృషి . ఒక గ్రామంలో చేతి పంపును ప్రజలు వినియోగించడాన్ని పై ఫొటోలో చూడవచ్చు.

ఆంధ్రభూమి

బాలుర సంక్షేమం

కృష్ణా, గుంటూరు జిల్లాలోని బాలుర సంక్షేమ బోర్డు ఛైర్మన్‌గా విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు



డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు హోదాలో రెండేళ్ళపాటు ఈయన ఈ పదవిలో కొనసాగుతారు. స్థానిక సీతారాంపురంలోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహం ద్వారా ఈ బోర్డు కార్యకలాపాలు కొనసాగుతాయని డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 16 ఏళ్ళలోపు బాలురు, 18 ఏళ్ళ లోపు బాలికలు ఈ వెల్ఫేర్ బోర్డు పరిధిలోకి వస్తారని తెలిపారు. దిక్కు మొక్కు లేని, బిక్షాటన చేసే, వ్యభిచార గృహాల్లో ఉంటున్న పిల్లలు, తమ పిల్లలను అదుపు చేయలేని అసమర్థులైన తల్లిదండ్రుల పిల్లలు బోర్డు జాబితాలోకి వస్తారని, అటువంటి వారిని. నిర్లక్ష్యం చేసిన బాలుర కేసులను పరిష్కరించడానికి జువనైల్ వెల్ఫేర్ బోర్డుకు అధికారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బాలుర సంక్షేమ గృహానికి పంపే పిల్లలకు కేవలం వసతి, తిండి సౌకర్యం కల్పించడమే కాకుండా, వారి చదువు జీవనోపాధికి ఉపయోగపడే పనుల్లో శిక్షణ ఇస్తూ వారి గుణగణాలను, నైతిక విలువలను పెంపొందించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దడమే బోర్డు ప్రధాన లక్ష్యమని తెలిపారు. న్యాయవాది వి.హజరత్తయ్య గుప్తా, వ్యాపారవేత్త జి.వి.ఎన్.ఆర్య, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి. రశ్మి తదితరులను బోర్డు సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

అడిగి తెలుసుకోవడానికి భయపడే వాడు, నేర్చుకోవడానికి సిగ్గు పడతాడు.

- పూర్వీకుడు

1. క్రీ శ. 1000 చోళరాజుల కాలం నాటి నాణెం రాగితో తయారయింది. బరువు 6 82 గ్రాములు మాత్రమే



2 [illegible] కాసుణి అయిన రాగి నాణెం. బరువు [illegible]



4 మొగలు పాదుషా జహాంగీర్ (క్రీ శ 1605) నాటి వెండి నాణెం తేలు గుర్తు వున్నది. బరువు 9 79 గ్రాములు



మైసూరు రాజు ఒడెయర్లు పాలించినప్పటి (క్రీ శ 1834) రాగి నాణెం బరువు 8 97 గ్రాములు



1995

JANUARY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

FEBRUARY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28				

MARCH

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

APRIL

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
30						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

MAY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

JUNE

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	

JULY

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
30	31					1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

AUGUST

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

SEPTEMBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

OCTOBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

NOVEMBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30		

DECEMBER

SUN	MON	TUE	WED	THU	FRI	SAT
31					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30



ఫోటో ఫీచర్

మా జంట ముందు
మీ రెంత? అవ్వెవ్వె



చెమ్మ చెక్క చారడేసి మొగ్గ
అట్లు బోయంగ ఆరగించంగ
ముత్యాల చెమ్మచెక్క ముగ్గు లేయంగా



పోతూ, పెంటి జంట
కుర్రో కుర్రు



ఈద్‌ముబారక్

మహా స్వాప్నికులు

– శ్రీవాసవ్య

ప్రతి ఘనకార్యం మొట్టమొదట ఎవరో ఒక మహనీయుడి ఆలోచనలలో పుట్టిన ఊహ మాత్రమే.

పడవను తయారుచేయడం గానీ, అచ్చు యంత్రాన్ని రూపొందించడం గాని, తొలి సారిగా విమానం గాలిలో ఎగరడం గాని, ఇవన్నీ మొట్టమొదట ఎవరో ఒకరి మనసులో కలిగిన భావాలు, ఊహా చిత్రాలు.

తొలి నాగరికతల కాలంలో కొత్త కొత్త విషయాలు, పనిముట్లు, ఇతర సౌకర్యాలకు వస్తువులు కనిపెట్టాలనే ఆలోచన గాని, ఆరాటం గాని లేదు తర్వాత తర్వాత ఈ ఆరాటం పెరిగింది, ఆలోచనలు కలిగాయి సుఖమయ జీవితాన్ని పొందాలని, పురోభివృద్ధిని సాధించాలని పట్టుదల పెరిగింది. ఈ పట్టుదలే మానవుడిని అన్వేషణలకు, పరిశోధనలకు పురిగొల్పింది, ప్రోత్సహించింది

భవిష్యత్తు మీద దృష్టి కల మహనీయులు ప్రతి కాలంలోనూ వున్నారు వారు ఎంతో ముందు చూపుతో ఆలోచించేవారు, నిర్ణయాలు చేసేవారు, ప్రయోజనకరమైన ఊహలు చూసేవారు 'వారిని స్వాప్నికులు' అని అనేవారు. మానవులు జీవితాన్ని, పరిసరాలను మరింత సుఖప్రదంగా మార్చుకోవాలన్న తహతహతో, దూర దృష్టితో కలలు కనేవారు. అవి పగటి కలలు కావు. వారు ఊహించిన స్వప్నాలు తర్వాత కాలంలో అనేకం నిజమయ్యాయి.

ప్రతి శతాబ్దంలోనూ మహాపురుషులు వున్నారు. తమ కాలంలో పరిస్థితులు ఎంత బాధాకరంగా నిరుత్సాహం కలిగించేవిగా వున్నా, వారు ఎంతో దృఢ విశ్వాసంతో, ఆశాభావంతో భవిష్యత్తు మీద కలలు కనేవారు ప్రజల మనసులలో ఆశలను చిగురింపచేసేవారు. మరింత సుఖమయ జీవితానికి, ప్రశాంతమైన పరిస్థితులకు దారి చూపేవారు ఆ మాదిరి స్వాప్నికులలో ముఖ్యమైన వారిని క్లుప్తంగా పరిచయం చేసుకుందాం

భూలోక స్వర్గం 'ఉటోపియా'

అతిహీనమైన పరిస్థితులలో బ్రతుకుతూ, అత్యంత సుందరమైన ప్రపంచాన్ని గురించి కలలు కంటూ వుండే వారి ఆలోచనలను, భావాలను 'ఉటోపియన్' భావాలని అంటుంటారు.

ఇంగ్లండులో సర్ థామస్ మోర్ అనే రచయిత 1516లో 'ఉటోపియా' అనే పుస్తకాన్ని రాసాడు. 'ఉటోపియా' అనేది అతడు తనలో తాను ఊహించిన సుందర ప్రపంచం. ఏ కష్టమూ, ఏ లోపమూ లేని లోకం అది హాయిగా, ప్రశాంతంగా, ఏ సమస్యలు లేని ప్రపంచం అది 'ఉటోపియన్' భావాలు అనే మాట ఈ ఊహా ప్రపంచాన్ని ఉద్దేశించి వచ్చినవే.

సుదూర భవిష్యత్తులో ఎప్పుడో ఒకప్పుడు అటువంటి మంచి సమాజం ఏర్పడుతుందన్న ఆశతో థామస్ మోర్ ఆ ఊహా స్వర్గాన్ని తన గ్రంథంలో వివరిస్తూ రాసాడు. 480 సంవత్సరాలనాడు అతడు ఊహించి కలలుగన్న దానిలో చాలా వరకు నిజమయిందీనాడు. అయితే, అతడు చెప్పిన పద్ధతిలోనే కాకపోవచ్చు. తత్వ వేత్తలు, మత ప్రవక్తలు కలలు కన్న ఇతర 'ఉటోపియాలు' మాత్రం కొన్ని సందర్భాలలో కలలుగానే మిగిలిపోయాయి.

ఏ నాటికి ఆనాడు ఇంతకంటే మంచి ప్రపంచాన్ని, జీవితాన్ని రూపొందించు కోవాలని భావించి కలలు, ఊహలు చేయక పోతే మనిషి కూడా మరో జంతువే అవుతాడు. మనకు ఊహ లేకపోయినా, ఆలోచన లేకపోయినా పురోభివృద్ధి వుండదు, ప్రగతి వుండదు. ఎప్పటికప్పుడు కొత్తకొత్త ప్రదేశాలు, వస్తువులు, విషయాలు కనిపెట్టడం, నాగరికత పెరగడానికి ఎంతో అవకాశం కల్పిస్తుంది. అయితే, మనలో మనం ఒకరిపట్ల ఒకరం ఏ విధంగా ప్రవర్తిస్తున్నదీ కూడా నాగరికతకు ఎంతో ముఖ్యం.

యుద్ధాన్ని నివారించి, శాంతిని స్థాపించి మానవ జాతుల మధ్య స్నేహాన్ని పెంచడానికి, అందుకుగాను ఉత్కృష్టమ రాజకీయ వ్యవస్థను రూపొందించాలని ఎన్నో దేశాలలో, ఎన్నో కాలాలలో ఎందరెందరో ఆలోచనాపరులు, మేధావులు ప్రయత్నించారు. తమ తమ భావాలను, ఊహలను, పథకాలను పుస్తకరూపంలో రాసారు. ఉపన్యాసాలలో వెల్లడించారు.

శతాబ్దాల నుండి సైంటిస్టులు కనిపెట్టిన అనేక యంత్రాలతో, పరికరాలతో మనం సుఖమయ జీవితాన్ని అనుభవిస్తున్నాం. నాగరికతకు ప్రశాంత జీవనానికి ఇవే ముఖ్యం కావు. దేశాల నడుమ యుద్ధాలు, కలహాలు లేని రోజునే మానవజాతి ఆనందంగా జీవితాలను సాగిస్తుంది. ఇందు కోసమే అత్యుత్తమ రాజకీయ వ్యవస్థ అవసరం. ఈ వ్యవస్థ కోసం 600 ఏళ్ళ క్రితం నుండే కొందరు ఆలోచనాపరులు

పథకాలను వేసారు. వాటిలో కొన్ని విషయాలు ఈనాటికీ ఆధునికంగా కనిపిస్తాయి. ఏనాడో, ఆ మాదిరి పథకాలు వెలువడినాయంటే మనకు ఆశ్చర్యంగా కూడా వుంటుంది. వాటిలో కొన్నింటిని వరుసగా పరిశీలిద్దాం.

శాంతి తోరణం

పియరీడు బోయిస్ : రెండు వందల సంవత్సరాలు హోరాహోరీగా, క్షణం తీరిక లేకుండా 'పవిత్ర యుద్ధాలు' పేరుతో యూరప్ ఖండంలోని ప్రజలు విసుగెత్తి పోయిన కాలంలో పియరీడు బోయిస్ అనే మహానుభావుడు 'ఇంత దరిద్రపు యుద్ధాలను [illegible] మానుకోవలసిన అవసరం వుంది' అని భావించాడు. బాగా తీవ్రంగా ఆలోచించి 'యూరప్ శాంతి' పేరుతో ఒక పథకాన్ని రాసాడు. ఆ పథకంలో 'వివిధ జాతుల మండలి' (COUNCIL OF NATIVES) అనేది ఒకటి ఏర్పాటు కావడం అత్యవసరమని చెప్పాడు. యుద్ధం ప్రారంభించడానికి ముందు శాంతి కావాలా? యుద్ధం కావాలా? అనే విషయాన్ని ప్రజల ఓటింగ్ ద్వారా తేల్చాలని కూడా తన పథకంలో సూచించాడు. దేశాల పరస్పర వివాదాలలో మధ్యవర్తిత్వానికిగాను ఒక అంతర్జాతీయ న్యాయస్థానం అవసరమని కూడా తేల్చి చెప్పాడు. మధ్యయుగంలో యూరప్ దేశాల మధ్య వచ్చే తగాదాలకు మధ్యవర్తిగా లేక న్యాయమూర్తిగా పోప్ వుండేవాడు. కాని, అంతకంటే ఎంపిక పద్ధతిలో న్యాయమూర్తుల మండలి ఒక దానిని అంతర్జాతీయంగా నియమించడం మంచిదని బోయిస్ భావించాడు. ఈ పథకం ఈ రోజున ఎంత గొప్పగా అమలవుతున్నదీ మనకు తెలుసు. ఐక్యరాజ్యసమితి ఏర్పాటు, అంతర్జాతీయ న్యాయస్థానం అన్నీ వున్నాయినాడు. ఎందుకూ పనికిరాని యుద్ధాలను మానివేయడం వలన పొదుపు అయ్యే ధనాన్ని అన్ని దేశాలలో మరిన్ని పాఠశాలలో, కళాశాలలో స్థాపించడానికి ఖర్చు పెట్టాలని కూడా బోయిస్ సూచించాడు. ఈ రోజున అణ్వాయుధాల తయారీని, నిల్వలను మానివేసి, దేశంలో అక్షరాస్యతను, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పెంచాలన్నది ప్రపంచ దేశాలలో వినపడుతున్న ఆశయ నినాదం

(వచ్చే సంచికలో భావ స్వాతంత్ర్యాన్ని గురించి ఎం‌తో గొప్పగా రాసిన డాంటే అలిఘిరీ గూర్చి తెలుసుకుందాం

ఇంటిని మించిన పాఠశాల లేదు.
తల్లితండ్రులను మించిన గురువులు లేరు.

- మహాత్మా గాంధీ

యువ ఉగాది సందర్భంగా "ఆంధ్రబాల" పాఠకులకు

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు



మరియు లాంబ్

డీలర్లు

, రజని, రెసి లెన్స్‌లకు

అధీకృత డీలర్లు

అన్ని రకముల పవర్ గ్లాసులు,

ఫ్రేములు సరసమైన ధరలకు

లభించు

మా, మీ

సాకో ఆప్టికల్స్

విజయాటాకీస్ సమీపంలో, ఏలూరు రోడ్

విజయవాడ - 2, ఫోన్ : 431859

ప్రొ।। ఎ.ఎస్. బాలాజి

తెలుగులో ఒకటే వాక్యం

'రా' అని మనం పిలుస్తామే. ఇలా పిలవడం అనేక భాషల్లో అనేక రకాలుగా అంటారు కద!

మన తెలుగులో ఒకే వాక్యంలో ఆరు భాషల్లో 'రా' అని పిలవడం ఎలా వుంటుందో చూపించవచ్చు.

"ఎ ఆవ్ రా బా వా?" అని ఈ వాక్యం అర్థం చూడండి.

'ఎ' మరాటీ భాషలో 'రా' అని అర్థం.

'ఆవ్' అంటే హిందీలో, ఉర్దూలో 'రా' అని పిలవడన్నమాట.

'రా' మన తెలుగులో రమ్మని కదా?

'బా' అంటే కన్నడంలో 'రా' అని పిలవడం.

'వా' అంటే అరవంలో 'రా' అనడమే.

ఇదండీ గమ్మత్తు

- జి. ఉదయ నాగశేష

ఆంధ్రభూమి

కుంగ్-ఫూలో ప్రత్యూష ప్రతిభ



ముద్దొచ్చే ప్రాయంలోనే ముచ్చటైన ప్రతిభతో 'కుంగ్-ఫూ' విద్యలో ముందంజ వేస్తోంది కరీంనగర్‌లోని బోయవాడకు చెందిన చిన్నారి ప్రత్యూష. నిండా రెండేళ్లయినా నిండని ఈ బుజ్జాయి షావోలిన్ కుంగ్-ఫూలో తాను ప్రదర్శించే పలు అంశాలతో అందరినీ ఆకట్టుకొంటోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పెరేడ్ గ్రౌండ్స్‌లో గత ఆగస్ట్ 15న జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో కుంగ్-ఫూలోని స్ట్రెచ్, అప్పర్ బ్లాక్, మంకీ, ఈగిల్, టైగర్ పంచ్, స్టాన్స్‌లా తదితర అంశాలలో ఆ పాప చూపిన ప్రతిభ వారందరి మన్ననలను అందుకొంది. ఏడో తరగతి విద్యార్థి అయిన అన్న పవన్‌ను అనుకరించి తానూ ఈ రంగంలో ఆసక్తి పెంచుకొందని, పాప అభిరుచిని గమనించి స్థానిక షావోలిన్ కుంగ్-ఫూ శిక్షణ సంస్థలో ప్రత్యూషను చేర్పించామని ఆమె తల్లిదండ్రులు వివరించారు. త్వరలో 'యెల్లో బెల్ట్' అందుకోనున్న ఈ పాప కుంగ్-ఫూలో మరింత ముందంజ వేయగలిగితే ముదావహం.

అమ్మ

రచన: పి. శ్రీలత (ప్రో)

'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి".

ఈ విశాల విశ్వమున్నందు అనంతకోటి జీవరాసులలో మానవ జన్మ మహోన్నత మైనది. అందునా మానవత్వములో వున్న త్యాగ గుణమునకు మించిన అమృతత్వము, అమరత్వము మరొకటి లేదు.

మాతృత్వమునందున్న మధురభావము, నవ్యభావము, దివ్యభావము, పవిత్ర భావము, మరి ఎందునా మనకు కానరాదు.

మిగిలిన జీవరాసులన్ని తమయందున్న ఆత్మతత్వాన్ని గుర్తించలేవు. ఒక్క మానవుడు మాత్రం అట్టి సత్యాన్ని గుర్తించటానికి తగిన శక్తివంతుడై వున్నాడు. కనుకనే "జంతునాం-నరజన్మ దుర్లభం" మానవజన్మ చాలా దుర్లభమైనదని వేదములు ప్రభోధిస్తున్నవి.

ప్రపంచములో ఎక్కడాలేని అను బంధం, ఆప్యాయత, గౌరవం "అమ్మ" అన్న పదానికి మన భారతీయ సంస్కృతిలో నిండి నిమిడీకృతమైన మధురాతి మధురమైన అనుభూతి. అమృతమయం అమ్మ హృదయం. అపార కరుణా సముద్రం. దయానిలయం.

భూ దేవి అంత ఓర్పు, సాగరమంత సహనంతో తమ బిడ్డలను, ఎనలేని ఆదరణతో తీర్చిదిద్దుటలో మాతృమూర్తికి మించిన దైవం మరొకటి లేదు. మన పెద్దలు చెప్పిన ఆణిముత్యం లాంటి ఉదాహరణ.

"ధరణికి గిరి భారమా! గిరికి తరువు భారమా! తరువుకు కాయ భారమా! కనిపెంచే తల్లికి పిల్ల భారమా!

ఎండ అనక, వాన అనక, రేయనక, పగలనక, గనిలో, వనిలో, కార్ఖానాలలో పనిచేయుచు అక్కలు, చెల్లెళ్ళు మనుగడ సాగించుటకు వ్యవసాయ పని కూలినాలి చేయుటకు వెళ్ళు తల్లులు తమ బిడ్డను వడికి కట్టుకొని మరియు తట్టలలో పెట్టుకొని తలపై నిడుకొని పొట్టకూటికై సుదూర ప్రాంతాలకు నడచి వెళ్ళి అక్కడ తమ బిడ్డలను కటిక నేలపై పరుండబెట్టి, చెట్టుకు కట్టిన గుడ్డ ఊయలలో పరుండబెట్టి తమ బిడ్డలను చూచుకొంటూ రోజంతా రెక్కలు ముక్కలు చేసుకొని అలసి సొలసి ఎంతో భారంగా తిరుగు ప్రయాణం...

తమ బిడ్డలను అక్కున చేర్చుకొని ముద్దాడి, వడికి కట్టుకొని గూటికి చేరి వంట వార్చు చేసుకొని ఉన్న కలో గంజో తమ బిడ్డలకు పెట్టి చాలీ చాలని, మిగిలిన గంజి పదార్థాలను వారు తిని తృప్తిగా కడుపారా నీరు త్రాగి అలసిన తమ శరీరాన్ని నిద్రకు ఉపక్ర మిస్తారు.

అలాగే మధ్య తరగతి తల్లులు తెల్లవారు ఝూమున కోడికూతకు [illegible] గృహ కృత్యములలో [illegible] కనువు ఊడ్చుకొనటానికి ఉపక్రమించు సమయం లో మేల్కొంటున్న అలికిడికి చేసిన చప్పుళ్ళకు వడికి కట్టుకునే వీపున పడుకో బెట్టుకొనే బిడ్డల ఏడ్పును ఓదార్చుతూ పాటలతో లాలి పాటలతో పని సాగించుతూ వాకిలిలో కళ్ళాపు జల్లి ముంగిట ముగ్గులతో అలరించి మజ్జిగ చల్లకవ్వముతో చిలకరించి పాలు పితుకుతూ ఎంతో ఆనందంతో దిన చర్య ప్రారంభించు తల్లులను మనమెందరినో గ్రామసీమలలో చూస్తూ వుంటాము. వారే భారతీయ మహిళలు, గృహిణులు.

పశుపక్ష్యాదులు సయితం వారి వారి బిడ్డల ఎడల ఎనలేని దయ, ప్రేమ చూపుట మనము నిత్యము చూచుచున్న ప్రకృతి సిద్ధమైన సత్యం.

ఉదాహరణ: ఆవుదూడ సయితం తన తల్లి కనిపించకపోతే అంబా అని అరుస్తూ తల్లి కోసం తల్ల డిల్లుతుంది. వెంటనే తల్లి వచ్చి తన బిడ్డను అక్కున చేర్చుకొని బిడ్డ ఒడలల్లా నాలుకతో నిమురుతూ తన అప్యాయతను, అనురాగాన్ని వలక పోస్తున్నది.

చెట్లపై నివసించు పక్షులు సయితం తమ బిడ్డలకు మేత తెచ్చుటకు ఆకాశ మార్గంలో ఎగిరి పయనమై పోతూ ఒక్కసారి బిడ్డలను తనివి తీరా చూచుకొని తను ధ్యాసంతా బిడ్డలపై ఉంచి తప్పని స్థితిలో బాధగా మేతకై తమ రెక్కలతో రివ్వున ఎగిరిపోయి ఆహారాన్ని తీసుకొని వచ్చి ఆ మేతను బిడ్డల నోటికి అందించుతూ ఎంతో ఆనందాన్ని పొందుతాయి.



కోతి సయితం తమ బిడ్డలను తన ఒడికి హత్తుకొని గట్టిగా కౌగలించుకొని చెట్లపై గెంతుకుంటూ ఆహారాన్ని సమకూర్చుకొని బిడ్డలకు కడుపారా అవే తినిపించును. కోతులు సయితం సహజీవనం గడుపుతూ గుంపులు గుంపులుగా, జట్లు జట్లుగా ఒక ప్రాంతంనుండి వేరొక ప్రాంతంకు జీవనోపాధికి వెళ్ళుట మనకందరికి తెలిసినదే.

కోడి ఎక్కడో ఆకాస మార్గంలో విహరించు గ్రద్దవాటుకు పడకుండా తమ బిడ్డలను ఎంతో జాగ్రత్తగా తమ రెక్కల మాటున దాచుకుంటూ ఆహార అన్వేషణ చేసుకుంటూ పిల్లలను కాపాడుకొంటాయి.

మానవత్వములేని, తనయుడుడొకడు తల్లిపై అకారణంగా ఏదో నెంపం కల్పించు కొని కొట్టి నానా దుర్భాషలు ఆడి కోపంతో ఒళ్ళు తెలియని స్థితిలో వెళ్ళుచుండగా కాలికి ఏదో బలమైన దెబ్బ తగిలిన బాధతో "అమ్మా, అమ్మా" అని నేలపై ఒరిగి బాధపడుచు విలపిస్తున్నాడట. అప్పుడు ఆ పరమపావని, దయామయి, సద్గుణరాశి, తన బిడ్డ తనను పెట్టిన బాధను మరచి దయా గుణంతో కరుణతో వెంటనే వెళ్ళి బిడ్డను వడిలోకి తీసుకొని నాయనా! దెబ్బ తగిలినదా? అంటూ బాధపడుతూ బిడ్డను ఓదార్చినదట చూడండి! ఆంధ్ర బాలలారా! తల్లియొక్క ప్రేమమయమైన దయా హృదయమైన హృదయాన్ని.

నవమాసములు మోసి కని పెంచి ఎంతో లాలనగా పోషించిన తల్లికి మనమెంత సేవ చేసినప్పటికి ఆమె ఋణం తీర్చుకొన లేనిది. తీరనిది. కాన చిన్నారి చెల్లాయిలు, తమ్ముళ్ళు బాల బాలికలారా! విద్యార్థి, విద్యార్థినులారా!, యువకులారా! తల్లిదండ్రులను ప్రేమించిండి, తల్లి ప్రేమకు పాత్రులు కండి మంచిని పెంచి పెరిగి పెద్దవారై భారతమాతకు ముద్దు బిడ్డలుగా ఎదిగి జాతికి పురోభివృద్ధికి దేశ సౌభాగ్యానికి మానవ కళ్యాణికి కృషి చేసి పుడమి తల్లిని ధాత్రిలో మించినది లేనదని చాటి చెప్పండి. ప్రతిని పూనండి.

తల్లికి మించిన దైవం లేదు.

"ఆంధ్రాబాల" యువ ఉగాది

ప్రథమ సంచిక విడుదల

సందర్భంగా

హృదయ పూర్వక




శుభాకాంక్షలు



ఎం.వి. రామారావు

బి.ఏ., బి.ఎల్., డి.పి.యం.

న్యాయవాది



స్టాండింగ్ కౌన్సిల్, వి.జి.టి., ఉడా.

ఇంటి నంబరు : 38-4-4, ఆశ్రమం ప్రక్కన,

మాంటిసోరి కళాశాల సమీపాన,

పున్నమ్మతోట, విజయవాడ - 520 010.

ఫోన్ : 481669


అనాధలంతా - అభాగ్యులంతా

చిన్నారుల చిరునవ్వులతో పసివాళ్ళ కేరింతలతో పునీత మవుతున్న ధరిత్రి (భూమి) మనది. దురదృష్టవశాత్తు కోటాను కోట్ల పిల్లలు ఈనాడు తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు, ప్రభుత్వం వారి ఆలనా పాలనకు నోచుకోక అభాగ్యులుగా అనాధలుగా అలమటిస్తున్నారు.

యుక్తాయుక్త విచక్షణ, నీతి నియమాలు దయాధర్మ దాక్షిణ్యాలు, ప్రేమానురాగాలకు చోటు లేని, కరుడు కట్టిన, బండరాయి లాగా, హృదయం లేని నవ నాగరికతను నిర్మించు కుంటున్నాము. ఎంతో విజ్ఞానాభివృద్ధి పొందామని చెప్పుకొంటూ, హృదయ విదారకమైన, నీతి బాహ్యమైన, నవనాగరికత పేరుతో మానవత్వం లేని, దానవ సమాజం వైపు పయనిస్తున్నాము.

అనాదిగా మన సంస్కృతి పవిత్రమైనది. ఉత్తమమైనది మరియు నైతిక ధార్మిక, అధ్యాత్మిక సత్యరూపముగల భారతీయ సంస్కృతి మనది. నేడు కోటాను కోట్ల పిల్లలు, తమ తల్లిదండ్రులెవరో తెలియక తల్లి లేని పిల్లలు కొందరు, తండ్రి లేని బాలలు మరికొందరు ఆలనా, పాలనా లేక కొట్టు మిట్టాడుతూ కలుషితమైన, వాతావరణంలో ఫుట్‌పాత్‌ల పైన, మురుగి కాల్వల కట్టల పైన రైల్వే స్టేషన్స్‌లలో, దీనాతి దీనంగా, అభాగ్యులుగా తిరుగాడుతూ, తినడానికి తిండిలేక తాగడానికి గంజి కరువై పారవేసిన ఎంగిలి విస్తళ్ళ కొరకు సందులలో, గొందులలో కుక్కలవలె, పందులవలె కొట్లాడుకొంటూ అభాగ్యులుగా, అనాధలుగా, అనారోగ్యానికి గురి అయి చివరకు మృత్యువాత పడుచున్నట్లు మనకందరికు వార్తాపత్రికల ద్వారా తెలిసిన నగ్న సత్యం.

స్వార్థమే వీటన్నిటికి కారణము మరియు దేశంలోని కోటానుకోట్లు సంపద అంతా కొంతమంది చేతులలో కేంద్రీకృత మైనది.

ప్రపంచములో ఎక్కడాలేని సమష్టి కుటుంబ జీవనం, సంసారజీవనం, భార్యా భర్తల అనురాగ దాంపత్య జీవనం, వారి అన్యోన్యత అవ్యాజమైన ప్రేమా అనురాగాలలో పిల్లలను కనిపెంచుట వారి నైతిక బాధ్యత. మానసిక ఆనందం ఉల్లాసం,

తల్లిదండ్రుల అవ్యాజమైన కరుణా, దయ, ప్రేమ, వర్ణనాతీతం. వారి అనురాగం ఎంత మధురమైనదంటే (పాలు, మీగడ, పంచదార కన్నా మధురమైనది) మృదువైనది, అమృత తుల్యమైనది, ఇదే మన సంసారపు జీవన విధానపు విలువ. ఇంతటి విశిష్టమైన, సలక్షణము మన భారతీయులలో నిండి నిమిడీకృతమై ఉన్నది.

నేటి పరిస్థితి దాని భిన్నముగా ఉన్నట్లు బోధపడుచున్నది. దీనికి కారణము. సంసార జీవితంలో భార్యాభర్తల మధ్య, తల్లిదండ్రుల మధ్య సఖ్యత లోపించుట. అస్థిర దాంపత్య విధానమువలన దాంపత్య జీవితము పై సదవగాహలోపించుట, అహంకారము, ఆడంబరాలు, వ్యష్టి భావన, స్వార్ధ చింతన, సమష్టి భావన లోపించుట, వ్యక్తిగత ఆర్ధిక విధానమువలన. స్త్రీకి సమాన హక్కులు అవసరమే. హక్కులు సాధించిన పిదప సమష్టి బాధ్యతలకు తిలోదాకాలు ఇచ్చి వాటిని విస్మరించుట వలన. దోపిడీ వ్యవస్థ యొక్క తోడ్పాటు అండ అన్నిటి కన్నా నైతికమైన, విలువలను బాధ్యతలను, విస్మరించుట వలన, వారి దాంపత్య జీవనం ఎంతో కాలం కొనసాగక పోవడం, స్త్రీకి మాతృ భావనపై సరియైన అవగాహన లోపించుట. అలనాటి సామాజికపు విలువల విస్మరించుట, పురుషులతో పనిలేకుండా జీవించగలమనే వారి ఆలోచనతో దాంపత్య జడివాన విహారంలో ప్రాప్తించిన ఫలాన్ని నవమాసములు మోసి, కనిపెంచుట హేయమైనదిగా భావించుట, అధునాతన విజ్ఞాన పరిజ్ఞానముతో కృత్రిమ పద్ధతుల ద్వారా సంసార జీవనాన్ని కొనసాగించుట, అవసరమనుకొన్నప్పుడు టెస్ట్ ట్యూబ్ బేబిని అధునాతన పద్ధతులద్వారా పొందవచ్చుననే ఆలోచనలతో, తలంపుతో, యింకా అనేక కారణములవలన భార్యాభర్తలమధ్య, తల్లిదండ్రుల మధ్య సఖ్యత లోపించుట వలన పిల్లల సమస్యలు తల్లి గర్భం దాల్చినప్పటి నుండి మొదలగుచున్నవి. నేడు శిశువులు పిల్లలు, తమ తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు, నోచుకోక వీధినిపడి అనాధలుగా, అభాగ్యులుగా, అల్లాడి అల్లాడి పరితపించుచూ మృత్యువుతో పోరాడి, చివరకు మృత్యువాత పడుచున్నారు కొందరు మిగిలిన మరికొందరు అభాగ్యులను, సమాజంలోని స్వార్ధపరులు, దోపిడీ వర్గం వారలను చేరదీసి, మహా

[illegible] పేజీ 20 నుండి

హుషారుగ మొరిగినాయి.
తిమ్మడు మేడను ఎక్కి
దడాలున క్రిందకు దూకి
పరుగెత్తెను కొంత మేర.
బ్లాకీ రోషంతోడను
మేడపైకి చేరింది
క్రిందకు చూడగ కళ్ళు
భైరులు గ్రమ్మినట్లుండెను.
అయినా దర్పం వదలక
దూకెను ఆ ఎత్తు నుంచి
క్రింద పడీ పడడంతో
భూమికి కరుచుకపోయెను.
దిమ్మ తిరిగి, స్పృహ పోయెను.
బ్లాకీ స్థితిని చూచి
తోటి కుక్కలకే బాధ!
నక్కడాక్టరటు వచ్చి
బ్లాకీ దెబ్బలు చూచి
కట్లు కట్టె గాయాలకు.
వళ్ళు నొప్పిపుట్టి మూల్గె
బ్లాకీ జాలి పుట్టునట్లు మిగుల
తన బల మెంతో దానికి
తెలిసి వచ్చె. దిగులు హెచ్చె.
తోడివాడు ఓదార్చిరి
కదలలేని బ్లాకీని
దెబ్బకు దయ్యం వదిలెను.
ముట్టె పొగరు బ్లాకీకి
జ్ఞానందానంత టదే వచ్చెను.
బుద్ధి వచ్చె బ్లాకీకి.
అప్పటి నుండీ బ్లాకీ
ముట్టె పొగరు ఎటు పోయెనో.
తోడి కుక్కలను గూడి
జాగ్రత్తగ బ్రతుకు చుండె.
ఛాలెంజిప్పుడు చేయడు.
తోటి వారి హింసంపడు.
కలిసి మెలసి జీవించెను.
కలతలేక సుఖపడెను.
కంచికి కథ పోయే ముందే
పిల్లలారా! తెలుసుకోండి
[illegible]రు [illegible] ఎపుడు
[illegible] [illegible]టు వదలించును
[illegible] నెక్కు వాడుంటే
తలతన్నే వాడుండును.
కళ్ళు నెత్తి కెక్కినప్పుడు
బుద్ధి ఎంతో లోపించును
జ్ఞానము కావలెనంటే
వినయం ఎంతో ముఖ్యం.

With best compliments from :

St. ACQUINAS PUBLIC SCHOOL

&

St. ACQUINAS TELUGU MEDIUM SCHOOL

BHAVANIPURAM, VIJAYAWADA - 520 012.

Recognished by the Government of Andhra Pradesh



Secretary & Correspondent

Y.S.R. PRASAD M.Com.,

పిల్లలకు ఏం తినిపించాలి?

పిల్లలకు ఏఏ పదార్థం ఎంత ఎంత యివ్వాలో తెలిసి వుండడం అవసరం. పిల్లలు ఆరోగ్యంగా పుష్టిగా వుంటే చూడచక్కగా వుంటారు కదా! ఈ దిగువ పట్టీ చూడండి సమతుల్య ఆహారం ఎలా వుండాలో తెలుస్తుంది.

ఆహార పదార్థం	1–3 సం॥ల పిల్లలకు	4–6 సం॥ల పిల్లలకు	7–9 సం॥ల పిల్లలకు	10-12సం॥ల లోపు పిల్లలకు
బియ్యం	150 గ్రా.	200 గ్రా.	250 గ్రా.	300 గ్రా.
పప్పు ధాన్యాలు	50 గ్రా.	60 గ్రా.	70 గ్రా	70 గ్రా
ఆకుకూరలు	50 గ్రా.	75 గ్రా.	75 గ్రా	75 గ్రా.
కాయగూరలు	15 గ్రా.	25 గ్రా.	25 గ్రా.	40 గ్రా
దుంపలు	15 గ్రా	25 గ్రా.	25 గ్రా.	40 గ్రా.
పాలు	300 మి.లీ.	250 మి.లీ.	250 మి.లీ.	250 మి.లీ
పండ్లు	50 గ్రా.	50 గ్రా.	50 గ్రా.	50 గ్రా.
క్రొవ్వు (నెయ్యి, నూనె మొ॥)	20 గ్రా.	25 గ్రా	30 గ్రా.	35 గ్రా
పంచదార లేక బెల్లం	30 గ్రా.	40 గ్రా.	50 గ్రా.	50 గ్రా

-యువ ఉగాది ఏప్రియల్ 95



17వ శతాబ్దిలో మంచూరియా దేశ ప్రజలు చైనాను ఆక్రమించారు. చైనా వారు మంచూరియాకు లొంగిపోయిన గుర్తుగా చైనా ప్రజలు తమ జడలను సన్నగా, పొడవుగా వేసుకొని తీరాలని మంచూరియా శాసించింది. దాదాపు రెండు శతాబ్దాల కాలం పరిపాలించిన తరువాత 1911లో ఈ కట్టుబాటు క్రమక్రమంగా విడిపోయింది. అయినప్పటికీ ఎంతో కాలం సంప్రదాయంగా అలవాటుపడిన కొందరు చైనీయులు తమ కేశాలను సన్నగా, పొడవుగా అల్లిక వేసుకుంటుంటారు. నాగరికత పెరిగిన తర్వాత, ఈ దుష్ట సంప్రదాయాన్ని మానుకోనివారి జుట్టు కత్తిరించి వేయాలని కూడా కొంతమంది ఆధునికులు ప్రభుత్వం మీత ఒత్తిడి తెచ్చారు.

- శ్రీ




ప్రాచీన కాలపు పడవులు, ఓడలు ఎంతో మన్నికగా వుండేవి. ఆధునిక యంత్ర విజ్ఞానం లేకపోయినా, మానసిక విజ్ఞానంతో ఎన్నో వాళ్ళు నిర్మించేవారు. బ్రిటన్‌కు చెందిన హెచ్.ఎం.ఎస్. 'రాయల్ విలియమ్' యుద్ధనౌక 1719 నుంచి 1813 వరకు చాలా బ్రహ్మాండమైన చురుకుదనంతో పనిచేసింది. ట్రఫాల్గర్ యుద్ధకాలం నాటికి నెల్సన్ పడవ 'విక్టరీ' వయసు 40 సంవత్సరాలు. ఆనాటి నౌకలు, పడవలు దశాబ్దాల పాటు మన్నికగా వుండి పనిచేసాయంటే ఆశ్చర్యమే మరి! దీనిని ప్రస్తుతం బ్రిటన్‌లోని 'పోర్ట్స్ మౌత్' అనే మ్యూజియంలో భద్రపరిచారు.

శ్రీ

మీకు నిజమైన మిత్రుడు మీ ధైర్యమే.

ఈ లోకానికి మంచితనాన్ని భరించే శక్తి లేదు. అందుకే సోక్రటీస్‌కు విషం యిచ్చి ఏసుక్రీస్తుకు శిలువ వేసి, గాంధీజీని కాల్చి చంపారు.

వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకున్న వాడే నిజమైన తెలివి గలవాడు.



కోలోన్ కేథడ్రల్ (క్రైస్తవుల చర్చి)ను నిర్మించడానికి దాదాపు 600 సంవత్సరాలు పట్టిందంటే నమ్మబుద్ధి కావడం లేదా? ఈ కట్టడ నిర్మాణం 1245లో ప్రారంభమైంది. ఎందువలనో ఆగిపోయింది. తిరిగి మరోసారి 1322లో నిర్మాణాన్ని కొనసాగించారు. తరువాత పునర్నిర్మాణ కార్యక్రమంలో కొంతకాలం సాగిన తరువాత కుంటుపడింది. ఈసారి ఏకంగా 200 సంవత్సరాలు దీని అతీగతి ఎవరూ పట్టించుకోకపోవడంతో జరిగిన నిర్మాణమంతా సర్వనాశనమైపోయింది. తిరిగి కట్టడపు పనులను నెమ్మది నెమ్మదిగా చేపట్టి ఎట్టకేలకు 1880 నాటికి పూర్తి చేసారు. దీని ఎత్తు 156 మీటర్లు.

- వికె

చిన్నమాట

నాణాలు పోగుచేయడం ఒక 'హాబి' (సరదా) కొంతమందికి. నాణాల నుండి చరిత్రకు కావలసిన ఆధారాలు సేకరించవచ్చు.

మాకందిన కొన్ని నాణాల ▒ ఫోటోలు వేసాము. ఎవరైన సరదా వున్నవారు వారి దగ్గర వున్న అపురూప నాణాలు, నోట్ల ఫోటోలు వాటిని గురించిన వివరాలతోసహా వ్రాస్తే ప్రచురిస్తాం.

వీటిని పంపేవారు పూర్తి చిరునామా, వీలైతే చిన్న లేదా పాస్‌పోర్ట్ ఫోటో పంపితే ప్రచురించగలం.

సంపాదకులు

శాంతి లేని వానికి సుఖము లేదు.
సుఖము లేని వానికి జ్ఞానం రాదు
మంచిగా జీవించడం కన్నా వేరే తపస్సు లేదు.
మీలో ఎన్ని మంచి గుణాలున్నా, ధైర్యము,
ప్రేమ ఈ రెండు లేకపోతే రాణించలేరు

కార్వింగ్, చక్కని కళ

పంచదార చిలకలు మనందరికీ తెలుసు తియ్య తియ్యగా తింటాం. జంతువులు, మనుష్యులు, పక్షుల ఆకారాలలో తయారైన బిస్కెట్లు మనం, మన పిల్లలు సరదాగా తింటూనే వుంటాం. అయితే కాయలు, పండ్లు, కూరగాయల్తో చేసిన ఈ కోడి ఎంత బావుందో? ఇంత చక్కగా వున్న డిష్‌ను పిల్లలూ ఎగబడి తింటారు కదూ! ఇలా పండ్లు కాయగూరల్తో రకరకాల బొమ్మలు తయారు చేయడంలో సిద్ధహస్తుడు, హైదరాబాద్‌కు చెందిన ఎన్ సుధాకర్ ఈయన తినుబండారాల తయారీలో ప్రపంచ ఖ్యాతి ఆర్జించినవాడు ఈయన్ని గురించి మరొకసారి చెప్పుకుందామా? "కోడిగాని కోడి పకోడి"



అని సామెత శాఖాహారులకు ఈ కోడి కనులవిందుగా వుండి, తినడానికి రుచిగా వుంటుంది.

ఇలా కాయిగూరల్ని పండ్లని పలు రకాలుగా ఆకారాలుగా తయారు చేయడాన్ని "కార్వింగ్" అంటారు. పిల్లలూ మీరు సరదాగా ప్రయత్నించండి.



రాము : ఒరే నీ కొత్త గొడుక్కు చిల్లి పెట్టావెందుకురా?

సోము : వానలో తడవకుండానే వాన ఆగిందో లేదో చూడ్డానికోయ్.

నవ్వొస్తే నవ్వండి

టీచర్ : హోంవర్క్‌లో యిన్ని తప్పులేంటిరా బడుద్ధాయ్? నువ్వొక్కడివి ఇన్ని తప్పులా?

పిడుగు: అన్ని నా తప్పులు కావు టీచర్. మా నాన్న, అమ్మ, అన్నయ్యలిద్దరూ. నేను అందరం కలిసి చేసినవే.

యువ ఉగాది సందర్భంగా

ఆంధ్రబాల కు

హార్దిక శుభాకాంక్షలు



ఎస్. వెంకటేశ్వరరాజు (ముత్యాలరాజు)

డోర్ నెం. 2-2-482, హనుమాన్ గుడి దగ్గర

అంబరుపేట, హైదరాబాద్ - 500 013

అంధ్రభూమి

మేధస్సు ఏ ఒక్కరి సొత్తు కాదు

రచన : శ్యామసుందర్

జ్ఞాపకశక్తి పెంచుకోడానికి హిప్నటిజం ఒక మంచి మార్గమని యిటీవల బహుళ ప్రచారం జరుగుతున్నది. తన్నుతాను హిప్నటైజ్ చేసుకోవడం, లేదా అనుభజ్ఞాల హిప్నటిజంకు లోబడి జ్ఞాపకశక్తి పెంచుకోడానికి శిక్షణ సంస్థలు గూడ వెలిశాయి వాడ వాడ. మానసిక శాస్త్రం చదివిన చాలమంది డాక్టర్లు, నిపుణులు ఈ సంస్థలు నడుపుతున్నారు.

మనో నిగ్రహం ద్వార, చిత్తవృత్తి నిరోధం ద్వారా కొంతలో కొంత జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేసుకోవచ్చు. అనాదిగా మనదేశంలో ఏ పద్ధతుల్లో ఈ ప్రక్రియ సాధించారో గాని, సంస్కృత పండితులు అవధానాల ద్వారా ఈ ధారణ ప్రదర్శనలు యివ్వడం మనం వింటూనే వున్నాం. ఏకసంధా గ్రాహులు, ద్విసంధా గ్రాహులు, అష్టావధాన, శతావధాన, సహస్రవధాన ప్రవీణులు మనకు ఈ అధునాతన యుగంలో గూడ తగులుతూనే వున్నారు. అయితే వీరంతా తాము ఎలా చేస్తున్నామో వివరించరు. లేదా వివరించే శక్తి, లేదా యిష్టం లేకపోయిన వారు కావచ్చు. ప్రతి ప్రదర్శనకూ ఒక ప్రణాళిక అంటూ వుంటుంది. ప్రణాళిక మనకు బయటకు అగుపించేది వేరు. సమయోచిత ప్రజ్ఞ ప్రదర్శించడానికి పాండిత్యం, చురుకుదనం సరిపోతుంది. కాని కొన్ని గంటల క్రింద మొదలుపెట్టి, అప్పుడో చరణం, అప్పుడో మాట చెపుతూ, విధి విరామం లేకుండా, మధ్యలో అప్రస్తుత ప్రశంశ చేసే వ్యక్తి మనోనిగ్రహాన్ని చెల్లాచెదురు చేస్తుంటే, జ్ఞాపకం పెట్టుకుని యధాతధంగా తిరిగి చెప్పడం అవధాన విద్యలో ధారణ అంటారు. ఈ ధారణ నిలిస్తే అవధాని విజయుడవుతాడు. లేకుంటే నవ్వుల పాలవుతాడు



మనకు చరిత్రకు అందినంత మటుకు జగన్నాధ పండిత రాయలు అనే అలంకార శాస్త్ర పండితుడు ఏకసంతాగ్రాహి. గొప్ప ధారణా శక్తిగలవాడు తనకు రాని భాషనైనా ఒక సారి వింటే, వందల పేజీలైనా తిరిగి వల్లించడం, తల్లక్రిందులుగా వల్లించడం, మధ్యలో కొన్ని పంక్తులు తీసేసి మిగిలినవి చెప్పమంటే 'తూ.చ' తప్పకుండా వల్లించగలగడం ఈయన ప్రత్యేకత. ఢిల్లీ నవాబు ముందట తన శక్తిని ప్రదర్శించి, ఆయన కుమార్తెనే పరిణయమాడిన దిట్ట. తరువాతి కాలంలో సంస్కృతంలో అనేకమంది అవధానాలు చేశారు. తెలుగులో శ్రీ తిరుపతి వేంకటేశ్వర ద్వయం అవధాన విద్యకు దాదాపు ఆద్యులుగా నిలచి, మార్గదర్శులై అనంతరం కాలంలో వేలాది అవధానులు తయారవడానికి కారణ భూతులైనారు. తెలుగులో అవధానం అటుంచి,

నాట్యాకాళా నేత్రావధానం అలా అనేక రకాల అవధానాలు, గణితావ ధానం లాంటివి విశేష ప్రక్రియలు, చిత్ర కళావధానం లాంటి సరదా ప్రయోగాలు చాలా జరిగాయి.

ఇదంతా ఎందుకు చెపుతున్నామంటే "పూవు పుట్టగానే పరిమళించును" అనే ఆర్యోక్తిలో కొంతైనా నిజముందని చెప్పడానికి మాత్రమే. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఏకసంతాగ్రాహి అని, శ్రీ మదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు ఏకసంతా గ్రాహి అని, శ్రీమాన్ మాడ భూషి వెంకటాచార్యులు కూడా ఏకసంతా గ్రాహి అని చాలామంది తెలుగువారికే [illegible] మాకు తెలుసు.

వాటికంటే విచిత్రం ప్రకాశం జిల్లాకు చెందిన కరవది రామశాస్త్రి వృత్త పిచ్చివానిగా జనం భావించిన ఒకానొక పేద బ్రాహ్మణుడు మరో రకం విద్య ప్రదర్శించేవారు. చెట్టుమండ అంటే ఆకులతో కూడిన కొమ్మ త్రుంచి ఆయన ముందు పడవేస్తే మండను చేత్తో పట్టుకుని గుండ్రంగా త్రిప్పి చూసి, ఈ మండలో ఇన్ని ఆకులు వున్నాయి, ఇన్ని రెమ్మలు వున్నాయి, ఈ ఆకుల్లో మొత్తం ఇన్ని ఈనెలు వున్నాయి అని ఖచ్చితంగా లెక్క చెప్పేవారు. భోజనం చేయడానికి మూడుపాకుల విస్తరివేస్తే ఆ విస్తరి ఆకుమడత ఒకసారిచేతితో తడిమి యిందులో యిన్ని కుట్లు వున్నాయని కరెక్టుగా చెప్పేవారు. చిన్న రాతిబెడ్డ చేతితో పట్టుకుని తూచినట్లు ఎగురవేసి పట్టుకుని, బావిలో గాని, చెరుకులోగాని గిరవాటు వేసి యిన్ని గజాలులోతు అని కొలిచినట్లు చెప్పేవారు. కాని, ఆయనకు ఈ విద్య ఎలా పట్టుబడిందో చెప్పలేకపోయేవారు. పైగా తను మరొకరికి ఆ విద్యలో శిక్షణ యివ్వలేక పోయారు. ఈ స్థితికి విరుద్ధంగా చర్ల బ్రహ్మయ్యశాస్త్రి గారు, తిరుపతి వేంకటేశ్వర కవులు అవధాన విద్యలో పలువురు శిష్యప్రశిష్య గణాన్ని తయారుచేశారు. ఇదంతా గత చరిత్ర కాకపోయినా, గత చరిత్రలాటిదే. బాల మేధావుల ప్రతిభ.

కలకత్తాలో ఆరేళ్ళ చిన్నారి మౌసమీ చటర్జీ పరమాణు పదార్థ విజ్ఞానం మీద పరిణిత ప్రజ్ఞావంతురాలిగా మాట్లాడగలిగేది అంతర్జాతీయ రాజకీయాల మీద అనర్గళంగా ఉపన్యసించేది చిక్కు లెక్కల్ని సులభంగా విడతీసేది భారత రాజ్యాంగంలోని పలు అధ్యాయాల మీద, అంశాల మీద చక్కగా వాటిని ఉటంకిస్తూ వ్యాఖ్యానించేది. విజయవాడలో డి వెంకటేశ్వర్లు, జాంనగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ మెహతా , పూనే ముద్దుబిడ్డ వై.వి.ముల్పురీ ఈ కోవవాళ్ళే. పోతే ప్రపంచ ప్రసిద్ధిపొందిన లెక్కల రాణి, "మానవ కంప్యూటర్" శ్రీమతి శకుంతలా దేవి భారతీయ మేధావులే. వీళ్ళంతా పసివారుగానే ప్రతిభ వెల్లడించిన ప్రజ్ఞా దురంధరులు.

ఇటలీకి చెందిన జాక్విస్ ఇనోడే, జర్మనీకి చెందిన జాన్, డేసి, అమెరికా బాలపౌరుడు టామ్‌పుల్లర్, ఆంగ్లేయుడు జాడియా బక్స్టన్ వీరంతా బాల మేధావులుగా ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచారు

యువతరానికి చెందిన వాళ్ళల్లోనూ అత్యంత మేధావులుగా ప్రపంచ వ్యాప్తంగా మనదేశ పౌరుడు 32 ఏళ్ళ రాజన్ శ్రీనివాసన్ మహదేవన్ చిక్కు లెక్కలు పరిష్కరించడం లోనూ, ఎన్ని సంఖ్యలిచ్చినా మరచిపోకుండా వప్పగించడం లోనూ అమెరికా దృష్టిని ఆకర్షించాడు. విచిత్ర మేమంటే అతడు లెక్కల విద్యార్థికాదు. మానసిక శాస్త్రంలో డాక్టరేట్ కోసం తయారవుతున్న విద్యార్థి. అమెరికా కాన్సాస్ విశ్వవిద్యాలయంలో పరిశోధన సాగిస్తున్న విద్యార్థి. నాలుగు విభిన్న బ్లాకుల్లో యిచ్చిన 49 సంఖ్యలను

అతడికి 23 ఏళ్ల వయస్సప్పుడు ఒక స్నేహితుడు యిచ్చాడు దాన్ని అప్పుడే కాక ఇప్పటికీ ఏమాత్రం బీరుపోకుండా తిరిగి వప్పగించగల మేధావి అయితే అతను లెక్కల్లో చాలా సాధారణమైన విద్యార్థి అతడు మానసిక విశ్లేషణ ద్వారా తనకూ, ఇతరులకూ గూడ జ్ఞాపకశక్తి ధారణ ఎలా నిలుస్తుందో పరిశోధించడం కోసమే కాన్సాస్ విశ్వ విద్యాలయంలో పరిశోధన ప్రారంభించాడు అమెరికా మానసిక ఆరోగ్య సంస్థవారు శ్రీ రాజన్ 3 ఏళ్లపరిశోధన కోసం 57 వేల డాలర్లు మంజూరు చేసింది.

4 సంవత్సరాల చైనా బాలుడు ఝుఫాన్ గుర్ వెయ్యిలోగా ఎన్ని అంకెలైనా కూడిక, తీసివేతలను కళ్ళు మూసుకుని నోటితోనే చెప్పగలడు అన్నీ సరైన సమాధానాలే అప్పటికింకా అతడు బళ్లో చేరనేలేదు లెక్కల్లో అతడి ప్రతిభ అంతగా ప్రకాసిస్తున్నా, మిగిలిన అన్ని రంగాల్లో వుత్త బుద్ధావతారం మాత్రమేనని అతడి తల్లిదండ్రులు చెపుతున్నారు

సంఖ్యల సంగతి అలా వుంచి, మాటలు గుర్తుంచుకోవడంలో కెన్యాలో ఓ 14 సంవత్సరాల మేధావి కెన్యా ప్రభుత్వం వాయిస్ కెన్యా శీర్షిక క్రింద 15 నిమిషాలపాటు ప్రసారం చేసిన కిష్ హ్లొ బులెటిక్ మొత్తాన్ని ఆమూలాగ్రంగా తిరిగి వప్పచెప్పడం ఆశ్చర్యకర విశేషం ఒక్క అక్షరంగాని, పదంగాని తప్పి పోలేదంటే అంతకంటే చెప్పకోదగినదేముంటుంది

మరో గమ్మత్. మాటల్ని వినీవినగానే తల్లక్రిందులుగా సెకండ్లలోనే తిరిగి చెప్పగలగడం విశేషం. 45 అక్షరాల వాక్యాన్ని గబగబా తల్లక్రిందులుగా చెప్పగలిగిన హేమంత్ కేశవ్ ధోత్రీ 26 సంవత్సరాల పూనా నివాసి. అతడు ప్రథమంగా చెప్పినమాట ఊపిరితిత్తులకు సంబంధించిన ఒక వ్యాధి పేరు. 32 క్షరాల మాటను అతడు అలాగే చెప్పగలిగాడు తన మేనళ్ళులరు పాఠాలు చెపుతున్న సందర్భంలో తన శక్తిని తాను గుర్తించగలిగాడు అని తెలియవచ్చింది

9 సంవత్సరాల అమెరికన్ బాలుడు, సైరకస్ బాలపౌరుడు, స్టీఫెన్ పావెల్సన్ బైబిల్లోని అన్ని అధ్యాయాలను తూచ తప్పకుండా తిరిగి చెప్పగలిగేవాడు ఇలియడ్‌లో 21 లైన్లను అతడికి టీచర్ పాఠంగా చెప్పారు. ఒక్క గంటలోనే ఆ 21ని అతడు తిరిగి చెప్పగలిగాడు. 1988లో గూడ అతడు ఇలియడ్‌లోని మొత్తం 22 లైన్లు జ్ఞాపకంలో వుంచుకోగలిగాడు.

విజయవాడ మేధావి

విజయవాడకు చెందిన డి వెంకటేశ్వర్లు విషయం ప్రస్తావించుకుందాం. కేరళ ఎన్నికలపై విశ్లేషణ చేస్తుండడగా ఎన్ని సంఖ్యలను మరెన్ని సంఖ్యలతో గుణకారం చేయాలన్నా సులభంగా చేసే శక్తి తనకు వున్నట్లు అతడు గమనించ గలిగాడు వసీసం అతడు పట్టభద్రుడు కూడ కాడు అయితే తనకాశక్తి ఎలా అబ్బిందో అతడికి తెలీదు పైగా తానంత సులభంగా గుణకారం చేయడానికి సూత్రాలేమైనా సాధించాడంటే అదీ లేదు

జాంగనర్ ప్రవీణ్ మెహతా పలుసంఖ్యల్లో ఒకసారి యిచ్చినా వాటి రూట్స్ (మూల సంఖ్య)ను, క్షణాల్లో చెప్తాడు. 1986 డిశెంబర్ 25న ఒక ప్రదర్శనలో అతడు తన ప్రజ్ఞ నిరూపించాడు. అతడొక ప్రత్యేక మార్గం అవలంబిస్తాడు. అది యిలా వుంటుంది. కుడి నుండి ఎడమకు5 లేక 6 అంకెలను కాగితంపై వేస్తాడు. వాటి క్రింద కాగితం మధ్యలో 2 లేక 3 అంకెలను వేస్తాడు. దాని క్రింద జవాబు. అదీ సరైన జవాబు వ్రాస్తాడు. ఈ పద్ధతి ఏమిటి? నీవెలా చేస్తావు అంటే అతడు వివరంగా మనకు

చెప్పలేదు.

స్విట్జర్లాండ్‌లో విలియంక్లిక్ అనే ఒక మేధావి వున్నాడు. 10వ ఏడు వచ్చేసరికి చదువు పాడగిట్టడం మానేసింది అంకెలు వేయడం, వాటి ప్రాధమిక దశ అంటే మూలాలను విడగొట్టడం ప్రాక్టీసు మొదలెట్టాడు. ఫుట్‌బాల్ ఆట ఆడడం గూడా మానివేశాడు. ఇలా సాధన చేసి చేసి 100 అంకెల దాకా పరిణిత ప్రజ్ఞతో మూలాంకాలను కనుగొనగలిగాడు 1000 దాకా స్పేర్, పదివేల దాకా మూలాంకాలు కనిపెట్టగలిగాడు. 14వ సంవత్సరం వచ్చేసరికి, అంటే 4 ఏళ్లల్లో 150 దాకా "లాగర్‌థమ్స్'' ను గుర్తుపెట్టుకోగలిగాడు. ఇతడి ప్రత్యేక నైపుణ్యాన్ని 18 సంవత్సరాలపాటు "యూరప్ సెంటర్ ఫర్ న్యూక్లియర్ రిసెర్చి'' యూరపుఖండ అణుపరిశోధనా కేంద్రం) స్విట్జర్లాండ్‌వారు వినియోగించుకోగలిగారు. కంప్యూటర్లు చేసే పని యితడు చేసేవాడు. పి.ఇ ఆర్.ఎన్ లో అతడొక చిన్న ఉద్యోగి మాత్రమే విజ్ఞాన శాస్త్రవేత్తలు (సైంటిస్ట్) కొన్ని వారాలు, నెలలు తలలు బద్దలు కొట్టుకుని కాగితాలు ఖరాబు చేసి సాధించే సూత్రాన్ని ఇతడు దాదాపు క్షణంలో సాధించి వాళ్ళకు అందించేవాడు

డా. జాన్‌వాక్ న్యూమన్ అనే యువకుడు 21 సంవత్సరాల వయస్సులోనే స్విన్ విశ్వవిద్యాలయం నుండి కెమికల్ ఇంజనీరింగ్‌లో ఒకటి, హంగరీ విశ్వవిద్యాలయం నుండి గణిత శాస్త్రంలో మరొకటి పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఈ శతాబ్దికి చెందిన ప్రముఖ యువ మేధావి యితడు 26వ సంవత్సరం వచ్చేసరికి అమెరికాలోని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో "మాధమాటికల్ ఫిజిక్స్‌లో ఆచార్య పదవి పొందాడు న్యూమన్. 30వ ఏడు వచ్చేసరికి అదే చోట అడ్వాన్స్‌డ్ స్టడీతో ప్రొఫెసర్‌గా నియుక్తుడయ్యాడు. 54 ఏట క్యాన్సర్ వ్యాధితో మరణించాడు. తుది ఘడియల్లో అతడు చిన్నపిల్లవాడుగా వున్న రోజుల్లో నేర్చుకొన్న గొథే "ఫాస్ట్''లోని కొన్ని చరణాలను జ్ఞాపకం తెచ్చుకొని పైకి చెపుతూ చివరి శ్వాస విడిచాడు.

ఉపసంహారం

మనం ఈ రోజుల్లో మరెందరో బాల మేధావుల్ని గురించి దూదర్శినిలో చూస్తున్నాం. పేపర్లలో చదువుతున్నాం. మాండొలిన్ శ్రీనివాస్ లాంటి జంత్ర వాద్యకారులు, మృదంగంలాంటి చర్మవాయిద్యాలు మ్రోగించే 4,5 ఏళ్ళ పిల్లలను గురించి తెలుసుకుంటునేవున్నాం. మానవునిలోని శక్తికి సరైన ప్రేరణ యిచ్చి స్ఫూర్తిని యిస్తే, బాలల్లో మేధావులు రూపొందే అవకాశమేమైనా వున్నదేమో ప్రయత్నించాల్సిన కర్తవ్యం విజ్ఞాన శాస్త్రవేత్తలది అది వారి బాధ్యత కూడా.

చిన్నప్పటినుంచి చదువు సంధ్యా లేకుండా వుండి, ఏ 20 ఏళ్ళకో అక్షరాస్యత పొంది 30 ఏళ్లఓగా మహాగ్రంధాలు వందలాదిగా వ్రాసి, విశ్రాంతించిన స్వర్గీయ బెల్లంకొండ రామారావు లాంటివారు 30 నిండకుండానే మరణించారు. ఆయన గుట్టలుగా కవిత్వం, గ్రంధాలు వ్రాసిన శ్రీ శంకర భగవత్పాదులలాంటి విజ్ఞానులు, తపశ్శక్తి ద్వారా అణు విజ్ఞానంలో పరిణితపొంది; అణు విచ్ఛేదనచేసిన చాడ్విక్ అతవానిచే ప్రసంశలు పొందిన ఆంధ్రవిశ్వ విద్యాలయ ప్రొ. స్వామి జ్ఞానానందలాంటి మహా మహులు ఎంతరెందరో భారత దేశంలో పుట్టారు గిట్టారు. మరెందరో పుట్టనున్నారు.

45 పేజీ నుండి

నగరాలలో వారికి కృత్రిమ అంగవైకల్యం కల్పించి ముష్టివారగా దోపిడి దొంగలుగా వీధులవెంట తిప్పుతూ వారు ముష్టి ద్వారా దోపిడి ద్వారా సమపార్జించిన ధనాన్ని కూడగట్టుకుంటూ వారలను అర్ధ ఆకలితో అలమడింప చేయుచూ వారి స్వార్ధం కోసం నీతి భాహ్యమైన, నీచమైన విద్రోహ చర్యలకు పనులకు వారలను పావులుగా వాడుకొంటూ వాళ్ళను, జీవన మృతులుగా తయారుచేసి వారి శ్రమశక్తిని , యుక్తిని దోచుకుంటూ కట్టు బానిసలుగా చేసి బాల కార్మికుల పేరిట వ్యాపారము చేస్తూ జీవిస్తున్న స్వార్ధపరులెందరో!

వారికి సమాజము పట్ల దేశంపట్ల శత్రుభావమును అలవాటు చేసి, వారిని దేశ ద్రోహులుగా, గూండాలుగా, దోపిడి దొంగలుగా, దానవులుగా తయారు చేస్తున్నారు. ఒక్కసారి భారతదేశ చరిత్రను పరిశీలించితే భారతీయులెంత శాంత స్వభావులో తెలుస్తుంది. అన్యాయం, అక్రమము, అనాచారము భారతీయులె ఎప్పుడు ఎరుగరు. సత్యం, ధర్మం, శీలం, సహనమే వారి స్వభావములుగా ఉండెడివి.

స్వార్ధచింతనతో ఈనాడు విదేశీ నాగరికతలకు బానిసలై వాటి మోజులోపడి విశృంఖల సంస్కృతిలో కొట్టు మిట్టాడుతూ నీతి నిజాయితీలు కోల్పోయి పిల్లల సంక్షేమాన్ని విస్మరించి, తమ వ్యక్తి ఆనందమునే చూచుకొంటున్నారు. మానవులు దానవులుగా మారుచున్నారు.

ప్రేమస్వరూపులైన తల్లి దండ్రులారా! భారత వాసులారా! నేతలారా! ప్రపంచ నాయకులారా! మాన్యులారా! విజ్ఞానులారా! ఆధ్యాత్మికవాదులారా! నీతి భాహ్యమైన ఈ చరిత్రకు సమాధి చేయండి.

ఈనాడు మీ నుండి ఆశించే కానుక ప్రేమ స్వరూపులైన కోటాను కోట్ల శిశువులను, పిల్లలను, బాలబాలికలను, తల్లి తండ్రుల ప్రేమానురాగాలకు, భారత ప్రభుత్వపు ఆలనా, పాలనలను కలిగేలాగున కృషి చేసి, వారలను ఉత్తమ పౌరులుగా, దేశభక్తులుగా భారత మాత ముద్దు బిడ్డలుగా తీర్చి దిద్దవలసిన నైతిక బాధ్యత గుర్తింప మనవి.

భవదీయుడు,

వి. అంజంరాజు

Form IV

(See Rule 8)

1.	Place of publication	VIJAYAWADA
2.	Periodicity of its publication	MONTHLY
3	Printer's Name Whether citizen of Indian (If foreign state the country of origin)	V. ANJAMRAJU YES
	Address	29-13-30, Kaleswara Rao Road, Vijayawada - 520 002
4	Publisher's Name Whether citizen of India	V ANJAMRAJU YES
5	Editor's Name Whether citizen of India (If foreign state the country of origin)	V ANJAMRAJU YES
	Address	29-13-30, Kaleswara Rao Road, Vijayawada - 520 002
6	Name & Addresses of individuals	SINGLE PROPRIETOR
	Whom the Newspaper and partners of Share Holders holding more than one percent of the total capital	V ANJAMRAJU 29-13-30, Kaleswara Rao Road, Vijayawada - 520 002

I, VADALI ANJAM RAJU declare that particulars given above are true and to the best of my knowledge and belief

Dt 1-4-1995
Vijayawada.

(Sd) V ANJAM RAJU
Publisher.

సూక్తులు

1. Tenage is worest age అన్నారు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూరు.
2. ఎదుటి వారిలోని తప్పులను వెదకుట మానివేస్తే నీవు సుఖపడతావు అని చెప్పారు శారదామాత.
3. నీ శ్వాస పోతున్నా విశ్వాసము పోనీయకు - ఏసు.
4. చీకటి వెలుగుల మధ్య జరిగే పోరాటమే సాధన.
5. నీలో దోషాలు లేకపోతే, నీకు ఎదుటివారిలోని దోషాలు కన్పించవు.
6. మీరు దేవుణ్ణి కోరితే, కోరిందే యిస్తాడు. కోరకపోతే అన్నీ యిస్తాడు.
7. 'లింగము' అంటె గుర్తు. గుడిలోని లింగాన్ని మనకు భగవంతుణ్ణి గుర్తు చేయుటకే పెట్టారు.
8. మనిషి రెండేసార్లు పల్లకీ ఎక్కుతాడు. ఒకటి పెళ్లినాడు, రెండవది వల్లకాటికి వెళ్ళేటపుడు.
9. ఓర్పు లేని జాతి ఏనాటికైనా నశించిపోతుంది.
10. కల్పవృక్షము, కామధేనువు కోరిన వాటినే యిస్తాయి. మంచివాని సాన్నిధ్యం కోరని వాటిని గూడ మనకు యిస్తుంది.
11. కులము కంటే గుణము గొప్పది. మతము కంటే మానవత్వము గొప్పది.

పిల్లవాడు: పాతపేపర్లు తూకం చూస్తున్నా వెందుకమ్మ ?
తల్లి : రేపు మార్కెట్లో అమ్మదామని.
పిల్లవాడు: అయితే నేను రేపు బడికి పోనమ్మా.
తల్లి : ఎందుకురా?
పిల్లవాడు: ఇవాళ బడిలో మమ్మల్ని బరువు తూస్తారు కదా? రేపు అమ్మేస్తే !
తల్లి : ఓరి! భడవా?


టీచర్ : మృతసముద్రం ఎక్కడ వుందో చెప్పగలరా? యు. యు. (విసిగిపోయి) ఎవ్వరికీ తెలియదా? అందరూ దద్దమ్మలేనా?
పిడుగు: ఎక్కడవుందో మీకు తెలుసా టీచర్.
టీచర్ : తెలుసు.
పిడుగు: నిజంగా తెలియదులే టీచర్. లేకపోతే మమ్మల్ని అడుగుతారా?




మధ్యప్రదేశ్‌లోని ఆంధ్రబాలికలు



పోరంకి సోదరిమణులు






With Best Compliments from :



ESTD : 1975



Founder : Dr. N. Sundara Chary
M.Sc., Ph.D., (USA)

- *The biggest english medium school with 3000 students.*
- *20 years of academic excellence.*
- *Spacious school buildings & play grounds.*

Principal
N. ESWAR PRASAD
M.Sc. (Ag.)

ఆంధ్రబాల



ఆంధ్రబాల

పిల్లల సచిత్ర మాస పత్రిక

బాలానాం సరనం బలం

సంపుటి: 1 మే 1995 విడి ప్రతి రు: 5/-

సంచిక: 7 సంవత్సర చందా: రు. 60/-

సంపాదకుడు: వడాలి అంజం రాజు

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్: శ్యామ్ సుందర్

గౌరవ సంపాదక వర్గం

ఆదతీమూర్తి

రసరాజు

శ్రీ వాసవ్య

చీఫ్ ఆర్టిస్ట్ ఎస్. ఎ. రమణ

లేజర్ టైప్ సెట్టింగ్ ' [illegible] '

చిత్రకారుడు [illegible]. ఐ. బాబు

ప్రింటర్ & పబ్లిషర్ వడాలి అంజంరాజు, 29-13-30, కాళేశ్వరరావు రోడ్, సూర్యారావు పేట, విజయవాడ - 520 002

ప్రధాన సంపాదకుడు వడాలి అంజంరాజు, కాళేశ్వరరావు రోడ్, ముద్రణ ఫ్లాష్ గ్రాఫిక్స్, విజయవాడ విజయవాడ - 520 002





విద్యయాzమృతంగమయ

ప్రేమ స్వరూపులైన

అధ్యాపకులారా/ తల్లి-తండ్రులారా/ బాలబాలికలారా/ విద్యార్థి-విద్యార్థినులారా/ విద్యాధి కారులారా/ పోషకులారా/

మనము పిల్లలకు త్రిగుణాలను గురించి బోధించాలి. 1 పవిత్రత, 2. సహనం 3. పట్టుదల. ఈ మూడింటిని చక్కగా విద్యార్థులకు బోధించగలిగినపుడే వారు ఉత్తమ విద్యార్థులు ఉత్తమ పౌరులు కాగలరు అపుడు వారు ఈ దేశాన్ని రక్షించగలరు.


అట్లే సత్య - ధర్మాలను రక్షించాలి సత్య ధర్మాలను రక్షిస్తే - అవే దేశాన్ని రక్షిస్తాయి. సత్యం దైవ స్వరూపము. అన్ని దేశముల వారికి సత్యం ఒక్కటే అందుకే అన్నారు ధర్మరాజు అరణ్యవాసంలో యక్షునితో జగతి కాధారంబు సత్యంఅని

అధ్యాపకులు, సమాజములో ఒక విశిష్టత గల వారుగా ఉండాలి సత్యం - శీలం - దయ మూడు గుణాలను పుణికి పుచ్చుకొన్నట్లుగా వారి ప్రవర్తన ఉండాలి మరియు వారు చేయు వృత్తిని అంకిత భావంతో నిర్వహించాలి.

ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులకన్నా విలక్షణమైన, మహోన్నతమైన, మార్గదర్శకమైన, పరమ పూజనీయమైన వృత్తి

అహంకార - ఆడంబర రహితమైన - మనోనిశ్చలతయే నిజమైన వినయం అట్టి వినయాన్ని పిల్లలకు తల్లి-దండ్రులు, అధ్యాపకులు విధిగా బోధించాలి. వి[illegible] ము మెక్కువ వుంటే ఎంతైనా సాధించవచ్చును విద్యా ద[illegible] విన[illegible] అన్నారు కదా! అధ్యాపకులు మార్గదర్శకులు. వీరు [illegible] ఉంటే బాల-బాలికలు ఉత్తములుగా మన గలరు విద్యతోపాటు ఆధ్యా[illegible] విద్య, సాంకేతిక విద్య విద్యార్థులకు బోధించాలి. ఆదర్శ విద్యార్థు[illegible]గా, తీర్చి దిద్దవలసిన బాధ్యత కేవలం అధ్యాపకులపై వేశారు తల్లి-[illegible]పైన, విద్యాధికారులపైన, ప్రభుత్వంపైన కూడ ఉన్నది.





ప్రకృతి మనకు ఎన్నో విధములైన సంపదను, బోధనలను అందిస్తున్నది. వాటిని సద్వినియోగ పర్చుకొనలేక పోతున్నాము.

తల్లి-దండ్రులు పిల్లల వేషభాషలపట్ల, ప్రవర్తన పట్ల చాలా జాగురూకతతో ఉండవలెను పిల్లల మనస్సు సున్నితమైన, కోమలమైన, వెన్నలాంటిది. (వెన్న సహజంగా ఎంత మాత్రము వేడి తగిలిన కరిగే స్వభావం గలది.) కావున ముఖ్యముగా ఆడపిల్ల విషయములో అతి జాగ్రత్త వహించాలి

సహజంగా పాఠశాల మొదలు ఉన్నత విద్య నభ్యసించు విద్యార్థి - విద్యార్థులను కొందరిని చూచినప్పుడు వారి కేశాలంకరణ-దుస్తులు మాటతీరు చూచినపుడు చాలా బాధ కలిగిస్తుంది. వారి తల్లి-తండ్రులు బాధ్యత వహించుతున్నారా? లేదా? అని పిల్లలు విచ్చలవిడిగా తిరుగుటకు గల కారణము వారి తల్లి-దండ్రుల పెంపకమని చెప్పక తప్పదు.

చదువు నేర్చుకొనవలసిన కాలాన్ని వృధా చేసి, తీరా పరీక్ష సమయములోనైనా కష్టపడి చదవక పరీక్షలలో కాపీ కొట్టుటకు పాల్పడు తున్నారు. కాపీ వ్రాయుట నివారించిన వారిని హతమార్చువరకు దిగజారుట - గిన పత్రికల ద్వార మన కందరికి తెలిసిన సత్యం.

సున్నితమైన మనో భావాలలో మధురమైన జీవితాన్ని గడపవలసిన విద్యార్థులు, సంస్కారహీనులుగా, ప్రవర్తించుట, హేయమైన, నీతి బాహ్యమైన, అభివృద్ధి విరోధమైన చర్య

విద్యాధికారులు పరీక్షాపత్రాలను స్వార్థపరుల కబంధ హస్తాలకు అందకుండా పరిరక్షించి, పరీక్షా పత్రాలను, బహిరంగపర్చిన దొంగలను చట్టపరంగా, శిక్షించగలరని ఆశిద్దాం.

ప్రేమ స్వరూపులైన విద్యార్థి-విద్యార్థినులారా ఆంధ్రబాలలారా! తల్లి-దండ్రులు మీపై పెంచుకున్న ఆశను వమ్ము చేయక నీతి-నిజాయితీలతో విద్యా బుద్ధులునేర్చి, దేశ సౌభాగ్యానికి, దేశ పురోభివృద్ధికి, దేశ సమగ్రతకు, కృషిచేసి ఉత్తమ పౌరులుగా ఎదగండి.

కాయకష్టమే - ఘనమైనది.

భవదీయుడు
వి. అంజం రాజు
సంపాదకుడు




చిన్నకథ

విద్య తరగని ధనం

రామాపురం అనే గ్రామములో రామయ్య అనే రైతుకలడు అతని కున్న కొద్ది భూవసతితో పిల్లాపాప లతో ఆదర్శవంతమైన జీవనాన్ని గడుపుచున్నాడు అతనికి శ్యాము - సోము - రాజు - సాయి అనే నలుగురు కుమారులు కలరు అందులో పెద్దకుమారుడు శ్యాముకు వ్యవసాయపు పని నేర్పించి, మిగిలిన ముగ్గురు కుమారులకు విద్య నేర్పించెను వారు పెరిగి పెద్దవారైరి ఒకనాడు తండ్రి తనయులను పిలిచి నాయనలారా; మీలో పెద్దవాడు కాయ కష్టంచేసి పుడమితల్లిని నమ్మి భీగులను సశ్యశ్యామలంగా మలిచి మనందరికి యింత అన్నం పెట్టి- మీ అందరి విద్యా బుద్ధులకు ఎంతగానో దోహద పడ్డాడుగా అతనికి మిగిలిన భూమిని యావత్తు మీ అన్నకు యిస్తున్నానని చెప్పి ఆవిధముగా పెద్ద కుమారునికి ఆస్తిని ఇచ్చెను.

ప్రకృతి సిద్ధంగా కలిగిన అతివృష్టి అనావృష్టుల వలన కొంతకాలానికి పెద్దకుమారుడు వాలీచాలని వ్యవసాయపు ఆదాయంతో జీవనం గడపలేక గడు బీదవాడాయెను. మిగిలిన ముగ్గురు తమ-తమ విద్యలవలన కావలసిన ధనము సంపాదించుకొని సుఖపడిరి. గనుక ఆంధ్రబాలలారా- కష్టపడి విద్య నేర్చినవారు సుఖపడుదురు

'కష్టే - ఫలి'

P. [illegible]



ఆంధ్రబాల

ఆటపాటలందు ఐకమత్యమ్ముతో
మెలగినపుడె మంచి మేలు కలుగు!
భేద భావమెపుడు సోదిలోనైనను
ఆంకింపవలదు! ఆంధ్రబాల!

తండ్రి కష్టపడును - ధనమును తెచ్చును!
అమ్మ వండి పెట్టి - ఆదుకొనును!
దైవ మెచటో లేదు! తల్లిదండ్రులలోన
అరయగలుగుమయ్య! ఆంధ్రబాల!

పేదవాని జూచి వెక్కిరించుట తప్పు!
ఉబ్బిపోవ తప్పు డబ్బు జూచి!
మంచి గుణము కంటె మరిగొప్ప సంపద
అవనిలోన లేదు! - ఆంధ్రబాల!

రచన రసరాజు



ఆంధ్రబాల
విజయవాడ

ఆ బొమ్మయందు ఉన్నవి ఆంధ్రబాలలు, వాళ్ళు చేసుకుంటున్నారు - మీ సహకారముతో యువ ఉగాది :


మా బాలల యందు మీకు ఏంత మమకారం దానికి అందిస్తాం మా సహకారం అంధ్ర బాలలకు ఇదే మా యువ ఉగాది శుభాకాంక్షలు.

భవదీయ

కపిలేశ్వర పురం వడాలి వెంకట కృష్ణంరాజు.
వడాలి శివ నాగ కుమార్



కాయల కవిత



ఉసిరికాయంత ఊరులో ములగ కాయంత ముసలమ్మ దగ్గర బాతుగుడ్డంత బంగారమున్నది దానిని ఈత కాయంత ఇంటిలో పెట్టి తాటికాయంత తాళం వేసింది. దానిని దోస కాయంత దొంగ దొంగిలించాడు. లవంగాయంత లాఠీతో, పొట్లకాయంత పోలీసు, జీలకర్రంత జీపులో వచ్చాడు. దోసకాయంత దొంగని జామకాయంత జైల్లో పెట్టాడు. కాకర కాయంత కన్నంవేసి పారిపోయాడు.

రచన
వడాలి శివనాగ కుమార్.



ఫోటో ఫీచర్




బుజ బుజ రేకుల
పిల్లుందా!
బుజ్జా రేకుల పిల్లుందా?
ఇదిగో - ఇక్కడే వుంది.
సి గీతాంజలి (తండ్రి) సి.పి. బాబు



ఏంటబ్బా!
ఈ వింత!




ఆనందం ఆకై
అనురాగం అంబరమైతే
అబ్బాయి కెంత సంబరం!



ఎర్ర గుర్రం ఎక్కాడండీ
బుల్లి బుల్లి హీరో



నక్క చేసిన మోసం



(ఇందులో డప్పు వాయించే కోతి; పాటలు పాడే కోయిలా; తాళం వేసే కుందేలూ; నాట్యం చేసే నెమలీ; చేసే గమ్మత్తులు!)

ఒక అడవిలో కుందేలు, నెమలి, కోయిల, కోతి చాలా స్నేహంగా వుండేవి. రోజూ సాయంత్రం అయ్యేసరికి, అవి అన్నీ మర్రిచెట్టు క్రిందకు చేరేవి.

చేరి ఏం చేసేవనుకుంటున్నారు? కోయిల తన తీయని కంఠమెత్తి పాడితే, కోతి డప్పు వాయించేది. దానికి కుందేలు తాళం వేసేది. నెమలి అందంగా నాట్యం చేసేది.


ఇలా రోజూ అవి సాయంత్రం నుండి చీకటి పడే వరకు చెట్టు క్రింద ఆడుతూ పాడుతూ సంతోషంగా గడిపి తమ తమ యిళ్ళకు పోయేవి.

వాళ్ళ [illegible] వాళ్ళ [illegible] నక్క, ఎలుగుబంటు, తోడేళ్ళకు ఈర్ష్య కలిగింది. కుందేలు, నెమలి, కోతి, కోయిలా అల్ప జంతువులనీ వాటిని తమ బలంలో సగం కూడా లేదనీ, అయినా అవి యింత కలిసికట్టుగా సంతోషంగా వుండడమేమిటని మండి పడ్డాయి. అంతటితో ఊరుకోలేదు. ఎలాగయినా సరే కుందేలు, నెమలి, కోతి, కోయిల స్నేహాన్ని చెడగొట్టాలని అనుకున్నాయి.

ఒకరోజు కుందేలుకు ఆహారం దొరకలేదు. అది సాయంత్రం వరకూ ఆహా[illegible] కోసం అడవి అంతా గాలిస్తూ ఉండిపోయింది. అందువలన అది సాయంత్రం అయ్యేసరికి మర్రిచెట్టు దగ్గరకు వెళ్ళి తన నేస్తాలను కలుసుకోలేకపోయింది.

సరిగ్గా అదే రోజు కోతి [illegible] పని [illegible]ండడం వలన మర్రిచెట్టు దగ్గరకు వెళ్ళలేకపోయింది.

([illegible])



సీరియల్

ప్రైవేటు మేస్టారి కథలు

పిశుపాటి ఉమామహేశ్వరమ్, 23-23-1/1, శివరావువీధి,
సత్యనారాయణ పు..., విజయవాడ-11

ఈనాడు విద్య ప్రైవేటీ కరణ పట్ల పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది గానీ అసలు ప్రైవేటీకరణ మొదలైందే విద్యారంగంలోనని చాలా మంది మర్చి పోతూన్న విషయం. పూర్వం గురుకుల పాఠశాలలన్నీ ప్రైవేటు విద్యా సంస్థలే. వాటిలో గురువే కేంద్ర బిందువు. ఎవరు దేనిలో నిష్ణాతులో ఆజ్ఞానాన్ని అర్హులైన వారికి పంచడం కోసం ఆశ్రమ పాఠశాలలను నిర్వహించేవారు. ఇవి కేవలం శిష్యుల భక్తి శ్రద్ధల మూలంగానూ, ఉత్తీర్ణులైన వారి గురు దక్షిణల ఆధారంగానే నడిచేవి ఏటి విషయంలో రాజుల జోక్యం, అజమాయిషీ ఉండేవి కావు.

కాలం మారినా, వ్యవస్థ మారినా ఈ ఆచారం మాత్రం అలాగే ఉండడానికి నిదర్శనం ఏకోపాధ్యాయ పాఠశాలలే. ఇంటి దగ్గర వ్యక్తిగత శ్రద్ధతో ప్రైవేట్లు నిర్వహించే పద్ధతిగూడా ఈ వ్యవస్థ రూపాంతరమే.

పాఠశాలలో ఉండే ఒత్తిడులు మేస్టారి ఇంటి వద్ద ఉండాలి. పిల్లల మనస్తత్వ పరిశీలనకూ, వారి గుణదోషాల దిద్దుబాటుకూ ఈ వాతావరణం ఎంతగానో ఉపకరిస్తుంది. నొప్పింపక, తానొవ్వక అన్నట్లుగానే గమనించీ గమనించనట్టుంటూనే పిల్లల ప్రవర్తనని సరిదిద్ది, వారికి చదువుపట్ల భక్తి శ్రద్ధా సక్తులను పెంచి, మంచి పౌరులుగా తీర్చిదిద్దే ఓ ప్రైవేటు మేస్టారి కథలు ఇకపై నెలనెలా అందిస్తాం. పిల్లల చపలచిత్తాలూ, దొంగ మనస్తత్వాలూ, వాటి విరుగుళ్ళూ మీకిందులో పుష్కలంగా లభించి, తద్వారా మీ పిల్లలను దారిలోకి తేవడానికని ఎంతగానో ఉపయోగపడతాయి.



మొదటి పాఠం



మేస్టారి అసలు పేరేమిటో ఎవరికీ తెలీదు. అన్ని ఊళ్ళ లోనూ, అందరి నోళ్ళలోనూ ఆయన ప్రైవేటు మాస్టారే. పిల్లల్ని నొప్పించకుండా వారిని మంచి మార్గానికి మళ్ళించే విష యంలో ఆయనకాయనే సాటి. అదొక ప్రత్యేక శైలి. పెంకె పిల్లల్ని ఆయన దోవకి తెచ్చిన వైనాల గురించి బోలేడు కధలు ప్రచారంలో ఉన్నాయి. ఓ సారేంజరిగిందంటే-

ముగ్గురు పిల్లలు ఒకే రోజున ఆయన వద్ద ట్యూషన్‌కి చేరారు. ముగ్గురూ ఎదురుగా నేలమీద కూర్చున్నారు. పాఠ్య పుస్తకాలు తీశారు. మొదటి పాఠం మొదలెట్ట బోతున్నారు మేస్టారికి కళ్ళజోడు లేక సరిగా అక్షరాలు కనబడడం లేదు

ఓరేయ్! నువ్వెళ్ళి ఆ గదిలో టేబిల్ మీద నా కళ్ళజోడుంటుంది. తీస్కురా. అని ఓ కుఱ్ఱాణ్ణి పంపేరు.

మొదటి కుఱ్ఱాడు లోపలికెళ్ళి కళ్ళజోడు తెచ్చిచ్చేడు. మేస్టారు పాఠం మొదలు పెట్టేరు.

కరెంటు పోయింది హఠాత్తుగా. ఫాన్ ఆగిపోడం మూలానా ఉక్క పోత ప్రారంభమైంది.

ఓరేయ్! ఆ గదిలో టేబిల్ మీద విసన కఱ్ఱ ఉంటుంది. తీస్కురా అని ఇంకొక కుఱ్ఱాడికి చెప్పేరు.


రెండో కుఱ్ఱాడు వెళ్ళి విసనకఱ్ఱ తెచ్చి ఇచ్చేడు మేస్టారికి.

విసన కఱ్ఱతో హాయిగా విసురు కుంటూ, మధ్యమధ్యన పిల్లలకి గూడా విసురుతూ పాఠం కొనసా గించేరు మేస్టారు. పాఠం మధ్యలో 'క్రమశిక్షణ' అన్న పదం వచ్చింది. మేస్టారు పాఠం ఆపేసి, దానికి అనుబంధంగా క్రమశిక్షణ గూర్చి చెప్పసాగేరు.

క్రమ శిక్షణ పద్ధతుల్లో 'దండన' గూడా ఒకటని చెప్తూ దండం దశ గుణం భవేత్' అన్న నానుడిని వివరిస్తూ మధ్యలో ఆపి- "ఓరేయ్! పక్క గదిలోటేబిల్ మీద బెత్తం ఉంటుంది పట్రా!" అని మరో కుఱ్ఱాడికి చెప్పేరు.

మూడో కుఱ్ఱాడు పక్క గదిలోకెళ్ళి



టేబిల్ మీదున్న బెత్తం తెచ్చియిచ్చేడు మేస్టారికి.
మేస్టారు ఓసారి బెత్తాన్ని భయంకరంగా ఝళిపిస్తూ చూశారా దీన్ని? ఒక్క దెబ్బ పడిందంటే నక్షత్రాలు కనబడతాయి పట్టపగలే. ఈ ఒక్క బెత్తం ఎంతమంది కుఱ్ఱాళ్ళని దారిలోకి తెచ్చిందో అన్నారు.

ఆ బెత్తం ఝిదిల్చినప్పటి శబ్దం కొఱడా ఝళిపింపులా వినబడింది వాళ్ళకి

ఈ లోపు మేస్టారి భార్యలోనించి వొస్తూ ఏవిటండి! పక్కగదిలో మీ టేబిల్ మీద ప్లేట్లో మూడు లడ్డూలు పెట్టేను. ప్లేటు ప్లేటుగానే ఉంది. లడ్డూలు మాయమయ్యేయి మీరు నాకు తెలీకుండా తినేశారా? అసలే మీకు షుగర్ కదా డాక్టర్ తీపితినొద్దని చెప్పేడు కదా? పెద్దవారు - మీ అంతట మీరు నోరు కట్టుకోవాలి గానీ - నేనెంత వరకూ కాపలా కాయగలనూ? అన్నది.

మాస్టారు తెల్లబోతూ-

' అదేవిటి! ఈ వృధా నిందారోపణ. అసలు నువ్వక్కడ పెట్టినట్టే నాకు తెలీదు. అసలు నేను ఈ కుర్చీలోంచే కదల్లేదు. ఏమర్రా ... మీరు చెప్పండి నేనిక్కణ్ణించి కదిలానా అసలూ-? అనడిగేరు.

పిల్లలు అడ్డంగా తలూపేరు వెళ్ళలేదన్నట్టు. ' మరేమైనాయీ? మీరు నేనూ తప్ప ఎవరున్నారని ఈ ఇంట్లో' అందావిడ

సరే ... మిటి? ఇదుగో ... అని పిల్లల్ని చూసి ...

' బావుంది ... చెప్పండి ... ముందు గదిలో ... మేస్టారుగారి ... ఎంటిళ్ళలోకి దూరి ... మున్నాయో వెతుకుతారా?

దూరరు - వెతకరు - ఈ రెండూ కరెక్ట్. కానీ కంటకనబడ్తే నోట్లో వేస్కోవొచ్చు కదా? ఇంవాక ఈ ముగ్గురూ లోపలి

(... ...)





అక్షరాలు నేర్చుకుందాం!

అక్షరాలు నేర్చుకుందాం!
లక్షణంగా చదువుకుందాం!
పలక, బలపం పట్టుకుని
పడవ, కడవ రాద్దాము!
పరువూ పరపతి పెంచుకుని
పగలే వెన్నెల చూద్దాము! (అక్షరాలు)


'' అంబా '' అని అరచే పశువుకి
'' అమ్మా '' అని పిలిచే మనిషిలో
అక్షరమే తేడా అని తెలుసుకుందాం!
అక్షరాల విలువ తెలిసి మసులుకుందాం! (అక్షరాలు)

పట్టుదలతో పని చేద్దాం!
ప్రగతి పథంలో పయనిద్దాం!
అక్షర జ్ఞాన మెరుగని కాళిదాసు
మహాకవిగా మారాడని
ప్రతిమను గురువుగా భావించిన ఏకలవ్యుడు
మేటి విలుకాడు అయ్యాడని
కథలెన్నో విన్నాము!
పట్టుదలతో పనిచేద్దాం!
ప్రగతి పథంలో పయనిద్దాం! అందుకే (అక్షరాలు)

[illegible]
[illegible]




కలాల గురించి మీకేం తెలుసు ?




అనాదిగా మన కలం ఏమిటో తెలుసా ? పక్షి ఈక మొనను చక్కగా సన్నగా చెక్కేవారు. కరక్కాయతో సిరా తయారు చేసి, అందమైన మట్టి, లేదా పింగాణీ పాత్రల్లో పోసేవారు. ఆ కాలపు సిరా బుడ్లను మ్యూజియంలో మాత్రమే మనం చూడగలుగుతాము. బైబిల్ కాలం నాటికే ఈ ఈక కలాలు వాడుకలో వుండేవి. ముద్రణ (ప్రింటింగ్) వచ్చిన తరువాత కలాలు, సిరాబుడ్లు వాటి రూపాలే మారిపోయాయి


మన దేశంలో ఇనప ఘంటాలను కలంగా వాడుతూ, తాటి ఆకులమీద అక్షరాలు చెక్కేవారు ఈ ఘంటానికి ఒక కొన చక్కగా చెక్కి పదునుగా వుండడంతో తాటి ఆకులమీద అక్షరాలు గుంటల్లా పడేవి.



ఈక కలం నుండ సిరా ఎలా జారి పోతుందో గమనించి ఫౌంటెన్ కలాలను తయారు చేశారు. కలంలో సిరాపోస్తే, అందులో నిలవవుండి పాళీ ద్వారా కాగితం మీదకు కారేది సన్నగా కారుతున్న ఆ సిరాతో అక్షరాలు అందంగా వ్రాయడానికి వీలయేది.



మరి కొంత కాలం పోయేటప్పటికి బాల్ పాయింట్ కలాలు వచ్చాయి. లాజియోబైరో అనే ఆయన ఈ బాల్ పాయింట్ కలాలను కనిపెట్టాడు ఈ బాల్ పెన్నుల్లో ప్రింటింగ్‌కు వాడే సిరాను వాడుతుంటారు




ఆ తర్వాత ఫెల్ట్ టిప్ట్ పెన్నులు మార్కెట్లోకి వచ్చాయి [illegible]ర్ తీగలతో ఈ పాళీ లేదా టిప్ తయారవుతుంది. ఇప్పుడందరికీ బాల్ పెన్నులు, ఫెల్ట్‌టిప్ట్ పెన్నులు వాడకం అలవాటయిపోయి, సిరా పోసి వాడుకునే ఫౌంటెన్ పెన్నులు [illegible]లవిధ్ధాయి


[illegible] బంగారపు పాళీలు వాడేవారు. ఇరిడియం పాళీలు [illegible]

[illegible] బాల్ పెన్నులు "త్రోఎవే" రకాలు గూడా బాగా వచ్చాయి కొన్నాళ్ళు రాసేంతర్వాత ఆ కలాన్ని [illegible] రీఫిల్ వేసి ఉపయోగించడానికి వీల్లేదు

[illegible] పెద్దవాళ్ళంద[illegible] దాకా ఎక్కువమంది బాల్ [illegible] వాడటం మనం చూస్తూనే వున్నాం గదా!







చరిత్ర సృష్టించిన విప్లవవీరుడు మన అల్లూరి సీతారామరాజు


- వివేక్

మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు మరణించి 71 సంవత్సరాలు నిండాయి మే 7వ తేదీకి. ఆయన్ను జ్ఞాపకం చేసుకొనడం మనధర్మం కదా!

— ఇక చదవండి.

బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలనలో మ్రగ్గుతూ, హీనమైన జీవితాన్ని గడుపుతున్న మన్యం అడవులలోని ప్రజల మూగవేదనలను విని, వారికి అండగా నిలిచి, తెల్లవారి దమన నీతికి నిరసనగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వాడు అల్లూరి సీతారామరాజు. మన్యం ప్రజలలో పౌరుషాగ్నిని రగిలించి, దేశ స్వాతంత్ర్య కాంక్షలకు ఊపిరులూదిన అమరుడు అల్లూరి. స్వాతంత్ర్య సమర రంగాన విప్లవోద్యమాన్ని నడిపి, తెల్లవారిని తరిమికొట్టిన రాజు మరణించి, ఈనెల ఏడవ తేదీకి 71 ఏళ్ళయినా ఆయన విజయ గాధలు జానపదుల నోళ్ళల్లో నానుతూనే వున్నాయి

బ్రిటిష్ సామ్రాజ్య అరాచకాలపై తిరగబడిన తెలుగుబిడ్డ అల్లూరి సీతారామరాజు వ్యక్తిగత జీవితం కూడా ఎంతో స్ఫూర్తిదాయకమైనది. పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు గ్రామంలో 1897, జూలై 4వ తేదీన అల్లూరి వెంకట్రామరాజు, సూర్యనారాయణమ్మ దంపతులకు జన్మించాడు. చిన్నతనంలోనే తండ్రి మరణించాడు. అనేక





కష్టాలకు, బాధలకు లోనయినా ఎంతో నిబ్బరంతో, పట్టుదలతో చదువును కొనసాగించాడు. భీమవరం, కాకినాడ, విశాఖపట్టణంలలో చదువుకున్నాడు.

ఆనాటి ప్రముఖ దేశభక్తుడు బిపిన్ చంద్రపాల్‌తో రాజుకు పరిచయం ఏర్పడటంతోనే ఆయన జీవితం మలుపు తిరిగింది. స్వాతంత్రోద్యమం వైపు దృష్టి మళ్ళించాడు. కృష్ణదేవిపేట మన్యంలో గిరిజన ప్రజలు పడుతున్న కష్టాలను కళ్ళారా చూసి చలించిపోయాడు. బ్రిటిష్‌వారి నిరంకుశత్వపాలనకు చమంగీతం పాడాలని స్థిర నిశ్చయానికి వచ్చాడు. గిరిజనులను, కోయ జాతివారిని బ్రిటిష్‌వారు అనేకనేక విధాలుగా హింసించేవారు. వారికి కనీస సౌకర్యాలు లేకపోగా, వారి ధన, మాన ప్రాణాలను పీల్చిపిప్పి చేసేవారు. ఈ ఘోర అకృత్యాలన్నిటినీ కళ్ళారా చూసిన రాజు మన్యం ప్రజలలో చైతన్యం రగుల్చాడు, జాగృతం కలిగించాడు. వారికి పలురకాల యుద్ధ విద్యలను నేర్పాడు. ఒక పటిష్టమైన దళంగా వారినందరినీ సమైక్యపరిచి బ్రిటి వారి మీద యుద్ధ భేరీలు మోగించాడు. రంప విప్లవం, మన్యం తిరుగుబాటు అనే పేర్లతో ఆంధ్ర స్వాంత్ర్యోద్యమం నడిపినాడు. అధికారుల గుండెల్లో రైళ్ళను పరుగెత్తించాడు.

1922, ఆగస్టు 22వ తేదీన రాజు నిర్భీతితో, అత్యంత సాహసంతో తన విప్లవోద్యమానికి శంఖారావం పూరించాడు. ఆయన ముఖ్య అనుచరులు మల్లుదొర, గంటం దొర, అగ్గిదొర. సీతారామరాజు మిరపకాయ బాణములచేత సమాచారాన్ని అందించే పద్ధతి ప్రవేశపెట్టినాడు. అదే మిరపకాయ టపా అని పిలువబడేది. పోరాటంలో ఆత్మ సంరక్షణ కోసం దళంలో వారికి అవసరమైన ఆయుధాల కోసం తొలిసారిగా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని చింతపల్లి పోలీస్ స్టేషన్ మీద అకస్మిక దాడి చేసి, అక్కడి ఆయుధాలన్నీ చాకచక్యంగా లూటీ చేసాడు. విజయభేరి మోగించడంతోనే తృప్తి పడక మరునాడే కృష్ణదేవిపేట,





రాజమొన్నిలంగి [illegible] [illegible]డించి, [illegible] [illegible] వాడు


[illegible]

1924 [illegible]



జంపేలెత్తిపోయారు. తీవ్రప్రయత్నాలు ప్రారంభించారు. రాజును ఉద్యమాన్ని విరమించవలసినదిగా [illegible]టిష్ అధికారులు హెచ్చరించగా, '[illegible]ం నా జన్మహక్కు' అంటూ సమర శంఖ రావం పూరించి [illegible] చెప్పాడు


1924, మే నెల అయిదారు తేదీలలో ఇరుపక్ష శిబిరాలలో దారుణమైన గందరగోళం ఏర్పడింది. రాజు శిబిరంలో మందు [illegible]ండు సామగ్రి, ఆహార పదార్థాలు [illegible]యిపోయాయి. వీటికోసం గాలి[illegible]న [illegible]నిక శిబిరాలలో ఏ క్షణంలో ఎటువైపు నుండి దాడి జరుగుతుందో తెలియని భయం [illegible]ండపిస్తోంది. కొండపల్లి సమీపంలో రాజు, అతని అనుచరులు [illegible]న్నట్లు తెల్లదొరలకు తెలిసింది. [illegible]స్సాం రైఫిల్స్, మలబార్ ప్రత్యేక [illegible] దళం, మద్రాస్ రిజర్వ్ [illegible]లీసులు మూకుమ్మడిన రాజు [illegible]ం కోసం వేటని ఉధృతం [illegible] నలుదిక్కుల నుంచి [illegible] రాగా, మాడేరు [illegible] ప్రాంతంలో ఇరుపక్షాలకు



హోరాహోరీ పోరాటం సాగింది. రాజు బృందాన్ని రెండు మైళ్ళవరకూ తరుముకుంటూ వెళ్ళారు.

మే 7వ తేదీన ఈస్ట్‌కోస్ట్ స్పెషల్ పోలీస్‌కు చెందిన ఇంటలిజన్స్ దళం రాజును పోలిన వ్యక్తి మీద కాల్పులు జరిపి, గాయపరిచి, చేజిక్కించుకున్నది. రాజు ఆఖరి ఘడియలపై పలురకాల వాదనలు ప్రచారంలో వున్నాయి. ఉపేంద్ర పట్నాయక్ 136 నెంబరు డాక్యుమెంటు మాత్రం రాజు తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో ఆయన్ను కాల్చి చంపినట్టు పేర్కొంటోంది. మే 8వ తేదీన రాజు మృతదేహాన్ని కృష్ణపేట తరలించగా అక్కడ దహన సంస్కారాలు పూర్తిచేసారు.

బ్రిటీష్ అధికారి రూధర్ ఫర్డ్ రాజును దారుణంగా కాల్చి చంపినట్టు చెబుతారు. 'వందేమాతరం' అంటూ మూడుసార్లు ఉచ్చరించి నేలకొరిగిన రాజు భారత స్వాతంత్రోద్యమంలో చరిత్ర సృష్టించిన యువకిశోరం. ప్రజలకోసం, దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధుడిగా రాజు కీర్తి ఆచంద్రతారార్కం నిలిచి వుంటుంది. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య అరాచకాలపై తిరగబడిన తెలుగు బిడ్డ రాజు తెలుగువారైన మనందరికీ చిరస్మరణీయుడు.





వందనాలు-వందనాలు

జై జవాన్ - జైకిసాన్ - జైకార్మిక్

మేడే శుభాకాంక్షలతో

బెలగాం భీమేశ్వరరావు

దేశ ప్రజల కడుపు నింప
పొలం పన్ని మట్టిలోన
పంటలెన్నొ పండించెడి
రైతన్నకు వందనం!

దేశ సొత్తు వృద్ధి చేయ
శ్రమ శక్తితో చెమటూడ్చి
యంత్రాలను నడిపించెడి
కార్మికునకు వందనం!


దేశ మాత రక్షణకై
శత్రువెవడు రాకుండా
సరిహద్దులు కాపాడెడి
సైనికునకు వందనం!

ముప్పన్నెల జెండావలె
ఈ ముప్పురి జీవితాలు
పల్లవిరిసి వెలగాలని
పేర్మి మీర కాంక్షిద్దాం



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం కీ.శే యిద్దిపిల్లి గురువులు దాసు గారిచే నిర్మాణమయింది. ప్రస్తుతం శ్రీ యిద్దిపిల్లి సత్యనారాయణ వంశపారపర్య ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు




దేవస్థానం అభివృద్ధి సలహా సభ్యులుగా సర్వశ్రీ ఎం. పళని స్వామి, ముప్పా శరత్ బాబు, చలవాది కృష్ణ మూర్తి, పిళ్ళా పరశురామయ్య, శ్రీ శ్రీ తేవేళ్లి రవికుమార్, ఆలపాటి మోహనరావు వి. జయకుమార్, చింతలపాటి హృషీకేశవ రావు, కొల్లూరు వెంకట రత్నంలు వుంటున్నారు శ్రీ శిష్ట్లా ప్రసాద్ (అడ్వకేట్, మ్యూజియం రోడ్, విజయవాడు - 2) దేవస్థానం న్యాయ సలహాదారు.

ఈ మే నెలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి 1-5-95 కృత్తిక; 5-5-95 శుద్ధ షష్టి, 28-5-95 కృత్తిక; 14-5-95 వైశాఖ విశాఖ (స్వామి వారి జన్మ దినం) భక్తులు ఈ ఉత్సవాలు పాల్గొని తరించవచ్చును.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ కమిటీకి శ్రీ సామిశెట్టి సాంబశివరావు అధ్యక్షుడు గాను, శ్రీ టి.పి ఎన్ కె శంకర్ పాండియాన్, శ్రీ ఎ. [illegible] ఉపాధ్యక్షులు గాను, శ్రీ ఆర్ శేఖర్ ప్రధాన కార్యదర్శిగాను, శ్రీయుతులు ఓ పి.ఎస్ ఆర్ నరసింహమూర్తి మానేపల్లి నాగ వెంకట ఉమామహేశ్వర రావులు సహాయ కార్యదర్శులు గాను శ్రీ వల్లంకొండ రామారావు కోశాధికారి గాను మరి పది మంది సభ్యులు గానూ వుంటున్నారు.

స్వామి వారి ఉత్సవాల్లో భక్తులు [illegible] పాల్గొంటున్నారు. దేవస్థానం అభివృద్ధికి భక్తులు తమ శక్తి [illegible] విరాళాలిచ్చి తరించవచ్చు.





మహా స్వాప్నికులు - శ్రీవాసవ్య

(గత సంచిక తరువాయి)

మానవ జాతి ఏయుద్ధాలు, అంతర్యుద్ధాలు లేకుండా ప్రశాంతంగా జీవించడానికి అత్యుత్తమ రాజకీయ, సామాజిక వ్యవస్థల రూపకల్పనకు శతాబ్దం క్రిందటే తమ వంతు కర్తవ్యంగా ముందు చూపుతో పథకాలను, పుస్తకాలను రాసిన మహానుభావుల గూర్చి మనం ముచ్చటించుకుంటున్నాం 'ఉటోపియా' గ్రంథం గూర్చి, పియరీడు బోయిస్ 1307లో రాసిన 'యూరప్ శాంతి' పథకం గూర్చి గత సంచికలో తెలుసుకున్నాం. ఈ సంచికలో భావ స్వాతంత్ర్యాన్ని గూర్చి డాంటే అలిఘీర్ 1309లో రాసినరాజ్యం' అనే పుస్తకం గూర్చి తెలుసుకుందాం.

డాంటే అలిఘీర్ : డాంటే 'రాజ్యం' అనే పుస్తకంలో ప్రధానంగా మానవుల భావ స్వాతంత్ర్యాన్ని గూర్చి ఎంతో గొప్పగా రాసాడు అయితే, అతడి భావాలు 'ఆ కాలంనాటి కొన్ని మత బోధలకు విరుద్ధంగా వున్నాయని ఆ పుస్తకాన్ని బహిరంగంగా తగలబెట్టారు. ఆ తర్వాత 200 సంవత్సరాలకు గానీ దానిని తిరిగి రాసి, ప్రచురించడానికి వీలు లేక పోయింది అందులో డాంటే వెలిబుచ్చిన భావాలు, అభిప్రాయాలు అంతటి ముందు చూపు గలవి.

ప్రజలపై అధికారం చెలాయించడానికి బదులు, వారికి సేవ చేయవలసిందిగా రాజులకు, చక్రవర్తులకు సలహా ఇచ్చాడు. ఒకే న్యాయానికి కట్టుబడి జీవించవలసిందని అన్ని జాతుల ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. ఈ ప్రపంచ న్యాయశాసనమే జాతు[illegible] యుద్ధాన్ని ని[illegible]ని


ఆయన చెప్పాడు. "దేశాల మధ్య న్యాయం వర్ధిల్లాలి - యుద్ధం కాదు" అన్నదే ఆయన వాదం. అతడి తర్వాత అయిదువందల సంవత్సరాలకు ఇటలీ దేశ ఏకీకరణకు గ్విసెప్పీ మాజినీ అనే రాజనీతిజ్ఞుడు డాంటే పథకంలోని ప్రధానమైన భావాన్ని క్లుప్తంగా ఇలా చెప్పాడు. "మానవ జాతి అంతా ఒకటై తీరాలి....అట్టి ఏక సమాజానికి ఒక కేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ఒక న్యాయ శాసనం ఉండాలి" దీనికి అనుగుణంగానే ఈ రోజున అంతర్జాతీయ న్యాయస్థానం (హేగ్) వుంది

ఇరాస్మస్ : మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుత పద్ధతుల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవచ్చునని నమ్మిన వారిలో ప్రముఖ డచ్ దేశపు మేధావి ఇరాస్మస్ ఒకడు. యూరప్ ఖండంలో ముస్లింల మీద క్రైస్తవులు కత్తి కట్టడం, ఆ తర్వాత క్రైస్తవులలోని ఒక తెగవారైన ప్రొటెస్టెంటుల మీద మరొక తెగవారు కాథలిక్కులు కయ్యానికి కాలు దువ్వడం, ఆ పైన ప్రొటెస్టెంటులే ఒకరినొకరు నరుక్కోవడం, చంపుకోవడం ఇరాస్మస్ తన కాలంలో కళ్ళారా చూసాడు. బుద్ధిహీనమైన ఈ కసాయితనం అతడి మనస్సును ఎంతగానో క్షోభ పెట్టింది. చివరికి అతడు 1517 లో "లాభదాయకమైన యుద్ధం కంటే నష్టకరమైన శాంతియే మేలు" అనే నిర్ణయానికి వచ్చి రచనలు చేసాడు. యుద్ధంలో విజయం సాధించడం కంటే, శాంతి కోసం ఓటమిని అంగీకరించడమే గొప్ప అని అతని భావం. 'శాంతి విజ్ఞాపన' అనే పుస్తకంలో ఇరాస్మస్ అనేక రాజులకు, మత గురువులకు, ప్రభువులకు, ఇతర పరిపాలకులకు శాంతిని స్థాపించవలసిందిగా విజ్ఞప్తి చేసాడు. పోపులు, బిషప్పులు, ఇతర మేధావులు ఒక 'న్యాయ స్నేహితుల మండలి'ని రూపొందించాలని అతడు సూచించాడు. ఆ మండలి రాజుల మధ్య ఏర్పడే వివాదాలను పరిష్కరించాలనీ, అప్పుడు ఒక యుద్ధం మరొక యుద్ధానికి దారితీయడం అనేది

గేయం

దూర అలవాట్లు గాదు - అతిదుర అలవాట్లు

అవి కావు సిగరెట్ ప్యాకెట్లు -
ఊపిరితిత్తులకు క్యావిటీ పోకెట్లు
అవి కావు సారా ప్యాకెట్లు - యమలోకానికి తొలిమెట్లు
సరదాగా కొని తెచ్చుకొనే ఈ అలవాట్లు -
ఆరోగ్యానికి వేస్తాయి తూట్లు
అనారోగ్యపు కునికి పాట్లు ఆస్పటల్లో పడాలి పాట్లు
అదరగొడతాయి మందుల చీట్లు -
అవసరం లేకున్నా మింగాలి టాబిలెట్లు
అవుతాయి కర్చు కరెన్సీ నోట్లు -
అప్పులకు వ్రాయాలి ప్రాంసరీ నోట్లు
అయిన వాళ్లకు అగచాట్లు - నలుగురిలో నగుబాట్లు
ఎవరికి వారే వేసుకోవాలి చివాట్లు - మాను కోవాలి దుర అలవాట్లు
పాడు సిగరెట్లు - సారా ప్యాకెట్లు.



డా. టి.బి. రాజు
గుంటూరు

నక్క జిత్తులు - కుందేలు ఎత్తులు

"ఆరతీ మూర్తి"

కుందేలు చేతిలో ఎన్నోసార్లు వాతదెబ్బలు తిన్న నక్కకు కుందేలంటే అమితంగా కసి ఏర్పడింది దాని మీద పడి పీకకొరికి చంపేసి వేపుకు తినా లన్నంత కసి -

తనకు ఎంత భుజబల మున్నా ఆ కొండితే లేని కుందేలు వెధవ తనను యిన్నిసార్లు ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించడమా? ఆ వెధవ సన్నాసికి అన్ని తెలివితేటలు ఎలా వచ్చాయో ఎంత ఆలోచించినా నక్కకు అర్థం కాలేదు


ఆ కుందేలు సన్నాసి తనను యిన్నిసార్లు ఢింకీ కొట్టించడానికి కారణం ఆ పనికి మాలిన వెధవకున్న తెలివితేటలే! ఆ తెలివి తేటలే గనుక తనకుంటేనా యిక ఆ కుందేలు పీనుగ పని ఖాళీ తన భుజబలానికి తోడు బుద్ధిబలముంటే యిక చెప్పదేముంది?

ఆ కుందేలు గాడు విర్రవీగ కుండా కాళ్ళు విరగ్గొట్టొచ్చు వాడిని తన కాళ్ళ దగ్గిర కిక్కురు మనకుండా పడుండేలా చెయ్యొచ్చు, కానీ తను ఆ తెలివి తేటలు సంపాదించడం ఎలా? నక్క తెగ ఆలోచించింది..

కానీ లాభం లేకపోయింది ఎలాగైనా సరే తెలివి తేటలు సంపాదించాలి కుందేలు పీనుగ ఆట కట్టించడానికి తన శక్తి నిరూపించుకోడానికి యిదొకటే మార్గం అనే నిర్ణయానికొచ్చింది నక్క

వెంటనే తన యింటి దగ్గరకు వెళ్ళి "ఏమేవ్! ఏం చేస్తున్నావ్" అంటూ బిగ్గరగా అరిచింది

'ఉండవయ్యా మగడా యిక్కడ నేనేమున్నా తిరిగ్గా కాళ్ళు బార జాపుకొని కూర్చున్నాననుకుంటున్నావా" ఉండు . .



వస్తున్నా?'' అంది లోపలినుండి ఆడనక్క.

''తొందరగా రావే నాకు మంచి ఉపాయం తట్టింది మళ్ళీ అరచింది మగనక్క.

''నీకే చెప్పేది ఎందుకలా తోకతెగిన కుక్కలా తెగ అరుస్తావు! వస్తున్నా! చేతిలో పని కానియ్'' అంది ఆడనక్క.

''అబ్బ త్వరగా రావే! భలే పసందయిన ఉపాయం ఈ దెబ్బతో ఆ కుందేలుగాడి పని ఖాళీ! వాటి డొక్కచించి డోలుకట్టి 'డం డం డం' అని వాయిస్తాను. ఆహా ఓహో. ఆహోహో. '' అరుస్తూ యింటి ముందు నాట్యం వెయ్యసాగింది మగనక్క.

''ఏమిటయ్యోయ్ . పొద్దున్నే తెగగంతులు వేస్తున్నావ్? ఎక్కడయినా విప్పసారా గాని తాగావా?'' అంది బయటకు వస్తూనే ఆడనక్క.

''ఛస్! నీ ముఖానికి ఎప్పుడూ అవే ఆలోచనలు ఇవాళ ఎంత మంచి రోజనుకున్నావ్? నాకు మంచి ఉపాయంతట్టింది'' అంటూ ఇంకా గెంతసాగింది నక్క.

''ఏమయ్యోయ్, ఏమిటా గెంతలు? ఉపాయమా? నీకు.... నీకు నీ మట్టి బుర్రకు ఉపాయం తట్టడమా? భలే వాడివేలే నేనింకేమిటో అనుకొని పరిగెత్తుకొచ్చాను యిదా సంబడం''

''ఏడిశావ్‌లే.. నాకు వుపాయం తట్టకపోతే నీ వెధవ బుర్రకు తడుతుందా? ఈ దెబ్బతో ఆ కుందేలు పీనుగ పీడ విరగడైపోతుంది ల ల.. లా.. ల . ల లా'' మళ్ళీ నాట్యం మొదలు పెట్టింది మగనక్క.

''ఏమిటే? అదా సంగతి! నీకెప్పుడూ మా కుందేలు అల్లుడి మీదే కళ్ళు. . పాపిష్టి కళ్ళు.. మంచి వాళ్ళను చెరపుదామంటే నీ కళ్ళే పోతాయి మా కుందేల ల్లుడు ఎంతో మంచివాడు అటువంటి వాడి మీద నీ కెందుకయ్యా కసి?'' నిలదీసి అడిగింది ఆడ నక్క.

''పోపోవే చెంబేలీదానా....







నీ వెప్పుడూ ఆ కుందేలు పీనుగ గాడినే మెచ్చుకొంటావు నన్నెప్పుడయినా మంచివాడివని మెచ్చుకొన్నావా? నీ కసలు పతివ్రతా లక్షణాలే లేవే! మండిపడింది మగనక్క.

ఈ దెబ్బలాట దూరం నుండి కుందేలు గమనిస్తూనే వుంది. కానీ నక్కలు గమనించ లేదు వాటి గోలలో అవి వున్నాయి.

"ఏందయ్యోయ్? పతివ్రతా లక్షణాలు గితివ్రతా లక్షణాలు అంటూ వాగుతున్నావ్? నీకేం తక్కువ చేశాను ప్రొద్దుటా సాయంత్రం కలోగంజో వుడకేసి పడేస్తున్నానుగా" రుసరుస లాడింది ఆడనక్క.

"మహా వండి వారుస్తున్నావులేవే. అది ఒక్కటేనా యింటిది చెయ్యవలసింది పెళ్ళయి యిన్నేళ్ళయింది ఏనాడైనా అహా ఏనాడైనా నన్ను మన్నించి మాట్లాడేవా? అదుగో అందుకనే నిన్ను పతివ్రతా లక్షణాలు లేవని తిట్టింది వూరికే అనుకున్నావా?" కయ్యిమంది మగనక్క.

"ఇంకా నయం ప్రొద్దుటే నీ పాదపూజ చెయ్యమన లేదు వండిపడేసింది కిక్కురు మనకుండా తింటే తిను. లేక పోతే నీ దారి నీది - నా దారి నాది" ఆడనక్కకు కోపం వచ్చేసింది.

"ఏమిటే? బెదిరిస్తున్నావా? సచ్చిన ముండా - నీవు తప్ప నాకు దిక్కులేదను కొంటున్నావా? నేను "ఊ-" అనాలే గాని నీకంటే చెయ్యి రెట్లు అందంగా వున్న వాళ్ళు నా కాళ్ళ దగ్గరుంటానికి సిద్ధంగా వున్నారు తెల్సా?" అంది మగనక్క.

ఆహా. ఈ అందంగాడిని ఊ అనగానే వచ్చేస్తారంట అదీ చూస్తాను. నిన్ను కట్టుకోడానికి ఎవతె వస్తుందో దాని పీక కొరికి రక్తం తాగుతాను కోపంతో ఆడనక్క కళ్ళు ఎరుపెక్కాయి

"ఛీ, ఛీ యింటికొస్తే ఒక అచ్చటా ముచ్చటా లేక పోగా..






ఎంతసేపూ ఈ వెధవగోల కొంచెం మనశ్శాంతి కూడా లేకుండా ఒకటే పోరు. ఇన్నాళ్లు నాతో కాపురం చేసినా ఆ వెధవ కుందేలుగాడినే సమర్థిస్తావు గానీ నా గోల పట్టించుకోవు అంటూ చిరుబురు లాడుతూ అక్కడి నుండి వెళ్ళి పోయింది మగనక్క.

"ముదనష్టపు మొగుడు వీడికెప్పుడూ ఆ కుందేలు అల్లుడిని ఏదో చేద్దాం అని తప్పితే వేరే ఆలోచన వుండదు. ఇటువంటి వెధవలకు ఆ భగవంతుడు చక్కగా శిక్షవేస్తాడు" అని గొణుక్కుంటూ లోపలకు వెళ్ళింది ఆడనక్క.

మగనక్క యింటి దగ్గ ఱ్నుండి అలా వెళ్ళి వెళ్ళి ఒక చెట్టు దగ్గర ఆగింది. నడచి నడచి దాని కాళ్ళు పీక్కు పోతున్నాయి. ఇంక ఒక్క అడుగువేసే ఓపిక కూడా లేక పోయింది. అందుకని అది వెంటనే ఆ చెట్టుక్రింద చతికిల బడింది.

ఆడనక్కతో యింటి దగ్గర దెబ్బలాడి వుండడం వలన దాని బుర్రంతా గజిబిజిగా వుంది. అలాగే నిస్త్రాణంగా కూలబడి ఎంతో సేపు కూర్చుంది మగనక్క. కొంత సేపయ్యే సరికి దానికి విపరీతంగా ఆకలి వేసింది. యింటికి వెళ్ళా లంటే ఆడనక్కతో దెబ్బలాడిం దాయె. యింతా దెబ్బలాడి మళ్లీ తిండి కోసం ఇంటికి వెళితే తనను ఆడనక్క హీనంగా చూస్తుంది.

ఏం చెయ్యాలో దానికి పాలుపోలేదు. అలాగే ఆకలి బాధను ఓర్చుకుంటూ కూర్చొంది. ఆకలి బాధ మరీ ఎక్కువయింది. ఆ నిమిషంలో దానికి దేవుడు గుర్తొ చ్చాడు.

"ఓ దేవుడా - నన్ను కనిక రించు నా ఆకలి ఏదో విధంగా తీర్చు. ఈ ఆకలి బాధనుతట్టుకో లేకుండా వున్నాను" అంటూ దేవుణ్ని ప్రార్థించింది మనసులో

దేవుడు కనికరించాడా అన్న ట్లుగా దాని కాళ్ళ దగ్గర కొచ్చి పడిందొక పక్షి. దాని శరీరంలో ఒక బాణం దిగి వుంది. వెంటనే






నక్క ఆ పక్షిని చంకలో పెట్టుకొని దూరంగా పరుగెత్తింది.

అలా పరుగెత్తికెళ్ళి ఒక పొదలో కూర్చొని ఆ పక్షిని తినేసి "బ్రేవ్" మని త్రేన్చింది.

ఆకలి బాధ తగ్గగానే దానికి మళ్ళీ కుందేలు మీద కక్ష గుర్తుకొచ్చింది. తను ఎలాగైనా తెలివితేటలు సంపాదించాలి అన్న విషయం దానితో పాటే గుర్తొచ్చింది.

వెంటనే అది మళ్ళీ చెట్టు మొదట్లోకొచ్చి కూర్చొని ఆలోచించసాగింది. ఎంత ఆలోచించినా తెలివితేటలు సంపాదించే మార్గం దానికి తట్టలేదు.

అసలు ఈ కుందేలు వెధవకు యిన్ని తెలివితేటలు ఎలా వచ్చాయో కనుక్కుంటే తను కూడా ఆ విధంగానే తెలివితేటలు సంపాదించవచ్చును అనుకొంది నక్క.

మరి కుందేలుగాడు ... తేటలు ఎలా సంపాదిం... తెల్సుకోవడం ఎట్లా అన్నది పెద్ద సమస్య అయికూర్చొంది. ఆలోచించగా ఆలోచించగా దానికి ఒక ఉపాయం తట్టింది.

(మిగతా వచ్చే సంచికలో...)



ఆంధ్ర బాలలు చేయవలసిన పనులు

1. పితృ వాక్య పరిపాలన చేత శ్రీరాముడు కీర్తి వహించెను.
2. సత్యవ్రతము చేత భీష్ముండు పొగడ్తనొందెను.
3. దానము చేత బలి చక్రవర్తి నుతికెక్కెను.
4. ఓర్పు చేత ధర్మరాజు గొప్పవాడాయెను.
5. పెద్దలు తలపెట్టిన పని నెరవేర్చుట చేత భగీరథుడు ప్రఖ్యాతిగాంచెను
6. సత్యవాక్యము చేత హరిశ్చంద్రుడు ఖ్యాతి బొందెను.





పిల్లల సీరియల్

దేవుని ఎదుట



కథ ✿ కీర్తి సరోజ్

"గురుదేవులకు ప్రణామములు"

"చిరంజీవ! ఎవరు నాయనా నీవు అడిగాడు శతానందుడు

"నేను కుంభీర ద్వీపవాసిని మీ దగ్గర విలువిద్య నేర్చుకొందామని వచ్చాను నా పేరు పింగళుడు"

పేరువినగానే ఉలిక్కిపడి ఒకసారి తేరిపార జూచి ఏదీ నాయనా నీ కుడిచేయి చూపు అన్నాడు శతానందుడు

పింగళుడు యాంత్రికంగా కుడిచేయి చూపాడు.

గురుదేవుని దృష్టి అతని అరచేతిలో బొటనవేలి క్రింద వున్న పుట్టుమచ్చ మీద పడింది

ఒక్క క్షణంకళ్ళు మూసుకున్నాడాయన

అంతలో.. ఏదోతెలియని వెలుగు ఆయన ముఖంపై ప్రజ్వరిల్లింది.

చిరుదరహాసమొకటి పెదవుల పై వెంగలించింది.

"పింగళా!" అన్నాడు శతానందుడు గంభీరంగా

ఆయనలో కలిగినమార్పుకు విస్తుపోయాడు.

గురుదేవుడు కళ్ళుతెరచి చూచాడు "నీ రాక కోసమే యిన్నాళ్ళుగా ఎదురుచూస్తున్నాను నాయనా." అతనికి ఆయన మాటలలోని ఆంతర్యమేమిటో అర్థం కాలేదు. ప్రశ్నార్థకంగా ఆయన వైపు చూసాడు. దానికాయన చిన్నగా నవ్వి "త్వరలో నీవొక మహత్కార్యాన్ని సాధించాలి" అన్నాడు

"సెలవియ్యండి గురుదేవా! మీరేం చేయమన్నా చేయడానికి సిద్ధంగా వున్నాను. మీ యంతటి దివ్యజ్ఞాన సంపన్నుల






శ్రీ...రికం లభించింది. అంతేచాలు ప్రా... యిమ్మన్నా యిస్తాను. నన్నేం చేయమంటారో చెప్పండి'' అన్నాడు. పింగళుడు ఆవేశంగా.

''శాంతించు నాయనా! సమయం వచ్చినప్పుడు నీ కర్తవ్యం ఏమిటో నేనే తెలియజేస్తాను'' అని అతని భుజం మీద చిన్నగా తట్టారు.

''తమ చిత్తం'' అన్నాడు వినయంగా

''ముందు నీకు అవసరమైన మంత్ర, తంత్ర విద్యలు నేర్పు తాను.''

''ధన్యుడ్ని గురుదేవా!'' అన్నాడు పరమానందంతో.

దట్టమైన కీకారణ్యం నడుమ ఒక ఎత్తైయిన పర్వతం దాని దిగువన ఒక గుహ ఆగుహ ముందొక వికృతాకారుడు భుజంపై రాతిగదను ధరించి అటూ ఇటూ తిరుగుతున్నాడు. వాడికి పెద్ద ముక్కు, చేటల్లాంటి చెవులు వున్నాయి. కళ్ళు ఎర్రగా చింత నిప్పుల్లా వున్నాయి నోటి నుండి బయటకు వచ్చిన కోరల్తో అతి భయంకరంగా వున్నాడు.

గుహలో నుండి దట్టమైన పొగలు బయటకు వస్తున్నాయి. అది సాంబ్రాణి, అగరు ధూపాలు.

ఆ వాసనలతో ఆ ప్రదేశ మంతా నిండిపోయింది. యిం తలో. .

గుహలోనుండి ''విరుపా శిష్యా విరుపా!' అన్న పిలుపు వినవ చ్చింది. ''వచ్చే గురూ!'' అని బిగ్గరగా కేకపెట్టి గుహలోకి వెళ్ళాడు వికృతాకారుడు ఆ గుహలో ఎత్తైయిన నల్లటి కాళికాదేవి విగ్రహం వుంది. దాని ముందొక అగ్ని గుండం మహోజ్వలంగా ప్రజ్వరిల్లుతుంది. దాని నుండి వెలువడుతున్న సాంబ్రాణి అగరు ధూపాలతో గుహాలయమంతా నిం డిపోయింది

ఆ అగ్ని గుండం ముందు పద్మాసనం వేసి కూర్చుని వున్నాడో మాంత్రికుడు. అతని తలపై పింతైన శిఖముడి వేయబడి వుంది. నుదుట విబూది రేఖలు నడుమ ఎర్రటి కుంకుమబొట్టు








వున్నాయి. లోతైన కళ్ళు, పైన నల్లటి కనుబొమ్మలు చూడటానికి అతి భీకరంగా వుంది అతని ముఖం.

శరీరం మీద నక్క చర్మాన్ని ధరించివున్నాడు

తదేక దీక్షతో కాళికాదేవి వదనాన్ని తిలకిస్తున్నాడు.

"ఏమిటి గురూ!" అన్న విరూపుని పలుకులు అతను ఆలకించలేదు.

ఆరోజు కుంభీరద్వీప యువరాణి అలకాదేవి పుట్టినరోజు.

ద్వీప వాసులంతా యువ రాణి పుట్టిన రోజు వేడుకలు అమితానందంతో జరుపుకొంటు న్నారు. ప్రతి వాకిలి ముత్యాల ముగ్గులతో, పచ్చ తోరణాలతో అలరారుతున్నాయి

ఆరోజు ఉదయాన్నే కమ్మటి వీణా నినాదం అలకాదేవిని నిద్రమేల్కొల్పింది.

పన్నీటి జలకాలతో స్నానా దికాలు ముగింపజేసి సరాలంకార భూషితురాల్ని జేసారు చెలులా

ను

సర్వాంగ సుందరియైన అల కాదేవి వయ్యారంగా నడుచుకొం టూ మహారాజు విజయేంద్రుని మం దిరానికి వెళ్ళింది.

ఆమెను చూస్తూనే 'రా తల్లీ రా!' అని అప్యాయంగా పిలిచాడు విజయేంద్రుడు.

యువరాణి వడివడిగా తండ్రి వద్దకు వెళ్ళి కాళ్ళకు నమస్కరించింది.

"చిరంజీవ' అని దీవించి రెండు చేతులలో ఆమెను లేపదీసి ఆనందంతో కౌగిలించుకొన్నాడు.

విజయేంద్రుని ప్రక్కనే వున్న మహామంత్రి సోమదత్తుని జూసి "మహామాత్యులకు ప్రణామములు" అందామె

"దీర్ఘాయుష్మాన్ భవ" అని దీవించి "మహారాజా ఇక మన కుల దైవం కుంభీరుని ఆలయానికి బయలు దేరుదామా"

అలకాదేవి తండ్రి వైపు చూసింది.

ఆయన మందహాసం చేసాడు అది అంగీకార సూచన





ముందు వందిమాగధులు దారి తీసారు.

యువరాణీ మహారాజుతో కలసి రాజభవనం వెలుపలికి వచ్చింది.

వారిని చూస్తూనే ద్వీప వాసులంతా పట్టరాని సంతోషంతో జయ జయ ధ్వానాలు పలికారు.

యువరాణి, మహారాజు రధాన్ని అధిరోహించారు.

రదం కదిలింది.

వెనువెంట మహామంత్రీ తదితరులు గుర్రాలపై బయలు దేరారు

అలా వెళ్ళి వెళ్ళి సముద్రతీరాన వున్న కుంభీరనాధుని ఆలయం చేరుకున్నారు.

అలకాదేవి రధం దిగి తండ్రితో కలసి దేవాలయంలోనికి వెళ్ళింది

కుంభీరనాధునికి భక్తితో నమస్కరించింది.

అర్చకులు ఆ కులదైవాన్ని అనేక విధాల పూజించారు. తీర్థప్రసాదాలు భక్తితో స్వీకరించి ఆలయం వెలుపడి వచ్చారు.

అలా గుడిలో నుండి బయటకు వస్తున్న అలకాదేవి దృష్టి సముద్రం వైపుమళ్ళింది.

అప్పుడు ఓవింత దృశ్యం ఆమెకళ్ళపడింది.

"నాన్నగారు అటు చూడండి" అందామె ఆశ్చర్యంతో.

అందరి దృష్టి సముద్రం మీదకు మళ్ళింది.

నక్కలు కూర్చిన రధమొకటి అతివేగంగా ఆకాశంలో ఎగురుకుంటూ వస్తోంది.

రెప్పవాల్చకుండా అంతా దానినే చూడసాగారు.

అందులోంచి క్రిందకు దిగాడు ఖిఖీరధుడు విచిత్రమైన అతని రూపురేఖల్ని వింతగా చూడసాగారు అక్కడున్నవారంతా

మహామంత్రి సోమదత్తుడు అతని వద్దకు వెళ్ళి, "ఎవరు స్వామీ తమరు? ఏం పనిమీద ఇలా విచ్చేసారు? అని వినయుంగా అడిగారు.



దానికి ఖీఖీరధుడు చిరు నవ్వు నవ్వి, '' మేము మహామాంత్రి కులం. ఈ రోజు మీ యువరాణి అలకాదేవి జన్మ దినము కదా! ఆశ్వీరదించవచ్చాము '' అన్నాడు.

'' తమ రాకతో మాకుంభీర ద్వీపం పావనమైంది. దయచేయం డి '' అని మహారాజు, యువరాణి చెంతకు తీసుకుని వచ్చాడు.

అలకాదేవి ఆ మహామాంత్రి కునికి నమస్కరించింది.

'' చిరంజీవ '' అని దీవిం చాడు ఖీఖీరధుడు.

'' మహాత్మా తమరాకకు కారణం ఏమిటో తెలుపగలరా ? '' అడిగాడు మహారాజు

'' చెబుతా మనం ముందు రాజమందిరం చెరుకుందామా ? అన్నాడు.

'' అవశ్యం ''

అందరు తిరిగి రాజమంది రం చేరుకున్నారు.

మహారాజు, యువరాణి అల కాదేవి, మాంత్రికుడు ఖీఖీరధుడు, మంత్రి సోమదత్తుడు రహస్య మందిరంలో సమావేశం అయ్యారు.

'' విజయేంద్ర నీ కుమార్తె అలకాదేవి కారణజన్మురాలు ఈమె సాధించవలసిన మహత్కార్యం ఒకటి వుంది '' '' మహత్కా ర్యామా ? ఏమిటది '' అని ఆశ్చ ర్యంగా అడిగారు మహారాజు.

''సమయం వచ్చినప్పుడు అంతా మేమే చెబుతాం ముందు ఈ చిరంజీవిని నా శిష్యురాలిగా స్వీకరించి ఆమెను సకలాస్త్ర శస్త్ర విద్యాపారంగతురాల్ని చేస్తాను. ఏమమ్మా అలకా ఏమిటి నీ వుద్దేశ్యం అని అడిగారు ఖీఖీర ధుడు.

'' ధన్యురాల్ని గురుదేవ తమ వంటి మహామాంత్రికుల దగ్గర శిష్యరికం చెయ్యడం కన్నా వేరే భాగ్యమేముంటుంది '' అన్నదామె.

'' అయితే నీవు ఏడాది పాటు మాతో వుండాలి మేము ఎక్కడ సంచరిస్తే అక్కడకి రావాలి.

(ఇంకావుంది)






స్పెషల్ క్విజ్ బిట్స్ ప్రశ్నలు

హైదరాబాద్‌లోని ఆంధ్రబాలికల పాఠశాల ఎప్పుడు నెలకొల్పిరి? ఎవరు నెలకొల్పిరి?

ఆంధ్ర రాష్ట్రము కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసినది ఎవరు? ఎప్పుడు? ఎక్కడ ప్రారంభించిరి?

3. ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు తొలిసారి ఎక్కడ నెలకొల్పిరి? ఎప్పుడు?
4. తెలుగులో మొట్టమొదటి వార్తా పత్రిక ఏది?
5. ఆధునిక యుగంలో మహాకవి అని ఎవరిని పిలుస్తారు?
6. గాన సుధాకర అను బిరుదు ఎవరికి కలదు?
7. భారత కోకిల అని ఎవరికి బిరుదు?
8. తెనాలి రైల్వేస్టేషన్ వద్ద నల్లజెండా ప్రదర్శన నిర్వహించిన వ్యక్తి ఎవరు?

9 ఆంధ్ర రాష్ట్ర మొదటి రాజధాని ఏది? ముఖ్య మంత్రి ఎవరు?

10 కాంగ్రేసు పార్టీ యొక్క అధికారిక చరిత్రకారుడెవరు?

11 అల్లూరి సీతారామరాజు ముఖ్య అనుచరుడు ఎవరు?

12 సీతారామరాజు దాడిచేసిన తొలి పోలీస్‌స్టేషన్ ఏది? ఎప్పుడు?


13 విజయవాడ కాంగ్రెస్ సభలో త్రివర్ణ పతాకమును రూపొందించినది ఎవరు?

14 ఆంధ్రమహిళా సభ వ్యవస్థాపకురాలు ఎవరు?

15 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఎప్పుడు, ఏర్పడినది? తొలి కార్యదర్శి ఎవరు అధ్యక్షుడెవరు?

16 మొట్టమొదట తెలుగులో ముద్రించబడిన గ్రంథమేది? ఎప్పుడు?

స్పెషల్ క్విజ్ జవాబులు (43) పేజీలో

నాటిక

చిలుక సందేశం

పురాణపండ రంగనాథ్

(తెర లేచేసరికి రంగస్థలానికి మధ్యగా ఒక బాలిక ఆకుపచ్చటి దుస్తులతో పూలు, పళ్ళు, కిరీటంతో ఒక చెట్టువలె నిలచి వుంది. రంగస్థలం అంతా క్రమంగా కాంతి వ్యాపించింది. వీనుల విందైన సంగీతం వినిపిస్తుంది.

ఒక వైపు నుంచి చిలుక ముక్కు ఆకారంతో వున్న బాలిక రెక్కలు ఆడిస్తూ ప్రవేశించి, చెట్టు చుట్టూ ప్రదక్షిణం చేస్తూ యిలా పాడింది.)

చిలుక : చిలుకను నేను. బంగారు పలుకుల మొలకను నేను
వనదేవత మా అమ్మ, భూదేవికి మొలచిన కొమ్మ
సరస్వతి చేతి బొమ్మను నేను, పిల్లాపాపల నేస్తం
నేను, చిలుకను నేను! బంగారు పలుకుల మొలకను
నేను!

చెట్టు : (ఆశీర్వదించినట్టు చేయి కదిపింది)

చిలుక : అమ్మకు దండం పెడతాను. అమ్మకు అందం
తెస్తాను. మా అమ్మకు ఆనందం కలిగిస్తాను.

(అని ముమ్మారు తిరిగి ఒక పక్కకు వెళ్ళి పోయింది).

(సస్పెన్స్. భయవాతావరణాన్ని సూచించే ధ్వని)









కట్టెలవాడు (ఒక ప్రక్క నుంచి వస్తూ) చెట్టూ కొట్టే; పిట్టా
పట్టే మడిసిని నేను, కొమ్మా కొట్టే; బొమ్మా చేసే
మడిసిని నేను, ఒక్క వేటుకు చెట్టు కూల్చే
పుట్టెడు కట్టెలు చేతపట్టే మడిసిని నేను, టేకు,
మద్ది, వేప, మర్రి ఏ చెట్టునైనా కొడతాను నాగొడ్డ
లికి నైవేద్యం పెడతాను చెట్టూ కొట్టే పిట్టా పట్టే
మడిసిని నేను.

(అని చెట్టు చుట్టూరా తిరిగి నాణ్యం పరిశీలించి మరొక ప్రక్కకు వెళ్ళి చెట్టు కొట్టే ప్రయత్నం చేశాడు.)



చెట్టు (కదిలింది. కళ్ళు తెరిచింది. విలుకవైపు చూసింది)
వనదేవతను నేను, నవజీవన దాతను నేను,
పూలూ, పళ్ళూయిస్తాను, ఆకులు కొమ్మలు
యిస్తాను, వేళ్ళ నిండా మట్టిని పట్టే భూసారాన్ని
కాపాడతాను, రంగు రంగుల పక్షులకు ఇంటిని
నేను, పంచరంగుల లోకానికి ఆక్సిజన్ని నేను,



నన్ను కొట్టే ఆమనిషిని చూడు వాడి దురాగతాన్ని ఆపు!

చిలుక : (చెట్టు చుట్టూ తిరుగుతూ) అలాగేనమ్మా! అలాగే నమ్మా! అహంకార మనిషి దురాగతం ఆపుతాను, నిన్ను నేను రక్షిస్తాను.. రక్షిస్తాను..

(లైట్లు ఆరిపోయాయి - మరల వెలిగాయి)

కట్టెలవాడు : (గొడ్డలి పదును చూసుకొని చెట్టుకి వేగంగా, లయబద్ధంగా ప్రదక్షిణం చేసి ఒక కొమ్మపై వేటు వేయబోయి ఆశ్చర్యంగా, హఠాత్తుగా ఆగిపోయాడు. ఆ కొమ్మ దగ్గర మెరుపు మెరసినట్లనిపించింది. మరల గొడ్డలి పదును చూసుకొని రెండవ వైపు వేటు వేయబోయి అక్కడేదో కనిపించినట్లు స్తంభించి పోయాడు. ఈ సారి ముందు వైపునకు వచ్చి వేటు వేయబోయాడు లైట్లు ఆరిపోయాయి వెలిగే సరికి చెట్టు మొదలు దగ్గర చిలుక ఒక బోర్డు పైకెత్తి నిలచివుంది. ఆ బోర్డుపై ఇలా వ్రాసి వుంది. "ఇవాళ వద్దు! రేపు!"






కట్టెలవాడు : (ఏమనుకొన్నాడో గొడ్డలి భుజాన వేసుకుని దిగాలుగా వెళ్ళిపోయాడు).

చిలుక : (ఆనందంగా) అమ్మకు దండం పెడతాను. అమ్మకు అందం తెస్తాను. మా అమ్మకు ఆనందం కల్గిస్తాను.

(అని చెట్టు చూట్టూ తిరుగు తూ నృత్యం చేస్తుంది).

చెట్టు : (దీవిస్తుండగా)

నేపథ్యంలో : "వృక్షో రక్షతి రక్షితః"


(అని గంభీరంగా వినిపిస్తుంటుంది)

(లైట్లు ఆరిపోయాయి) (అయిపోయింది.)

చిన్నమాట :

ఈ అంశాన్ని బాలబాలికలు తమ తమ స్కూల్స్ వార్షికోత్సవాలలో సులభంగా ప్రదర్శించుకొనవచ్చును. అలా ప్రదర్శించే వారు రచయితకి చిన్న కార్డుపై తెలియ చేయండి.

పురాణపండ రంగనాథ్,
29-10-30
సూర్యారావు పేట
విజయవాడ-2








ఇక జరగదనీ అతడు చెప్పాడు. ఆ రోజున ఇంత చక్కటి ఆలోచన చెప్పిన వారు కూడా లేరు.

ఎమెరిక్ క్రూస్: ఇతడు ఫ్రాన్స్ దేశీయుడు. తన పూర్వులకంటే ఎంతో విశాల దృక్పథంతో ఆలోచించాడు. అతడి ఆలోచన యూరప్ ఖండానికి మాత్రమే పరిమితం కాలేదు. భారతదేశాన్ని, చైనాను కూడా చేర్చి ఒక ప్రపంచ సమితికి 1623 లో పథకం రూపొందించాడు. ఇది జరిగి మూడువందల యాభైసంవత్సరాలు దాటింది. యుద్ధాలు సంభవించడానికి గల ఆర్థిక కారణాలను గురించి ఆ కాలానికి సరిపోయే భావాలు ఎన్నో అతడికి వున్నాయి. అవి ఈ రోజున మనం దినపత్రికలలో చదివే వార్తల మాదిరిగా ఉండేవి. 'స్వేచ్ఛా వ్యాపారాన్ని' ప్రోత్సాహించడం అతడి ప్రపంచ సమితి లక్ష్యం అంటే ఒక దేశపు సరుకుల మీద మరో దేశం దిగుమతి పన్నులు విధించకుండా, అన్ని దేశాలు ఒక అంగీకారానికి రావడం శాంతి సాధనకు, వాణిజ్య సహకారం అతిముఖ్యమని అతడు విశ్వసించాడు. ఆహారం, స్నేహం తగినంత లేకపోవడమే అనేకనేక అంతర్జాతీయ వివాదాలకు మూలకారణమని క్రూస్ 350 ఏళ్ళక్రితమే స్పష్టంగా గుర్తించాడు. అతడు సూచించిన ప్రపంచసమితికి "శాశ్వత మండలి ఉంటుంది. అది ఒక 'తటస్థ నగరం' లో సమావేశమవుతూ వుంటుంది. రెండు వేర్వేరు దేశాల నడుమ సంభవించే వివాదాలలో ఏ పక్షాన్నీ సమర్థించకుండా మౌనం వహించేది తటస్థ నగరం. ఇటువంటి నగరంగా 'వెనిస్' ను అతడు సూచించాడు. మండలి ఓటింగ్ పెట్టి, అధిక సంఖ్యాక సభ్యుల అభిప్రాయం ప్రకారం వివాదాలను పరిష్కరిస్తుంది. చర్చలు విఫలమైతే, సంఘర్షణ సంభవిస్తే, దానిని అణచివేయడానికి, క్రమస్థితిని కాపాడటానికి 'ప్రపంచ పోలీసు దళం' ఒకటి వుంటుంది." ఇవీ అతని భావపరంపరలో కొన్ని అంశాలు.


(అయిపోయింది.)



స్పెషల్ క్విజ్

జవాబులు :

1. 1928సం., కందుకూరి వీరేశలింగం
2. పొట్టి శ్రీరాములు, 1952 అక్టోబరు19న, మద్రాసులో
3. 1954 సం.లో గుంటూరు నందు
4. సత్యదూత.
5. శ్రీరంగం శ్రీనివాస రావు (శ్రీ. శ్రీ)



6. మంగళంపల్లి బాలమురళీ కృష్ణ
7. సరోజినీ నాయుడు
8. వి. ప్రసన్నయ్య శాస్త్రి
9. కా[illegible]లు, టంగుటూరి ప్రకాశం పంతులు
10. భోగరాజు పట్టాభి సీతారామయ్య
11. [illegible], [illegible] గరటండోగ
12. చింతపల్లి, 1922 ఆగష్టు 22న
13. పింగళి వెంకయ్య
14. దుర్గాబాయి దేశ్‌ముఖ్
15. 1918 [illegible] వెంకటప్పయ్య, న్యాపతి సుబ్బారావు
16. బైబిల్ క్రీ.శ. 1747

మీకు తెలుసా?

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో 1942 ఆ[illegible] 8వ తేది స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఆరోజు అఖిల [illegible]త కాంగ్రెస్ మహాసభ బొంబాయిలో సమావేశమై "క్విట్ ఇండియా" తీర్మానాన్ని ఆమోదించింది

2 ఆనాటి నినాదమే కరో యా మరో - గాంధీజీ

కలౌ వెంకటేశాయ ఓం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాయనమః కలౌ స్కందాయ



శ్రీ వల్లీ దేవ సేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి
దేవస్థానం - ఇంద్రకీలాద్రి,
కొత్త పేట, విజయవాడ - 1

దేవస్థాన నిర్మాత : శ్రీ యిద్దిపిల్లి గురువులు దాసు

- పూజా రుసుము వివరములు -

1	శాశ్వత నిత్యపూజ	1116-00
2	కృత్తిక లేక శుద్ధ షష్టి శాశ్వత పూజ	500-00
3	శాశ్వత పూజ (సంవత్సరమునకు ఒకసారి)	250-00
4	నిత్యపూజ (నిత్యము 1 సంవత్సరమునకు)	150-00
5	కృత్తిక లేక శుద్ధ షష్టి (సంవత్సరము చందా)	50-00
6	సంవత్సరమునకు ఒకసారి నిత్యపూజ	30-00
7	కృత్తిక లేక శుద్ధ షష్టి పూజ ప్రతినెల	10-00
8	11 ద్రవ్యముల అభిషేకములు	150-00
9	శాంతికళ్యాణము	600-00

గమనిక : ఉభయదాతలు పూజసమయమున రాని యెడల వారికి ప్రసాదు పోస్టుద్వారా పంపబడును. చిరునామాలో మార్పు ఉన్నఎడల తెలుపగలరు.

గమనిక : దేవస్థానము తెరచి వుంచువేళలు ఉ గం. 6 మ 12,5 రాత్రి 8 వరకు

ఇట్లు
యిద్దిపిల్లి సత్యానారాయణ
వంశపారంపర్య ధర్మకర్త

చిన్నకథ

[illegible]

రచన: కోటంరాజు

అది రామాపురం అనే చిన్న పల్లె. ఆ ప[illegible] ఒక [illegible] ప్రకాశరావు అనే [illegible] వున్నాడు ఇతనికి [illegible] పిల్లలు వున్నారు [illegible] రామారావు [illegible] భాస్కరరావు. అయితే [illegible] పేద కుటుంబము [illegible] [illegible] తండ్రి [illegible] ప్రకాశరావు [illegible] [illegible]

[illegible]

[illegible]

పెరిగి పోయినాయి తండ్రిని అడగటానికి చాలా బాధపడ్డాడు తండ్రి సంపాదించిన డబ్బు [illegible] వానికే సరిపోవటములేదు. [illegible] బట్టలు ఏం కుట్టించగ [illegible] అట్లాగే కాలం గడుస్తున్నది. అలాకొంత [illegible] బట్టలు పూర్తిగా [illegible] అయిపోయినవి. [illegible] అడుగుట తప్ప [illegible]

[illegible] భాస్కరరావు తండ్రి [illegible] బట్టలు [illegible] బట్టలు కుట్టించవా [illegible] తండ్రి దగ్గర [illegible] [illegible] ప్రకాశరావు, [illegible] ప్రకాశరావు [illegible] చెప్పాడు.




కాగితాలపై ప్రకాశరావు వ్రేలిముద్ర వేశాడు. 100 రూపాయలు తీసుకొచ్చుకున్నాడు. పాపం భాస్కరరావుకు 100 రూపాయలు పెట్టి బట్టలు కుట్టించాడు. క్రొత్త బట్టలు వేసుకున్నాక బూట్లు కావాలని కోర్కె వచ్చింది. తండ్రిని బూట్లు కొని పెట్టమని అడిగినాడు. డబ్బు లేదు గదా నాయనా అప్పుతీసుకున్నా 100 రూపాయలు నీబట్టలకే సరిపోయాయి కదయ్యా అని జాలి ముఖంతో కుమారుని తలపై చేయి వేసి దీనంగా చెప్పేడు ప్రకాశరావు. అంతటితో భాస్కరరావు తటాయన తండ్రి వైపు చూసి, అదేమిటి నాన్నగారు, నిన్న మీరు ఆ వడ్డీ వ్యాపారిని దగ్గర 150 రూపాయలు తీసుకున్నారు కదా! 100 రూపాయలు బట్టలకు పోను ఇంకా 50 రూపాయలు వున్నాయి కదా! అని ఆశ్చర్యంగా అడిగాడు. లేదయ్యా నేను ఆ వ్యాపారి దగ్గర తీసుకున్నది 100 రూపాయలు మాత్రమేనయ్యా అని చెప్పినా వినకుండా భాస్కరరావు వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్ళి ఆనాటి రోజున మా నాన్న ప్రకాశరావు వ్రేలిముద్రలు వేసిన కాగితాలు ఒక్కసారి చూపించమని వడ్డీ వ్యాపారిని అడిగేడు. వ్యాపారి కాగితాలుతెచ్చి చూపించాడు. దానిమీద ప్రకాశరావు150 రూపాయలు అప్పుగా తీసుకున్నట్లుగా వ్రాసివున్నవి. వడ్డీ వ్యాపారిని భాస్కరరావు నిలదీశాడు ఆ వ్యాపారి భాస్కరరావును తప్పు జరిగినందున క్షమించమని కోరాడు అంతట భాస్కరునికి మనస్సులో బాధ కలిగించి. మానాన్నకు చదువు రాని కారణాన కదావడ్డీ వ్యాపారి మోసం చేయటానికి తలపడ్డాడు ఈగ్రామంలో ఈ విధంగా ఎందరు చదువు రానివారు దళారుల మోసానికి గురౌతున్నారో నని 10వ తరగతి చదువుచున్న భాస్కరరావు గ్రామములో చదువు రాని వారందరకు రాత్రిపూట వీధి దీపాల క్రింద చదువు చెప్పుట ప్రారంభించాడు వారిలో భాస్కరరావు తండ్రి లేక ప్రకాశరావు కూడా భాస్కరరావుకు శిష్యుడే! ఒక్కరు మాసంలో ఆగ్రామములో వున్న నిరక్షరాస్యులలో 80%ను




అక్షరాస్యులుగా చేయగలిగాడు భాస్కరుడు. ఈ విషయం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాని కి తెలిసింది. వెంటనే భాస్కర రావును ప్రభుత్వము గుర్తించి తగిన బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి ప్రదాన ఉత్సవంలో పాల్గొన్న అనేక ప్రభుత్వ అధికారులు, అనధికారులు భాస్కరరావును కొనియాడుతూ నీవు పేరుకు తగినట్లుగానే ప్రకాశిస్తున్న సూర్యుని లాంటివాడివి నీ బుద్ధి తెలివి తేటలతో గ్రామములోని వారంతా చదువుకున్నారు నీలాగే ప్రతి గ్రామములోని విద్యార్థులు గ్రామ ప్రజలను అక్షరాస్యులుగా చేయాలని నీవు వారందరికి ఆదర్శ భాస్కరుడు కావాలని కొనియాడారు. మరియు అతనికి "యువ భాస్కరుడు" అని ప్రభుత్వం బిరుదు ప్రదానంచేసి, భాస్కరరావుకు ప్రభుత్వం తరుఫున ఉన్నత విద్య చెప్పించటానికి ఏర్పాటు చేసింది.

పదు సంఖ్యలు గలవి

పంచగంగలు కావేరి, తుంగభద్ర కృష్ణవేణి, గౌతమి, భగీరథి.

తల్లులు రాజు భార్య, అన్న భార్య, గురుభార్య, భార్యను గన్న తల్లి, తన్ను గన్న తల్లి.

తండ్రులు తన్ను గన్నవాడు, తన కల వేడుకల చేసిన వాడు, విద్య చెప్పిన వాడు, ఆపదయందు భయము తీర్చి రక్షించినవాడు. విపత్తులో అన్నము పెట్టి కాపాడిన వాడు.


పంచాంగములు తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణ

పంచమహాపాతకములు [illegible]

వన్నెలు తెలుపు, ఎరుపు, నలుపు, ఆకుపచ్చ, పసుపు

పంచామృతములు : ఉదకం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె.

పంచప్రాణములు : ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము





ఆంధ్ర నాయక శతకము

పరిచయం : శ్రీకాసుల పురుషోత్తమ కవి భట్ట రాజ వంశజుడు. కాలము క్రీ.శ. 18 వ శతాబ్ద ప్రాంతం. పురుషోత్తమ కవి ప్రధానంగా భక్తి భావ - సౌందర్య పోషణం భగవంతుడ్ని వ్యాజ స్తుతిచేయడం. ఈ శతకంలో కనిపిస్తుంది. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు అనేక మహాసభలలో బమ్మెర పోతరాజు భాగవతం వ్రాయకపోతే పురుషోత్తమ కవి వ్రాసే వాడని మహోత్సాహంతో, కిన్నెర కంఠంతో ఆయన పద్యాలు పఠించవారని నానుడి. భట్టరాజ కులంవారి స్తోత్రాలతో సరస్వతీదేవి 'పరికల్పిత సాన్నిధ్యం' కలదని కాళిదాసుని అభివర్ణనం. ఈ మహానీయుడ్ని కన్న పుణ్య దంపతులు రమణమాంబ, ఉప్పలరాజులు ధన్యజీవులు. అద్దంకి తిరుమలాచార్యులు గిరి గురుస్థై తరించాడని నానుడి.

మాన్యహితుడేనని తనను సూర్చి చెప్పుకొన్నాడు. ఈ మహనీయుని జన్మస్థలం కృష్ణాజిల్లా దివిసీమకు చెందిన పెరంప్రోలు గ్రామం. ఇతని వంశీకులు ఇప్పటికీ ఆ గ్రామంలో ఉన్నారు. వారిది కాశ్యప గోత్రం. ఈ కవి మనసా హరిపాదము లాశ్రయింపవే, పరాకు భద్ర శైల రామా! భక్త కల్పకద్రుమా! అను మకుటములుగల రెండు శతకాలను, ఆంధ్రనాయక శతకమునూ, హంసలదీవి గోపాల శతకమునూ రచించినాడు ఆంధ్ర శతక సాహిత్యములో ఆంధ్ర నాయక శతకమునకు విశిష్ట స్థానం ఉన్నది. చిత్ర చిత్ర ప్రభావ! దాక్షిణ్యభావ! హత విమత జీవ! శ్రీ కాకుళాంధ్ర దేవ! అనేది యీ శతకానికి మకుటం కృష్ణామండలంలో శ్రీకాకుళ పుణ్య క్షేత్రంలో వెలసిన ఆంధ్రవిష్ణు దేవుని వ్యాజనిందా సుందరంగా ఈ కవి స్తుతించినాడు. వ్యాజనిందా రూపమున రచింపబడ్డ శతకం బహుశా ఆంధ్ర భాషలో ఇదేనేమో. విశ్వనాధసత్యనారాయణగారికి నచ్చిన శతకాలలో ఆంధ్ర నాయక శతక మొకటి. ఒక్క ఆంధ్ర నాయక శతకంలోనే

ఆంధ్ర కవిలోకంలో చిరంజీవియైన కవి శ్రీ కానుల పురుషోత్తమ కవి

ఆలు నిర్వాహకురాలు భూదేవి యై
యఖిలభారకు డనునాఖ్య దెచ్చె
నిష్ట సంపన్నురాలు ఇందిర భార్యయై
కామితార్థదు డన్న ఘనత దెచ్చె
కమల గర్భుడు సృష్టికర్త తనూజు డై
బహుకుటుంబకు డన్న బలిమి దెచ్చె
గలుష విధ్వంసని గంగ కుమారి యై
బతిత పావను డన్న ప్రతిభ దెచ్చె

నాండ్రు బిడ్డలు దెచ్చు ప్రఖ్యాతి గాని
మొదటి నుండియు నీవు దామోదరుడవె
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమత జీవ, శ్రీ కాకుళాంధ్ర దేవ

చిత్ర చిత్ర, ప్రభావ = మిక్కిలి ఆశ్చర్యకరములైన మహిమలు కలవాడా; దాక్షిణ్య భావ = దయతో గూడిన మనస్సు గలవాడా; హత, విమత, జీవ = కొట్టబడిన శత్రువుల ప్రాణములు గలవాడా; శ్రీ కాకుళ + ఆంధ్రదేవ = శ్రీకాకుళ క్షేత్రమునందు ఆంధ్ర విష్ణువు అను పేరుగల స్వామీ, నిర్వాహకురాలు = సమర్థురాలై భరించు; భూదేవి = భూమి, ఆల + ఐ = ఒక భార్య అగుటచేత; అఖిల భారకుడు = సమస్తమును మోయువాడు; అను = అను; ఆఖ్యన్ = పేరును (కీర్తిని); తెచ్చెన్ = నీకు తెచ్చెను, ఇష్టసంపన్నురాలు = కోరిన సంపదకలిగిన; ఇందిర = లక్ష్మీదేవి; భార్యయై = భార్య అగుటచేత; కామితార్థకుడు = కోర్కెలను ఇచ్చువాడు; అన్న = అను; ఘనతన్ = గొప్పతనమును; తెచ్చెన్ = నీకు తీసికొని వచ్చెను, సృష్టికర్త = సకలమును సృజించినవాడు; తనూజుడై = కన్నకొడుకగుటచేత; కమల గర్భుడు = బ్రహ్మ; బహు




కుటుంబపుడు = పెద్ద సంసారము గలవాడు; అన్న = అను; బళిమి = బలమును (అతిశయమును), తెచ్చెన్ = నీకు కలిగించెను;

కలుష విధ్వంసిని = పాపములను నశింపజేయు; గంగ = గంగానది; కుమారియై = కూతురు అగుటచేత; పతిత పావనుడు = పాపులను పవిత్రులను జేయువాడు; అన్న = అను; ప్రతిభన్ = ఉన్నతిని; తెచ్చెన్ = నీకు తెప్పించెను; ఆండ్రు = భార్యలును; బిడ్డలు = సంతానమును; తెచ్చు = సంపాదించు; ప్రఖ్యాత = ప్రతిష్ఠ; కాని = తక్క; మొదటినుండియున్ = ఆది నుండియు; నీవు = నీవు; దామోదరుడవె = నిష్ప్రయోజకుడవె;

తాత్పర్యము : స్వామి! శ్రీ కాకుళ పుణ్యక్షేత్రమున వెలసిన ఆంధ్ర విష్ణువు అనుపేరు గలదేవా! సర్వాన్నీ మోసే భూదేవి అనే భార్యవల్ల అఖిల భారకుడనీ, గొప్ప సంపద కలిగిన లక్ష్మీదేవి అనే మరో భార్య వల్ల కామితార్థ ప్రదాయకుడనీ, సృష్టికర్త అయిన బ్రహ్మ అనే కొడుకు వల్ల పెద్ద సంసారి అనీ, పతిత పావని అయిన గంగానది అనే కూతురువల్ల పతిత పావనుడనీ, ఇలా భార్యవల్లా, పిల్లలవల్లా నీకు ప్రఖ్యాతి కలిగింది. అంతే గాని స్వయంగా నీవు ఏమి చేతగానివాడవే. కష్టమొకరిది ఖ్యాతి ఒకరిది ఏదేమైనా నీ కుటుంబమంతా గొప్పదే అనే స్తుతి ఈ నిందా వ్యాజంలో గర్భితంగా ఉన్నది


దామోదరుడు = ఉదరంపై పసుమాల కలవాడని అర్థం (విష్ణుదేవుడు) లోకంలో నిష్ప్రయోజకుడు అనే అర్థంలో కూడా వాడతారు





వ్యాఖ్యాత : శ్రీ తనగల నరసింహస్వామి
ప్రధాన అధికారి తెలుగు విభాగం (రిటైర్డ్)
ఆంధ్రలయోలా కాలేజి, విజయవాడ - 8.







మర్రిచెట్టు క్రింద నెమలి, కోయిల తమ మిత్రులైన కుందేలూ, కోతి కోసం ఎదురుచూడసాగాయి. సమయం కోసం కాచుకొని కూర్చున్న ఎలుగుబంటు, నక్క, తమకు చక్కటి అవకాశం చిక్కినందున సంతోషించాయి. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుందేలు, కోతీ, కోయిలా, నెములల మధ్య కలహాన్ని పెట్టాలని అనుకొన్నాయి. అనుకోవడమే తడవుగా నక్క, ఎలుగుబంటూ మర్రిచెట్టు దగ్గరకు వెళ్ళాయి. వీటిని చూచి చెట్టు క్రింద నున్న నెమలి, కోయిలా ఒకళ్ళ ముఖం ఒకళ్ళు చూసుకొన్నాయి.

నక్క వాటిని మాటల్లోకి దింపుతూ, 'నెమలిగారూ! మీ నాట్యం అద్భుతం! మీలాగా గొప్పగా నాట్యం చేసే వాళ్ళు ఈ ప్రపంచం మొత్తంలో ఎవరూ లేరు - అని నానమ్మకం. మీ నృత్యం ఎంత భావయుక్తంగా వుంటుందనీ'' అంది.


నెమలి ఈ మాటలకు నవ్వి ఊరుకొంది. నక్క అక్కడితో ఆగకుండా ''కోయిలమ్మా! నీ పాట మాత్రం తక్కువదా! నీవు కమ్మని కంఠమెత్తి పాడుతుంటే లోకాలన్నీ స్తంభించి పోతాయి. నిజంగా నీది గంధర్వ గానం అనుకో'' అంది.

నక్క యిలా మాట్లాడటం నెమలికీ, కోయిలకూ వింత అన్పించింది. నక్క మాత్రం ఎలుగుబంటు వైపు తిరిగి ''ఎలుగు మావా! నువ్వు నెమలిగారి నాట్యాన్ని చూశావా! కోయిలమ్మ పాటను విన్నావా?'' అని అడిగింది.

ఎలుగుబంటు లేదంటూ తల అడ్డంగా తిప్పింది.

''అరరె! భలేవాడివే! కోయిలమ్మ పాటకు నెమలి గారు నాట్యం చేయుటం చూసేవాళ్ళకు ఆకలిదప్పులు కూడా తెలియవు'' అంటూ నక్క - నెమలీ, కోయిల వైపు తిరిగి, ''మా ఎలుగు మావ మీ ఆటపాటలు యింతవరకు ఎరుగడంట, ఒక్కసారి మీరు మాకు అదృష్టం కలిగించండి'' అంటూ ప్రార్థించింది.



నెమలికీ, కోయిలకు వాటి మీద జాలికలిగింది. కానీ అవి మాత్రం ఏంచెయ్యగలవు? తమ మిత్రులు కుందేలు, కోతి లేవుకదా! యిక డప్పు ఎవరు వాయిస్తారు? తాళం ఎవరు వేస్తారు? అదే మాట అవి నక్కతో అన్నాయి.

అందుకు నక్క - ముఖం విచారంగా పెట్టి "అయ్యో మీరింత అమాయకులు గనుకే మిమ్మల్నిద్దరినీ ఆ కుందేలూ, కోతి మోసం చెయ్యగలుగుతున్నాయి. మీరు మాత్రం యింకా తెలివితక్కువగా "కుందేలు అన్న" 'కోతిబావ' అంటూ వాళ్ళ కోసం కలవరిస్తున్నారు" అంది.

ఈ మాటలకు నెమలీ కోయిలా ఆశ్చర్యపోయాయి. నెమలి ఆశ్చర్యం నుండి తేరుకొంటూ, "అదేమిటి నక్క బావా! కుందేలన్న, కోతిబావా, మమ్మల్నేం మోసం చేశారు?" అని అడిగింది.

నక్క తన ఎత్తు పారుతున్నందుకు లోలోన సంతోషిస్తూ గొంతుసర్దుకుని. "ఈ రోజు ఉదయం నేను కళ్ళారా చూశాను, కుందేలూ, కోతి కొండ అవతల ప్రక్కన ఉన్న సరోవరం దగ్గర హంసతో స్నేహం కలిపి దానిని ఒకటే పొగిడేస్తున్నాయి."


"అందులో తప్పేముంది? రేపు నేనూ, కోయిలా కూడా వెళ్ళి ఆ నూతన మిత్రుడిని కలుసుకుంటాం" అంది నెమలి.

"మీరెంత పిచ్చి మొహాలో! [illegible] హంసను మెచ్చుకోవడంలో తప్పులేదు - కానీ నిన్నూ, కోయిలన్నూ, అనవసరంగా తిట్టాయి అబ్బ! నేను వినలేకపోయాననుకో!" అంది చెవులుమూసుకొంటూ.

"ఏమన్నాయి? చెప్పు!" అన్నాయి నెమలి, కోయిలలు.

"నెమలి గారూ! మీ నాట్యం కంటే హంసనడకే ఎంతో బావుంటుందట! మీవి అన్నీ పిచ్చిగంతులంట ఇక కోయిలమ్మా! నీ గురించేమందో తెలుసా? నువ్వు కారు నలుపట, బొగ్గులా, నల్లగా




(11వ పేజీ నుంచి.


కెళ్ళొచ్చేరు కళ్ళజోడు, విసన కర్ర, బెత్తం తెచ్చి పెట్టడానికి.

'సర్లెండి! ఎవరు తింటే యేం? ఎవరో ఒకరు తిన్నారు కదా' అంటూ ఆవిడ లోపలి కెళ్ళి పోయింది.

నువ్వు కొంచెం మతిమరుపు తగ్గించుకో! అసలు నువ్వే తిని మా మీద పడ్తున్నావేమో అనవసరంగా' అన్నారు మేస్టారు వెనుక నించి

ఆవిడ వినిపించుకోలేదు. లోపలికెళ్ళి పోయింది. మరునిమిషంలో లబలబ లాడ్తూ వెనక్కొచ్చింది. చేతిలో ఒక స్టీలుప్లేటుంది. అందులో ఆరు లడ్డూలున్నాయి

మనిషి మొత్తం ఒణికి పోతుంది


'ఏమిటే! ఏమైందీ-? అని అడిగేరు మేస్త్రారు.

'కొంప మునిగిందండీ! పొద్దున సామాను సర్దుతూంటే పురుగుల మందు మూడు లడ్డూల మీద ఒలికి పోయింది ఈ ఆరూ పక్కన పెట్టి ఆ మూడు పక్కన పెట్టేను. బయట పారేద్దా మని మళ్ళీ ఏదో పనిలో పడి మర్చిపోయేను ఈ ఆరు లడ్డూలు చూస్తే అది గుర్తుకొచ్చింది ఈ లోపు వాటినెవరో తినేశారు. ఎలాగండీ ఇప్పుడూ? ఆ తిన్న వాళ్ళకి ప్రాణంమీద కొస్తే మన పీకల మీదకొచ్చినట్టు కాదండి?

'అనుభవించు! ఎప్పుడూ మతి మరుపే! ఐనా ఎవరూ తినంది ఏం ప్రమాదం ముంచు కొస్తుందిలే? ఇంట్లో ఎలుకలెక్కువే కదా! ఏ ఎలుకలో లాక్కెళ్ళి ఉంటాయి. రేపు చచ్చిపడున్నవి కనబడ్తే గానీ తెలీదు ఎన్ని తిన్నాయో?

ఆ ముక్క వింటూనే మొదటి కుర్రాడు కెవ్వుమని అరచి కిందపడి గిలగిల కొట్టుకుంటూ బిగ్గరగా ఏడవసాగేడు.

'ఏమిట్రా? ఏమైందీ' అనడిగేరు మాస్టారు కంగారుగా 'ఆ లడ్డూలు నేనే తిన్నాను మాస్టారు! ఎవరికీ తెలీదులే అని కక్కుర్తి పడ్డా మాస్టారూ! నే




చచ్చిపోతాం స్టారూ! నన్ను బతికించండి మాస్టారూ!

మేస్టారి మొహాన చిరునవ్వు మెరిసింది. 'లే! లే! ముందులేచి ఏడుపాపి కళ్ళు తుడుచుకో' అన్నారు.


పిల్లలందరూ ఆశ్చర్యంగా చూసేరుమాస్టారు వంక. ఆవిడ గూడా నవ్వుతోంది వాళ్ళని చూసి.

మాస్టారు గొంతు సవరించు కున్నారు.

'వినండి పిల్లలూ! ఇది నేను మీకు చెప్పే మొదటి పాఠం. మీరు ముగ్గురూ మొదటిసారిగా మా ఇంటికి వొచ్చేరు. రేపట్నించీ ఇలాగే పిల్లలు నాలుగు మూలలా తిరుగుతూ ఉంటారు ఎక్కడైనా ఏమైనా విలువైన వస్తువులూ, ఇష్టమైన వస్తువులూ కంటబడచ్చు. మీలో ఏమైనా దొంగ గుణం ఉందనుకోండి. అది మీకు మంచిది కాదూ! మాకూ మంచిది కాదూ! అవునా-'

అవుననన్నట్టు తలూపేరు పిల్లలు. 'అందుకే చిన్న చిట్కా వేసేను. మిమ్మల్ని ఒక్కొక్కరుగా పక్కగదిలోకి అది తెమ్మనీ, ఇది తెమ్మనీ పంపడం అంతా నాటకం. అక్కడ లడ్డూలు ఉంచింది మేమే. అందులో మందేమీ లేదు. ఎవరి మనసన్నా చెదుర్తుందాలేదా అని చూడడమే మాపని. ఒకడు దెబ్బ తిన్నాడు.'

మొదటి కుర్రాడు అది విని తలవంచుకున్నాడు. 'తలవొంచు కోకు ఇప్పుడే తలెత్తాలి. తప్పు చేశావ్ సరే! అదీ అందరికీ సహజమే! దాన్ని ధైర్యంగా ఒప్పుకుని మళ్ళీ చేయక పోడమే బాగుపడ్డానికి మార్గం. ఒక విషయం తెలుసుకో. గదిలో ఎవరూ లేక పోయినా మదిలో ఎవరూ లేరను కోకు. నిన్ను గమనించేవాడు బైట లేడు. లోపలే ఉన్నాడు. వాడు సాక్ష్యం చెప్పినా నీ నోటంట చెప్పాల్సిందే. అలా ఒప్పుకునే పరిస్థితి ఒస్తే ఏమైపోతావ్. అంతకు ముందు బుకాయించిందంతా ఏమ వుతుంది-' ఆగేరు మేస్టారు




'దేనికైనా తుది హెచ్చరిక పొందకముందే మీకు మీరే బాగుపడ్డం మంచిది. మంచి వాడంటే మంచి గుణాలు కలవాడు కాదు చెడ్డగుణాలు లేనివాడు. అన్నిట్లోకీ దొంగగుణం మరీ చెడ్డది. దాని మూలాన నీకూ నష్టం. అవతలి వారికీ నష్టం. ఈ పాఠం మీకు చెబుదామనే ఈ ఏర్పాటు చేసేను. మీలో ఎవ్వరూ దానిజోలికి పోకుండా ఉంటే నేను మరీ సంతోషించే వాడిని. స్వయంగా నేనే తెచ్చి ఇచ్చి అభినందించేవాణ్ణి. ప్చ్! ఐనా ఇప్పుడు ముంచుకు పోయిందేమీ లేదు నువ్వు బాగుపడ్డావు. ఇకనుంచీ ఈ దొంగ గుణం మానేస్తావా?'


మానేస్తానన్నట్టు తలూపేడు మొదటి కుఱ్ఱాడు. 'ఈ గుణం ఇక్కడితో నశించిపోతే ఈ విషయం మన మధ్యే సమాధి ఐపోతుంది. కానీ మళ్ళీ ఎప్పుడన్నా ఇదే కక్కుర్తి పడ్డావా ఇంతకన్నా పెద్ద అవమానం, పైగా ఇంతకన్నా పెద్ద శిక్ష. అసలిప్పుడు శిక్షలేదు. నువ్వు వెంటనే ఒప్పుకున్నందుకు బహుమతిగా రెండు లడ్డూలు. మీరు కక్కుర్తి పడనందుకు చెరో రెండు లడ్డూలు.'


మేస్టారి భార్య నవ్వుతూ అందరి చేతుల్లోనూ రెండేసి లడ్డూలుంచిది.

'ఊ! ఎలా ఉందర్రా'? మొదటి పాఠం తియ్యగా ఉందా?'

పిల్లలు ఆనందంగా తలలూపేరు.

మేస్టారు పడక్కుర్చీలో హాయిగా, తృప్తిగా వెనక్కివాలేరు.







వార్త

రమణక్క పేట కేంద్రోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం

రమణక్క పేట కేంద్రోపాధ్యాయ సంఘ వార్షికోత్సవం స్థానిక వి.ఎం & సి.వి.ఎన్.ఎం.పి. ప్రాథమిక పాఠశాలలో ఏప్రిల్ 23 సాయంత్రం 5గం.లకు జరిగింది. ముసునూరు మండల అధ్యక్షులు శ్రీ దేవినేని ధాలారాం అధ్యక్షత వహించింది. నూజివీడు నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ కోటగిరి హనుమంత రావు ముఖ్య అతిథి కాగా, శ్రీ మకా ప్రతి... అప్పారావు ప్రారంభోపన్యాసం ... వారు. శ్రీ గోపాలరావు (బి.ఇ.) ముసు రు మండల అభివృద్ధి అధికారి సభానిర్వహణ చేశారు.

మండల విద్యాశాఖాధికారి (ముసునూరు) శ్రీ ... దేని యల్. ఎన్.టి.యు. జిల్లా నాయకులు శ్రీ డి.డి. విజయకుమార్, ఎస్.టి.యు. మండల అధ్యక్షులు శ్రీ జి. ఆనందరావు ...ల్, యు.టి.ఎఫ్. జిల్లా నాయకులు శ్రీ కె.సిహెచ్. మల్లేశ్వర రావు; ఆంధ్రబాల సంపాదకులు శ్రీ వి. అంజంరాజు ప్రసంగిస్తూ రేపటి ఉత్తమ పౌరులుగా ఆంధ్రబాలలను రూపొందించ వలసిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై వున్న దని, అంకితభావంతో వారు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉద్బో దించారు. ప్రభృతి పెద్దలు ప్రసంగించారు.

పదవీవిరమణ చేస్తున్న శ్రీ ఏ. మంగరాజులు (ప్రదానోపాధ్యాయులు రమణక్క పేట, వి.ఎం. & సి.వి.ఎన్.ఎం.పి. ప్రాథమిక పాఠశాల) గారికి, కేంద్ర ఉపాధ్యాయ సంఘ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు సమిష్టిగా ఘన సన్మానం చేశారు.

వీరి సన్మానానంతరం, బాచవరప్పాగ ఎం.పి. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నక్కా ... యణ గారిని, వణు ... శ్రీ. డి. కోదండ రామాచార్యులు, మూరేవల్లి ప్రాథ




మిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎన్. జె. సుధాకర్ గారిని విజయవాడకు చెందిన డా. డి. పరాత్పర రావు గారు, ముసునూరు ఎం.పి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రసిద్ధ రంగస్థల నటుడు శ్రీ ఎన్. జయరాం గారిని కేంద్ర ఉపాధ్యాయ సంఘం ఘన సన్మానాలు జరిపారు.

రమణక్కపేట ఎం.పి. ప్రాథమిక పాఠశాల టీచర్ శ్రీమతి ఎ. భాగ్యలక్ష్మి ఆధ్వర్యాన బాల బాలికలచే సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. బాలురకు శ్రీ వంకదారు రామారావు (గుడివాడ), బాలికలకు శ్రీ చిట్లూరి సత్యనారాయణ (రమణక్కపేట) బహుమతులను పంచారు.

అక్కిరెడ్డి గూడెం ఆర్.సి.ఎం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేంద్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎన్.డి. జాన్సన్ వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది

ఉదయం 8 గంటలకు రమణక్కపేట గ్రామ సర్పంచ్ శ్రీ రంగు సత్యనారాయణ జండా వందనం చేయించారు. ఉదయం 11 గంటల నుండి వైజ్ఞానిక ప్రదర్శన మొదలయింది. ఈ ప్రదర్శనను శ్రీ ఎ.జి. కోటేశ్వర రావు (రమణక్కపేట పి.ఎ సి ఎన్. అధ్యక్షులు) ప్రారంభం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీ మంగరాజు



వీరు కృష్ణాజిల్లా హనుమంతపురంలో ది. 17-02-1937న శ్రీ వడాలి గోపరాజు, శశిరేఖమ్మలకు జన్మించినారు. వీరి తండ్రి ప్రసిద్ధ పౌరాణికులు. వీరి ప్రాథమిక విద్య స్వగ్రామములోను, సెకండరీ విద్య కపిలేశ్వరపురం, ఉన్నత పాఠశాలలోను జరిగినది. వీరు 1990 సం.లో బి.ఎ. ఉత్తీర్ణులైనారు.





వీరు ది. 18-11-57 న అప్పటి జిల్లా బోర్డు ప్రాథమిక పాఠశాల ముదునూరులో పది మంది ఉపాధ్యాయులు గల పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగములో చేరి, కొద్దికాలము నంది గామ తాలూకా హనుమంతు పాలెంలో పనిచేసి ది. 9-5-59 నుండి 13 సం.లు దిగవల్లిలోను ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి, ది. 21-7-76 నుండి ది.01-8-85 వరకు నూజివీడులోనూ, మరల 8-8-85 నుండి నేటి వరకు రమణక్కపేటలోను ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది, విద్యాక్షేత్రంలో ఒక ప్రత్యేక ఒరవడిలో పనిచేసి, విద్యార్థుల, వారి తల్లిదండ్రుల అభిమానమును చూరగొన్నారు.

విద్యాప్రమాణములు పెంచుటతోపాటు తోటి ఉపాధ్యాయులందరకు సేవచేయుటలో కూడా వీరు పలువురకు ఆత్మీయులైనారు 1991 సం.లో నూజివీడుల యన్స్క్లబ్ వారు, 1992 సం.లో నూజివీడు నియోజక వర్గ రైతు సంఘం వారు వీరి సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానించియున్నారు. 1993 సం.లో కృష్ణ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాబడి, కృష్ణ జిల్లా విద్యాశాఖాధికారి గారిచే సత్కారింపబడినారు. ముసునూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె. గోపాల రావు గారు 1994 సం. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు వీరి పేరు సిఫారసు చేసి పంపియున్నారు.

సంఘ సేవలో వీరు నిరంతరం పనిచేస్తూ, రాష్ట్రోపాధ్యాయ సంఘం, నూజివీడు సమితి శాఖకు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర సంఘ ఆర్థిక కమిటీ సభ్యులుగా, నూజివీడు సమితి ప్యానెల్ కన్వీనరుగా పనిచేసి, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటలోను, ప్రభుత్వ జి.ఓ.లను సకాలంలో అమలు జరిపించుటలోనూ వీరి కృషి అందరకూ తెలిసినదే.

నూజివీడు, ఆగిరిపల్లి, బాపులపాడు, ముసునూరు మం





'డల టీచర్స్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ సొసైటీ నెలకొల్పుటలో కృషి చేసి రెండుసార్లు సొసైటీ డైరెక్టరుగా ఎన్నికకాబడిరి. 1993 సం లో పై సొసైటీ అధ్యక్షులుగా ఎన్నుకొనబడి, ఆ సంఘ అభివృద్ధికి కృషిచేసి ప్రస్తుతం లాభాల బాటలో నడిపి సభ్యుల, అధికారుల ప్రశంస లను పొందియున్నారు.

వీరు ది.30-4-1995న పదవీ విరమణ చేయుచున్న సందర్భంలో రమణక్కపేట కేంద్రోపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయ బృందంచే ది.23-4-95వ తేదీన సన్మానసభ జరిగింది.







బుల్లి బుల్లి చేతుల్తో
చల్ల చేస్తున్నది పాప



పాప: పి. శ్రీలత




అసహ్యంగా వుంటుందట. హంస తెల్లగా మల్లెపూవు [illegible] అందంగా వుంటుందట. హంస కాలిగోటికి కూడా నీవు సరిపోవట. ఇంకా ఏమేమో అన్నాయనుకో! ఇక నేను చెప్పలేను" అంది నక్క.

"అబద్ధం! నువ్వు చెప్పిం దంతా [illegible] కుందేలన్నా, కోతిబావా [illegible] అలా అనవు నువ్వు చెప్పింది [illegible]

[illegible] కోతి అనే ముసలివాళ్ళు [illegible]

[illegible] నాకు తల దిమ్మెక్కిపోయిందనుకో అవి ఎట్లా ఏడిస్తే ఎవరిక్కావాలి? మిమ్మల్ని తిట్టడం ఏమిటి?" అంది.

ఈ మాటలు వినడంతో [illegible] కోపాలు [illegible] ఆ బాధతో అవి [illegible] నక్క, [illegible] అన్నాడనుండీ [illegible]

[illegible]

[illegible] ఈ మాటలకు ఊరడిస్తూ "అదేమిటి నక్క బావా!

"నీతో ఎందుకు స్నేహం చెయ్యకూడదూ? మనం ఇకనుండి స్నేహం గానే ఉందాము" అంది నెమలి.

"మళ్ళీ ఆ కుందేలు, కోతి వస్తే!" అనుమానం వెళ్ళబెట్టింది నక్క. "వచ్చినా నేనూ, కోయిలమ్మ వాళ్ళతో మాట్లాడము" అన్నది నెమలి ధృఢంగా.

తన పెత్తనం పారినందుకు నక్క లోలోన సంతోషిస్తూ. "అయితే కోయిలమ్మా! నువ్వు పాడు! ఎలుగుబంటు మామ డోలు వాయిస్తాడు, నేను తాళం వేస్తాను, నెమలిగారు నాట్యం చేస్తారు" అంది నక్క. నెమలి, కోయిలలు, ఎలుగుబంట్లు మాటలు నమ్మాయి. కోయిల పాడసాగింది. [illegible] ఎలుగుబంటు [illegible] సాగింది. దానికి డోలు వాయించటం కుదరలేదు. నక్కకు తాళం వేయడం కుదరలేదు. అందువల్ల కోయిల సరిగా పాడలేకపోయింది. నెమలి సరిగా నాట్యం చెయ్యలేక పోయింది.

కొంచెం సేపటికే నెమలి నాట్యం ఆపివేసింది కోయిల పాడటం ఆపేసింది ఎలుగుబంటూ, నక్క ఏమిటన్నట్లు నెమలి, కోయిలలవైపు చూశాయి నెమలి నిర్మొహమాటంగా "ఛీ! ఛీ! నీకు డోలు వాయించడం చేతకాదు సరికదా, ఆ నక్కకు తాళం వేయడం అసలేరాదు" అంది.

దాని మాటలకు నక్కకు ఎలుగుబంటుకు కోపం వచ్చింది. వెంటనే నక్క కోయిలను, ఎలుగుబంటు నెమలిని నోట కరుచుకుని [illegible] నోళ్ళలో [illegible] కోయిల [illegible] ఎలుగొడ్డు [illegible] మాడిపోయాము! [illegible] అన్నా, కోతి [illegible] ఇంకో [illegible] ఎక్కిసాయి" [illegible] పాగాయి

❀ ❀ ❀

శుభాకాంక్షలు

'ఆంధ్రబాల' దినదినాభివృద్ధి
చెందాలని కోరుకుంటూ.

[illegible], నెల్లూరు